శుక్రవారం 3-5-2024



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 16+14 వెల: ₹ 5.50
సంపుటి: 17
సంచిక: 41

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ఆఖరు' బంతికి గెలుపు

రాజస్తాన్‌పై ఒక పరుగు తేడాతో హైదరాబాద్ విజయం - స్పోర్ట్స్‌లో



సూచీలకు స్వల్ప లాభాలు

సెన్సెక్స్ 128 పాయింట్ల లాభం.. నిఫ్టీ 43 పాయింట్లు పైకి.. - బిజినెస్‌లో



యువరాజ్ కోసం పాక్ ఆరాటం

కాంగ్రెస్ యువరాజు(రాహుల్)ను మన దేశ ప్రధానిని చేసేందుకు పాకిస్తాన్ తహతహలాడుతోందని ప్రధాని మోదీ విమర్శించారు.

వివరాలు 6లో ▸



400 మందిపై ప్రజ్వల్ అఘాయిత్యం

కర్ణాటకలో 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన మాస్ రేపిస్ట్ ప్రజ్వల్ అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ మండిపడ్డారు.

వివరాలు 6లో ▸



డీసీడబ్ల్యూలో 52 మంది తొలగింపు

ఢిల్లీ మహిళా కమిషన్‌లోని 52 మంది సిబ్బందిని ఆ రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధి విభాగం తొలగించింది. దీనిపై ఆప్ మండిపడింది.

వివరాలు 6లో ▸



గోల్డీ బ్రార్ బతికే ఉన్నాడు

పంజాబీ గాయకుడి హత్య కేసులో నిందితుడైన ఉగ్రవాది గోల్డీ బ్రార్ బతికే ఉన్నాడని కాలిఫోర్నియా పోలీసులు తెలిపారు.

వివరాలు 6లో ▸



పేదల పక్షపాతి వైఎస్ జగన్

ప్రముఖ సినీ నటుడు సుమన్‌తో ఇంటర్వ్యూ

తీరం మారింది

చెప్పింది చేశాడు

చిత్తూరు, శ్రీకాకుళం ఓటర్ల మనోగతం

బాబు మార్క్ దందా.. బినామీలకే సంపద

మూడో దశలో 'మహా' ఫైట్

- వివరాలు జైత్రయాత్రలో..

కూటమి కక్కిన విషం

విలవిల్లాడిన వృద్ధులు.. బ్యాంకుల ముందు క్యూ లైన్లలో నరకయాతన.. నలుగురు మృతి


ఐదేళ్ల తర్వాత అవ్వాతాతలకు చంద్రబాబు మార్కు దురవస్థ

- ఊళ్లకు ఊళ్లే తరలి రావడంతో కిక్కిరిసిన బ్యాంకులు.. డబ్బులు పద్దా.. ఇన్‌యాక్టివ్ ఖాతాలతో పెద్ద ప్రాణాలకు మరో కష్టం
- బ్యాంకుల్లోనే పింఛను జమ చేయాలన్న నిమ్మగడ్డ.. ఢిల్లీ వెళ్లి ఈసీకి ఫిర్యాదు
- కేంద్రం అన్నీ డీబీటీతో ఇస్తుంటే పింఛన్లు మాత్రం ఎందుకివ్వరంటూ పురందేశ్వరి డిమాండ్
- నిత్యం ఫిర్యాదులతో డీబీటీతో బ్యాంకుల్లో జమకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఈసీ
- గత 58 నెలలుగా కరోనాలోనూ నిర్విఘ్నంగా కొనసాగిన పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారులకు ఇళ్ల వద్ద వలంటీర్ల ద్వారా చేతికే అందించిన రాష్ట్ర ప్రభుత్వం
- కోడ్‌ను అడ్డం పెట్టుకొని వలంటీర్లపై రెచ్చిపోయిన బాబు బ్యాచ్
- 2 నెలలుగా పింఛన్ల పంపిణీకి వరుసగా ఆటంకాలు.. గత నెలలో సచివాలయాల వద్ద పంపిణీ చేసినా ఆగని ఫిర్యాదులు
- ఉన్నతాధికారులను బ్లాక్‌మెయిల్ చేసేలా పచ్చ మీడియాలో కథనాలు
- ఈసీ ఆదేశాలతో బ్యాంకుల్లో డబ్బులు జమ

2 లో



పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో పింఛన్ డబ్బుల కోసం మండుటెండలో బ్యాంకు ముందు పడిగాపులు కాస్తున్న వృద్ధులు



వరుసబెట్టి పదేపదే ఫిర్యాదులతో..

మేం 2024 మార్చి 30న ఇచ్చిన ఆదేశాల ప్రకారం బ్యాంకు ఖాతాలున్న లబ్ధిదారులకు డీబీటీ (నగదు రూపంలో కాకుండా బ్యాంకు ఖాతాలో జమ) విధానంలో ఫింఛన్ల పంపిణీకే పాధాన్యం ఇవ్వండి. లేదంటేనే శాశ్వత ఉద్యోగుల ద్వారా పంపిణీ చేపట్టండి. - ఏప్రిల్ 26న సీఎస్‌కు ఈసీ జారీ చేసిన ఆదేశాల సారాంశం.

(ఏప్రిల్‌లో దివ్యాంగులకు ఇళ్ల వద్ద, మిగిలిన వారికి సచివాలయాల వద్ద పెన్షన్ల పంపిణీపై టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు గత 20 రోజులుగా ఫిర్యాదులు చేయడంతో ఈసీ తమ ఆదేశాలను పాటించాలంటూ మరోసారి ఉత్తర్వులిచ్చింది)

విలన్ నంబర్-1



పింఛను లబ్ధిదారుల్లో బ్యాంకు అకౌంట్ ఉన్నవారికి నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయాలని ఎన్నికల కమిషన్ అధికారులకు చెప్పి వస్తున్నాం. బ్యాంకు అకౌంట్లు లేని వారికి సచివాలయం వద్ద పింఛను డబ్బులు తీసుకునే అవకాశం కల్పించాలని చెప్పాం. దివ్యాంగులకు మాత్రం మినహాయింపు ఇవ్వొచ్చు.

- 20 రోజుల క్రితం సచివాలయంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసిన అనంతరం మాజీ ఎస్‌ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ వ్యాఖ్యలివీ.

(ఇతను చంద్రబాబు ఏజెంట్‌గా పనిచేస్తున్న సంగతి తెలిసిందే.)

విలన్ నంబర్ 2



కేంద్ర ప్రభుత్వం అన్ని పథకాల లబ్ధిని డీబీటీ(నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ) రూపంలో అందజేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పింఛన్ డబ్బులను అలా ఎందుకు పంపిణీ చేయదు?

- 10-15 రోజుల క్రితం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి డిమాండ్

(ఎన్డీఏ కూటమిలో బీజేపీ ఉన్న సంగతి తెలిసిందే.)

సహాయ పాత్రధారులు

బ్యాంకు అకౌంట్లు ఉన్న వారికి ఖాతాల్లోనే పెన్షన్ వేయాలి. మిగిలిన వారికి ఇళ్లకే వెళ్లి ఇస్తే సిబ్బందికి శ్రమ తగ్గుతుంది.

ఏప్రిల్ 28న ఏపీ బీజేపీ నేతల సూచన

దొరుకుతున్నవన్నీ 'పచ్చ' నోట్లే!

కదిరి టీడీపీ అభ్యర్థి వాహనంలో రూ.2 కోట్ల సీజ్

తూ.గోదావరిలో దొరికిన కట్టల మూలాలూ టీడీపీలోనే

- లెక్కలు చెప్పలేని డబ్బుతో దొరికిపోయిన మార్గదర్శి
- బాపట్ల దేశం అభ్యర్థి కంటైనర్లలో భారీగా నగదు పట్టివేత
- తిరుపతిలో చీరలతో పాటు నోట్లు పంచుతూ దొరికిన ఎల్లో ముఠా
- బరితెగించి మరీ డబ్బును వరదలా పారిస్తున్న చంద్రబాబు
- ఏకంగా ఈ ఎన్నికల కోసం రూ.13 వేల కోట్లతో భారీ స్కెచ్
- అవినీతి సొమ్ముతో పాటు తన వర్గీయులు, ఎన్నారైల ద్వారా సమీకరణ
- అసెంబ్లీ సెగ్మెంట్‌కు రూ.75 కోట్ల చొప్పున పంచాలని వ్యూహం
- మార్గదర్శి, నారాయణ, టీడీపీ నేతల కంపెనీల ద్వారా క్షేత్ర స్థాయికి
- ఓటుకు రూ.5 వేలు ఇవ్వటానికైనా వెనకాడొద్దని నేతలకు హుకుం
- పంచాయతీ నేతకు రూ.50 లక్షలు.. మండల స్థాయి నేతకు రూ.కోటి
- నియోజకవర్గస్థాయి నేత అయితే రూ.3 కోట్లు; దీనికోసం ప్రత్యేక టీమ్
- పోలీసుల సోదాల్లో దొరికిన 'పచ్చ'కట్టలు జస్ట్ శాంపిల్ మాత్రమే

11 లో



ఇంటింటికీ 'జగన్ కోసం సిద్ధం'

రాష్ట్ర వ్యాప్తంగా బూత్ స్థాయి కమిటీల విస్తృత ప్రచారం

ఐదేళ్లలో సీఎం జగన్ చేసిన మేలు మరోసారి ప్రజల ముందుకు

పేదలే వైఎస్సార్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లు.. సినీ హీరోలు కాదు

ఇప్పటికే వివిధ వర్గాల నుంచి 12 మంది స్టార్ క్యాంపెయినర్ల ఎంపిక

వారితో కలిసే ఇంటింటికీ మేనిఫెస్టో తీసుకెళ్తున్నాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ 'జగన్ కోసం సిద్ధం' పేరుతో బూత్ స్థాయి కమిటీలతో గురువారం నుంచి మరోసారి గడపగడపలో విస్తృతంగా ప్రచారం ప్రారంభించినట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల సంగ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' పేరిట బహిరంగ సభలు, 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్ర చేపట్టారని, ఇప్పుడు

మిగతా 3వ పేజీలో ▸

ఇదండీ సంగతి



వేడుకునేది ఓటర్ని కాదు.. సూర్యుడ్ని!!

ఉద్యోగుల ఫ్రెండ్లీ సీఎం

ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వంగా సీఎం జగన్ సర్కారు

వారిపై ఒత్తిడి తగ్గించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

- హామీ మేరకు తొలి కేబినెట్‌లోనే 27% మధ్యంతర భృతి.. ఇందుకోసం రూ.17,918 కోట్లు చెల్లింపు
- వేతన సవరణతో రూ.11,707 కోట్లు అదనపు వ్యయం.. అడగకుండానే 12వ పీఆర్సీ
- బాబు ఎగ్గొట్టిన డీఏలనూ చెల్లించిన సీఎం జగన్
- బాబు హయాంలోకన్నా వేతనాల పద్దు రూ.11 వేల కోట్లు పెరుగుదల.. ఒక్క సీపీఎస్ సాధ్యం కాదని.. మెరుగైన పెన్షన్ వచ్చేలా జీపీఎస్
- పారిశుద్ధ్య కార్మికులకు, చిరుద్యోగులకు వేతనాలు పెంపు.. వచ్చే ఐదేళ్లు రూ.25 వేల వరకు వేతనం వచ్చే వారికి విద్య, వైద్య రంగంలో పథకాలు, ఇళ్లు
- వ్యవస్థలో తగ్గిన అవినీతి.. ఉద్యోగుల్లో పెరిగిన ఆత్మ స్థైర్యం.. పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు
- ఉమ్మడి ఏపీలో పెన్షనర్లకు డీఏ రద్దు చేసిన బాబు
- ఉద్యోగులను లంచగొండులుగా చిత్రీకరించిన బాబు



సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ స్నేహపూర్వకంగానే ఉంటారు. ప్రజలంటే ఎంత ప్రేమ చూపిస్తారో ఉద్యోగులతోనూ అంతే అభిమానంతో ఉంటారు. అందుకే సీఎం వైఎస్ జగన్ ఉద్యోగులకు మంచి మిత్రుడని, ఆయన ఐదేళ్ల పాలన ఉద్యోగుల పట్ల స్నేహపూర్వకంగా సాగిందని, పలువిధాలుగా మేలు కూడా చేకూర్చారని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. రెండేళ్ల కోవిడ్ కష్టాల్లోనూ ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలివ్వడం, గత చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎగ్గొట్టిన


మిగతా 4వ పేజీలో ▸

మోసాల బాబు మరో అబద్ధం..

ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తానంటున్న చంద్రబాబు

- 2023–24లో రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులు 71,77,637 మంది
- ఇంటర్ విద్యార్థులు మరో 10,52,221 మంది..
- ఈ ఒక్క పథకానికే ఏటా రూ.1,234 వేల కోట్లు అవసరం
- ఇంత మొత్తం ఇవ్వడం అసాధ్యమంటున్న నిపుణులు
- ఇక జీఓ–117 రద్దుచేస్తే ప్రభుత్వ విద్య నిర్వీర్యం
- పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు తప్పవు
- ఉపాధ్యాయ పోస్టులను సైతం రద్దుచేసేందుకు ఆస్కారం

3 లో



2014 ఎన్నికలప్పుడు టీడీపీ, బీజేపీ, జనసేన ఇచ్చిన మోసపూరిత హామీలు (పైన) బాబు హయాంలో ప్రభుత్వ స్కూల్ దుస్థితి(కింద)

క్లుప్తంగా...

నేడు సీఎం జగన్ ఎన్నికల ప్రచారం ఇలా..

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటలకు నరసాపురం లోక్‌సభ స్థానం పరిధిలోని నరసాపురంలో ఉన్న స్టీమర్ సెంటర్‌లో జరిగే ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు నరసరావుపేట లోక్‌సభ స్థానం పరిధిలోని పెదకూరపాడు నియోజకవర్గంలో ఉన్న క్రోసూరు సెంటర్‌లో జరిగే సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో ఉన్న పామూరు బస్‌స్టాండ్ సెంటర్లో జరిగే ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొని ప్రసంగిస్తారు.

'వస్తుడు జగనన్నే' పాట ఆవిష్కరణ


సీడీని ఆవిష్కరిస్తున్న ఏఎల్ఎన్ రెడ్డి, రాణిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై రచయిత నల్ల ప్రవీణ్ ముదిరాజ్ రూపొందించిన 'వస్తుడు జగనన్నే'పాటను గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సాక్షి డైరెక్టర్లు ఏఎల్ఎన్ రెడ్డి, రాణిరెడ్డి యూట్యూబ్‌లో విడుదల చేశారు. పాట రచయిత, గాయకుడు నల్ల ప్రవీణ్ ముదిరాజ్‌ను అభినందించారు.

ఏపీలో జగన్‌తోనే ముస్లిం రిజర్వేషన్లు

ఎంఐఎం అధినేత అసదుద్దీన్



సాక్షి, హైదరాబాద్: ఏపీలో మళ్లీ వైఎస్ జగన్‌ను గెలిపిస్తేనే ముస్లిం రిజర్వేషన్ల అమలు కొనసాగుతుందని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తేల్చి చెప్పారు. జగన్ రిజర్వేషన్లకే కాదు.. రాజ్యాంగ పరిరక్షణ కోసం కూడా పాటుపడుతారన్న నమ్మకం తనకుందని చెప్పారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ "ప్రధాని మోదీ మాట వినను.. ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తానని నిలబడి చెప్పే దమ్ము చంద్రబాబుకు ఉందా? ఏపీలో చంద్రబాబు గెలిస్తే ప్రధాని మోదీకి కీలుబొమ్మగా మారుతారు"అని స్పష్టం చేశారు. బీజేపీతో చేతులు కలిపిన చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బాబు కూటమిలోని పవన్ కళ్యాణ్ ఒక నటుడని, మోదీ మహా నటుడని అసదుద్దీన్ ఎద్దేవా చేశారు. సీఎం జగన్ మళ్లీ గెలుస్తారని, ముస్లిం రిజర్వేషన్లను ఆయనే పరిరక్షిస్తారని అసదుద్దీన్ ఒవైసీ చెప్పారు. జగన్ దమ్మున్న నాయకుడని కొనియాడారు. మోదీని ప్రశ్నించే సత్తా ఆయనకే ఉందన్నారు. వైఎస్సార్ సీపీకే తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా కలసికట్టుగా జగన్‌ను మరోసారి గెలిపించి, ముఖ్యమంత్రిని చేయాలని అసదుద్దీన్ పిలుపునిచ్చారు.

మార్కాపురం @ 48 డిగ్రీలు

సాక్షి, విశాఖపట్నం/మార్కాపురం: సూర్యప్రతాపం రోజురోజుకు విజృంభిస్తోంది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో గురువారం 48 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న కొద్దిరోజులు రాష్ట్రంలో పరిస్థితి నిప్పులు చెరిగే పగళ్లు.. వేడిని వెదజల్లే రాత్రుళ్లు ఉండనుంది. కొన్ని ప్రాంతాల్లో పగటివేళ సాధారణంకంటే 4–7 డిగ్రీలు, రాత్రిపూట 3–6 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.



ప్రధాన నగరాలు, పట్టణాల్లో గురువారం నమోదైన ఉష్ణోగ్రతలు

నగరం/పట్టణం	గరిష్ఠం	కనిష్ఠం
మార్కాపురం	48.0	30.0
రాజమహేంద్రవరం	48.0	28.0
రెంటచింతల	45.8	31.2
కర్నూలు	45.3	31.5
ఏలూరు	45.0	27.0
కడప	44.8	32.8
గుంటూరు	44.0	29.0
నెల్లూరు	42.6	30.5
విజయనగరం	42.0	37.0
విజయవాడ	41.0	30.0
విశాఖపట్నం	36.2	29.2


తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో బ్యాంకు వద్ద పింఛనర్ల పడిగాపులు


తగరపువలస ఎస్‌బీఐ వద్ద పింఛను దారులతో క్రిక్కిరిసిన ఎస్‌బీఐ బ్రాంచ్


పల్నాడు జిల్లా శావల్యాపురం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వద్ద పింఛనర్ల పాట్లు

కూటమి కక్కిన విషం..

విలవిల్లాడిన వృద్ధులు

- ఐదేళ్ల తర్వాత అవ్వాతాతలకు చంద్రబాబు మార్కు దురవస్థ
- బ్యాంకుల వద్ద చాంతాడంత క్యూలైన్లలో పింఛన్ డబ్బుల కోసం యాతన
- ఈ కష్టాల పాపం బాబు బృందానిదే


పల్నాడు జిల్లా యడ్లపాడు స్టేట్ బ్యాంక్ లోపల పెన్షన్ కోసం వచ్చిన లబ్ధిదారులు


శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట యూనియన్ బ్యాంకు వద్ద గుమిగూడిన పింఛనర్లు


పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం స్టేట్ బ్యాంకుకు తల్లిని తీసుకెళుతున్న కుమారుడు


ఒంగోలులో పైఅంతస్తులో ఉన్న బ్యాంకు మెట్లు ఎక్కలేక, దిగలేక పింఛనర్ల అగచాట్లు


విజయవాడ కృష్ణలంక యూనియన్ బ్యాంకుకు పెన్షన్ కోసం ఆటోలో వస్తున్న అవ్వ

సాక్షి, అమరావతి: బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసి ఐదేళ్లుగా ప్రతి నెలా ఠంచన్‌గా ఇంటివద్దే చేతికి ఇస్తున్న పెన్షన్లకు అడ్డుపడి రచ్చ చేసిన పచ్చ బృందం సచివాలయాల్లో అందిస్తున్నా శాంతించలేదు! మండుటెండల్లో తిరగలేక పండుటాకుల ప్రాణాలు విలవిల్లాడే పరిస్థితికి తెచ్చింది. అవ్వాతాతల ఉసురు మూటగట్టుకుంటూ పెద్ద ప్రాణాలు బ్యాంకుల వద్ద పడిగాపులు కాసేలా వికృత రాజకీయాలకు బాబు బృందం తెర తీసింది! అవ్వాతాతల ఫించన్ల కష్టాలకు చంద్రబాబు, ఆయన సన్నిహితులు, మిత్ర పార్టీల నిర్వాకాలే కారణం. చంద్రబాబు కనుసన్నల్లో నడుచుకుంటూ ఆయన రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్, దగ్గుబాటి పురందేశ్వరి, కొందరు ఏపీ బీజేపీ నాయకులు ఖాతాలున్న వారికి బ్యాంకుల్లోనే పింఛను డబ్బులు జమ చేయాలంటూ డిమాండ్ చేస్తూ వచ్చారు. పింఛన్‌దారులకు ఇళ్ల వద్ద కాకుండా బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఈసీకి తానే చెప్పానంటూ ఫిర్యాదు చేసి బయటకు వచ్చిన అనంతరం నిమ్మగడ్డ ఈటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వయంగా వెల్లడించారు. ఇలా ఈసీకి వరుస ఫిర్యాదులతో పాటు ఉన్నతాధికారులను బెదిరించేలా ఎల్లో మీడియాలో కథనాలు వెలువరించేలా చంద్రబాబు పక్కా ప్రణాళికతో వ్యవహరించారు. మరోవైపు ఇంటి వద్దే ఇవ్వాలంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు.

మొదలు పెట్టిందే టీడీపీ

రాష్ట్రంలో నాలుగున్నరేళ్లకు పైగా వలంటీర్ల ఆధ్వర్యంలో ప్రతి నెలా ఠంచన్‌గా లబ్ధిదారుల ఇంటి వద్దే చిన్న అవాంతరం కూడా లేకుండా పింఛన్ల పంపిణీ కొనసాగగా ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే దీన్ని అడ్డుకుంటూ చంద్రబాబు సన్నిహితులంతా వరుసపెట్టి ఈసీకి ఫిర్యాదులు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఈ ఏడాది మార్చి ఒకటో తేదీన ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి స్వయంగా ఫిర్యాదు చేశారు. చంద్రబాబుకు సామాజికవర్గం పరంగా, రాజకీయ ప్రయోజనాల పరంగా వివిధ సందర్భాల్లో అనుకూలంగా వ్యవహరించిన మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ పేరుతో ఫించన్ల పంపిణీకి వలంటీర్లను దూరంగా ఉంచాలంటూ ఈ ఏడాది ఫిబ్రవరి 23, 25వ తేదీల్లో రెండు విడతలుగా ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి వరకు ప్రతి నెలా ఒకటో తేదీనే ఠంఛన్‌గా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే వలంటీర్ల ద్వారా జరిగిన పింఛన్ల పంపిణీకి బ్రేక్‌లు వేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చింది. టీడీపీ నేతలు, చంద్రబాబు సన్నిహితుల ఫిర్యాదుల మేరకే వలంటీర్లు పింఛన్ల పంపిణీ తదితర కార్యక్రమాలకు వినియోగించే మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. ఫలితంగా ఏప్రిల్‌లో పింఛను డబ్బుల పంపిణీ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అధికారులు చేపట్టారు. దివ్యాంగులు, కదలలేని స్థితిలో ఉన్న అవ్వాతాతలకు ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేసి మిగిలిన వారికి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద అందించేలా నిర్ణయం తీసుకున్నారు. దాదాపు ఐదేళ్ల పాటు ఏ కష్టం లేకుండా పింఛను తీసుకున్న వారికి ఈ నిర్ణయం కాస్త కష్టంగా అనిపించినా కేవలం ఐదు రోజులలోనే అందరికీ సజావుగా డబ్బులు చేతికి అందాయి. అయినా సరే ఆగకుండా టీడీపీ – జనసేన – బీజేపీ నాయకులు ఉమ్మడిగా గత నెల రోజులుగా దాదాపు రోజు మార్చి రోజు పింఛన్ల పంపిణీపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తూ వచ్చారు. మరో పక్క తమ అనుకూల మీడియాలో రాష్ట్ర ఉన్నతాధికారులను బ్లాక్‌మెయిల్ చేసేలా నిత్యం కథనాలు వెలువరించి ఒత్తిడి తెచ్చి ఇప్పుడు బ్యాంకుల ద్వారా పింఛన్లు పంపిణీ చేసేదాకా పరిస్థితి తీసుకొచ్చారు. తిరిగి రాష్ట్ర ప్రభుత్వం, అధికారులపై నెపం వేస్తూ చంద్రబాబు, టీడీపీ నాయకులు బురద చల్లుతున్నారు.

ఐదేళ్ల తరువాత మళ్లీ అవే అవస్థలు

ఐదేళ్ల తర్వాత మళ్లీ అవ్వాతాతలు పింఛన్ల కోసం అవస్థ పడుతూ ఊరు దాటారు! తెల్లవారుజామునే బ్యాంకుల వద్దకు చేరుకుని చాంతాడంత క్యూలో నిలబడి నానా అగచాట్లు పడ్డారు. గత 58 నెలలుగా ప్రతి నెలా ఏ కష్టం లేకుండా కరోనాలో సైతం ఠంఛన్‌గా ఇంటి వద్దే వలంటీర్ల ద్వారా పింఛన్ మొత్తాన్ని అందుకున్న లక్షలాది మంది పింఛన్‌దారులు ఈసారి కొత్తగా బ్యాంకు ఖాతాలో జమ అయిన డబ్బులను తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొత్తం 65.49 లక్షల మంది పింఛనుదారుల్లో ఎక్కువ మంది ప్రతి నెలా ఒకటో తేదీనే ఠంఛన్‌గా అందే ఆ డబ్బులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ఖాతాల్లో జమ అయిన డబ్బులను తీసుకునేందుకు ఒక్కసారిగా బ్యాంకుల వద్దకు చేరుకోవడంతో గురువారం రాష్ట్రంలో దాదాపు అన్ని చోట్ల బ్యాంకులు పింఛన్ లబ్ధిదారులతో నిండిపోయాయి. ఎండ తీవ్రత కారణంగా ఎక్కువ మంది అవ్వాతాతలు బ్యాంకులు తెరవక ముందే ఉదయం 9 గంటల నుంచే చేరుకుని ఎదురు చూస్తూ ఉండిపోయారు. బ్యాంకు అందుబాటులో లేని గ్రామాలకు చెందిన వారు పనులు మానుకుని 10 కి.మీ. దూరంలోని ప్రాంతాలకు తరలి వచ్చారు. పలుచోట్ల ఊళ్లకు ఊళ్లే తరలిరాగా పింఛను డబ్బులు పడ్డ బ్యాంకు ఖాతాలు చాలా కాలంగా వినియోగంలో లేని కారణంగా ఇన్ యాక్టివ్‌లో ఉన్నట్లు తెలుసుకుని ఉసూరుమన్నారు. బ్యాంకు అకౌంట్ తిరిగి యాక్టివేట్ చేసుకునేందుకు ఒకేసారి వందల మంది రావడంతో బ్యాంకు సిబ్బంది సైతం సమాధానం చెప్పలేక ఇబ్బంది పడ్డారు.

బాబు సేవలో వీర విధేయులు..

పింఛను డబ్బులు బ్యాంకుల్లో జమ చేయాలంటూ ఈసీని కలిసి ఫిర్యాదు చేసిన నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎవరో అందరికీ తెలుసు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన నిమ్మగడ్డ రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారు. 2020లో మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలకు నోటిఫికేషన్లు జారీ చేయగా ఆ ఎన్నికల్లో అధికార వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాలు ఏకగ్రీవంగా గెలుస్తున్న పరిస్థితి ఉండడంతో చంద్రబాబు ప్రయోజనాల కోసం ఎన్నికల ప్రక్రియను అర్థాంతరంగా నిలిపివేశారు. చంద్రబాబు కుటుంబ బంధువైన పురందేశ్వరి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా కొనసాగుతూ పొత్తులో దక్కిన సీట్లను 20–30 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్న వారికి కాకుండా చంద్రబాబు వీర విధేయులుగా ముద్రపడ్డ బీజేపీలో ఉన్న టీడీపీ నేతలకు ఇచ్చారు. దీనికిపై సొంత పార్టీ నుంచే ఆమె తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. పింఛన్ల పంపిణీపై ఈసీకి ఫిర్యాదు చేయడంలోనూ నిమ్మగడ్డ, పురందేశ్వరి లాంటి వారిని ముందు పెట్టి చంద్రబాబు రాజకీయ డ్రామాలకు తెర తీశారు.

చంద్రబాబు మమ్మల్ని ఇబ్బందులు పెట్టాడు



పది కిలోమీటర్ల దూరం నుంచి పింఛన్ సొమ్ము తీసుకునేందుకు జంగారెడ్డిగూడెం వచ్చా. ఉదయం 9 గంటలకే ఇక్కడకొచ్చిన నేను పింఛన్ సొమ్ము తీసుకుని ఇంటికి చేరుకునేసరికి మధ్యాహ్నం రెండు గంటలైంది. మండుటెండలో చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. చంద్రబాబు ఎన్నికల ప్రయోజనం కోసం మమ్మల్ని ఇబ్బందులు పెట్టాడు. దాని పర్యావసానాలు చంద్రబాబు అనుభవించాల్సిందే.
– రాయల మునేశ్వరరావు, పింఛన్ లబ్ధిదారుడు, కేతవరం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా

నా అకౌంట్ రన్నింగ్‌లో లేదంటున్నారు



సీఎం వైఎస్ జగన్ ప్రతినెలా వలంటీర్‌ను మా ఇంటికి పంపించి పింఛన్ డబ్బులు ఇచ్చేవాడు. వలంటీర్లను ఇంటికి రాకుండా చంద్రబాబు అడ్డుకున్నాడు. ఈ నెల పింఛన్ డబ్బు బ్యాంకులో వేశారని చెప్పారు. ఇండియన్ బ్యాంకుకు వెళ్లి అడిగితే నా అకౌంట్ రన్నింగ్‌లో లేదని చెప్పారు. ఎండలోనే వెళ్లి ఎండలోనే ఇంటికి తిరిగివచ్చా. ప్రతినెల మందులు వాడుతున్నా. ఇప్పుడు పింఛన్ డబ్బులు రాలేదు. ఏం చేయాలో తెలియడం లేదు.
– షేక్ గాలిబ్‌సాహెబ్, పింఛన్‌దారుడు, పెండ్యాల, కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా

మా ఉసురు తగలకపోదు



నా వయసు 70 సంవత్సరాలు. గతంలో 1వ తారీఖు తెల్లవారుజామునే తలుపుతట్టి వలంటీర్లు పింఛన్లు ఇచ్చేవారు. చంద్రబాబు కోర్టుల్లో కేసులు వేయించాడంటగా.. మాకు ఇంటి దగ్గరకొచ్చి పింఛన్ ఇవ్వడం లేదు. పింఛన్ కోసం ఎండలో వచ్చి బ్యాంకు దగ్గర పడిగాపులు కాస్తున్నా. గంటల కొద్దీ లైన్‌లో నిలబడాలంటే వయసు సహకరించడం లేదు. ముసలోళ్లపై కక్ష గట్టిన చంద్రబాబుకు మా ఉసురు తగలకపోదు.
– దిబ్బమ్మ, నాగెళ్లముడుపు, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా

ముసలివాళ్లపైనా మీ ప్రతాపం



ప్రతినెలా 1వ తేదీన వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవారు. గత నెల సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకున్నాం. ఈ నెల బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చింది. మండుటెండలో ఎలా వెళ్లగలం. చంద్రబాబు, ఆయన మనుషులు చేసిన ఫిర్యాదుతో వలంటీర్ల సేవలు అందకుండా పోయాయి. ముసలివాళ్లపై ఇలా అక్కసు చూపడం తగదు. మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారికి ఉసురు తగులుతుంది.
– పెనర పోలమ్మ, పాలమెట్ట, వీరఘట్టం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

చంద్రబాబు ఏం కిరికిరి చేసినాడో



నా వయసు 70 ఏళ్లు పైనే. పింఛన్ తీసుకోలేకపోతున్నా. ఈ నెల పింఛన్ బ్యాంకులో జమ చేసినారంట. అక్కడికెళ్లాలంటే.. రెండు కిలోమీటర్లు నడిచి హైవే కాడికి పోవాల. ఆటి నుంచి బస్సో, ఆటోనో ఎక్కి మళ్లీ 5 కిలోమీటర్ల దూరంలోని వెల్దుర్తి మండల కేంద్రానికి పోవాల. అక్కడి నుంచి 20 కిలోమీటర్ల దూరం బస్సులో డోన్‌కి పోవాల. అక్కడ బ్యాంకులో పింఛన్ జమ చేసి ఉంటే సరి. లేదంటే నేను ఎన్ని తిప్పలు పడాలో. ఎన్నికల సమయంలో మళ్లీ ఆ చంద్రబాబు ఏం కిరికిరి చేసినాడో ఏమో పింఛన్ తీసుకోవడానికి ఈ ఎండల్లో సచ్చి బతుకుతున్నాం
– సుబ్బయ్య, అల్లుగుండు గ్రామం, వెల్దుర్తి మండలం, కర్నూలు జిల్లా

పింఛన్ కోసం తిరగలేక అల్లాడుతున్నాం



వృద్ధాప్య పింఛన్‌ను ప్రతి నెలా ఇంటికే వచ్చి ఇచ్చేవారు. అయితే చంద్రబాబు కుట్ర ఫలితంగా ఇప్పుడు ఎక్కడెక్కడో తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. పింఛన్ కోసం సచివాలయానికి వెళ్తే ఇక్కడ కాదు.. బ్యాంకులో జమవుతుందన్నారు. దుత్తలూరులోని యూనియన్ బ్యాంక్‌కు వెళ్తే నగదు జమ కాలేదని తెలిపారు. ఈ రోజంతా ఇలానే గడిచిపోయింది. ఎండలో అవస్థలు పడాల్సి వచ్చింది. ముసలోళ్లను ఇంత ఇబ్బందికి గురిచేసిన వారికి తగిన బుద్ధి చెప్తాం.
– దుగ్గినబోయిన పెద్దగురవయ్య, చింతలగుంట, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఎటువంటి 'చార్జీ'లు లేకుండానే పింఛన్ ఇవ్వండి

- బ్యాంక్‌లకు ఎస్ఎల్‌బీసీ ఆదేశం
- 74,399 మందికి ఇంటి వద్దకే పింఛన్లు

సాక్షి,అమరావతి: ఎన్నికల సంఘం ఆదేశాలతో అవ్వాతాతల పింఛన్ సొమ్మును వారి బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పింఛన్ సొమ్మును ఎలాంటి చార్జీలకు మినహాయించుకోకుండా ఇవ్వాలని బ్యాంక్‌లను రాష్ట్ర బ్యాంకర్ల సంఘం (ఎస్ఎల్‌బీసీ) ఆదేశించినట్లు సెర్ప్ అధికారులు గురువారం తెలిపారు. అవ్వాతాతలు తమ బ్యాంక్ అకౌంట్‌లను చాలా కాలంగా ఉపయోగించని కారణంగా ఆ ఖాతాలో మినిమం బ్యాలెన్స్ లేదు. దీంతో ఆయా అకౌంట్లకు బ్యాంక్‌లు చార్జీలు విధిస్తున్నాయి. దీనిపై దృష్టి పెట్టిన ప్రభుత్వం..అవ్వతాతలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వారు పింఛన్ డబ్బులు డ్రా చేసుకునే సమయంలో ఎటువంటి చార్జీలను బ్యాంక్‌లు తీసుకోకుండా చర్యలు తీసుకుంది. కాగా, మొత్తం లబ్ధిదారులు 65.94 లక్షల మందిలో 48.92 లక్షల మందికి వారి బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, వారందరి బ్యాంక్ ఖాతాల్లో బుధవారమే అధికారులు డబ్బులు జమ చేయగా, అందులో 74,399 మందికి వారి సాంకేతిక కారణాలు కారణంగా సొమ్ము జమ కాలేదు. వీరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పింఛన్ అందేలా వారి ఇళ్ల వద్దనే పింఛన్ పంపిణీకి చర్యలు తీసుకుంటామని సెర్ప్ అధికారులు తెలిపారు. కాగా, మే నెలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 65,49,864 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ నిమిత్తం రూ.1,945.39 కోట్లు ప్రభుత్వం విడుదల చేయగా గురువారం సాయంత్రం వరకు డీబీటీ విధానంలో 48.92 లక్షల మంది లబ్ధిదారులలో 48.17 లక్షల మందికి వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. దివ్యాంగులు, మంచం/వీల్‌చైర్‌కు పరిమితమైన వారిలో 16.57 లక్షల మందికి వారి ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయాలని నిర్ణయించగా, అందులో 15.13 లక్షల మందికి గురువారం నాటికి పంపిణీ పూర్తయినట్లు వివరించింది. డీబీటీ విధానంలో 98.47% మందికి, లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేసేవారిలో 91.34% మందికి పంపిణీ పూర్తయినట్లు పేర్కొంది.

పింఛన్ కోసం.. నలుగురు మృత్యువాత

- డబ్బులు తెచ్చుకునేందుకు వెళ్లి వడదెబ్బతో ముగ్గురు..
- ఎలా తెచ్చుకోవాలో తెలీక చింతిస్తూ మరొకరు..
- చంద్రబాబు, నిమ్మగడ్డపై శాపనార్థాలు పెడుతున్న బాధిత కుటుంబ సభ్యులు

సాక్షి నెట్‌వర్క్: అవ్వాతాతలు, వృద్ధులు, వితంతువులు తదితరుల ఇళ్లకే వెళ్లి ప్రతీనెలా ఠంఛనుగా ఒకటో తేదీ పొద్దున్నే వలంటీర్ల ద్వారా పింఛన్లను అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానంపై టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి అక్కసుకు వారు బలవుతున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ మైలేజీ వస్తుందేమోనన్న దుగ్ధతో కూటమి పార్టీలు ఎన్నికల సంఘానికి పదేపదే ఇచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దీంతో గత నెలలో సచివాలయాల వద్ద ఇవ్వగా దీనిపైనా కూటమి అభ్యంతరాలు చెప్పడంతో ఈనెల బ్యాంకుల్లో పింఛన్ మొత్తం జమచేయమని ఈసీ ఆదేశించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు ఖాతాలున్న వారికి బ్యాంకుల్లో పింఛన్లను జమచేసింది. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకులకు తరలివెళ్లిన అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు భగభగలాడుతున్న మండుటెండల్లో నానా అవస్థలు పడ్డారు. ఇలా ఎండలకు తాళలేక వడదెబ్బతో ముగ్గురు మృత్యువాత పడగా మరొకరు పెన్షన్ ఎలా తెచ్చుకోవాలో తెలీక చింతిస్తూ మరణించారు. వివరాలివీ..

చిత్తూరులో జిల్లాలో స్పృహతప్పి..



చిత్తూరు జిల్లా కార్వేటి నగరం పరిధిలోని పద్మసరస్సు ఎస్టీ కాలనీకి చెందిన చిన్నముత్తయ్య (గోపాలయ్య) మామిడి తోటలో కాపలాదారు. పింఛన్ కోసం బ్యాంకుకు వెళ్లి తిరిగి వస్తుండగా జీలగల్లు ప్రాంతంలో ఎండ వేడికి తాళలేక స్పృహతప్పి పడిపోయాడు. స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

పెన్షన్ కోసం చింతిస్తూ..



ఇన్నాళ్లూ ఇంటికే వచ్చిన పింఛన్ సొమ్ము బ్యాంకులో జమకావడంతో ఎలా తెచ్చుకోవాలో తెలీక శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెమళ్లదిన్నె ఎస్టీ కాలనీకి చెందిన రాగి తిరుపాలమ్మ (75) చింతిస్తూ గురువారం మృతిచెందింది. తిరుపాలమ్మ బుధవారం పింఛను డబ్బుల కోసం సచివాలయం వద్దకు వెళ్లగా బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు సమాచారం ఇచ్చారు. కానీ, డబ్బులు చేతికి అందలేదనే దిగులుకు తోడు ఆ డబ్బుల్ని ఎలా తెచ్చుకోవాలో తెలీక చింతిస్తూ తెల్లవారుజామున ప్రాణాలు విడిచింది.

పింఛను తీసుకున్న పది నిమిషాలకే వడదెబ్బ..

అన్నమయ్య జిల్లా పెనగలూరుకు చెందిన బుజ్జమ్మ (60) బ్యాంకులో పింఛన్ తీసుకుని ఇంటికి బయల్దేరుతుండగా ఎండవేడిమి తాళలేక దారిలోనే కుప్పకూలింది. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే మరణించింది.

బ్యాంకు బయటే కుప్పకూలి..



తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొటాలకు చెందిన వెంకట నాగులు (72) తన ఖాతాలో పింఛను డబ్బులు జమకావడంతో ఏ.రంగంపేటలోని బ్యాంకుకు వెళ్లాడు. ఎండ వేడిమికి తట్టుకోలేక బ్యాంకు వెలుపల గుండెపోటుతో కుప్పకూలిపడిపోయాడు. తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

మోసాల బాబు మరో అబద్ధం

స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తానంటున్న చంద్రబాబు నాయుడు

ఆచరణ సాధ్యం కాని హామీ అంటున్న నిపుణులు.. జీఓ-117 రద్దుచేస్తే ప్రభుత్వ విద్య నిర్వీర్యం



సాక్షి, అమరావతి: నిజం చెప్పకపోవడం.. మాట మీద నిలబడకపోవడం టీడీపీ అధినేత చంద్రబాబుకు పుట్టుకతో వచ్చిన సహజ లక్షణం. అందుకే ఆయన ఎన్నికలొచ్చిన ప్రతీసారి అలవోకగా ఎడాపెడా హామీలిచ్చేస్తూ ఉంటారు. ఈసారి కూడా అలాంటివి ఎన్నో ప్రకటించారు. అందులో మూడ్రోజుల క్రితం ఆయన ప్రకటించిన మేనిఫెస్టోలో 'స్కూలుకి వెళ్లే ప్రతీ విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు' అన్న ఓ అబద్ధపు హామీ కూడా ఇలాంటిదే. నిజానికి.. ఇది ఏ విధంగా చూసినా ఆచరణ సాధ్యంకాదంటున్నారు ఆర్థిక నిపుణులు. ఈ స్థాయిలో రాష్ట్రంలోని 82.29 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేలు చొప్పున ఇవ్వాలంటే రాష్ట్ర బడ్జెట్‌లో భారీ మొత్తాన్నే ఈ ఒక్క పథకానికే ఖర్చుచేయాల్సి ఉంటుందని వారు అంచనా వేస్తున్నారు. టీడీపీ మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన ఈ హామీని వారు వట్టి మాటగా కొట్టిపడేస్తున్నారు. ఏ జిల్లాలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారో చెబుతూ ఏటా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వానికి 'యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్' (యూడైస్) కింద నివేదికను అందజేస్తుంటాయి. దీని ప్రకారం 2023–24 విద్యా సంవత్సరంలో పాఠశాల స్థాయిలో 1–10 తరగతుల్లో 71,77,637 మంది, ఇంటర్మీడియట్‌లో 10,52,221 మంది కలిపి మొత్తం 82,29,858 మంది విద్యార్థులున్నారు. టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా వీరందరికీ రూ.15 వేల చొప్పున ఇవ్వాలంటే ఏడాదికి అక్షరాలా రూ.1,23,44,78,70,000లు అవసరమవుతుంది. సులభంగా చెప్పాలంటే రూ.1,234 వేల కోట్లకు పైగా ఇవ్వాలి. అంటే.. ప్రస్తుత ప్రభుత్వం ఏటా అమ్మఒడి కింద రూ.6,452 కోట్లు ఖర్చుచేస్తుండగా, దీనికి రెండింతలు ఇస్తానని చంద్రబాబు అలవోకగా ఓ అందమైన అబద్ధపు హామీని ఇచ్చిపడేశారు.

ప్రభుత్వ విద్యపై చంద్రబాబు కక్ష..

వాస్తవానికి.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి, కార్పొరేట్ విద్యా సంస్థలకు చంద్రబాబునాయుడు కొమ్ముకాశారు. 2014–19 మధ్య సుమారు 6 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేశారు. పేదలకు ఉచిత విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రభుత్వ బడుల్లో సదుపాయాలు ఉండవని, వాటిని కల్పించే పరిస్థితి లేదని చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో బహిరంగంగా ప్రకటించారు. డబ్బున్న వారు ప్రైవేటు స్కూళ్లల్లో చదువుకోవాలని ఓ ఉచిత సలహా ఇచ్చారు. ఇలాంటి వ్యక్తి బడికి వెళ్లే పిల్లలకు రూ.15 వేలు ఇస్తానని ప్రకటించడం ఒక ఎత్తయితే.. 117 జీఓను రద్దుచేస్తానని ప్రకటించడం విడ్డూరంగా ఉందని విద్యావేత్తలు అంటున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వ స్కూళ్లలోని విద్యార్థులు విద్యకు దూరం కావడం ఖాయం. ఇక గతంలో ఒక స్కూలుకు మంజూరైన పోస్టులను పిల్లలున్నా లేకున్నా కొనసాగించే పరిస్థితి ఉండేది. కానీ, జాతీయ విద్యా విధానం–2020 ప్రకారం బడిలో పిల్లల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలి. ఈ నేపథ్యంలో.. తక్కువ విద్యార్థులు, ఎక్కువమంది ఉపాధ్యాయులున్న పాఠశాల నుంచి ఎక్కువ విద్యార్థులున్న స్కూలుకు వారిని బదిలీ చేసేందుకు వీలుగా 2022 జూన్‌లో జీఓ–117 తీసుకొచ్చింది. దీంతో పోస్టులను రద్దుచేయకుండా అదనపు ఉపాధ్యాయులను ఎక్కువమంది పిల్లలున్న స్కూలుకు బదిలీ చేయవచ్చు. పేద విద్యార్థులకు ఎంతో మేలుచేసిన ఈ జీఓను ఉపాధ్యాయ వర్గాలూ స్వాగతించాయి. ఫలితంగా.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు అందుబాటులోకి వచ్చారు. కానీ, చంద్రబాబు మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు 117 జీఓను రద్దుచేస్తే.. ప్రభుత్వ విద్య నాశనం కావడంతో పాటు, విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న సాకుతో పాఠశాలలను మూసివేసేందుకు ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేసేందుకు ఆస్కారం ఉంది.

జగన్ సర్కారులో విద్యా సంస్కరణలకు ప్రాధాన్యం

2019లో ప్రభుత్వం ఏర్పాటుచేశాక సీఎం జగన్ ప్రభుత్వ విద్యపై దృష్టిపెట్టారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలన్న సమున్నత లక్ష్యంతో అంగన్‌వాడీ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా.. జాతీయ విద్యా విధానం –2020 ప్రకారం కరిక్యులమ్‌లో మార్పులు చేశారు. ఉదా..

- ఒకటో తరగతి నుంచి ఇంగ్లిష్ మీడియం అందుబాటులోకి తేవడంతో పాటు విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు, తెలుగు–ఇంగ్లిష్ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని ప్రభుత్వం ఉచితంగా అందించింది.
- ప్రతి పేదింటి బిడ్డను బడికి పంపించాలని, ఇలా పిల్లలను బడికి పంపించిన ప్రతి తల్లికి ఏటా రూ.15 వేల చొప్పున ఇస్తామని 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన 'అమ్మఒడి' పథకాన్ని అమలుచేసింది.
- విద్యార్థి తప్పనిసరిగా బడిలో ఉండేలా చూసేందుకు 75 శాతం హాజరు తప్పనిసరి చేసింది.
- కోవిడ్ రెండేళ్లు మినహా మిగిలిన సంవత్సరాల్లో హాజరును పరిగణనలోకి తీసుకుని నాలుగు పర్యాయాలు రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమచేసింది.

సగటున ఏటా రూ.6,452 కోట్లు జమ

ఈ పథకం కింద 2019–20లో 42,33,098 మంది తల్లులకు రూ.6349.6 కోట్లు, 2020–21లో 44,48,865 మంది తల్లులకు రూ.6,673.4 కోట్లు, 2021–22లో 42,62,419 మందికి రూ.6,393.6 కోట్లు, 2022–23 విద్యా సంవత్సరంలో 42,61,965 మంది తల్లులకు రూ.6,392.9 కోట్లు.. ఇలా మొత్తంగా రూ.25,809.50 కోట్లు అందించింది. అంటే.. సగటున ఏడాదికి రూ.6,452.37 కోట్లు తల్లుల ఖాతాల్లో జమచేసింది. అలాగే, 2024 మేనిఫెస్టోలో రూ.15వేల అమ్మఒడి మొత్తాన్ని రూ.17 వేలకు పెంచి అమలుచేయనుంది. కానీ, చంద్రబాబు మాత్రం ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా వారందరికీ ఇస్తానంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు.

'పంపుసెట్ల'నూ కాపీ కొట్టేసిన బాబు!

సీఎం జగన్ పాలనలో వ్యవసాయానికి నాణ్యమైన పంపుసెట్లు


ఎనర్జీ ఎఫిషియెంట్ సబ్‌మెర్సిబుల్ మోటార్

సాక్షి, అమరావతి: వ్యవసాయమే దండగన్న చంద్రబాబు పాలనలో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల వ్యవసాయ మోటార్లు పదే పదే కాలిపోయేవి. సరిగ్గా విద్యుత్ సరఫరా లేక.. నీరు అందక పంటలు ఎండిపోయేవి. అదే చంద్రబాబు ఇప్పుడు వ్యవసాయ పంపుసెట్ల నాణ్యత పెంచుతానంటూ కూటమి మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అది కూడా.. ఇప్పటికే వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాన్ని కాపీ కొట్టేసి మరీ తన మేనిఫెస్టోలో పెట్టుకున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం అనేక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పంపుసెట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. వ్యవసాయంతో పాటు మున్సిపాలిటీలు, తిరుమల తిరుపతి దేవస్థానాల్లో కూడా విద్యుత్ ఆదా చేయగల స్టార్ రేటెడ్ పంపుసెట్లు అమర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లను అమర్చడం ద్వారా పంపుసెట్ల జీవిత కాలాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంది.

కొత్త సాంకేతికతతో మోటారు తయారీ..

వైఎస్ జగన్ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇంటీరియర్ పర్మినెంట్ మాగ్నెట్ సింక్రోనస్ మోటర్(ఐపీఎంఎస్ఎం) సాంకేతికతతో 'ఎనర్జీ ఎఫిషియెంట్ సబ్‌మెర్సిబుల్ మోటార్'ను ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ తయారు చేసింది. దీని ద్వారా విద్యుత్‌ను భారీగా ఆదా చేయవచ్చు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ(బీఈఈ) నిధులతో తొలుత కొన్ని వ్యవసాయ పంపుసెట్లలో ఐపీఎంఎస్ఎం సాంకేతికత ప్రయోగాత్మక అమలుకు ఏపీఈపీడీసీఎల్ శ్రీకారం చేపట్టింది. ఐపీఎంఎస్ మోటార్లు సంప్రదాయ ఎలక్ట్రిక్ మోటార్లకు ప్రత్యామ్నాయం. పవర్ ఫ్యాక్టర్ మెరుగుదలకు, మోటారు మన్నికను పెంచడానికి దోహదపడతాయి. సంప్రదాయ మోటారు జీవిత కాలం సుమారు పదేళ్లు కాగా.. ఐపీఎంఎస్ మోటారు సుమారు 18 ఏళ్ల నుంచి 20 ఏళ్ల వరకూ పనిచేస్తుంది. ఇండక్షన్ మోటారుతో పోల్చుకుంటే 30 శాతం తక్కువ విద్యుత్‌ను వినియోగిస్తుంది.

టీటీడీ, మున్సిపాలిటీల్లోనూ విద్యుత్ ఆదా పంపుసెట్లు

ప్రపంచ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యుత్ సామర్థ్య సాంకేతికతలను వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనివల్ల.. విద్యుత్ బిల్లులపై చేస్తున్న వ్యయంలో దాదాపు 10 శాతం ఆదా అయ్యే అవకాశముందని టీటీడీ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగా టీటీడీలోని పాత పంప్‌సెట్ల స్థానంలో ఈ ఇంధన సామర్థ్య పంపుసెట్లను అమర్చుతోంది. అలాగే ప్రస్తుతం మున్సిపాలిటీల్లో వినియోగిస్తున్న మోటార్ల స్థానంలో విద్యుత్‌ను ఆదా చేయగల స్టార్ రేటెడ్ పంపుసెట్లను అమర్చేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం పూనుకుంది. దీనిపై మున్సిపల్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించింది. మరోవైపు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ద్వారా వ్యవసాయ మోటార్ల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించే వెసులుబాటు కలిగింది. ఇప్పటికే వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఫీడర్లను ఆధునీకరించింది. వాటి ద్వారా మోటార్లకు వెళ్లే విద్యుత్‌లో ఇంకా ఏవైనా లోపాలుంటే స్మార్ట్ మీటర్ల ద్వారా తెలుసుకుని వెంటనే సరిచేయడం ద్వారా పంపుసెట్ల నాణ్యత పెరుగుతోంది. సీఎం జగన్ ప్రభుత్వం రైతుల కోసం ఇంత చేస్తుంటే.. అధికారంలో ఉండగా ఏమీ చేయని చంద్రబాబు ఇప్పుడు మోసపూరిత హామీలతో మరోసారి రైతులను, ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు.

ఇంటింటికీ 'జగన్ కోసం సిద్ధం'

▶ మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభల్లో పాల్గొంటున్నారని, పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపారని తెలిపారు. తాజాగా 47 వేలకు పైగా బూత్‌స్థాయి కమిటీలు 'జగన్ కోసం సిద్ధం' అంటూ గడపగడపకూ వెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గతంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలోనూ ప్రతి గడపను పలకరించామన్నారు. ఆ కుటుంబాలన్నీ తమ నాయకుడు జగనే అని చెప్పాయన్నారు. గడప గడపకూ కార్యక్రమంలోనూ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించామని తెలిపారు. తాజా కార్యక్రమం ద్వారా మరోసారి సీఎం జగన్ ఎందుకు కావాలో వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి బూత్‌స్థాయిలో 1 ప్లస్ 10 విధానంలో ఒక ప్రెసిడెంట్, 10 మంది సభ్యులు పాల్గొంటారన్నారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ విభిన్నమైన, అభ్యుదయ ఆలోచనలతో సమాజ దిశను మార్చిన నాయకుడని చెప్పారు. బలహీన వర్గాలను కూడా సంపన్నవర్గాలకు దీటుగా మలిచారని తెలిపారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్ చేసిన మంచిని, భవిష్యత్తు కోసం తీసుకొచ్చిన తాజా మేనిఫెస్టోలోని అంశాలను పార్టీ నాయకులు, స్టార్ క్యాంపెయినర్లతో కలిసి ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తీసుకెళ్తామన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ రెండు ఓట్లూ ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరతామన్నారు. సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం అందించే ప్రతి పథకం వివరాలతో క్యాలెండర్ రూపంలో మేనిఫెస్టోను ఇంటింటికీ ఇస్తామని వివరించారు. చంద్రబాబులా మేనిఫెస్టోను పక్కన పడేయడం కాకుండా.. ఒక ప్రామాణికతతో రికార్డెడ్‌గా ఉండేందుకే ప్రతి ఇంటికీ పంపిస్తున్నట్లు చెప్పారు. తద్వారా హామీలను అమలు చేయకపోతే నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుందని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత కూడా సీఎం జగన్ సచివాలయాలు, ఇతర కార్యాలయాల్లో మేనిఫెస్టో అందుబాటులో పెట్టారన్నారు.

ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు

వైఎస్సార్‌సీపీ తరఫున 12 మంది స్టార్ క్యాంపెయినర్లను ఎంపిక చేశామని, ఇతర పార్టీలకు ఉన్నట్లు వీరు సినీ హీరోలు కాదని, సామాన్య ప్రజల్లోంచి వచ్చారని చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వివిధ సామాజిక వర్గాల నుంచి ఎంపిక చేశామన్నారు.

జగన్ కోసం సిద్ధం బస్సులు ప్రారంభించిన సజ్జల


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న సజ్జల

వైఎస్సార్‌సీపీ ఎన్నారైలు సమకూర్చిన జగన్ కోసం సిద్ధం బస్సులను సజ్జల రామకృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ విజయమే ప్రతి ఇంట్లో గెలుపులా ప్రజలు భావిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ విజయం కోసం సిద్ధం బస్సులు ఏర్పాటు చేసిన ఎన్నారైలకు సీఎం జగన్ తరపున, పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ తరపున పనిచేస్తున్న ఎన్నారైలు వికృత చేష్టలకు పాల్పడుతున్నారని తెలిపారు. కోమటి జయరాం అనే ఎన్నారై అహంకారంతో ఓటర్లను కొనాలని భావించడం సిగ్గుచేటన్నారు. రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమని సీఎం జగన్ నిత్యం చెబుతారని వివరించారు. రాజకీయం అంటే డబ్బు అని చాలా మంది భావిస్తుంటారన్నారు. నాయకుడిని బట్టి ప్రజలు ఉంటారని తెలిపారు. సీఎం జగన్ ప్రజలకు మేలు చేస్తారు కాబట్టి వైఎస్సార్‌సీపీకి మద్దతిచ్చే ఎన్నారైలు కూడా ప్రజలకు మేలు చేయడానికి ముందుకొచ్చారని తెలిపారు. నాలుగు బస్సుల్లో స్టార్ క్యాంపెయినర్లు పనిచేస్తారని అన్నారు. వైఎస్సార్‌సీపీ గ్లోబల్ ఎన్నారై కన్వీనర్ వెంకట్ మేడపాటి మాట్లాడుతూ.. సీఎం జగన్ విధానాలు, కార్యక్రమాలతో రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించి, ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ బస్సు యాత్ర లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై సీఎం జగన్ దృష్టి సారిస్తున్నారని వైఎస్సార్‌సీపీ సింగపూర్ కన్వీనర్ దువ్వూరు మురళీకృష్ణారెడ్డి చెప్పారు. వైఎస్సార్‌సీపీ యూఎస్ఏ ప్రతినిధి పందుగాయల రత్నాకర్, రాజామణి(యూఎస్ఏ), సుజాత(కెనడా), కోటిరెడ్డి (సింగపూర్), కార్తీక్ యల్లాప్రగడ (నెదర్లాండ్స్), మన్‌మోహన్ (యూకే), కుదీర్(యూఎస్ఏ), గోవింద నాగరాజు, మర్రి కల్యాణ్ (కువైట్), వినోద్ పేరూరి (ఐర్లాండ్), బాజిబాబ(మలేషియా), సూర్య (ఆస్ట్రేలియా), కృష్ణ కోడూరు (యూఎస్ఏ) సహా వందలాది ఎన్నారైలు, పార్టీ నేతలు చల్లా మధు, పుత్తా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే జీవితం చీకటే

- టీడీపీ కూటమి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట.. బూతుపత్రం
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: టీడీపీ కూటమి మేనిఫెస్టోలో బాబు ఎప్పటిలానే అలవికాని హామీలు ఇస్తే.. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో తమ ప్రభుత్వం ఏమి చేయగలదో వాటిని మాత్రమే సీఎం వైఎస్ జగన్ పెట్టారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థిక వెసులుబాటు ఉంటే ప్రజలకు మరింతగా మంచి చేయడానికి సీఎం జగన్ ఎప్పుడూ వెనుకాడరని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏడాదికి రూ. 70 వేల కోట్లతో 99 శాతానికి పైగా అమలు చేశారని, కోవిడ్ సంక్షోభంలోనూ రెండేళ్లూ ఏ పథకాన్నీ ఆపలేదన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రాన్ని శ్రీలంకగా మారుస్తున్నారని అన్న బాబే టీడీపీ మేనిఫెస్టోలో అడ్డగోలు హామీలిచ్చారన్నారు. వాటిని అమలు చేయాలంటే ఏడాదికి రూ.1.70 లక్షల కోట్లకుపైగా అవసరమవుతాయని, అదనపు రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడంలేదన్నారు. టీడీపీ మేనిఫెస్టో అబద్ధాల పుట్ట, బూతుపత్రం అని, పొరపాటున బాబుకు ఓటేస్తే కొంప కొల్లేరవుతుందని, ప్రజల జీవితాలతో చెలగాటమాడతాడని, మళ్లీ చీకటి రోజులు తెస్తాడని చెప్పారు. 1999 ఎన్నికల్లో కోటి మందికి ఉపాధి, 35 లక్షల ఇళ్లు నిర్మిస్తానని బాబు హామీ ఇచ్చారని, 2014లో రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు, రూ.14,205 కోట్ల డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని, ఇంటికో ఉద్యోగం లేదా నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి.. ఇలా 650కిపైగా హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఒక్కటీ చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామంటున్నారని, నిరుద్యోగులంటే ఎవరంటే స్పష్టత ఇవ్వరన్నారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామంటున్నారని, అర్హతలేమిటో చెప్పరన్నారు. ఇలా బాబు ఇచ్చే ప్రతి హామీ అస్పష్టమేనన్నారు. అధికారంలోకి వస్తే అర్హతల పేరుతో కోతలు పెట్టి, ఎగ్గొట్టడం బాబుకు అలవాటేనన్నారు. అందుకే టీడీపీ మిత్రపక్షమైన బీజేపీ ఆ మేనిఫెస్టోను ముట్టుకోవడంలేదన్నారు. బీజేపీ జాతీయ స్థాయిలో మేనిఫెస్టో విడుదల చేస్తుందని, రాష్ట్రాలకు విడుదల చేయదని బాబు సమర్థించుకున్నారని, అదే నిజమైతే అరుణాచల్‌ప్రదేశ్, సిక్కింలకు ప్రత్యేక మేనిఫెస్టోలను ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు.

ప్రజలపై బాబుకు కోపం

2019 ఎన్నికల్లో చిత్తుగా ఓడించారనే కోపంతోనే బాబు ప్రజలకు నరకం చూపిస్తున్నారని, పింఛన్ల పంపిణీలో వృద్ధులను అష్టకష్టాలు పెడుతున్నారని చెప్పారు. వలంటీర్లపై నిమ్మగడ్డ రమేష్‌తో ఫిర్యాదు చేయించి ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయకుండా అడ్డుకున్నారన్నారు. సచివాలయాల్లో పింఛన్లు ఇస్తుంటే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఈసీకి సూచించారని చెప్పారు. ఈసీ ఆదేశాల మేరకు బ్యాంకు ఖాతాల్లో వేసిన డబ్బులు తీసుకోవడానికి వెళ్లిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పాపం బాబుదేనన్నారు. పొరపాటున అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని నిప్పులకొలిమిగా మారుస్తానని బాబు చెప్పకనే చెప్పారని అన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తానని మోదీతో బాబు చెప్పించగలరా?

బీజేపీతో పొత్తుపెట్టుకున్న చంద్రబాబు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని ప్రధాని మోదీతో చెప్పించగలరా అని సజ్జల నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు భూములపై సర్వ హక్కులు కల్పించే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రూపకల్పనకు 2019లో నీతి ఆయోగ్ ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమిటీ ఇచ్చిన ముసాయిదాను చట్టంగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచించిందని తెలిపారు. బాబు మాత్రం ఆ చట్టం ద్వారా సీఎం జగన్ భూములు లాగేసుకుంటారని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ యాక్ట్‌పై బాబు చేస్తున్న దుష్ప్రచారంపై బీజేపీ జాతీయ లేదా రాష్ట్ర నాయకత్వం వాటి వైఖరేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా చెబుతున్నారని, బాబేమో కొనసాగిస్తామంటున్నారని, దీనిపైనా బీజేపీ నేతల వైఖరిని చెప్పాలని అన్నారు.

క్లుప్తంగా...

6, 8 తేదీల్లో రాష్ట్రానికి ప్రధాని మోదీ

- రాజమండ్రి, అనకాపల్లి, రాజంపేట, విజయవాడలో పర్యటన



సాక్షి, అమరావతి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో రెండు రోజులు పర్యటించనున్నట్లు బీజేపీ రాష్ట్ర వర్గాలు తెలిపాయి. ఈ నెల 6వ తేదీన బీజేపీ పోటీ చేస్తున్న రాజమండ్రి, అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో, 8వ తేదీ రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో, అదేరోజు సాయంత్రం విజయవాడ నగరంలో ప్రధాని పర్యటన ఉంటుందని పేర్కొన్నాయి. ఇప్పటికే విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్‌సర్కిల్ వరకు 8వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు రోడ్ షో నిర్వహణ షెడ్యూల్ ఖరారైందని.. మిగిలిన మూడు ప్రాంతాల్లో ప్రధాని పర్యటన షెడ్యూల్‌పై రాష్ట్ర పార్టీలో చర్చ సాగుతున్నట్లు తెలిపాయి. నాలుగు ప్రాంతాల్లో పర్యటించే మోదీ కనీసం రెండు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నాయి.

ఉద్యోగులు ప్రభుత్వం వైపే

- ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి



తిరుపతి అర్బన్: ఉద్యోగులు ప్రభుత్వం వైపే ఉన్నారని ప్రభుత్వ సలహాదారు, ఏపీ ఎన్జీవో మాజీ అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులు ప్రభుత్వానికి దూరంగా ఉన్నారంటూ కొందరు చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిందని, ఆ కౌన్సిల్ ఏడాదిలో పలు మార్లు సమావేశమై ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. వారం రోజులుగా పీఎఫ్ బకాయిలను క్లియర్ చేశారని, అయితే కొంతమంది ఇంకా రూ.25వేల కోట్ల బకాయిలు ఉన్నాయనడం దారుణమన్నారు. 11వ పీఆర్సీ అరియర్స్ మాత్రమే పెండింగ్‌లో ఉందని, దాని క్లియరెన్స్‌కు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పెన్షన్ తగ్గిస్తున్నారనడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిందని, 1.35లక్షల మంది సచివాలయ ఉద్యోగులను నియమించిందన్నారు. సీపీఎస్ వల్ల ప్రభుత్వంపై ఎక్కువ భారం పడుతుందనే జీపీఎస్ తీసుకొచ్చారని వివరించారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచారని గుర్తుచేశారు. ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలిస్తున్నారని పేర్కొన్నారు. పాత జిల్లాలతోపాటు కొత్త జిల్లాలో పనిచేస్తున్న వారికి 16శాతం హెచ్‌ఆర్‌ఏ వర్తింపజేశారని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ రెండు నెలలు నుంచి ఆరు నెలలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు.

బాబు హామీలను గిరిజనులు నమ్మరు

- హనుమంత్ నాయక్

సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను గిరిజనులు నమ్మరని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2014లో గిరిజనులకు ఆయనిచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. సీఎం వైఎస్ జగన్ గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వడంతోపాటు అన్ని పోస్టులు భర్తీ చేశారని, గిరిజన సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబువి పచ్చి అబద్ధాలు

- కేంద్రం ప్రతిపాదన మేరకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు రూపకల్పన
- యజమానులకు పక్కాగా భూ హక్కులు కల్పించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం
- గ్రామసభలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే అమలు
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టీకరణ

విశాఖ సిటీ: 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత జిరాక్స్ కాపీ ఇస్తారనడం... తెల్లకాగితం మీద రిజిస్ట్రేషన్ చేస్తారనడం పూర్తిగా అవాస్తవాలు. కేంద్రం రూపొందించిన ముసాయిదా ప్రకారం మన రాష్ట్రంలోని ఏ ఒక్కరి ప్రయోజనాలకు భంగం కలగకుండా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రూపొందించాం. అందరి ఆమోదం తర్వాతే అమలుచేస్తాం. చంద్రబాబు మాయమాటలను ఎవరూ నమ్మవద్దు' అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన గురువారం విశాఖ లాసెన్స్‌బే కాలనీలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

కేంద్రం ప్రతిపాదనతోనే...

'దేశంలో సమగ్రమైన రిజిస్ట్రేషన్ విధానం కోసం కేంద్ర ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రూపొందించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఒక ముసాయిదా తయారుచేసింది. దానిప్రకారం మిగిలిన రాష్ట్రాల మాదిరిగానే ఏపీ కూడా కేంద్రం ఇచ్చిన ముసాయిదాకు తుది మెరుగులు దిద్ది రాష్ట్ర



ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు రూపొందించింది. రిజిస్ట్రేషన్‌శాఖలో కూడా కొన్ని సంస్కరణలు తీసుకురావాలని భావిస్తున్నాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై అసెంబ్లీలో మూడుస్లార్లు చర్చ జరిగింది. కేంద్రానికి పంపిన తర్వాత వారి సందేహాలను నివృత్తి చేశాం. ప్రస్తుతం ఈ యాక్ట్ కోర్టు పరిధిలో ఉంది. ఈ చట్టాన్ని అమలుచేసే ముందు సమగ్ర భూసర్వే పూర్తయిన ప్రతి గ్రామంలో మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడతాం. ఆ గ్రామంలో మొత్తం భూముల వివరాలు, వ్యక్తిగత, ప్రభుత్వ భూములు, వాటి హద్దులు.. ఇలా అన్నింటినీ ప్రజల ముందు పెడతాం. ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తంచేస్తే వాటన్నింటినీ సరిచేసిన తర్వాత వారి ఆమోదంతోనే ఆ గ్రామాన్ని చట్టం పరిధిలోకి తీసుకువస్తాం. ప్రజాభిప్రాయం సేకరించకుండా ఈ చట్టాన్ని అమలుచేయబోం. ఈ చట్టం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుంది. లిటిగెంట్లకు, దళారులకు మాత్రమే ఈ చట్టం కారణంగా నష్టం కలుగుతుంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టంగా చెప్పారు. ప్రజల ఆస్తికి ప్రభుత్వం జవాబుదారీ.' అని మంత్రి బొత్స చెప్పారు.

చంద్రబాబుకు దేవుడు ఆ అవకాశమివ్వడు

'ఆలూ లేదు.. చూలులేదు అన్న సామెతలా ఉంది చంద్రబాబు పరిస్థితి. చట్టం అమల్లోకే రాలేదు. అయినా ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తానని చెబుతున్నాడు. రద్దు చేయడానికి ఆ చట్టంలో ఉన్న తప్పేంటో చెప్పగలడా? అయినా చంద్రబాబుకు దేవుడు ఆ అవకాశం ఇవ్వడు. పచ్చ మీడియా కూడా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై అసత్య ప్రచారంచేసి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు పిచ్చి ప్రయత్నాలు చేస్తోంది. రిజిస్ట్రేషన్ తర్వాత జిరాక్సు కాపీలు ఇస్తారని ఎవడు చెప్పాడు రామోజీకి? ఎన్నికలు జరుగుతున్నాయి.. లేదంటే ఇలాంటి తప్పుడు రాతలు రాసి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నందుకు ఎల్లో మీడియాపై చర్యలు తీసుకునేవాళ్లం.' అని మంత్రి బొత్స చెప్పారు.

మోదీ బొమ్మ ఎందుకు లేదు?

'బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా 2014 ఎన్నికల్లో కలిసి పోటీ చేసినప్పుడు మేనిఫెస్టోలో మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, ఎన్టీఆర్ బొమ్మలు పెట్టారు. ఇప్పుడు చంద్రబాబు, పవన్ బొమ్మలు మాత్రమే ఉన్నాయి. మిగిలిన ఇద్దరు ఏమయ్యారు? కూటమిలోని పార్టీయే మీ మేనిఫెస్టోను అంగీకరించనప్పుడు ప్రజలు ఎందుకు పట్టించుకుంటారు చంద్రబాబు? దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక ట్రెండ్ సెట్ చేస్తున్నారు. ఆయన 2019, 2024లో తీసుకొచ్చిన మేనిఫెస్టోలు దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించాయి. 2014లో చంద్రబాబు 50పేజీల మేనిఫెస్టో ప్రింట్ చేశాడు. ఇప్పుడు ఐదు పేజీలకు దిగివచ్చాడు. ఈ కూటమి ముఠా... జగన్ మేనిఫెస్టోలోని అంశాలనే కాదు.. పేజీల సంఖ్యను సైతం కాపీ కొట్టింది.' అని మంత్రి బొత్స పేర్కొన్నారు.



ఎన్నికల తర్వాత చంద్రబాబు చేసే పని..

ఎన్నికలకు ముందు జనమే చేశారు

ఇదీ టీడీపీ మేనిఫెస్టో విలువ..

ఎన్నికలు పూర్తికాగానే మేనిఫెస్టోను పార్టీ వెబ్‌సైట్ నుంచి చంద్రబాబు మాయం చేయడం మనకు తెలిసిందే.. మేనిఫెస్టోకు ఆయన ఇచ్చే విలువ అదీ.. ఆయనకు అంత శ్రమ ఎందుకు అని ప్రజలు అనుకుంటున్నట్లుగా ఉంది ఈ ఫొటో చూస్తుంటే.. చంద్రబాబు ఎన్నికల తర్వాత చేసే పనిని జనం ఎన్నికలకు ముందే చేసేశారు. సభల్లో చంద్రబాబు గొప్పగా చెబుతున్న 'సూపర్ 6' మేనిఫెస్టో కాపీలను జనం ఇలా చెత్తకుప్పలో పడేసి చేతులు దులిపేసుకున్నారు. టీడీపీ– జనసేన మేనిఫెస్టోను బీజేపీయే కాదు ప్రజలు కూడా నమ్మడం లేదని ఈ ఫొటో రుజువు చేస్తోంది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని నెరణికి తండాలోని ఓ చెత్తకుప్పలో కనిపించిన టీడీపీ మేనిఫెస్టో పత్రాలివి. – ఆలూరు రూరల్

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనాన్ని తప్పుబట్టడం దారుణం

- కొన్ని ఉద్యోగ సంఘాలు ఇలా మాట్లాడటం ఎవరి మేలుకోసం?
- ఏపీ ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కె.వెంకటరామిరెడ్డి

సాక్షి, అమరావతి: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం సాహసోపేత నిర్ణయమని, దీన్ని కూడా కొన్ని ఉద్యోగ సంఘాల నేతలు తప్పుబట్టడం ఉద్యోగులకు మేలు చేయడానికా? చెడు చేయడానికా? అని ఏపీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కె.వెంకటరామిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఇలా మాట్లాడుతున్న వారి గురించి ఉద్యోగులు ఆలోచించాలని కోరారు. ఏ ఒక్క ఆర్టీసీ ఉద్యోగి కూడా విలీనం వల్ల నష్టపోయామని, విలీనం రద్దు చేయాలని అనలేదని, ప్రభుత్వ నిర్ణయం వల్ల వారికి మేలు జరిగితే.. కొన్ని సంఘాల నేతలు విమర్శించడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ప్రభుత్వం నామమాత్ర చర్యలకే అవకాశం ఉందని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం అది చేయలేదు.. ఇది చేయలేదు.. అంటూ ఆరోపించడం ఎవరికి మేలు చేయడానికో ఉద్యోగులు గ్రహించాలని సూచించారు. బిల్లుల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం ఫిబ్రవరిలో జరిగిన స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఒక షెడ్యూల్ ఇచ్చిందని, దానిప్రకారం చెల్లింపులు చేస్తోందని తెలిపారు. మార్చి 31లోపు జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ తదితర బిల్లులు కలిసి రూ.5,600 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రకారం చేశారని గుర్తుచేశారు. ఈఎల్ సరెండర్ బిల్స్ ఏప్రిల్, మేలో చెల్లిస్తామని చెప్పి ఆ ప్రకారం చెల్లిస్తున్నారని తెలిపారు. ఒక ఉద్యోగ



సంఘ నాయకుడు ఉద్యోగుల అవగాహన పేరుతో సమావేశాలు నిర్వహిస్తూ రోజూ ప్రభుత్వ అప్పుల గురించి, ప్రభుత్వ రెవెన్యూ ఆదాయం గురించి ఏవేవో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడుతున్న ఆ నాయకుడు.. సంక్షేమ పథకాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

దీనిపైనా అవగాహన కల్పించొచ్చుగా?

ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం సుమారు రూ.60వేల కోట్ల నుంచి 70వేల కోట్లు ఖర్చు చేస్తోందని.. అయితే ఈ సంక్షేమ పథకాల ఖర్చు రేపు రూ.1.50లక్షల కోట్లకు పెరిగితే అసలు ఉద్యోగులకు జీతాలు ఎలా వస్తాయి? దీనిపై ఆ నాయకుడు ఉద్యోగులకు ఎందుకు అవగాహన కల్పించడం లేదని నిలదీశారు. కొంత మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెచ్చగొట్టేయత్నం చేస్తున్నారని, అయితే గతంలో రెగ్యులర్ ఉద్యోగులకు పీఆర్సీ ఇచ్చిన రెండేళ్ల తర్వాతే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచారనే విషయం గుర్తులేదా.. అని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు రెగ్యులర్ ఉద్యోగులకు పీఆర్సీ ఇచ్చిన తేదీ నుంచే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచారని తెలిపారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా 10,177 మంది కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధీకరణకు అర్హులుగా తేల్చడంతోపాటు ఉత్తర్వులిచ్చి ఇప్పటికే 4,000 మందిని క్రమబద్ధీకరించారని, ఎన్నికల కోడ్ ముగియగానే మిగిలిన వారినీ క్రమబద్ధీకరిస్తారని, ఈ విషయంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

'ల్యాండ్ టైట్లింగ్'పై విపక్షాల రాద్ధాంతం అర్థరహితం

- ప్రస్తుతం ఆ చట్టం ఇంకా అమలుకాలేదు
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై విపక్షాల రాద్ధాంతం అర్థరహితమని, ప్రస్తుతానికి ఈ చట్టం అమలుకాలేదని, దీనిపై ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఈ చట్టంపై ఒక అభిప్రాయానికొస్తే అప్పుడు దీనిపై ఏపీ ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందన్నారు. ఈ–స్టాంపింగ్ విధానం టీడీపీ హయాంలో 2016లోనే పైలట్ ప్రాజెక్టుగా మొదలైందన్నారు. ఇక ఎన్నికల నేపథ్యంలో.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ఎల్లోమీడియా తప్పుడు రాతలు రాసి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోందని ఆయన ఆరోపించారు. దశాబ్దాలుగా రెవెన్యూ వ్యవస్థలో రికార్డుల అప్డేషన్ సక్రమంగా జరగలేదన్నారు. టీడీపీ హయాంలో వీటి నిర్వహణను అనుభవంలేని పంచాయతీ సెక్రటరీలకు అప్పజెప్పడంతో చాలా తప్పిదాలు జరిగాయన్నారు. ఇప్పుడు ఈ రికార్డుల్లో ఏమైనా మార్పులు చేర్పులు చేయాలంటే దరఖాస్తుదారుడు అనేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని ధర్మాన వివరించారు. వీటన్నింటి కోసం అనేక చట్టాల మీద ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఇక చట్టాల్లో కొన్ని కేంద్ర ప్రభుత్వం, మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేసినవి ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సవరణలు చేస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ చట్టంపై ఒక అభిప్రాయానికి వచ్చాకే రాష్ట్ర ప్రభుత్వం దీని అమలుపై ఒక నిర్ణయం తీసుకుంటుందని ధర్మాన స్పష్టంచేశారు.

పూర్తి వివరాల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై తప్పుడు ప్రచారం.. కేసు నమోదు

సాక్షి, అమరావతి: ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రిజిస్ట్రేషన్లశాఖ జారీచేసిన ఒక మెమోకు లింకు పెట్టి చేస్తున్న తప్పుడు ప్రచారంపై కేసు నమోదైనట్లు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు తెలిపారు. తమ శాఖలో అమలవుతున్న కార్డు ప్రైమ్ రిజిస్ట్రేషన్ల విధానానికి సంబంధించి జారీచేసిన మెమోను చూపించి దాని ద్వారానే ల్యాండ్ టైట్లింగ్ చట్టం అమలవుతోందంటూ సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్న విషయంపై డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు గురువారం తెలిపారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం అమలు తమ పరిధిలోకి రాదని, దాంతో తమ శాఖకు సంబంధం లేదని రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిచేసి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రాసేవన్నీ తప్పుడు వార్తలేనని ఒప్పేసుకున్న రామోజీ!

- సీఎం జగన్ బొబ్బిలి సభ సూపర్ హిట్.. కానీ జనం పలుచగా వచ్చినట్టు వక్రభాష్యం
- ఎండవేడికి తాళలేక 50 మంది సొమ్మసిల్లిపోయారని సబ్ హెడ్డింగ్.. వార్తలో 10మంది సొమ్మసిల్లినట్టు రాతలు

సాక్షి, అమరావతి: తాను రాసేది.. ప్రచురించేది తప్పుడు రాతలు, తప్పుడు కథనాలేనని ఒప్పేసుకున్నారు 'ఈనాడు' రామోజీరావు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభలకు రాష్ట్ర వ్యాప్తంగా జనం బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం బొబ్బిలి, పాయకరావుపేట, ఏలూరులలో సీఎం జగన్ నిర్వహించిన సభలకు సునామీలా జనం పోటెత్తడం చూసి ఓర్వలేకపోయారు. టీడీపీకి ఘోర పరాజయం తప్పదనే నిర్ణయానికి వచ్చిన రామోజీరావు యథేచ్ఛగా విషం చిమ్మారు. సీఎం జగన్ ప్రచార సభలకు జనం పలుచగా హాజరైనట్లుగా చిత్రీకరిస్తూ తప్పుడు కథనాన్ని గురువారం ఈనాడులో అచ్చేశారు. బొబ్బిలిలో కోట ఉత్తర ద్వారం వద్ద నిర్వహించిన సభకు జనం పోటెత్తారు. మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించి.. జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటామంటూ నినదించారు. ఇది రామోజీరావుకు మంటపుట్టించింది. బొబ్బిలి సభకు జనం పలుచగా హాజరైనట్లు వక్రీకరించిన రామోజీరావు.. ఎండవేడిమికి తాళలేక 50 మంది సొమ్మసిల్లిపడిపోయినట్లు సబ్ హెడ్డింగ్ పెట్టారు. కానీ.. కథనంలో మాత్రం 10 మంది సొమ్మసిల్లిపడిపోయినట్లు పేర్కొన్నారు. ఇంతకూ 50 మంది సొమ్మసిల్లిపడిపోయినట్లా.. లేక 10 మందా? అనేది తప్పుడు వార్త అచ్చేసిన రామోజీరావుకే ఎరుక. దీని ద్వారా తాను ప్రచురించేవన్నీ తప్పుడువార్తలేనని రామోజీరావే అంగీకరించినట్లయింది.

ఉద్యోగుల ఫ్రెండ్లీ సీఎం

▶ మొదటి పేజీ తరువాయి

రెండు డీఏలను కూడా వైఎస్ జగన్ సర్కారు చెల్లించడం ఇందుకు చిన్న ఉదాహరణలని చెబుతున్నారు.

చంద్రబాబుది కపట ప్రేమ

బాబు ప్రతి ఎన్నికలకు ముందు ఉద్యోగులపై కపట ప్రేమ చూపిస్తారని, అధికారంలోకి వస్తే నరకం చూపిస్తారని, ఈసారీ ఇదే ఎత్తుగడ వేశారని రాష్ట్ర సచివాలయ ఉద్యోగవర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వంలో ఉద్యోగులు వేళాపాళా లేకుండా పనిచేయాల్సి వచ్చేదని, వారి పట్ల చంద్రబాబుకు, టీడీపీ నేతలకు కనీస గౌరవం కూడా ఉండేదికాదని, తరచూ బెదిరింపులు, ఛీత్కరింపులతో అవమానాలు ఎదురయ్యేవని వివరించారు. ఉమ్మడి ఏపీలో పెన్షనర్లకు డీఏనే రద్దు చేసిన చరిత్ర చంద్రబాబుదని, 2019 ఎన్నికలకు ముందు డీఏలు ఎగ్గొట్టారని తెలిపారు. గతంలో చిరుద్యోగులు జీతాలు పెంచాలని ఎన్నిమార్లు కోరినప్పటికీ నాలుగున్నరేళ్లు పట్టించుకోని చంద్రబాబు.. గత ఎన్నికలకు ఆరు నెలల ముందు ఎన్నికల స్టంట్‌లో భాగంగా జీతాలు పెంచుతున్నట్లు ఉత్తర్వులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. ఇలా చంద్రబాబు పాలన అంటే ఉద్యోగులకు నరకమేనని చెబుతున్నారు.

జగన్ పాలనలో ఏ సమస్యా లేదు

గత ఐదేళ్లలో వైఎస్ జగన్ పాలనలో ఉద్యోగులకు అలాంటివి ఎప్పుడూ ఎదురు కాలేదని తెలిపారు.

ఆర్థిక ప్రయోజనాలిలా..

సీఎం జగన్ ఇచ్చిన మాట మేరకు ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చారు. వారి వేతనాల వ్యయం భారీగా పెరగడమే ఇందుకు నిదర్శనం. చంద్రబాబు హయాంలోకన్నా ఉద్యోగుల వేతనాల వ్యయం ఇప్పుడు రూ.11 వేల కోట్లకు పైగా పెరిగింది. పెన్షనర్ల వ్యయం రూ.6 వేల కోట్లకు పెరిగింది.

చంద్రబాబు హయాంలో

ఉద్యోగుల వేతనాల వ్యయం	రూ.38,995.33 కోట్లు
పెన్షనర్ల వ్యయం	రూ.15,220.97 కోట్లు

సీఎం వైఎస్ జగన్ హయాంలో

ఉద్యోగుల వేతనాల వ్యయం	రూ.50,882.58 కోట్లు
పెన్షనర్ల వ్యయం	రూ.21,183.88 కోట్లు



సీఎం సహా మంత్రులు, అధికారులు ఉద్యోగులను సమయం దాటి పనిచేయాలని ఎప్పుడూ కోరలేదు. పైగా, సీఎం జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వేలాది యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులపై పని ఒత్తిడి కూడా చాలా వరకు తగ్గిందని తెలిపారు. ఇప్పుడు ఉద్యోగులంతా చాలా ఉత్సాహంగా, ఆనందంగా పనిచేస్తున్నారని చెబుతున్నారు. వేతనాలు, పెన్షనర్లకు చెల్లింపులు కూడా ప్రతి నెలా 1 నుంచి 10వ తేదీలోగా చెల్లించారని ఉద్యోగ వర్గాలు తెలిపాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల డీఏలు, ఎర్న్‌డ్ లీవ్‌ల మంజూరులో కొంత జాప్యం అయింది తప్ప ఉద్యోగులకు, పెన్షనర్లకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని పేర్కొంటున్నాయి. సీఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మేరకు తొలి కేబినెట్ సమావేశంలోనే ఉద్యోగులు, పెన్షనర్లకు 27 శాతం మధ్యంతర భృతి మంజూరు చేసి, రూ.17,918 కోట్లు చెల్లించారని వివరిస్తున్నారు. 11వ వేతన సవరణ అమలు చేసి రూ.11,707 కోట్ల అదనపు వ్యయాన్ని ఈ ప్రభుత్వం భరించిందని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. ఉద్యోగ సంఘాలు అడగకుండానే సీఎం జగన్ 12వ పీఆర్సీని ఏర్పాటు చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన మాట మేరకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా వారి వేతనాలను కూడా పెంచారు. మధ్య దళారీల నుంచి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించారు. మరోవైపు వ్యవస్థలో అవినీతి తగ్గడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం పెరిగింది.

ఉద్యోగుల మేలు కోసమే జీపీఎస్

చంద్రబాబు సీఎంగా ఉండగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తేవాలని ఉద్యోగులు కోరగా, ఆయన ససేమిరా అన్నారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా జగన్ ఉద్యోగుల రిటైర్మెంట్ తరువాత చాలా తక్కువగా పెన్షన్ వస్తోందని గుర్తించి సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ తెస్తామని మాట ఇచ్చారు. అయితే కొన్ని రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేస్తామని ప్రకటించడమే కానీ, చేయలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో సీపీఎస్ ఉద్యోగులకు మేలు చేయాలనే తపనతో జగన్ సర్కారు సుదీర్ఘ కసరత్తు చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణాలను కూడా నిలబెట్టేలా జీపీఎస్‌ను రూపొందించింది. బేసిక్ జీతంలో 50 శాతం అంటే రూ.1 లక్ష జీతం ఉంటే రూ. 50 వేలు రిటైర్ అయిన తర్వాత పెన్షన్‌గా వస్తుంది. 82 ఏళ్ల వయస్సులో కూడా అదే స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండేలా ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్‌లు ఇచ్చేలా జీపీఎస్ రూపొందించారు. దీనిని ఉద్యోగ సంఘాలు స్వాగతించాయి. సీపీఎస్ కంటే జీపీఎస్ మేలన్నాయి. సీఎం జగన్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును కూడా 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పొడిగించారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని ఆర్టీసీ కారుణ్య నియామకాలనూ సీఎం జగన్ చేపట్టారు. ఇచ్చిన మాట మేరకు ఆర్టీసీలోని 55 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశారు. 10 వేలకుపైగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇస్తున్నారు. ఏపీ వైద్య విధాన పరిషత్‌లో ఉన్న 14,658 మందిని సొసైటీ నుంచి ప్రభుత్వంలోకి తీసుకొచ్చారు. ఇళ్లు లేని ప్రభుత్వ ఉద్యోగులకు సొంత జిల్లాల్లోనే ఇళ్ల స్థలాల ఖర్చులో 60 శాతం ప్రభుత్వం భరిస్తుందని తాజా మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

చిరుద్యోగులకూ మేలు చేసిన సీఎం జగన్

చిరుద్యోగులకూ సీఎం జగన్ మేలు చేస్తున్నారు. ప్రతిపక్ష నేతగా ఇచ్చిన మాట మేరకు అధికారంలోకి రాగానే దాదాపు అన్ని రంగాల్లో చిరుద్యోగుల జీతాలు పెంచారు. దీంతో గత ప్రభుత్వ హయాంలో రూ.1,100 కోట్లు ఉండే వీరి జీతాల ఖర్చు ఇప్పుడు రూ.3,300 కోట్లకు పెరిగింది. చిరుద్యోగుల పట్ల సీఎం జగన్‌కు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అంతే కాదు.. వారికి మరింత మేలు చేకూరుస్తూ మేనిఫెస్టో రూపొందించారు. నెలకు రూ.25 వేల వరకు జీతం పొందే ఆప్కాస్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు విద్య, వైద్యానికి, ఇళ్లకు సంబంధించిన అన్ని నవరత్నాల పథకాలను వర్తింపజేస్తామని తాజా మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అంటే జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు వైద్య రంగంలో నవరత్నాల పథకాలు వారికి అందుతాయి.

ప్రభుత్వ రంగాన్ని మూసివేయడంలో ఘనుడు చంద్రబాబు

ప్రభుత్వ రంగాన్ని మూసివేయడం, వీఆర్‌ఎస్ కూడా ఇవ్వకుండా గోల్డెన్ హ్యాండ్ షేక్ అంటూ ఉద్యోగులను ఇంటికి పంపేయడంలో చంద్రబాబుకు ఘనమైన చరిత్ర ఉంది. 2014–19 మధ్య సీఎంగా ఉన్న చంద్రబాబు శాశ్వత ఉద్యోగుల నియామకాలను ఉద్దేశపూర్వకంగా తగ్గించేశారు. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పరం చేసే ఆలోచన చేశారు. బాబు ఐదేళ్ల పాలనలో కేవలం 34 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులనే నియమించారు. ఉమ్మడి రాష్ట్రంలో 1999 నుంచి 2004 మధ్య సీఎంగా ఉండగా ఆల్విన్, నిజాం షుగర్స్, రిపబ్లిక్ ఫోర్జ్, చిత్తూరు డెయిరీ, ప్రకాశం డెయిరీ వంటి 54 ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి, అతి తక్కువ ధరకు తన వాళ్లకు కట్టబెట్టారు. ఉద్యోగులను నడిరోడ్డుపై వదిలేశారు. మనసులో మాట పుస్తకంలో చంద్రబాబు చెప్పిన విషయాలను ఉద్యోగులు ఇంకా మరిచిపోలేదు. రాష్ట్రంలో 2,70,700 ఉద్యోగాల్లో 40.62 శాతం అదనంగా ఉన్నాయని రాశారు. శాశ్వత ఉద్యోగాల కాలపరిమితిని సమీక్షించాలన్నారు. 1996 – 97లోనే సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల్ని శాశ్వత ప్రాతిపదికన నియమించడం మానేశామంటూ తన ఘనకార్యాలను రాసుకున్నారు. కొత్త నియామకాలు చేపట్టకూడదని, కాంట్రాక్టు ప్రాతిపదికనే ఇవ్వాలని, సిబ్బందిని తగ్గించడానికి ఇది ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ఇంతేకాదు.. బాబు ఉద్యోగులను లంచగొండులుగా చిత్రీకరిస్తుంటారు. విద్యుత్ సంస్థ ఉద్యోగుల్లో 66 శాతం, పౌర సరఫరాల సంస్థలో 65 శాతం, రెవెన్యూలో 64 శాతం, పోలీసు శాఖలో 62 శాతం, స్థానిక సంస్థల్లో 52 శాతం అవినీతిపరులేనని తన పుస్తకంలో రాశారు. ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధికి, మరోసారి మోసం చేయడానికి ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారు.

● వైఎస్సార్ జిల్లా చాపాడు మండలం ఖాదర్‌పల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త యాపరావల్లి మహబూబ్‌బాషా (బొలెరో బాషా)ను ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద గురువారం టీడీపీకి చెందిన లాల్‌బాషా, జాకీర్, నాసిల్, హబీబుల్లాతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు.

సరిపోయారు ఇద్దరూ..!

మే 3న ఓటేయాలి: బాలకృష్ణ



చీపురుపల్లి: అటు అల్లుడు.. ఇటు మామ.. భలే చెప్పారు. మార్చి 13న ఓటేయాలని అల్లుడు చెబితే.. మే 3న ఓటేయాలని మామ చెప్పారు. ఇంతకీ ఆ మామ, అల్లుడు బాలకృష్ణ, లోకేశ్.. తెలిసిందేగా. ఎన్నికల ప్రచారసభల్లో గురువారం రాయలసీమలో అల్లుడు, ఉత్తరాంధ్రలో మామ ఈ మాటలు చెప్పి.. అందరిలో చర్చకు తెరతీశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో విజయనగరం–పాలకొండ ప్రధాన రహదారిపై నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో బాలకృష్ణ మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకోసం మే 3న జరిగే ఎన్నికల్లో టీడీపీకి ఓటేయాలని కోరారు. 1979లోఇందిరాగాంధీ హయాంలో ఏర్పాటు చేసిన గ్రామీణ విద్యుత్ సహకార సంఘాన్ని (ఆర్‌ఈసీఎస్‌ను) టీడీపీ హయాంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అర్థంగాని మాటలతో చెబుతున్న అబద్ధాలు వినలేక సభ జరుగుతుండగానే చాలామంది వెళ్లిపోయారు.

మార్చి 13న ఓటేయాలి: లోకేశ్



చంద్రగిరి: మార్చి 13న ఓటేయాలి.. మీరు చదివింది నిజమే. మార్చి 13న ఓటేయాలని చెప్పింది సాక్షాత్తు లోకేశ్. ఎప్పుడూ ఏదో ఒక తప్పు మాట్లాడి తప్పులో కాలేసే తెలుగుదేశం నేత లోకేశ్ మరోసారి మార్చి 13న ఓటేయాలని చెప్పి పప్పులో కాలేశారు. మే 13న ఎన్నికలు జరుగుతుండగా.. మార్చి 13న అని ఆయన చెప్పడంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తలలు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని అగరాల వద్ద గురువారం యువగళం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ క్యాన్సర్‌లా పెద్దిరెడ్డి కుటుంబం తయారయిందని.. రానున్న మార్చి 13వ తేదీన ఓటు ద్వారా పాపాల పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజలు రేడియేషన్ ద్వారా క్యాన్సర్‌కు చికిత్స ఇవ్వాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌పై విసిరిన గులకరాయి ఇంపోర్టెడ్ రాయి అంటూ ఎద్దేవా చేశారు.

కర్నూలు ప్రెస్‌కు అరుదైన అవకాశం

175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలకు అన్ని రకాల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ఇక్కడే..



- విజయవాడలోని గవర్నమెంట్ ప్రెస్ పనిచేయకపోవడంతో అన్నీ కర్నూలులోనే...
- 24 గంటలు పని చేస్తున్న కర్నూలు రీజనల్ ప్రింటింగ్ ప్రెస్

కర్నూలు(సెంట్రల్): కర్నూలులోని ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణ కేంద్రం(రీజనల్ ప్రింటింగ్ ప్రెస్)కు అరుదైన అవకాశం లభించింది. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల ఎన్నికలకు సంబంధించిన సర్వీస్ బ్యాలెట్ పేపర్లు, ఈవీఎంలపై అతికించే బ్యాలెట్ పేపర్లు, ఎన్నికలకు అవసరమైన ఇతర అన్ని రకాల పేపర్లను ఇక్కడే ముద్రిస్తున్నారు. విజయవాడలోని గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ పనిచేయకపోవడంతో ఈ ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల బ్యాలెట్ పేపర్లు, ఇతర పేపర్లను ముద్రించే బాధ్యతను కర్నూలు రీజనల్ ప్రింటింగ్ ప్రెస్‌కు అప్పగించారు.

విజయవాడలో ప్రెస్ మూతబడటంతో...

ప్రస్తుతం మన రాష్ట్రంలో కర్నూలు, విజయవాడలో మాత్రమే ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన అన్ని రకాల బ్యాలెట్లు, పేపర్లను ఈ ప్రెస్‌లలోనే ముద్రిస్తారు. గతంలో విజయవాడ ప్రింటింగ్ ప్రెస్‌లో కోస్తాంధ్రా, ఉత్తరాంధ్రలకు సంబంధించిన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల బ్యాలెట్ పేపర్లను ముద్రించేవారు. కర్నూలులోని ఎస్‌ఆర్‌పేటలో ఉన్న రీజనల్ ప్రింటింగ్ ప్రెస్‌లో రాయలసీమ జిల్లాలకు సంబంధించిన బ్యాలెట్, ఇతర పేపర్లను ముద్రించేవారు. అయితే, ఇటీవల విజయవాడ ప్రింటింగ్ ప్రెస్ మూతపడటంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కర్నూలులోనే ముద్రిస్తున్నారు. ఈ మేరకు నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించి బరిలో ఉన్న అభ్యర్థులు, వారి గుర్తులతో కూడిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ముమ్మరంగా సాగుతోంది. సుమారు 150 మంది సిబ్బంది షిఫ్టుల వారీగా 24 గంటలు పనిచేస్తూ సకాలంలో బ్యాలెట్లు, ఇతర పేపర్ల ముద్రణకు కృషి చేస్తున్నారు.

పేదల ఇంటి పట్టాలపై టీడీపీ దుష్ప్రచారం

ప్రకాశం జిల్లా ఎన్నికల అధికారికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

ఒంగోలు అర్బన్: ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారని, వాటిని దొంగ పట్టాలంటూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని నగర మేయర్ గంగాడ సుజాత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు దామచర్ల జనార్దన్‌పై గురువారం డిప్యూటీ మేయర్‌లు, వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ప్రకాశం భవనంలో జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్‌కు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేదలకు మేలు జరగడంతో ఎమ్మెల్యే బాలినేనికి వస్తున్న మంచిపేరును తట్టుకోలేక దామచర్ల అసత్య ప్రచారాలకు తెగబడ్డారన్నారు.

అవయవదానంతో ఐదుగురికి పునర్జన్మ

ఆరిలోవ(విశాఖ తూర్పు): ఆరోగ్యశాఖ ఉద్యోగి అవయవదానంతో ఐదుగురికి పునర్జన్మను ప్రసాదించిన ఘటన విమ్స్‌లో జరిగింది. వివరాల్లోకి వెళితే... విజయనగరం జిల్లా గోవిందపురానికి చెందిన వి.శ్రీనివాసరావు(54) ఆరోగ్యశాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆయనకు గత నెల 21న అధిక రక్తపోటు రావడంతో కుటుంబ సభ్యులు విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. వారి సూచన మేరకు గత నెల 29న విమ్స్‌లో చేర్పించారు. విమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీనివాసరావు అవయవాలు ఒక్కొక్కటిగా పనిచేయడం నిలిచిపోయాయి. దీంతో అతను బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు బుధవారం కుటుంబ సభ్యులకు వెల్లడించారు. అవయవాలు దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. దీంతో రెండు కళ్ల కార్నియాలను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి, ఒక కిడ్నీ హెల్త్ సిటీలో పినాకిల్‌కు, మరో కిడ్నీ, లివర్ హెల్త్ సిటీలో అపోలో ఆస్పత్రికి అందించారు.

కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన అవశ్యం

జస్టిస్ ఉపమాక దుర్గా ప్రసాదరావు



మాట్లాడుతున్న జస్టిస్ దుర్గా ప్రసాదరావు, పక్కన హరిహరనాథ శర్మ

సాక్షి, అమరావతి/మంగళగిరి: కొత్త క్రిమినల్ చట్టాలు జూలై ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయని హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ ప్రెసిడెంట్ జస్టిస్ ఉపమాక దుర్గాప్రసాదరావు తెలిపారు. నగరంలోని ఏపీ జ్యుడీషియల్ అకాడమీలో న్యాయమూర్తులకు కొత్త క్రిమినల్ చట్టాలపై గురువారం అవగాహన తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలపై న్యాయమూర్తులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భారతీయ న్యాయ సంహిత–2023, భారతీయ న్యాయ సురక్షా సంహిత–2023, భారతీయ సాక్ష్య అధినియం–2023 చట్టాల్లోని కొన్ని అంశాలను ఆయన సూక్ష్మంగా ప్రస్తావించారు. కొత్తచట్టాలు అమలు చేసే విషయంలో న్యాయాధికారులు సమయస్ఫూర్తి, పరిపూర్ణ పరిజ్ఞానం అత్యవసరమని సూచించారు. శిక్షణ పొందిన న్యాయాధికారులు తమకు సంబంధించిన జిల్లాల్లో మిగిలిన న్యాయమూర్తులకు ఈ చట్టాలపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. మొదటి రెండు రోజుల్లో ఎంపిక చేయబడిన న్యాయమూర్తులకు ప్రత్యక్షంగానూ, ఈనెల 4న రాష్ట్రంలోని న్యాయమూర్తులందరికీ ప్రత్యక్షంగా, దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ ఎ.హరిహరనాథ శర్మ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

ఆగిరిపల్లి/కలిదిండి/ఏలూరు టౌన్/పెనుగొండ: ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో టీడీపీకి చెందిన 100 కుటుంబాలు గురువారం నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. కలిదిండి మండలంలోని గుర్వాయిపాలెం, భాస్కరరావుపేట గ్రామాల్లో టీడీపీ, జనసేనలకు చెందిన 200 మంది ఎమ్మెల్యే డీఎన్నార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఏలూరు ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధపడిన టి.నరసాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొండపల్లి శ్రీనివాస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. పెనుగొండ మండలం కొఠాలపర్రుకు చెందిన 50 మంది టీడీపీ, జనసేన నేతలు, దక్షిణపేటకు చెందిన పలువురు సంఘ నాయకులు ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.



ఆగిరిపల్లిలో ఎమ్మెల్యే ప్రతాప్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మద్దతుదారులు



తూర్పుపాలెంలో చెరుకువాడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కొఠాలపర్రు టీడీపీ, జనసేన నేతలు

రఘురామరాజును అనర్హుడిగా ప్రకటించాలి

ఎన్నికల అధికారికి యలమంచిలి ప్రవీణ్ వినతి



తిరుపతి కల్చరల్: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన ఉండి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణరాజును ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా ప్రకటించాలని క్రిస్టియన్ సెల్ జేఏసీ చైర్మన్ యలమంచిలి ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం లీగల్ అడ్వైజర్, హైకోర్టు న్యాయవాది పి.కిరణ్, మిట్టపల్లి జీవరత్నంరెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని ఎన్నికల కమిషన్ అదనపు ఎన్నికల ప్రధాన అధికారి పి.కోటేశ్వరరావుకు ఏడు అంశాలతో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి అభ్యర్థి ఆస్తుల, రుణాల వివరాలతోపాటు వారిపై ఉన్న సివిల్, క్రిమినల్ కేసులవివరాలను కూడా పొందుపరచాలని చెప్పారు. రఘురామకృష్ణరాజు రుణాలను ప్రమాణపత్రంలో పొందుపరచకుండా ప్రజలను, ఎన్నికల కమిషన్‌ను మోసం చేశారని తెలిపారు. రఘురామకృష్ణరాజు రూ.947 కోట్లు బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టారని సీబీఐ 2022లో కేసు నమోదు చేసిందని చెప్పారు. 2021లో రూ.237 కోట్లు ఫ్రాడ్ చేశారని ఎస్‌బీఐ చెన్నై వారు ఆయనతోపాటు వారి కుటుంబసభ్యుల్ని బాధ్యులుగా చేస్తూ కేసు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో బ్యాంకుల అప్పుల వివరాలను ప్రకటించకుండా రహస్యంగా ఉంచారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 102సీ ప్రకారం ప్రభుత్వబ్యాంకు రుణాల ఎగవేతదారుడు ఎన్నికల్లో పోటీకి అర్హుడు కాదని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఉండి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యువరాజు కోసం పాక్ ఆరాటం

కాంగ్రెస్ పతనం చూసి ఏడుస్తోంది ● ఇండియాలో బలహీన, అవినీతి ప్రభుత్వం రావాలన్నదే వారి కోరిక

- బలమైన మోదీ ప్రభుత్వం ఉన్నంత కాలం పాక్ ఆటలు సాగవు
- గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ


సురేంద్రనగర్‌లో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

ఆనంద్: విపక్ష కాంగ్రెస్‌ను పాకిస్తాన్‌కు శిష్యరికం చేసే పార్టీగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. కాంగ్రెస్ యువరాజు(రాహుల్ గాంధీ)ని మన దేశ తదుపరి ప్రధాన మంత్రిని చేసేందుకు పాకిస్తాన్ తహతహలాడుతోందని అన్నారు. ఇండియాలో బలహీన, అవినీతి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మన శత్రువులు కోరుకుంటున్నారని ఆరోపించారు. ఇండియాలో కాంగ్రెస్ పతనమవుతుండడం చూసి పాకిస్తాన్ నాయకులు కన్నీరు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ బాగు కోసం వారు ప్రార్థిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ముమ్మాటికీ పాకిస్తాన్‌ను అనుసరించే పార్టీయేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రశంసిస్తూ పాకిస్తాన్ మాజీ మంత్రి చౌదరీ ఫవాద్ హుస్సేన్ ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోను మోదీ ప్రస్తావించారు. పాకిస్తాన్, కాంగ్రెస్ మధ్య అనుబంధం ఇప్పుడు పూర్తిగా బయటపడిందని చెప్పారు. భారత్‌లో అత్యంత బలమైన మోదీ ప్రభుత్వం ఉన్నంతకాలం పాకిస్తాన్ ఆటలు సాగవని తేల్చిచెప్పారు. తాము ఎవరికీ తలవంచబోమని స్పష్టం చేశారు. తమ పాలనలో పాకిస్తాన్ ఉగ్రవాద టైర్లు పంక్చర్ అయ్యాయని అన్నారు. గతంలో ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసిన దేశం ఇప్పుడు గోధుమ పిండి కూడా దిగుమతి చేసుకోలేక తిప్పలు పడుతోందని, గతంలో బాంబులు విసిరిన చేతులు నేడు భిక్షపాత్ర పట్టుకొని యాచిస్తున్నాయని పేర్కొన్నారు. గురువారం గుజరాత్‌లోని ఆనంద్, సురేంద్రనగర్, జునాగఢ్, జామ్‌నగర్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు కట్టబెట్టడానికి వీలుగా రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ కుట్ర పన్నిందని మండిపడ్డారు. నరేంద్ర మోదీ ఇంకా ఏం చెప్పారంటే...

ఓటు జిహాద్.. సిగ్గుచేటు

''భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదుగుతోంది. ప్రపంచదేశాలు భారత్‌ను విశ్వబంధుగా పరిగణిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వివాదాలను పరిష్కరించే సత్తా భారత్‌కు ఉంది. అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేసి ముస్లింలకు దొడ్డిదారిన రిజర్వేషన్లు ఇవ్వబోమంటూ కాంగ్రెస్, ఇండియా కూటమి పక్షాలు దేశ ప్రజలకు గ్యారంటీ ఇవ్వాలి. రాజ్యాంగం ప్రతిని నెత్తిన పెట్టుకొని డ్యాన్సులు చేయడం పిచ్చిపని. కాంగ్రెస్ యువరాజు ఇలాంటి పనులు మానుకోవాలి. రాజ్యాంగం కోసం ఎలా జీవించాలో, ఎలా మరణించాలో తెలుసుకోవాలంటే నా దగ్గరికి రండి.. నేర్పిస్తా. మనం ఇప్పటిదాకా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ గురించి విన్నాం. ఇప్పుడు విపక్ష ఇండియా కూటమి కొత్తగా ఓటు జిహాద్ అంటోంది. మతం ఆధారంగా బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలంటున్నారు. ఇలాంటి పిలుపులు ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని కించపర్చడమే. మదర్సాల్లో చదువుకున్నవారు కాదు, ఉన్నత చదువులు చదివినవారు ఓటు జిహాద్ అంటుండడం సిగ్గుచేటు. దీనిపై కాంగ్రెస్ ఎందుకు నోరుమెదపడం లేదు? ప్రతిపక్ష కూటమి ఉద్దేశాలు ప్రమాదకరంగా ఉన్నాయి.

కాంగ్రెస్ చిమ్ముతున్న విషం..

కులం పేరిట, మతం పేరిట సమాజాన్ని ముక్కలు చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ కుతంత్రాలకు పాల్పడుతోంది. బుజ్జగింపు విధానాల ద్వారా ఓటు బ్యాంక్‌ను సంఘటితం చేసుకోవాలని చూస్తోంది. మతపరమైన రిజర్వేషన్లను ఎన్నికల అజెండాగా మార్చాలని ప్రయత్నిస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలకు చెందిన 27 శాతం కోటాను రాత్రికి రాత్రే లూటీ చేసింది. ముస్లింలకు కట్టబెట్టింది. రాజ్యాంగాన్ని రాసిన ముసాయిదా కమిటీలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులెవరూ లేరు. అంబేడ్కర్ లాంటి మేధావులు రాజ్యాంగాన్ని రాశారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వొద్దని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ మాత్రం రాజ్యాంగాన్ని లెక్కచేయడం లేదు. కాంగ్రెస్ చిమ్ముతున్న విషం ఇంకా ఎక్కడిదాకా వెళ్తుందో నాకు అర్థం కావడంలేదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు ఉగ్రవాదులకు మద్దతిచ్చారు. కశ్మీర్‌లో వేర్పాటువాదుల ఎదుట సిగ్గులేకుండా మోకరిల్లారు. ఢిల్లీ బాట్లాహౌస్ ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాది హతమైతే ఒక మేడమ్(సోనియా గాంధీ) బాధతో కన్నీరు ఆపులేకపోయారట! మన విశ్వాసాన్ని ఎగతాళి చేయడానికి కాంగ్రెస్ నేతలు వెనుకాడడం లేదు. సందర్భం వచ్చినప్పుడులా మన విశ్వాసాన్ని కించపరుస్తున్నారు. అదే ధైర్యం ఇతర మతాల విషయంలో ఆ నాయకులకు ఉందా? స్వార్థం కోసం, ఓట్ల కోసం సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తామంటే మేము చూస్తూ ఊరుకొనే ప్రసక్తే లేదు.

'మిషన్' పూర్తిచేయాలన్నదే లక్ష్యం

ఈ ఎన్నికలను నా వ్యక్తిగత ఆకాంక్షలను నెరవేర్చుకొనే ఎన్నికలుగా నేను భావించడం లేదు. నా ఆకాంక్షలను 2014లోనే ప్రజలు నెరవేర్చారు. 2024 ఎన్నికల తర్వాత నా 'మిషన్'ను పూర్తి చేయాలన్నదే లక్ష్యం. కేంద్రంలో బలమైన, స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు కావడం కేవలం మన దేశానికే కాదు, మొత్తం ప్రపంచానికి కూడా అవసరం. శ్రీరాముడిని శివుడు ఓడించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిలుపునిస్తున్నారు. ఇదెక్కడి వైపరీత్యం? మొఘల్ రాజులు అదే ఆలోచనా ధోరణి కలిగి ఉండేవారు. అయోధ్యలో రామ మందిరాన్ని, సోమనాథ్‌లో ఆలయాన్ని మొఘల్ రాజులు కూల్చేశారు. దేవుళ్ల మధ్య కూడా చిచ్చు పెట్టి, హిందువులను కులాల వారీగా విడదీయాలన్నదే కాంగ్రెస్ కుతంత్రం. అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ని, ట్రిపుల్ తలాక్‌ను మళ్లీ తీసుకొస్తామని చెప్పే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా? దుష్ట కాంగ్రెస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి'' అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు.

ఉగ్రవాది గోల్డీ బ్రార్ బతికే ఉన్నాడు

ప్రకటించిన కాలిఫోర్నియా పోలీసులు

వాషింగ్టన్: పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో నిందితుడైన గ్యాంగ్‌స్టర్, ఉగ్రవాది గోల్డీ బ్రార్ మృతి చెందినట్లు వచ్చిన వార్తలను అమెరికాలోని కాలిఫోర్నియా పోలీసులు కొట్టిపారేశారు. గోల్డీబ్రార్ బతికే ఉన్నాడని చెప్పారు. ఫ్రెస్నో సిటీలో మంగళవారం సాయంత్రం రెండు గ్యాంగ్‌ల మధ్య జరిగిన కాల్పుల్లో గోల్డీ బ్రార్ మరణించాడని స్థానిక మీడియా వెల్లడించింది. అయితే, హతుడిని 37 ఏళ్ల జేవియర్ గ్లాండీగా ఫ్రెస్నో పోలీసులు బుధవారం గుర్తించారు. గోల్డీ బ్రార్ హతమైనట్లు భారత మీడియాలోనూ ప్రసారమైంది.

సీబీఐ మా నియంత్రణలో లేదు

- సీబీఐ దర్యాప్తులో జోక్యం చేసుకొనే ప్రసక్తే లేదు
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) తమ నియంత్రణలో లేదని కేంద్ర ప్రభుత్వం గురువారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సీబీఐ ఒక కేసును నమోదు చేయడాన్ని గానీ, సీబీఐ దర్యాప్తును గానీ తాము పర్యవేక్షించలేమని వెల్లడించింది. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని, విపక్షాలను లక్ష్యంగా చేసుకొని వేధించడానికి వాడుకుంటోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తునకు ఇచ్చిన సాధారణ సమ్మతిని బెంగాల్ ప్రభుత్వం 2018 నవంబర్ 16న ఉపసంహరించుకుంది. దాంతో రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తు చేయలేదు. కొన్ని నెలల క్రితం బెంగాల్‌లో ఈడీ అధికారుల బృందంపై జరిగిన దాడిపై సీబీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. సందేశ్‌ఖాలీ అక్రమాలపై దర్యాప్తు చేపట్టింది. దీనిపై బెంగాల్ సర్కారు అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ అనుమతి తీసుకోకుండానే సీబీఐ తమ రాష్ట్రంలో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, కేసులు దర్యాప్తు చేస్తోందని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 కింద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. బెంగాల్‌లో కేసులను భారత ప్రభుత్వం నమోదు చేయలేదని, సీబీఐ నమోదు చేసిందని తెలిపారు. సీబీఐపై ప్రభుత్వ నియంత్రణ ఉండదన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐ దర్యాప్తులో కేంద్రం జోక్యం చేసుకొనే ప్రసక్తే లేదని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు.

డీసీడబ్ల్యూలో 52 మంది తొలగింపు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మహిళా కమిషన్(డీసీడబ్ల్యూ)లోని 52 మంది కాంట్రాక్టు సిబ్బందిని తొలగిస్తూ ఢిల్లీ ప్రభుత్వ మహిళా శిశు అభివృద్ధి(డబ్ల్యూసీడీ) విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వీరిని నియమించినట్లు పేర్కొంది. వాస్తవానికి కమిషన్‌లోని 223 మంది కాంట్రాక్టు సిబ్బందిని తొలగిస్తూ డబ్ల్యూసీడీ గతంలో ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాలపై తాజాగా వివరణ ఇస్తూ..223 మందికి గాను ప్రస్తుతం ఉన్న 52 మందిని తీసేస్తున్నట్లు తెలిపింది. ఈ ఆదేశాలపై ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చీఫ్ స్వాతీ మలివాల్ స్పందిస్తూ..తుగ్లక్ ఫర్మానా అంటూ ఎద్దేవా చేశారు.

400.. జోక్ 300.. అసాధ్యం 200.. ఒక సవాలే

కేరళ, తమిళనాడు, ఏపీలో బీజేపీ ఖాతా తెరవదు

బీజేపీకి రాబోయే సీట్లపై శశిథరూర్ వ్యాఖ్య

ఇంటర్వ్యూ



న్యూఢిల్లీ: ఈసారి 400 సీట్లు సాధిస్తామంటూ బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ నేత, తిరువనంతపురం అభ్యర్థి శశిథరూర్ జోక్‌గా అభివర్ణించారు. పీటీఐతో ఇంటర్వ్యూ సందర్భంగా పలు అంశాలపై ఆయన వెల్లడించిన అభిప్రాయాలు ఆయన మాటల్లోనే..

కేరళలో బీజేపీ బోణీపై..

'' దేశవ్యాప్తంగా 400 చోట్ల గెలుస్తానని బీజేపీ నిజంగా జోక్ చేస్తోంది. 300 సీట్లు అసాధ్యమనుకోండి. కనీసం 200 నియోజకవర్గాలను గెల్చుకోవడం కూడా ఆ పార్టీకి పెద్ద సవాలే. దిగువసభలో అధికారపార్టీ మెజారిటీ కోల్పోతుందనేది దాదాపు ఖరారైంది. కేరళలో ఈసారి కూడా బీజేపీ బోణీ కొట్టబోదు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోనూ అదే సీన్ రిపీట్ అవుద్ది. 2019నాటితో పోలిస్తే ఈసారి దక్షిణాదిన కమలం కమిలిపోవడం ఖాయం''

కాంగ్రెస్, 'ఇండియా' కూటమిపై..

''రెండు దశల్లో పోలింగ్ ముగిసిన 190 స్థానాల్లో విపక్షాల 'ఇండియా' కూటమికి అద్భుతమైన స్పందన వచ్చింది. 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ ఓటర్లు చూపిన ఎమోషన్స్, ఉత్సాహం ఈ సారి ఎన్నికల్లో కనిపించకపోవచ్చు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలు సానుకూల పవనాలను బాగా నమ్ముతున్నారు. ఈసారి ఊహించిన దానికంటే ఎంతో ముందున్నాం''

విపక్షాల విక్టరీ స్థానాలపై..

ఈసారి విపక్షాల కూటమి ఎన్ని సీట్లు గెలుస్తుందన్న ప్రశ్నకు ఆయన సరదాగా '' క్రికెట్‌కు వీరాభిమానిని అయినాసరే ఎంత స్కోర్ కొడతారనేది ఊహించలేను. కానీ గెలుపును ఊహిస్తా. బీజేపీ–ఎన్‌డీఏ ప్రభుత్వం మెజారిటీని కోల్పోతుంది. కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ హవా కొనసాగొచ్చు. ఇంకొన్ని రాష్ట్రాల్లో మా కూటమి సత్తా చాటొచ్చు. హరియాణాలో గతంలో కాంగ్రెస్ ఒక్కసీటు కూడా గెలవలేదు. కానీ ఒపీనియన్ పోల్స్ ప్రకారం ఈసారి మాకు అక్కడ 5–7 సీట్లు రావచ్చు. కర్ణాటకలో ఒక్కటే గెలిచాం. ఈసారి 10–17 గెలుస్తామంటున్నారు. కొందరైతే 20 మావే అంటున్నారు''

తెలంగాణలో బీజేపీ గెలుపుపై..

' తెలంగాణలో ఈసారి బీజేపీ గెలవడం కష్టమే. బీజేపీ, కాంగ్రెస్ వీళ్లలో ఎవరు జనాన్ని ఆకట్టుకున్నారనేది తేలాల్సి ఉంది. ఇంకా 353 స్థానాల్లో పోలింగ్ మిగిలే ఉంది. ఈ లెక్కన ఎన్నికల్లో ప్రధాన ఘట్టం ముందుంది. నాదో ప్రశ్న. ఉద్యోగం వస్తుందన్న నమ్మకంతో ఒక యువకుడు 2014లో బీజేపీకి ఓటేశాడు. అదే యువకుడు పదేళ్ల తర్వాత కూడా అదే బీజేపీకి ఎందుకు ఓటేయాలి? 2014లో బీజేపీ ఆర్థికవ్యవస్థను చక్కబెట్టేందుకు కృషిచేశామని చెప్పింది. అయినా ఎకానమీలో మార్పు తేలేకపోయింది. 2019లో పుల్వామా దాడులు బాలాకోట్ ఘటనతో దేశ జాతీయభద్రత ప్రశ్నార్థకమైంది. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడం బీజేపీకి చేతకాదు. ప్రజలకు ఉద్యోగాలు దక్కలేదు. అధిక ధరల వల్ల నచ్చినవి కొనలేకపోయారు. చైనాతో సరిహద్దు విషయంలోనూ బీజేపీ విఫలమైంది. సరిహద్దుల వెంట 65 పెట్రోలింగ్(గస్తీ) పాయింట్లలో 26 పాయింట్లను భారత్ కోల్పోయింది. ఛాతి విరిచి చెప్పుకునేంతగా మోదీ ఏం చేశారు?''


వర్సిటీలో నిరసనకారులు, పోలీసుల బాహాబాహీ

కాలిఫోర్నియా వర్సిటీలోకి పోలీసులు

పాలస్తీనా అనుకూల నిరసనకారుల శిబిరాలు ధ్వంసం

లాస్ ఏంజెలిస్: గాజాలో తక్షణ కాల్పుల విరమణ డిమాండ్‌తో లాస్ ఏంజెలిస్ నగరంలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో తిష్టవేసిన పాలస్తీనా అనుకూల విద్యార్థులు, నిరసనకారుల తాత్కాలిక శిబిరాలను పోలీసులు చెల్లాచెదురుచేశారు. పాలస్తీనా అనుకూల, ఇజ్రాయెల్ అనుకూల నిరసనకారులకు మధ్య ఘర్షణతో వర్సిటీలో బుధవారం ఉద్రిక్తత నెలకొన్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున పోలీసులు వర్సిటీలోకి ప్రవేశించారు. టెంట్‌లను తొలగించి నిరసనకారులను చెదరగొట్టారు. దీంతో 1000 మందికిపైగా నిరసనకారులు పోలీసులను ప్రతిఘటించారు. '' జరిగింది చాలు శాంతించండి'' అని వర్సిటీ చాన్స్‌లర్ జీన్ బ్లాక్ వేడుకున్నారు. డార్ట్‌మౌత్ కాలేజీలో టెంట్లు కూల్చేసి 90 మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఏప్రిల్ 17న కొలంబియాలో మొదలైన ఈ పాలస్తీనా అనుకూల నిరసన ఉదంతాల్లో అమెరికావ్యాప్తంగా 30 విద్యాలయాల్లో 2,000 మందికిపైగా అరెస్ట్‌చేసినట్లు అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. 'అసమ్మతి ప్రజాస్వామ్యానికి కీలకం. అయితే శాంతిభద్రతలకు విఘాతం కల్గించేస్థాయికి అసమ్మతి పెరిగిపోకూడదు'' అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ అన్నారు. బ్రిటన్‌లోని బ్రిస్టల్, లీడ్స్, మాంచెస్టర్, న్యూక్యాజిల్, షెఫీల్డ్ వర్సిటీల్లోనూ నిరసనకారుల శిబిరాలు వెలిశాయి. యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లలో ఇప్పటికే నిరసనకారులు ఆందోళనలు మొదలెట్టారు. ఫ్రాన్స్, లెబనాన్, ఆస్ట్రేలియాలకూ నిరసనలు విస్తరించాయి.

ప్రజ్వల్‌పై లుక్‌అవుట్ నోటీసు

కలబురిగి: పలువురు మహిళలపై లైంగిక వేధింపులు, దౌర్జన్యం కేసులో కర్ణాటక ప్రభుత్వం జేడీ(ఎస్) పార్టీ హసన్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై లుక్‌అవుట్ నోటీసును జారీచేసింది. లుక్‌అవుట్ నోటీసు నేపథ్యంలో ప్రజ్వల్ జర్మనీ నుంచి వచ్చాక అరెస్ట్‌చేసే చేసే వీలుంది. విదేశాల్లో ఉండటంతో సిట్ దర్యాప్తు ఎదుట హాజరయ్యేందుకు ఏడు రోజుల సమయం కావాలన్న అభ్యర్థనను సిట్ నిరాకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజ్వల్‌పై లుక్‌అవుట్ నోటీసు జారీచేసింది. ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా తాజాగా మరో బాధిత మహిళ ఫిర్యాదు చేసిందని, ఆమె వాంగ్మూలాన్ని రికార్డుచేశారని కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర గురువారం వెల్లడించారు. విదేశీ ప్రయాణానికి అనువుగా ప్రజ్వల్‌కు ప్రత్యేకంగా ఎలాంటి ప్రయాణ అనుమతులు మంజూరుచేయలేదని భారత విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. విదేశాలకు పారిపోవడంలో కేంద్ర ప్రభుత్వ హస్తం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో విదేశాంగ శాఖ స్పందించింది. ''దౌత్య పాస్‌పోర్ట్ ఉన్న ప్రజ్వల్‌కు ఎలాంటి వీసాతో పనిలేదు' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ ఢిల్లీలో చెప్పారు. ప్రజ్వల్ పాస్‌పోర్ట్ రద్దుపై మీడియా ప్రశ్నించగా సమాధానం ఇవ్వలేదు.

400 మంది మహిళలపై అఘాయిత్యం

- ఇది సెక్స్ కుంభకోణం కాదు.. మాస్ రేప్ ఘటన
- ప్రజ్వల్ రేవణ్ణపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు



శివమొగ్గ/రాయ్‌చూర్: కర్ణాటకలో 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన మాస్ రేపిస్ట్ ప్రజ్వల్ అంటూ జేడీ(ఎస్) సిట్టింగ్ ఎంపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని శివమొగ్గ, రాయ్‌చూర్ జిల్లా కేంద్రాల్లో ఎన్నికల ప్రచార ర్యాలీల్లో రాహుల్ ప్రసంగించారు. '' ఈ సెక్స్ కుంభకోణం గురించి మోదీకి ముందే తెలుసు. తలచుకుంటే సెకన్లలో ప్రజ్వల్‌ను అరెస్ట్‌చేసేవారు. సీబీఐ, కస్టమ్స్, ఇమిగ్రేషన్, ఈడీ అన్ని దర్యాప్తు సంస్థలు వాళ్ల చేతుల్లోనే ఉన్నాయి. అయినా కావాలనే పారిపోనిచ్చారు. ప్రజ్వల్‌ను మోదీ రక్షించాల్సిన అవసరమేంటి? ప్రజ్వల్ కోసం ప్రచారం చేస్తూ ఓట్లు అడగాల్సిన గత్యంతరమేంటి?'' అని మోదీని రాహుల్ నిలదీశారు.

కర్ణాటకను చూసి మోదీ భయపడుతున్నారు

''అధికారం, కూటమి కోసం ప్రజ్వల్‌ను కాపాడుతున్నారని కర్ణాటక మహిళలు గ్రహించారు. దేశాన్ని కాపాడాల్సిన ప్రధాని, హోం మంత్రి ప్రజ్వల్‌ను రక్షిస్తున్నారు. ఇదే మాకు, బీజేపీ సిద్ధాంతాలకు మధ్య ఉన్న తేడా. అధికారం కోసం వాళ్లు ఏదైనా చేస్తారు. ఘటన తర్వాత కర్ణాటకను చూసి మోదీ భయపడుతున్నారు. రాష్ట్రంలో పాల్గొనాల్సిన అన్ని సమావేశాలు, ర్యాలీలను మోదీ రద్దుచేసుకున్నారు'' అని అన్నారు. '' బాధితుల్లో మైనర్లూ ఉన్నారు. అంతా తెల్సి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మౌనంగా ఉన్నారు. నిజంగా ఇది నేరం. ఆయనపై కేసు నమోదుచేయాలి. రేపిస్ట్‌కు మద్దతుగా ఓట్లు అడిగినందుకు దేశంలోని తల్లులు, అక్కాచెల్లెళ్లకు మోదీ క్షమాపణలు చెప్పాలి. ప్రజ్వల్ చేసింది తెల్సి కూడా మీ ఓట్లను మోదీ అడిగారని కర్ణాటక మహిళలు గ్రహించాలి. బీజేపీ నేతలకు ప్రజ్వల్ రేపిస్ట్ అని ముందే తెలుసు. అయినాసరే ఆయనకు మద్దతు పలికి జేడీ(ఎస్)తో పొత్తు పెట్టుకున్నారు'' అని ఆరోపించారు.

సమానత్వం కోరితే నక్సలైట్లు అంటున్నారు

''సమానత్వం కోరితే వారిని బీజేపీ చీఫ్ నడ్డా నక్సలైట్ అంటున్నారు. దళితులు, వెనుకబడిన వాళ్లు, గిరిజనులు సమానత్వం కావాలంటున్నారు. అంతమాత్రాన వారంతా నక్సలైట్లు అయిపోతారా? ఇలా మాట్లాడిన నడ్డా వెంటనే తన పార్టీ చీఫ్ పదవికి రాజీనామాచేయాలి. నడ్డా వ్యాఖ్యలపై మోదీ వివరణ ఇవ్వాలి'' అని డిమాండ్‌చేశారు.



ఎన్నికల విచిత్రం

కేంద్ర మంత్రి, యూపీలోని అమేథీ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ గురువారం అమేథీలో 'ఆవాసన్ మయ్యా పూజ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ మహిళకు బొట్టు పెడుతున్న దృశ్యమిది.

ఎలక్షన్ బీట్

జూన్ 4 తర్వాత కాంగ్రెస్ అన్వేషణ యాత్ర: అమిత్ షా

బరేలీ: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. ఆ పార్టీ ఇక కనిపించకుండా పోతుందని అన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల తర్వాత యువరాజు రాహుల్ గాంధీ 'కాంగ్రెస్ అన్వేషణ యాత్ర' చేసుకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. దేశమంతటా తిరుగుతూ కాంగ్రెస్ ఎక్కడుందో వెతుక్కోవాల్సిందేనని అన్నారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ, బుదౌన్‌లో ఎన్నికల ప్రచార సభల్లో అమిత్ షా ప్రసంగించారు. అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట వేడుకకు కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హాజరు కాలేదని, ఓటు బ్యాంక్ దూరం అవుతుందన్న భయమే ఇందుకు కారణమని విమర్శించారు.

బీజేపీ అవినీతిపరులనే ప్రోత్సహిస్తుంది

కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ ధ్వజం

చిర్‌మిరి: బీజేపీ అవినీతి పరులను, ప్రజాసంక్షేమం, సమస్యల గురించి మాట్లాడని రెండు వర్గాల వారిని మాత్రమే ప్రోత్సహిస్తుందని కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ ఆరోపించారు. 'ఇతర పార్టీల్లో ఉన్న అవినీతి నేతలపై ముందుగా ఆరోపణలు గుప్పిస్తుంది. వారిపై ఒత్తిడి తెస్తుంది. అలా వారిని బీజేపీలో చేర్చుకుంటుంది. కాషాయ కండువా కప్పుకున్నాక వీరంతా మచ్చలేని నేతలుగా మారిపోతారు. వీరిపై ఎలాంటి కేసులూ ఉండవు. వీరు మొదటి రకం'అని ప్రియాంకా గాంధీ వ్యాఖ్యానించారు. 'ఇక రెండో రకం..ఈ నేతలు పెరుగుతున్న ధరల గురించిగానీ, పేదల సమస్యల గురించి గానీ మాట్లాడరు. ఇటువంటి వారికే కమలదళం ప్రోత్సాహం ఇస్తుంది' అని ఆమె అన్నారు.

ప్రతి భారతీయుడూ ఓటు బ్యాంకే: ఖర్గే

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకున్న రిజర్వేషన్లను లాగేసుకుని ఓటు బ్యాంకుకు ఇస్తుందంటూ ఎన్‌డీఏ అభ్యర్థులకు ప్రధాని మోదీ రాసిన లేఖపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే స్పందించారు. ఆ లేఖలో వాడిన భాష ప్రధాని హోదాకు తగినట్లుగా లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి పేదలు, అణగారిన వర్గాలు, మహిళలు, యువత, కార్మికులు, దళితులు, ఆదివాసీలు.. ఇలా ప్రతి భారతీయుడూ ఓటు బ్యాంకేనన్నారు. విద్వేష ప్రసంగాలకు బదులు గత పదేళ్లలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని చూపించి ప్రజలను ఓట్లడగాలని మోదీని కోరారు.

బీజేపీ మద్దతుదార్లను గంగలో పడేస్తా

టీఎంసీ ఎమ్మెల్యే హుమాయూన్ వివాదాస్పద వ్యాఖ్యలు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని అధికార టీఎంసీ ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీజేపీ మద్దతుదారులను రెండు గంటల్లోనే గంగలో పడేస్తానంటూ ప్రకటించారు. గురువారం ఆయన ముస్లిం ప్రాబల్యముండే ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 'బీజేపీ మద్దతుదారులను భాగీరథి (గంగ ఉపనది)లో రెండు గంటల్లోనే పడేయలేకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా. శక్తిపూర్‌లో వాళ్లను ఉండనివ్వను. ముర్షిదాబాద్‌లో 70 శాతం ముస్లింలుంటే హిందువుల జనాభా 30 శాతం మాత్రమేనని తెలుసుకోండి' అని పేర్కొన్నారు.

నోటా మీట నొక్కండి: ఇండోర్‌లో కాంగ్రెస్

ఇండోర్: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వింత పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇక్కడ పార్టీ అభ్యర్థి ప్లేటు ఫిరాయించడంతో నోటాకు ఓటేయాలంటూ ప్రచారం చేస్తోంది. ఈ నెల 13వ తేదీన ఇండోర్ సీటుకు పోలింగ్ జరగనుంది. అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బామ్ ఆ పార్టీకి షాకిచ్చారు. నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి రోజైన సోమవారం బరి నుంచి తప్పుకోవడంతోపాటు, ప్రత్యర్థి బీజేపీ పక్షంలో చేరుతున్నట్లు ప్రకటించారు. అభ్యర్థి లేని కాంగ్రెస్..తాము ఏపార్టీకీ మద్దతివ్వమని ప్రకటించింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, తమ అభ్యర్థిని అన్యాయంగా చేర్చుకున్న బీజేపీని శిక్షించాలంటే నోటా(నాన్ ఆఫ్ ది ఎబవ్) బటన్ నొక్కండంటూ మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ జితూ పట్వారీ ఓటర్లను కోరుతున్నారు.

ఓటర్ల వివరాల సేకరణ ఆపండి: ఈసీ

న్యూఢిల్లీ: తమ పార్టీలు గెలిస్తే అమలుచేయబోయే సంక్షేమ పథకాల కోసమంటూ రాజకీయ పార్టీలు ఓటర్ల వివరాలను సేకరిస్తున్న వైనాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా తప్పుబట్టింది. సర్వేల మాటున పార్టీలు చేస్తున్న ఇలాంటి చట్టవ్యతిరేక విధానాలను తక్షణం ఆపేయాలని ఆదేశించింది. ఈ మేరకు జాతీయ, రాష్ట్రస్థాయి పార్టీలు, అభ్యర్థులకు ఈసీ అడ్వైజరీ జారీచేసింది.

బ్రిజ్ భూషణ్ కుమారుడికి బీజేపీ టికెట్



సాక్షి, న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ బదులుగా ఆయన చిన్న కుమారుడు కరణ్ భూషణ్ సింగ్‌కు బీజేపీ టికెట్టిచ్చింది. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌కు ఈ దఫా బీజేపీ అవకాశం ఇస్తుందా లేదా అన్న ఉత్కంఠ నడుమ ఈ పరిణామం చోటుచేసుకుంది. కరణ్ భూషణ్ ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, గోండా జిల్లాలోని నవాబ్‌గంజ్ సహకార బ్యాంకు చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. డబుల్ ట్రాప్ షూటింగ్‌లో జాతీయస్థాయి క్రీడాకారుడు కూడా. బ్రిజ్ భూషణ్ పెద్ద కుమారుడు ప్రతీక్ భూషణ్ ఇదే లోక్‌సభ నియోజకవర్గంలోని గోండా స్థానం ఎమ్మెల్యేగా ఉన్నారు. క్షత్రియ వర్గానికి చెందిన బ్రిజ్ భూషణ్ 1991 నుంచి మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో చక్రం తిప్పుతున్నారు. 1991లో గోండా నుంచి తొలిసారి ఎంపీగా గెలిచిన ఆయన 2009 నుంచి కైసర్‌గంజ్ ఎంపీగా ఎన్నికవుతున్నారు. మొత్తంగా ఆరుసార్లు ఎంపీ అయిన ఆయన ఐదుసార్లు బీజేపీ నుంచి, ఒక పర్యాయం ఎస్పీ తరఫున గెలిచారు. మరోపక్క 2011 నుంచి 2023 వరకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడిగా కొనసాగారు. 2023లో బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు గురి చేశారంటూ రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా సహా ఇతర ఒలంపియన్‌లు ఆందోళనలకు దిగడంతో ఆయన తప్పుకున్నారు. లైంగిక ఆరోపణల కేసు ఢిల్లీ హైకోర్టులో నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇక్కడ బీజేపీ ఆయన అభ్యర్థిత్వాన్ని పెండింగ్‌లో పెడుతూ వచ్చింది. నేటితో అక్కడ నామినేషన్ల పర్వం ముగుస్తున్న నేపథ్యంలో గురువారం బీజేపీ ఆయన కుమారుడు కరణ్ భూషణ్ పేరును ప్రకటించింది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శుక్రవారం । 3 । మే । 2024



గుడివాడ క్రీడాకారుల సత్తా

జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్– 43 పోటీల్లో గుడివాడ క్రీడాకారులు సత్తాచాటారు. వారిని గురువారం ఘనంగా సత్కరించారు. -8లో



11 నుంచి యార్డుకు సెలవులు

కొరిటెపాడు: గుంటూరు మిర్చి యార్డుకు ఈ నెల 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించినట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు గురువారం తెలిపారు.



	కనిష్టం	గరిష్టం
నందిగామ	30	43.2
జగ్గయ్యపేట	27	44
మచిలీపట్నం	30	36
గుడివాడ	30	42

న్యూస్‌రీల్

యూటీఎస్ యాప్‌తో సులభంగా రైల్ టికెట్

రైల్వే స్టేషన్(విజయవాడ పశ్చిమ): యూటీఎస్ యాప్ ద్వారా సులువుగా రైల్ టికెట్ పొందొచ్చని విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మందు రూప్‌కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సబర్బన్ స్టేషన్లకు 20 కిలో మీటర్లు, నాన్ సబర్బన్ స్టేషన్లకు 50 కిలో మీటర్లు వరకు ఈ సదుపాయం ఉండేదని, ప్రస్తుతం దానిని సవరించారని పేర్కొన్నారు. యూటీఎస్ యాప్ ద్వారా ఎన్ని కిలో మీటర్లకు అయిన టికెట్‌ను పొందే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని వివరించారు. రిజర్వేషన్ లేకుండా ప్రయాణించే వారు, ప్లాట్‌ఫాం టికెట్, సిజన్ టికెట్లతో ప్రయాణించే వారికి ఈ యాప్ ఎంతో సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. ఈ యాప్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బంగారు తాపడం పనులకు రూ.2 లక్షల విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ ఆలయ బంగారు తాపడం పనులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు గురువారం రూ.2 లక్షల విరాళం సమర్పించారు. హైదరాబాద్ ఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన జాస్తి కిషోర్ కుటుంబం అమ్మ వారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ ఈఓ కె.ఎస్.రామరావును కలిసి బంగారు తాపడం పనులకు రూ.2 లక్షల విరాళాన్ని అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

మద్యం విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలకు అనుగుణంగానే మద్యం విక్రయాలు జరపాలని జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి శ్రీనాథుడు గురువారం ఓ ప్రకటనలో సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని హెచ్చరించారు. ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్లు, బారుల్లో విరివిగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ 2,200 తనిఖీలు చేశామని పేర్కొన్నారు. మార్చి 16 తర్వాత రెండు కోడ్ ఉల్లంఘన కేసులు, ఒక బార్‌పై కేసు, ఏడు బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేశామని వివరించారు. ఆయా కేసుల్లో ఐదుగురు సూపర్‌వైజర్లు, ఐదుగురు సేల్స్‌మన్లు, మరో ఐదుగురు ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసుల్లో రూ.32,80,200 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మద్యం తయారీ డిస్టిలరీలు, మద్యం డిపోలు, మద్యం రిటైల్ సేల్స్ దుకాణాలు అన్నింటినీ సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామని శ్రీనాథుడు తెలిపారు. మద్యం సరఫరా వాహనాలను జీపీఎస్‌తో అనుసంధానించామని వివరించారు. ఎక్సైజ్ నేరాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా ఎన్టీఆర్ జిల్లా కంట్రోల్‌రూమ్ నంబర్లు 99897 52780, 95731 17687కు, స్టేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 91541 06528, 81219 09444లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

భార్యను చంపిన కేసులో భర్తకు యావజ్జీవ శిక్ష

చిలకలపూడి(మచిలీపట్నం): భార్యను చంపిన కేసులో భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గురువారం తీర్పు చెప్పారు. నిడుమోలు గ్రామానికి చెందిన కోట దుర్గారావు 2015లో మరియమ్మను వివాహం చేసుకున్నాడు. కొంత కాలం తరువాత దుర్గారావు గడ్డ యల్లమ్మతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దుర్గారావు యల్లమ్మతో ఎక్కువగా ఉండటంతో మరియమ్మ నిలదీసింది. 2020 మే ఐదో తేదీ రాత్రి సమయంలో దుర్గారావు మద్యం తాగి భార్య మరియమ్మను గొంతు నులిమి చంపాడు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించాడు. దీనిపై కూచిపూడి పోలీస్‌స్టేషన్‌లో మరియమ్మ బంధువులు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదైంది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సియాద్రి చిన్నారావు తొమ్మిది మంది సాక్షులను ప్రవేశపెట్టారు. విచారణలో దుర్గారావు భార్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని రుజువు కావటంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

టీడీపీ డీలా.. ప్రలోభాల మేళా

- తెలుగుదేశం పార్టీకి ప్రజాక్షేత్రంలో ఎదురుగాలి
- ఎన్నికల్లో ఓటమితప్పదన్న భయంలో అభ్యర్థులు
- ద్వితీయ శ్రేణి నాయకులకు డబ్బుతో గాలం వేస్తున్న ఎంపీ అభ్యర్థులు కేశినేని చిన్ని, బాలశౌరి
- వసంత కృష్ణ ప్రసాద్ సైతం డబ్బు సంచులతో బేరసారాలు
- చివరి అస్త్రంగా ఓటర్లనూ ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు



సాక్షి ప్రతినిధి, విజయవాడ: ప్రజాక్షేత్రంలో టీడీపీకి ఎదురుగాలి వీస్తోంది. ఆ పార్టీ అభ్యర్థుల ప్రచారాలకు ప్రజల్లో స్పందన కరువైంది. డబ్బు వెదజల్లినా ప్రచారంలో జనాలు ఉండటం లేదు. కూలీలకు డబ్బులిచ్చి జెండాలు పట్టించి హడావుడి చేస్తున్నా ఫలితం ఉండటంలేదు. ఎన్నికల షెడ్యూల్ వెలువడకముందే భారీ ఎత్తున అన్ని నియోజకవర్గాల్లో కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, చీరలు, టిఫిన్ బాక్సులు, బార్బర్‌షాపులకు ఉపయోగపడే కిట్లు, తోపుడు బండ్లు ఇలా పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఆయా సామాజికవర్గాల వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించి భారీగా కానుకలు పంచారు. అయినప్పటికీ ప్రచారంలో ఆశించిన స్పందన కనిపించక పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ఈ నేపథ్యంలో టీడీపీ అభ్యర్థులు దిక్కుతోచక తలలు పట్టుకొన్నారు. ఎన్నికలకు కేవలం పది రోజుల గడువే ఉండటంతో చివరి అస్త్రంగా ప్రలోభాల పర్వానికి తెరతీశారు. ఇతరపార్టీల్లోని ద్వితీయ శ్రేణి నాయకులకు డబ్బులు ఎర వేసి తమవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు.

డబ్బులిచ్చి పార్టీలో చేరికలంటూ కలరింగ్

టీడీపీ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని చిన్ని ఎన్నికల ముందే సేవా కార్యక్రమాల పేరుతో ప్రజలను మభ్యపెట్టేయత్నం చేశారు. అయినప్పటికీ ఆయన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి స్పందన లేదు. దీంతో స్తబ్ధుగా ఉన్న తమ పార్టీతో పాటు ఇతర పార్టీల్లోని అసంతృప్తితో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులకు డబ్బులతో ఎర వేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాయకుడి స్థాయిని బట్టి డబ్బు ముట్టజెప్పి పార్టీలో చేరికలు అంటూ కలరింగ్ ఇస్తున్నారు. ఈ వ్యవహారం ఓటర్లలో తీవ్ర వ్యతిరేకతకు దారి తీస్తోందని, కార్యకర్తలు సైతం అసంతృప్తికి లోనవుతున్నారని టీడీపీ వర్గాలే పేర్కొంటున్నాయి. డబ్బు వాపును బలుపుగా అనుకుంటే ఎన్నికల్లో పుట్టి మునుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వైఎస్సార్ సీపీని వీడి జనసేనలో చేరిన బాలశౌరికి ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ టికెట్టు ఇచ్చారు. ఆయన పార్టీ మారటంతో పార్లమెంటు పరిధిలో తీవ్ర వ్యతిరేకత ఉంది. దానిని కప్పిపుచ్చుకొనేందుకు వైఎస్సార్ సీపీ నుంచి సస్పెండ్ చేసిన వారికి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని దూరంగా పెట్టినవారికి, గతంలో జనసేన, టీడీపీకి ఎన్నికల్లో పనిచేసిన వారికి జనసేన కండువాలు కప్పుతున్నారు. పంచాయతీ స్థాయి నుంచి మండల స్థాయి నేతలకు ప్యాకేజీలు ఇచ్చి, పార్టీలో భారీగా చేరికలు అంటూ గొప్పలు చెప్పుకొంటున్నారు.

ఓటర్లకూ గాలం

- గన్నవరం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఓటర్లను ఆకట్టుకొనేందుకు తాయిలాల పంపిణీని ఎంచుకొన్నారు. ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా చీరలు పంచారు. తన ప్రచారంలో హారతి ఇచ్చిన వారి ప్లేట్లలో కానుకలు వేశారు. ఆత్మీయ సమావేశాల పేరుతో భారీగా కానుకలు పంచారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గ్రామ కమిటీల ద్వారా దరఖాస్తులు తీసుకొన్నారు. అయినా స్పందన లేకపోవడంతో భారీగా డబ్బులు వెదజల్లేందుకు తన మనుషులను రంగంలోకి దించారు.
- గుడివాడలో సైతం ఇప్పటికే టీడీపీ అభ్యర్థి ఓటర్లను ఆకట్టుకునేందుకు రకరకాలుగా ప్రలోభాలకు గురిచేశారు.
- విజయవాడ పశ్చిమ నియోజకర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి సైతం ఓటమి ఖాయమని అర్థమైంది. పరువు కాపాడుకొనేందుకు భారీ ఎత్తున డబ్బు వెదజల్లుతూ ద్వితీయ శ్రేణి నాయకులను కొనుగోలు చేస్తున్నారు. మహిళలకు హారతి పళ్లెంలో డబ్బులు వేస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్నారు. భారీగా హామీలు గుప్పిస్తున్నారు. ఆ హామీలన్నీ ఎన్నికలు ముగిశాక నెరవేరుస్తానని మభ్యపెడుతున్నారు. బ్యాంకులనే మోసం చేసిన చరిత్ర ఉండటంతో ఆయన మాటలను ప్రజలు నమ్మటం లేదు.
- జగ్గయ్యపేట టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య కార్మిక దినోత్సవం సాకుగా చూపి పెద్ద ఎత్తున క్యారియర్‌లు పంపిణీ చేశారు.
- ఎన్నికల సమయానికి పారాచ్యూట్ నేతగా తిరువూరు నియోజకవర్గంలో వాలిన టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్‌కు స్థానికంగా ప్రజాబలం లేదు. తన ప్రచారానికి స్పందన రాకపోవడంతో ఓటర్లను తమ వైపు తిప్పుకొనేందుకు రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. జి.కొండూరు మండలంలోని గిరిజన తండాలనే లక్ష్యంగా చేసుకొని గతంలోనే హోలీ కానుకలు పంచారు. తాజాగా పదో తరగతిలో 500 మార్కులు దాటిన విద్యార్థులకు రూ.10 వేల చొప్పున ఇస్తామని ప్రచారం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆధార్‌కార్డు, మార్కుల జాబితాలు తీసుకొంటున్నారు. కొంత మందికి డబ్బులిచ్చి, ఎన్నికల తరువాత మిగిలినవారికి ఇస్తామని మభ్యపెడుతున్నారు.

వసంత తంటాలు

మైలవరంలో నియోజకవర్గంలో నేతలంతా తమ వెంటే ఉన్నారని చెప్పుకొనేందుకు వసంత కృష్ణప్రసాద్ నానా తంటాలు పడుతున్నారు. ఆయన పార్టీ మారి, అదే నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీచేయడాన్ని ప్రజలు సహించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో తనకు ప్రజాబలం ఉందని, నేతలంతా తన వెంటే ఉన్నారని చెప్పుకొనేందుకు ప్రజాప్రతినిధుల స్థాయిని బట్టి డబ్బు ఆశ చూపి తమ వైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారు. దేవినేని ఉమా వర్గం నాయకులకు సైతం గత స్థానిక ఎన్నికల్లో ఖర్చు చేసిన మొత్తాన్ని తిరిగి ఇవ్వటంతోపాటు, ఇతరత్రా చూసుకొంటానని తమకు మద్దతు ఇవ్వాలని గాలం వేస్తున్నారు. ఉమా వర్గం నాయకులు సైతం ఇదే అదనుగా అందిన కాడికి దండుకుంటున్నారు. వైఎస్సార్ సీపీకి అనుకూలంగా ఉన్న సామాజికవర్గాలను లక్ష్యంగా చేసుకుని డబ్బు ఎరవేసినా స్పందన లేకపోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. ఓటర్లు సైతం టీడీపీ, బీజేపీ, జనసేన కుట్రలను తిప్పికొట్టి వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో మెరుగైన సదుపాయాలు



జూపూడి(ఇబ్రహీంపట్నం): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ అధికారులను ఆదేశించారు. జూపూడిలో కౌంటింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన నిమ్రా, నోవా ఇంజినీరింగ్ కళాశాలల్లో సదుపాయాలు గురువారం ఆయన పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వెస్ట్‌జోన్ డీసీపీ టి.హరికృష్ణ, ఏసీపీ మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడి సేవలో కృష్ణా జిల్లా పోలీస్ అబ్జర్వర్

మోపిదేవి: స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని కృష్ణాజిల్లా పోలీస్ అబ్జర్వర్, ఐపీఎస్ అధికారి ప్రసాద్ ప్రలడ్ అక్కనేరు గురువారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలిరారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన ఆయన పుట్టలో పాలు పోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయం తరఫున స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఆయన వెంట అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్, చల్లపల్లి సీఐ నాగప్రసాద్ తదితరులు ఉన్నారు.

బ్యాంకు లావాదేవీలపై డేగ కన్ను



సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకురాలు నీనా నిగమ్, చిత్రంలో కలెక్టర్ ఢిల్లీరావు

రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకురాలు నీనా నిగమ్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనుమానిత, అసాధారణ బ్యాంకు లావాదేవీలపై డేగ కన్నుతో నిఘా పెట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకురాలు నీనా నిగమ్ సూచించారు. ఈ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో సమన్వయం, వేగంగా సమాచార మార్పిడితో సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీ పి.హెచ్.డి.రామకృష్ణ, జిల్లా వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్ శర్మ, మదన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులు హాజరయ్యారు. తొలుత కలెక్టర్ ఢిల్లీరావు జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని మొత్తం ఓటర్ల సంఖ్య, ఎంసీఎంసీ ద్వారా సర్టిఫికేషన్, సీ-విజిల్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ ద్వారా సీజ్ చేసిన మొత్తాలను వివరించారు. సీపీ రామకృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి ఇప్పటి వరకు 60 కేసులు బుక్ చేశామన్నారు. 11 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, 8 అంతరజిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిఘా పటిష్టం చేశామన్నారు. జిల్లాలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, భద్రతా ప్రణాళిక, ఈవీఎం గార్డింగ్, స్ట్రాంగ్ రూమ్స్ భద్రత తదితరాలను సీపీ వివరించారు. అనంతరం వ్యయ పరిశీలకురాలు నీనా నిగమ్ మాట్లాడుతూ.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థుల వ్యయ పరిశీలన ఇతర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రలోభాలు లేని వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంకు లావాదేవీలతోపాటు పోస్టల్ ఆర్డర్లు, యూపీఐ పేమెంట్లపైనా ప్రత్యేకంగా దృష్టికేంద్రీకరించాలన్నారు. బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో డిపాజిట్స్, నగదు ఉపసంహరణలపై నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కేసులు గమనిస్తే, వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. డబ్బు, మద్యం తదితరాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు టీం వర్క్ చేసి వాటిని నిరోధించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులతో కలిసి సాధారణ ఎన్నికలు-2024పై పోలింగ్ అధికారులకు సూచనల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఎంసీఎంసీ మెంబర్ డాక్టర్ వెలగా జోషి, వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీ కళ్లు చల్లబడ్డాయా.. బాబూ!

- చంద్రబాబు, నిమ్మగడ్డపై అవ్వాతాతల ఆగ్రహం
- శాపనార్థాలు పెట్టిన వితంతువులు, దివ్యాంగులు



పింఛన్‌దారులతో కిటకిటలాడుతున్న మైలవరంలోని ఎస్‌బీఐ బ్రాంచ్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): 'వలంటీర్లను అడ్డుకున్నావు.. ఇంటి వద్దకే వచ్చే పింఛన్లు ఆపావు.. ఎర్రటెండలో బ్యాంకుల వద్ద క్యూ లైన్లలో నిలబడేలా చేశావు.. నీ కళ్లు చల్లబడ్డాయా.. బాబూ' అంటూ అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పూర్తి ఆరోగ్యంతో ఉన్న యువతే ఎండ తీవ్రత, వడగాడ్పులకు భయపడి ఇల్లు కదలడం లేదు. అలాంటిది మమ్మల్ని పింఛన్ల కోసం కిలో మీటర్ల దూరంలో ఉన్న బ్యాంకుల వద్దకు వెళ్లి మండుటెండలో పడిగాపులు కాసేలా చేశారు. మా ఉసురు తగులుతుంది' అంటూ చంద్రబాబు, నిమ్మగడ్డకు వితంతువులు, దివ్యాంగులు శాపనార్థాలు పెట్టారు.

బ్యాంకుల వద్ద బారులు

ఎన్టీఆర్ జిల్లాలోని ఏ మూలకు వెళ్లినా గురువారం బ్యాంకుల వద్ద పెద్ద పెద్ద క్యూలైన్లు దర్శనమిచ్చాయి. 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో పెన్షన్ల కోసం అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు క్యూలైన్లలో పడ్డ అగచాట్లే మళ్లీ దర్శనమిచ్చాయి. వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వడానికి వీల్లేదంటూ చంద్రబాబు ముఠా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవడంతో మే నెల ఎండల్లోనూ ఇంటి నుంచి బయటకు రావాల్సిన దుస్థితి దాపురించిందని వారంతా ఆవేదన చెందుతున్నారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తే తమ పరిస్థితేమిటని అవ్వాతాతలు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో మొత్తం 2,36,726 మంది వివిధ రకాల పింఛన్లు పొందుతున్నారు. వారందరికీ వలంటీర్ వ్యవస్థ ద్వారా 58 నెలలుగా ఇంటి వద్దే పింఛన్లు అందాయి. వలంటీర్ వ్యవస్థను నిలిపివేయడంతో పింఛన్‌దారులు ఇంటి నుంచి బయటకు రావాల్సి వచ్చింది. ఏప్రిల్ నెలలో పెన్షన్లు సచివాలయాల వద్ద పంపిణీ చేశారు. ఈ నెలలో బ్యాంక్ ఖాతాలు ఉన్న వారికి డీబీటీ ద్వారా, లేని వారికి ఇంటి వద్ద అందజేయాలని నిర్ణయించారు. డీబీటీ ద్వారా 1,82,721 మందికి, బ్యాంకు ఖాతాలు లేని ఇంటి నుంచి కదలలేని 54,005 మందికి ఇంటి వద్ద పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. దీంతో లబ్ధిదారుల్లో మూడొంతుల మంది బ్యాంకులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో 58 నెలల్లో ఎన్నడూ లేని అగచాట్లు వారికి వచ్చి పడ్డాయి.

మండే ఎండ.. క్యూలో ఉక్కపోత

చాలా గ్రామాల్లో బ్యాంకులు లేవు. ముఖ్యంగా శివారు గ్రామాల లబ్ధిదారులు కిలోమీటర్ల దూరం వెళ్లి పింఛన్ డబ్బులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆటోల్లో, ఇతరుల సాయంతో బ్యాంకుల వద్దకు వెళ్లిన లబ్ధిదారులు క్యూలో ఉక్కపోతతో నరకయాతన అనుభవించారు. 43 డిగ్రీల ఎండలో అల్లాడిపోయారు. అంతా ఆరవై ఏళ్లు పైబడిన వారే కావడంతో కొందరు ఉక్కపోతకు సొమ్మసిల్లిపోయారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఐదారు కిలో మీటర్ల దూరంలోని మైలవరం వెళ్లాల్సి వచ్చింది. వీరులపాడు మండలం జుజ్జూరు శివారు రంగాపురానికి చెందిన వారు ఆరు కిలో మీటర్ల దూరంలోని జుజ్జూరు వెళ్లి వడగాడ్పులకు ఇబ్బందులు పడ్డారు.

బాబు వల్లే ఈ ఇబ్బంది



ఇంతకు ముందు ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్ తీసుకున్నాం. ప్రతి నెలా తెల్లవారక ముందే వలంటీర్ వచ్చి డబ్బులు వచ్చేవాడు. వలంటీర్లను కోర్టుకు వెళ్లి రానీకుండా ఆపేశారు. రెండు నెలలుగా పింఛన్ కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ నెల డబ్బులు బ్యాంకుల్లో వేశామన్నారు. మండుటెండలో మైలవరం వెళ్లి పెన్షన్ తీసుకున్నాం. చంద్రబాబు వల్లే మాకీ దుస్థితి.

– ఎల్లమ్మ, కుంటముక్కల, జి.కొండూరు మండలం

క్యూలైన్ చూసి తిరిగొచ్చా



ఈ నెల పింఛన్ డబ్బులు బ్యాంకులో వేశారు. డబ్బుల కోసం మండు టెండలో బ్యాంకుకు వెళ్లాను. అక్కడ పెద్ద క్యూలైన్ ఉండటంతో నిలబడ లేక పెన్షన్ తీసుకోకుండా తిరిగి ఇంటికి వచ్చాను. ఈ ఐదేళ్లలో ఇలాంటి పరిస్థితి రాలేదు. ప్రతి నెలా ఒకటో తేదీనే తాతా అంటూ వలంటీర్ వచ్చి ఇంటి వద్దే పింఛన్ డబ్బులు ఇచ్చేవాడు. ఈ వయసులో మమ్మల్ని బ్యాంకుల చుట్టూ తిప్పుతారా?

– యర్రంశెట్టి నరసింహారావు, గులాబీతోట, విజయవాడ



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో లిడ్‌క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, కేశినేని శ్వేతతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తూ చిన్నారిని ముద్దాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

– పూర్ణానందంపేట

ప్రచార పర్వం



పెనమలూరు మండలం, పెదపులిపాకలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్‌కు హారతి ఇస్తున్న యువతి

– పెనమలూరు



విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానికుడితో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి దేవినేని అవినాష్

– పటమట

క్లుప్తంగా

పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

విస్సన్నపేట: ఎన్టీఆర్ జిల్లాలోగల ఐదు హాస్టల్ కన్వర్టెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నందు 2024–25వ విద్యా సంవత్సరానికి సంబందించి 3వ తరగతిలో చేరగోరు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఈ నెల 20వ తేది వరకు స్వీకరిస్తామని జిల్లా గిరిజన గురుకుల విద్యాలయాల కన్వీనర్ జి.జాన్సన్ దేవరాజ్ గురువారం తెలిపారు. జగ్గయ్యపేట బాలురు గురుకుల విద్యాలయంలో 3వ తరగతి 40, నాల్గవ తరగతి 40, ఐదవ తరగతి 40, ఆరవ తరగతి 20, ఏడవ తరగతి 20, ఎనిమిదవ తరగతి 5, తొమ్మిదవ తరగతి 4 సీట్లు ఖాళీలు ఉన్నాయ న్నారు. విస్సన్నపేట బాలుర గురుకుల పాఠశాలలో 3వ తరగతి 40, నాల్గవ తరగతి 40, ఐదవ తరగతి 40 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. నందిగామ బాలికల గురుకుల పాఠశాలలో 3వ తరగతి 40, ఆరో తరగతి 40, ఏడో తరగతి 13 సీట్లు, మైలవరం బాలికల గురుకుల పాఠశాలలో 3వ తరగతి 40, నాల్గో తరగతి 33, ఐదో తరగతి 21, ఆరో తరగతి 4, ఏడో తరగతి 4 సీట్లు, కొండపల్లి బాలికల గురుకులంలో 3వ తరగతిలో 4, నాల్గో తరగతిలో 40, ఐదో తరగతిలో 24 ఖాళీలు ఉన్నాయన్నారు. లక్ష రూపాయల లోపు ఆదాయం గల గిరిజన బాల, బాలికలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 94911 10211 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

లారీ-కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఏ.కొండూరు: విజయవాడ-తిరువూరు జాతీయ రహదారిపై లారీ-కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన కృష్ణారావుపాలెంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా చీమకుర్తి గ్రామానికి చెందిన ఎం. రామకృష్ణారెడ్డితో పాటు మరో ముగ్గురు శుభకార్యానికి భద్రాచలం వద్ద లక్ష్మీపురం గ్రామానికి కారులో ప్రయాణిస్తున్నారు. భద్రాచలం వైపు వెళుతున్న కారుకు కృష్ణారావుపాలెం మలుపు వద్ద ఎదురుగా లారీ ఢీకొంది. దీంతో కారు నుజ్జునుజ్జు అయింది. కారులో ప్రయాణం చేస్తున్న రామకృష్ణారెడ్డి(42) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపారు.

బందరులో ఏం అభివృద్ధి చేశావో చెప్పగలవా ?

- 22 గ్రామాల్లో 33వేల ఎకరాలు లాక్కునేందుకు ప్రయత్నించలేదా
- పర్యావరణ అనుమతులు లేకుండా పోర్టుకు శంకుస్థాపనలు చేయలేదా
- గో సంఘంలో నిర్మించాల్సిన బెల్ కంపెనీని నిమ్మకూరుకు తరలించింది ఎవరు ?
- ఐదుశాఖలకు మంత్రిగా పనిచేసి బందరుకు ఏం చేశావు ?
- ప్రచారం చూసి ఓర్వలేకే దాడులు
- కొల్లు రవీంద్రపై ఎమ్మెల్యే పేర్ని నాని ఆగ్రహం



మీడియాతో మాట్లాడుతున్న పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం):బందరుకు ఏం అభివృద్ధి చేశావని బందరు భవితకు కొల్లు రవీంద్రే కావాలని ప్రచారం చేసుకుంటున్నావని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కొల్లు రవీంద్ర మంత్రిగా ఉన్నప్పుడు పోర్టు నిర్మాణం కోసం 22 గ్రామాల్లో 33 వేల ఎకరాలను రైతుల నుంచి లాక్కునేందుకు ప్రయత్నం చేయలేదా అని నిలదీశారు. బందరులో స్థాపించిన బెల్ కంపెనీని స్థానిక గో సంఘం భూముల్లో నిర్మించాల్సి ఉండగా నీ మంత్రి పదవి కోసం నిమ్మకూరుకు తరలించలేదా అన్నారు. ఐదుశాఖలకు మంత్రిగా పనిచేసి బందరుకు ఏం చేశావో, ఏ గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశావో చెప్పగలవా అని అడిగారు. కోడూరు – ఉల్లిపాలెం వంతెన, ప్రభుత్వాసుపత్రిలోని ప్రసూతి నూతన భవనం, జిల్లా పరిషత్ సెంటరులోని స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మంజూరు చేస్తే నేనే తీసుకొచ్చానని కల్లబొల్లి మాటలు చెప్పి బందరు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పర్యావరణ అనుమతులు లేకుండా రూ.8.60 కోట్లతో పోర్టు నిర్మాణ పైలాన్‌ను ఆవిష్కరించి ప్రజలను మోసం చేయలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టు నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే అంతా మేమే చేశామని మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో బందరు పార్లమెంట్, అసెంబ్లీ, రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఘంటా పథంగా స్పష్టం చేశారు.

ప్రచారం చూసి ఓర్వలేకే...

మచిలీపట్నం నగరంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఇంటింటి ప్రచారం ముగిసిన తరువాత నగరంలోని 50 డివిజన్లు ప్రచార రథంపై తిరుగుతున్నారు. ఈ సమయంలో 8వ డివిజన్‌లోని జనసేన పార్టీకి చెందిన రౌడీషీటర్ కర్రి మహేష్ కుమారుడు ప్రచారంలో ఉన్న మహిళలపై దుర్భాషలాడటంతో పాటు మరో ఇద్దరు వైఎస్సార్ సీపీ నాయకులపై దాడికి పాల్పడి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రచారం సమయంలో మహేష్ ఇంట్లో నుంచి 15 నుంచి 20 మంది బయటకు వచ్చి దాడి చేయటంతో పాటు ఓర్వలేనితనంతో దుర్భాషలాడారన్నారు. రౌడీషీటర్లు, మర్డర్ కేసుల్లో నిందితులు నిత్యం నీ వెనుకాల ఉండేవారు కాదా అని కొల్లు రవీంద్ర ను పేర్ని నాని ప్రశ్నించారు. రాజకీయంగా యువకుడిని ఎదుర్కోలేక దిగజారి మాట్లాడటం కొల్లు రవీంద్ర కే చెల్లిందన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై ప్లానింగ్ ప్రకారం దాడి చేయబట్టే కొల్లు రవీంద్ర, బాలశౌరిలు ఐదు నిమిషాల్లో అక్కడకు వచ్చి గందరగోళం సృష్టించారన్నారు. షంషేర్‌గా రాజకీయాలు చేసి ప్రజల మనుసులు గెలుచుకోవాలన్నారు.

కూటమికి ఓటమి భయం !

దీంతో కుట్ర రాజకీయాలకు తెరలేపిన వైనం

- టీడీపీ, జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టి వైఎస్సార్ సీపీపై గొడవలకు ఉసిగొలుపుతున్న నేతలు
- పేర్ని కిట్టు ప్రచారంలో ఉద్దేశపూర్వకంగా కార్యకర్తలను రెచ్చగొట్టిన ప్రతిపక్ష నాయకులు



ఎస్పీ చాంబర్ ముందు ఆందోళనకు దిగిన జనసేన, టీడీపీ నాయకులు

కోనేరుసెంటర్:కూటమికి ఓటమి భయం పట్టుకుంది. దీంతో టీడీపీ, జనసేన నాయకులు కుట్ర రాజకీయాలకు తెరలేపారు. అందుకోసం ఆయా పార్టీల కార్యకర్తలను పావులుగా వాడుకుంటున్నారు. తప్పుడు సలహాలు, ఆలోచనలు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపైకి కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. అల్లర్లు... అలజడులు రేపుతూ ఆ మచ్చను అధికార పార్టీకి రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. గురువారం బందర్‌లో జరిగిన సంఘటన ఇందుకు ఉదాహరణ. మచిలీపట్నం నియోజకవర్గంలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టును అల్లరి చేసేందుకు పూనుకున్న టీడీపీ, జనసేన నాయకులు అందుకు ఎనిమిదో డివిజన్‌కు చెందిన జనసేన పార్టీ నాయకుడైన కర్రి మహేష్‌ను వాడుకున్నారు. 8వ డివిజన్లో ప్రచారం నిర్వహిస్తున్న కిట్టు ప్రచార రథం కర్రి మహేష్ ఇంటి ముందుకు వెళ్లిన కొద్దిసేపటికి జనసేన నాయకుడు మహేష్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా తమ ఇంటి ఎదుట టపాసులు కాలుస్తూ తమ కుటుంబాన్ని రెచ్చగొడుతున్నారు అంటూ గొడవకు దిగాడు. ప్రచారంలో ప్రత్యర్థుల నుంచి ఇలాంటివి సహజమంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది పెద్దలు కార్యకర్తలకు సర్దిచెప్పి అక్కడి నుంచి ప్రచార రథాన్ని పక్క సందులోకి తరలించేందుకు ప్రయత్నించించారు. ముందస్తు ప్రణాళికతో కయ్యానికి కాలు దువ్వాలనుకున్న జనసేన నాయకుడు మహేష్ వైఎస్సార్ సీపీ కార్యకర్తలను మరింత రెచ్చగొడుతూ పదజాలం వాడాడు. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కర్రి మహేష్‌కు మధ్య వాగ్వాదం మొదలైంది. ఒకరిని ఒకరు తోసుకునే పరిస్థితి వచ్చింది. కొద్దిసేపు కొట్లాటకు దారితీసింది. ప్రచారంలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలను మందలించి అక్కడి నుంచి ప్రచారాన్ని తీసుకువెళ్లిపోయారు.

టీడీపీ, జనసేన నాయకుల హైడ్రామా....

అయితే పథకం ప్రకారం గొడవకు దిగిన మహేష్ కుటుంబంతో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనతో పాటు తన కుటుంబ సభ్యులపై దాడి చేసి కొట్టారంటూ వీరంగం సృష్టించాడు. మహిళలను దుర్భాషలాడుతూ వారిపై దాడి చేశారంటూ ఆరోపణ చేశాడు. మహేష్‌కు తోడుగా రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ బందరు అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ బందరు ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ స్టేషన్‌కు వచ్చారు. తమ పార్టీ నాయకుడిపై అధికార పార్టీ కార్యకర్తలు దాడి చేసి గాయపరిస్తే పోలీసులు పట్టించుకోవడం లేదంటూ ఆందోళన చేపట్టారు. అక్కడ నుంచి బయలుదేరి ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణకు తోడు జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి జత కలవడంతో నాయకులు మరింత రెచ్చిపోయారు. ఎస్పీ కార్యాలయంలోకి వంద మందికి పైగా చొచ్చుకుని వెళ్లడానికి ప్రయత్నించారు. ప్రధాన గేటు వద్ద ఉన్న సిబ్బంది వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా బలవంతంగా తోసుకుంటూ ఎస్పీ కార్యాలయం లోపలకు వెళ్లారు. ఎస్పీ చాంబర్ వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. అధికార పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. బందరు డీఎస్పీ సుభాన్, స్పెషల్ బ్రాంచ్ సీఐ రమణ జనసేన టీడీపీ నాయకులతో చర్చలు జరిపి వాస్తవాలు తెలుసుకొని పోలీసు పరంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో టీడీపీ, జనసేన నాయకులు హైడ్రామాకు తెర దింపి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

సీఎం జగన్ పాలనలోనే బీసీలకు రాజ్యాధికారం

కృష్ణలంక(విజయవాడతూర్పు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమైందని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు డేరంగుల ఉదయకిరణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ రాజకీయ పార్టీ గుర్తించని విధంగా వైఎస్ జగన్ రాష్ట్రంలోని బీసీలను గుర్తించి వారిని చేరదీసి పెద్ద పీట వేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఒక్క రాజకీయ పార్టీ కూడా బీసీ బిల్లు పెట్టడానికి ముందుకు రాలేదని, ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చరిత్రకెక్కారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీసీ అభిమానాన్ని జగనన్న ఒక్కరే చూరగొన్నారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి దేశంలో ఒక్క జగన్ మాత్రమే కనబడుతున్నారని చెప్పారు. బీసీల పార్టీ అని ప్రగల్భాలు పలికే టీడీపీ బీసీలు చేసిన మేలు శూన్యమన్నారు. బీసీలను చంద్రబాబు తన అవసరాలకు మాత్రమే వాడుకున్నారని ధ్వజమెత్తారు. జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు బీసీల గెలుపు అని అన్నారు. బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న సీఎం జగన్‌కు ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీకి జాతీయ బీసీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో గుడివాడ క్రీడాకారుల సత్తా



క్రీడాకారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

గుడివాడ టౌన్:జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ – 43 పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను ఫిట్ జోన్ జిమ్ నిర్వాహకులు గురువారం సత్కరించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం, పట్టణానికి చెందిన క్రీడాకారులు బంగారు పతకాలు సాధించి సత్తా చాటినట్లు ఫిట్ జోన్ జిమ్ నిర్వాహకులు మహ్మద్ సైదా తెలిపారు. గత నెల 26 నుంచి 28 వరకు ముంబయిలో జరిగిన ఈ పోటీల్లో ఆరుగురు క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. గుడివాడకు చెందిన క్రీడాకారుడు కేవీ నాగులు మొత్తం 6 బంగారు పతకాలు సాధించారని, 45 పైబడిన వయస్సు విభాగంలో టి. వెంకటేశ్వర్లు బంగారు పతకాలు, 200 మీటర్ల పరుగు పందెలో కాంస్య పతకం, వి. వంశీ మోహన్‌కృష్ణ డిస్కస్‌త్రో లో రజిత పతకం, 50 ఏళ్ల వయస్సు పైబడిన విభాగంలో జీపీ చౌదరి 400 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం, 100 మీటర్ల హర్డిల్స్‌లో రజిత పతకం, రిలే పరుగులో బంగారు పతకం, 65 వయస్సు పైబడిన విభాగంలో వి. సుధాకరరావు రిలే పరుగు పందెంలో రజిత పతకం, మొత్తం గుడివాడ క్రీడాకారులు 13 బంగారు, 5 రజిత, 2 కాంస్య పతకాలు సాధించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



పెనమలూరు: కానూరులో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందటంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం... మురళీనగర్‌లో దొడ్డి అనిరుద్ దుర్గేష్ (33) ఓ అపార్టుమెంట్‌లో ఉంటూ పటమటలోని సమగ్రశిక్ష అభయాన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. 2019 లో బాపట్ల జిల్లా మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన పీఎస్.గీతికాను వివాహం చేసుకున్నాడు. ఆమె అక్కడే సచివాలయంలో మహిళ పోలీస్ (ఎంఎస్‌కె) ఉద్యోగం చేస్తుంది. వీరికి కుమారుడు ఉన్నాడు. అయితే 1వ తేదీన భార్య భర్తకు ఉదయం ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. మరలా సాయంత్రం భర్తకు ఫోన్ చేసినా తీయక పోవటంతో అనుమానం వచ్చి బంధువులు, సహ ఉద్యోగులకు సమాచారం తెలిపింది. దీంతో ఆఫీస్ స్టాఫ్, బంధువులు వచ్చి చూడగా అపార్టుమెంట్ తలుపు లోనగడి వేసి ఉంది. దీంతో తలుపు పగులకొట్టి తెరిచారు. అనిరుద్ దుర్గేష్ మంచంపై చనిపోయి ఉన్నాడు. పురుగుల మందు తాగి ఉంటాడని పోలీసులు తెలిపారు. కాగా తన భర్త ఎందుకు చనిపోయాడో కారణం తెలియదని భార్య గీతికా ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

ఈవీఎంలు సిద్ధం చేస్తున్నాం



ఈవీఎంలు పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ సెంటర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. బ్యాలెట్ యూనిట్‌లో బందరు పార్లమెంట్ బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థుల గుర్తులను లోడ్ చేయడం, వాటికి సీల్ వేయడాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు 27 మంది ఓటర్లు అర్హత పొందినట్లు తెలిపారు. వారి ఇంటి వద్దనే హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రిటర్నింగ్ అధికారి, జేసీ గీతాంజలిశర్మ, తహసీల్దార్లు పవన్‌కుమార్, జేవీ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

మోసగాళ్ల మాయలో చిక్కుకోవద్దు



ఉప్పలూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్

- సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలి
- రాష్ట్ర మంత్రి జోగి రమేష్



ప్రచారంలో ఫ్యాను గుర్తు చూపిస్తున్న రమేష్

కంకిపాడు: మోసగాళ్ల మాయలో చిక్కుకుంటే జీవితాలు ఛిద్రమేనని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. మండలంలోని ఉప్పలూరు గ్రామంలో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో జరిగిన సభల్లో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకుండా హామీలను తూట్లు పొడిచిన ఘనత చంద్రబాబుదన్నారు. రైతులను, డ్వాక్రా మహిళలను మోసగించాడని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో ఊహాచిత్రాలను చూపారని మండిపడ్డారు. అమరావతి భ్రమరావతిగా మారిందన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి ఎన్నో హామీలతో ప్రజలను మోసగించేందుకు చంద్రబాబు అండ్ కో రెడీ అయ్యిందని విమర్శించారు. ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ప్రజల అభీష్టానికి అనుగుణంగా పాలన సాగిస్తున్న జగనన్న మళ్లీ సీఎం అయితేనే సంక్షేమం కొనసాగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి అభివృద్ధి, సంక్షేమ పాలన తిరిగి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ నియోజకవర్గ నేత చలసాని స్మిత గౌతమ్, సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ లాం పార్వతి, జెడ్పీటీసీ బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, టిడ్కో, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు పి.రాఘవరావు, నందిపాటి బిందుమాధవి, సర్పంచులు సీహెచ్ ఆదర్శ్‌కుమార్, జుజ్జువరపు ఎలీషా, మేరుగు విజయ చంద్రశేఖర్, బొమ్మారెడ్డి శివ నాగిరెడ్డి, వీరంకి వెంకటరమణ, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, నాయకులు లాం సురేష్, బందెల సుబ్బారావు, నెరుసు నాని, కలపాల వజ్రాలు, వీరంకి నరేష్, కొండవీటి సుబ్బారావు, దండాబత్తిన సుబ్బారావు, వి.నాగయ్య, జోజ్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో లబ్ధిదారులకు పింఛన్లను రెండో రోజైన గురువారం పంపిణీ చేశారు. బ్యాంకు ఖాతాలకు జమ చేసిన లబ్ధిదారులు కాకుండా ఇంటి వద్ద పంపిణీ చేయాల్సిన 65,344 మందికి గానూ 60,599 మందికి అందజేశారు. 92.81 శాతం సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేసినట్లు ఇన్‌చార్జ్ డీఆర్డీఏ పీడీ నాగేశ్వరనాయక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పోస్ట్‌మాస్టర్ మృతి



మృతుడు కృష్ణదాస్ (ఫైల్)

ఏ.కొండూరు: రోడ్డు ప్రమాదంలో పోస్టుమాస్టర్ దుర్మరణం చెందిన ఘటన చీమలపాడు గ్రామంలో రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గంపలగూడెం గ్రామానికి చెందిన టి.కృష్ణదాస్ (55) గుళ్ళపూడి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కొండపల్లి నుంచి ద్విచక్ర వాహనంపై గంపలగూడెం వెళుతుండగా చీమలపాడు గ్రామం వద్ద గంపలగూడెం వైపు వెళ్లటానికి మలుపు తిరిగి కొంత దూరం వెళ్లిన తర్వాత ఎదురుగా గేదెలు మంద కలబడి ఒక్కసారిగా కృష్ణదాస్ వాహనంపై పడ్డాయి. దీంతో కృష్ణదాస్‌కు తీవ్ర గాయాలై స్పృహ తప్పి పడిపోయాడు. వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తీసువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణదాస్‌కు ముగ్గురు సంతానం ఉన్నారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడి మృతి

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొనటంతో గుర్తు తెలియని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. రైలు పట్టాలపై యువకుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు ఏలూరు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతుడి వివరాలను గుర్తించేందుకు యత్నించారు. మృతుడి వయస్సు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడు నీలం రంగు టీ షర్ట్, బిస్కెట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లుగా రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి ఎత్తు 5.5 అడుగులు కలిగి, కోల ముఖం కలిగి ఉన్నాడని చెప్పారు. రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తూ జారి పడి మృతి చెందాడా లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి.ఆదినారాయణ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతదేహానికి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మార్చురీ భద్రపర్చినట్లు తెలిపారు.

యార్డుకు 78,281 బస్తాల మిర్చి రాక

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 78,281 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 75,376 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.18,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.20,700 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 63,168 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

సామాన్యులంటే గంగిరెద్దులా?

- అహంకారపూరిత వ్యాఖ్యలతో ఎన్నికల ప్రచారం చేస్తున్న వసంత
- మండిపడుతున్న బీసీ సంఘాలు



రెడ్డిగుంట ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్

జి.కొండూరు: టీడీపీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో పాటు ఆయన అనుచరులు ఎన్నికల ప్రచారంలో తమ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పెత్తందారీ పోకడలతో వైఎస్సార్ సీపీకి వెన్నుపోటు పొడిచి టీడీపీలో చేరిన నాటి నుంచి ఆయన విధానాలు పేదలపై పెత్తందారుల యుద్ధంలా మారింది. వైఎస్సార్ సీపీ నుంచి సామాన్యుడు, బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్నాల తిరుపతిరావుని అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి వసంతతో పాటు ఆయన అనుచరులు తమ అహంకార స్వభావాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఇటీవల గొల్లపూడిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనేకుల సాంబ శివరావు (బుల్లిబాబు) బీసీలను దిష్టిబొమ్మలతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలను మరవకముందే రెడ్డిగూడెం మండల పరిధి రెడ్డిగుంటలో గురువారం నిర్వహించిన టీడీపీ ఎన్నికల ప్రచారంలో వసంత వెంకటకృష్ణప్రసాద్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుపై పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గంలో రాజకీయ దుమారాన్ని రేపాయి. ఈ ప్రచారంలో తిరుపతిరావుని ఉద్దేశించి టీడీపీ అభ్యర్థి వసంత వెంకటకృష్ణప్రసాద్ మాట్లాడుతూ గంగిరెద్దులా తల ఊపే వ్యక్తి, కుక్కిన పేనులా పడి ఉండే వ్యక్తి అని జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గంలో అభ్యర్థిగా ప్రకటించి రూ.కోట్లు కుమ్మరించి గెలిపించుకోవాలని చూస్తున్నారని పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనంగా నిలిచాయి. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పేదోడిపై బల ప్రదర్శన చేయడమే కాకుండా కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించాయి. వసంత వెంకటకృష్ణప్రసాద్ తాను చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేదంటే తగిన బుద్ధి చెబుతామని బీసీలు హెచ్చరిస్తున్నారు.

క్లుప్తంగా

దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు, అర్చన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి వారి ఆలయం వద్ద దక్షిణామూర్తికి గురువారం విశేష అభిషేకాలు, అర్చన నిర్వహించారు. స్వామివారి ఆలయానికి దక్షిణం వైపున ఉన్న దక్షిణామూర్తి విగ్రహానికి అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేపట్టారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో కె.ఎస్.రామరావు పాల్గొనగా, ఆలయ వైదిక కమిటీ సభ్యులు రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి, మల్లేశ్వరాలయ ప్రధాన అర్చకులు మల్లేశ్వర శాస్త్రి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పేదలకు వస్త్రాలు, పండ్లు పంపిణీ



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మనకు ఉన్న దాంట్లోనే తోటి వారికి సహాయం చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని విశ్వస్ఫూర్తి ధ్యాన్ జ్ఞాన్ మార్గ్ నగర కార్యదర్శి కాశీన వెంకటేశ్వరరావు అన్నారు. ఆధ్యాత్మిక విశ్వగురువు, సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి 84వ జయంతి సందర్భంగా మొగల్రాజపురంలోని విశ్వస్ఫూర్తి ధ్యాన్ జ్ఞాన్ మార్గ్ ఆశ్రమంలో సభ్యులు గురువారం ఉదయం పీఠపూజ, పాదపూజ, ఆసన, ప్రాణాయామం, ధ్యానం చేశారు. అనంతరం పాతపాడు, రాజీవ్‌నగర్, వాంబేకాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలోని వారికి వస్త్రాలు, పండ్లు, భోజనాలు అందజేశారు. మార్గ్ నగర కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గురువిశ్వస్ఫూర్తి వారి జయంతి సందర్భంగా ప్రతి ఏటా సంస్థ తరుపున పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, నళిని, భువనేష్, ప్రసన్న, విశ్వతేజ, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మధురానగర్(విజయవాడసెంట్రల్): చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని, ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నసంతర్పణ సమితి ట్రస్ట్ అధ్యక్షుడు గుండు దిలీప్ అన్నారు. స్థానిక దుర్గాపురం విజయ్ నర్సింగ్ కళాశాలలో గురువారం అన్నసంతర్పణ సమితి ట్రస్ట్ ఆధ్వర్యాన ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ తాము ప్రతీ ఏటా ప్రముఖ రిసోర్స్‌పర్సన్‌లతో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. చిత్రలేఖనం, చేతిరాత, క్రాఫ్ట్, యోగా, క్లే వర్క్, వెస్ట్రన్, ఫోక్ డ్యాన్స్ తదితర విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్యాంక్‌ల వద్ద పింఛన్‌దారుల పడిగాపులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): మా జగన్ బాబు మళ్లీ గెలుస్తాడు.. మాకు ఈ కష్టాలు మరో ఐదేళ్లు ఉండవు.. ఇలా బ్యాంకులు, డబ్బులు ఇచ్చే వారి వద్ద గంటల తరబడి కూర్చోవాల్సిన పని లేదు.. తెల్లవారే సరికి ఇంటికి వచ్చి డబ్బులు ఇచ్చేవారు... మా బాధలు జగన్‌బాబుకే తెలుసునని కన్నీటి పర్యంతమయ్యారు.. ఇదీ పశ్చిమ నియోజక వర్గంలో గురువారం పలు కస్టమర్ సర్వీసు పాయింట్ల వద్ద, ఏటీఎంల వద్ద వృద్ధులు, వితంతువుల మాట.. పెన్షన్ డబ్బుల కోసం ఉదయం 8 గంటలకే బ్యాంకుల వద్ద వృద్ధులు, వితంతువులు చేరుకోవడం గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. 10 గంటలకు బ్యాంకుల వద్ద లబ్ధిదారుల క్యూ బారులు తీరి ఉండటంతో వారు బ్యాంక్ సమీపంలో ఉన్న కస్టమర్ సర్వీసు పాయింట్ల వద్దకు చేరుకున్నారు. తమ ఖాతాలో నుంచి డబ్బులు తీసుకునేందుకు గంటల తరబడి వేచి ఉన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తప్పుడు ప్రచారం

కంకిపాడు: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు, కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండవీటి వెంకట సుబ్బారావు విమర్శించారు. కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరింప చేసే విధంగా ల్యాండ్ టైట్లింగ్‌చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కూటమిలో అంటకాగుతూనే ప్రజల్ని గందరగోళానికి గురిచేస్తుందన్నారు. చంద్రబాబుకు, ఆయన కూటమికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

అభివృద్ధికి చిరునామా వైఎస్సార్ సీపీ

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



12వ డివిజన్‌లో పర్యటిస్తున్న దేవినేని అవినాష్, నాయకులు



2వ డివిజన్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న అవినాష్

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసింది సీఎం వైఎస్ జగన్ సారథ్యంలోని ప్రభుత్వమేనని, నగరంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించటంలో ఆయన నిరంతరం కృషి చేశారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం ఆయన పటమట 12వ డివిజన్ అయ్యప్పనగర్‌లో పర్యటించారు.

టీడీపీకి ప్రజా సమస్యలు పట్టవు

ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. 12వ డివిజన్‌లో ఇప్పటి వరకు రూ.13 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ఇంటి ముందు రోడ్డు కూడా జగన్ ప్రభుత్వమే వేసిందని, ఈ డివిజన్‌లో రూ.20 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. ప్రతి గడపలో వైఎస్ జగన్‌కే మా ఓటు అని చెబుతున్నారని, జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవటానికి టీడీపీకి సిగ్గులేదన్నారు. టీడీపీ అభ్యర్థులకు స్వప్రయోజనాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవని మండిపడ్డారు. తూర్పు నియోజకవర్గం ఏమైనా మీ జాగీరా అని నిలదీశారు. ఓటమి భయంతోనే దిగజారుడు రాజకీయాల చేయడం టీడీపీ నేతలకే చెల్లిందన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీ అనుభవం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కాలనీల అభివృద్ధికి స్థానిక ప్రజల నుంచి కాంట్రిబ్యూషన్ అడిగింది వాస్తవం కాదా అని సూటిగా అడిగారు. కాలనీల్లో అభివృద్ధి, సంక్షేమాలను కుల, మత, పార్టీలకు అతీతంగా అందిస్తుంటే వాటిని అడ్డుకోవటం దుర్మార్గమని పేర్కొన్నారు. టీడీపీ నాయకుల చిల్లర వేషాలు ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలు గద్దె రామ్మోహన్‌కు చివరి ఎన్నికలని చెప్పారు. టీడీపీ నాయకుల తీరు వల్ల ఇప్పటి వరకు అవ్వాతాతలకు పెన్షన్‌లు అందలేదని, పెన్షన్ అందక ఇప్పటి వరకు 10 మంది చనిపోవటం బాధకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు మాగంటి నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న గద్దె..

గుణదల(విజయవాడతూర్పు): ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలిచిన గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పట్టించుకోపోగా, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సైతం అడ్డుకున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ విమర్శించారు. మాచవరం 2వ డివిజన్ పరిధిలోని యారం వారి వీధి, మసీదు రోడ్డు, శ్రీలంక కొండ ప్రాంతాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గ సమస్యలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు గుర్తించి వాటిని సమకూర్చడంలో విఫలమయ్యారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం శ్రద్ధ చూపలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను తానే చేస్తున్నట్లు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.

వైఎస్సార్ సీపీ విజయకేతనం

నియోజకవర్గం పరిధిలో గత నాలుగున్నరేళ్లుగా కోట్లాది రూపాయలతో మౌలికాభివృద్ధి జరిగిందని తెలిపారు. ఆయా అభివృద్ధి పనులు అడ్డుకునే విధంగా తెర వెనుక రాజకీయాలు నడిపారని స్పష్టం చేశారు. సొంత వ్యాపారాలకు పరిమితమైన గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న ప్రస్తుత తరుణంలో ఓట్లడిగేందుకు మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారని తెలిపారు. ప్రజలు ఇదంతా గమనించారని వచ్చే ఎన్నికల్లో గద్దెకు ఓటమి తప్పదని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని చెప్పారు. అనంతరం కొండ ప్రాంతవాసులను కలుసుకుని ప్రచారం నిర్వహించారు. 2వ డివిజన్ కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలకుమారి, నాయకులు చందా కిరణ్ తేజ, అంబడిపూడి రవిప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ వాహనం ప్రారంభం



పెనమలూరు: హోం ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశామని పెనమలూరు రిటర్నింగ్ అధికారి డి.రాజు అన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు రిటర్నింగ్ అధికారి డి.రాజు జెండా ఊపి గురువారం వాహనలను ప్రారంభించారు. రిటర్నింగ్ అధికారి రాజు వివరాలు తెలుపుతూ పెనమలూరు నియోజకవర్గంలతో 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, అలాగే 40 శాతంతో అంగవైకల్యం ఉన్న ఓటర్లు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేశారన్నారు. తాము అన్ని పరిశీలించి 379 మందికి హోం ఓటింగ్‌కు అనుమతులు ఇచ్చామని తెలిపారు. హోం ఓటింగ్‌కు ఆరు టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆరు టీమ్‌లు ఆరు రూట్‌లలో వాహనాలలో వెళ్లి 379 మంది వద్ద బ్యాలెట్‌తో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఒక్కో టీమ్‌లో పీఓ, ఏపీవో, మైక్రోఅబ్జర్వర్, పోలీస్, వీడియోగ్రాఫర్ ఉంటారన్నారు. ఆయా పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న హోం ఓటర్లకు బీఎల్‌వో ఉంటారని తెలిపారు. హోం ఓటర్లు ఉంటున్న ఇళ్లకు అధికారులు చేరుకొని ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సహకరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, సీఐ టీవీవీ.రామారావు, డీటీలు భవాని, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్‌మనీ, సెక్స్ రాకెట్ అరాచకులు మాకొద్దు

- అభివృద్ధి, సంక్షేమం ఇచ్చే వారే కావాలంటున్న తూర్పు ప్రజలు
- యువ నాయకుడికే మా మద్దతు అంటున్న ప్రజానీకం



గద్దె రామ్మోహన్‌తో కాల్‌మనీ కేసులో నిందితుడు విజయ్ నాగేంద్ర

లబ్బీపేట(విజయవాడతూర్పు):
మేడిపండు చూడ మేలిమై ఉండు
పొట్ట విప్పిచూడు పురుగులుండు..
మంచి మనిషిగా నటించే వాని చరిత్ర చూస్తే కాల్‌మనీ, సెక్స్‌రాకెట్‌లేనయా.. అంటూ తూర్పు ప్రజలు టీడీపీ అభ్యర్థి గురించి చర్చించుకుంటున్నారు. పెద్ద మనిషిలా సమాజంలో చలామణి అవుతూ, కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ బృందాలకు గద్దె అండగా నిలుస్తున్నట్లు తూర్పులో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అందుకు ఆయన నీడలో ఉన్న వారిలో కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ కేసులో ఉన్న నిందితులు, వెండి వస్తువులు దొంగిలించిన కేసులో ఉన్న నిందితులు, ఇటీవల కాల్‌మనీ తిప్పుతూ, మహిళలను వేధిస్తున్న నిందితులు ప్రధాన అనుచరులుగా ఉండటమే నిదర్శనంగా చెబుతున్నారు. అలాంటి వారు అనుచరులుగా ఉంటే తూర్పు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఉంటుందా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఆయనే ఓ అరాచకవాది..

టీడీపీ అభ్యర్థి వెనుకే కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ కేసుల్లో ముద్దాయిలను పెట్టుకుని, వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలిస్తే అరాచకాలు జరుగుతాయంటూ నిస్సిగ్గుగా ప్రచారం చేస్తుండటంతో ప్రజలు నవ్వుకుంటున్నారు. తన ప్రధాన అనుచరుడు విజయ్ నాగేంద్రపై కాల్‌మనీ కేసులు, ఇటీవల మహిళ వేధింపులు కేసు పెట్టడం నిజం కాదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో టీడీపీ పాలనలోనే కాల్‌మనీ సెక్స్‌రాకెట్‌కు విజయవాడతూర్పు నియోజకవర్గం కేంద్ర బిందువుగా ఉన్న విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ఆ రాకెట్ వెనుక ఉన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఎవరో ప్రజలందరికీ తెలుసునంటున్నారు. మంచిగా నటించినంత మాత్రనా చరిత్ర ప్రజలకు తెలియదనుకోవడం హాస్యాస్పదమంటున్నారు.

అబద్ధాలు, అసత్య ప్రచారాన్ని నమ్మం

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ ఐదేళ్లుగా చేసిన అభివృద్ధి కంటికి కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా కొత్తగా వేసిన సీసీ, బీటీ రోడ్డు, అభివృద్ధి చేసిన పార్కులు కంటికి కనిపిస్తున్నాయంటున్నారు. కృష్ణలంకలో రూ.400 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మించినది వాస్తవం కాదా అంటున్నారు. ఇంత అభివృద్ధి చేస్తే అభివృద్ధి జరగలేదని ఎలా అబద్ధపు, అసత్య ప్రచారం చేస్తున్నారని తూర్పు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముందు పదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

అరాచకులు ఎవరో ప్రజలకు తెలుసు..

నగరంలో గంజాయికి పునాది వేసింది గద్దె రామ్మోహన్, విశాఖపట్నంలో కంటైనర్‌లో దొరికిన గంజాయితో ఆయనకు సంబంధం ఉంది. ఇటీవల కాల్‌మనీ వేధింపులపై ఓ మహిళ గద్దె అనుచరుడిపై కేసు పెట్టింది. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న రామ్మోహన్ ఏమి అభివృద్ధి చేశాడు. కొండ ప్రాంతాలను చిన్న చూపు చూశారు. వయస్సు 70 ఏళ్లు వచ్చాయి హుందాతనంగా మాట్లాడాలి. వయస్సుకు తగ్గట్లు రాజకీయం చేయాలి. మంచితనం ముసుగు వేసుకున్న గద్దె గురించి ప్రజలకు తెలిసిపోయింది.

– దేవినేని అవినాష్, వైఎస్సార్ సీపీ అభ్యర్థి

మంచి జరగాలంటే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): సంక్షేమ పథకాలు కొనసాగడంతో పాటు ప్రజలకు మంచి జరగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి అన్నారు. గురువారం రాణిగారితోట, 17వ డివిజన్‌లోని పలు వీధుల్లో ఆమె కేశినేని హైమాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా క్రాంతి, హైమా మాట్లాడుతూ.. నవరత్నాలు పక్కాగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. సీఎం జగన్ సహకారంతో తూర్పు నియోజకవర్గంలో అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తున్న దేవినేని అవినాష్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



17వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న దేవినేని క్రాంతి, కేశినేని హైమా, రామిరెడ్డి

20వ డివిజన్‌లో ప్రచారం

కృష్ణలంక(విజయవాడతూర్పు): సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీని ఆదరించాలని పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ గెలుపును కాంక్షిస్తూ గురువారం కృష్ణలంక, 20వ డివిజన్‌లోని పలు వీధుల్లో పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను గెలిపించాలని కోరారు. నాయకులు పల్లెం రవి, సుభాని, భాషా,సురేష్, మల్లి, బాబు, ఎస్.ఎస్.రాజు, సాంబ పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు పరిశీలించిన ఈవో

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు భక్తులకు దేవస్థానం అందిస్తున్న సేవలను ఈవో కె.ఎస్.రామరావు గురువారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని మహా మండపం ఎదుట దేవస్థానం నిర్మిస్తున్న లడ్డూ పోటు, అన్నదాన భవనం పనులను పరిశీలించారు. కనకదుర్గనగర్ నుంచి మహా మండపానికి అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న క్యూకాంప్లెక్స్ పనులను ఈఈ లింగం రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహా మండపం రెండు, మూడు అంతస్తులోని అన్నప్రసాద వితరణ తీరును పరిశీలించారు. అమ్మవారి అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులతో ఈవో మాట్లాడారు. అన్న ప్రసాద నాణ్యత, ఇంకా మెరుగైన సేవలను కల్పించే దిశగా వారిని అడిగి తెలుసుకున్నారు. అన్నం నాణ్యతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నదానం స్వీకరించిన అనంతరం భక్తులు ఇచ్చే విరాళాలకు తగిన రశీదులు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. విరాళాలు దుర్వినియోగం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులతో మాట్లాడుతున్న ఈవో రామరావు

పేదల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉంది



3వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దేవినేని సుధీర, కేశినేని హైమా తదితరులు

గుణదల(విజయవాడతూర్పు): పేద ప్రజల అభ్యున్నతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తోందని ఆ పార్టీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర అన్నారు. గుణదల 3వ డివిజన్ పరిధిలోని లూర్దునగర్‌లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల పక్షపాతిగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజాక్షేత్రంలో ఆదరణ పెరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్థానికులను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కేశినేని హైమా, 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి చేసిన వారిని ఆశీర్వదించండి

లబ్బీపేట(విజయవాడతూర్పు): గత 58 నెలలుగా ప్రజల మధ్యన ఉంటూ మంచి చేసిన వారిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ తూర్పు అసెంబ్లీ అభ్యర్థి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర కోరారు. ఆమె గురువారం వైఎస్సార్ సీపీ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు కేశినేని శ్రీనివాస్(నాని), దేవినేని అవినాష్‌ల విజయాన్ని కాంక్షిస్తూ 9వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, ఆ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమం అందించిన వైఎస్సార్ సీపీకి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో 9వ డివిజన్ ఇన్‌చార్జి వల్లూరు ఈశ్వరప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగనన్న రుణం తీర్చుకోవాలని పిలుపు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలోని దివ్యాంగులకు అనేక రకాలుగా మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటేసి జగనన్న రుణం తీర్చుకోవాలని వైఎస్సార్ ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, విద్యాధరపురానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రతి దివ్యాంగుడు వైఎస్సార్ సీపీ స్టార్ క్యాంపెయినర్‌గా నిలిచి తమ కుటుంబంతో పాటు బంధువు, స్నేహితులతో జగనన్న మనకు చేసిన మేలును వివరించి ఓట్లు వేయించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వారం రోజుల్లో దివ్యాంగులంతా అవకాశం ఉన్నంత వరకు తమ తమ గ్రామాలు, పట్టణాల్లో పర్యటించి ఆయా నియోజకవర్గాల్లోని వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. జగనన్న గెలుపునకు మేము సైతం అంటూ ఎలుగెత్తి చాటాలని కోరారు.

భారీగా మద్యం సీసాలు పట్టివేత

వీరులపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ రవికిరణ్ హెచ్చరించారు. తెలంగాణా నుంచి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 908 మద్యం సీసాలను వీరులపాడు ఎస్‌ఐ మహాలక్ష్మణుడు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం ఏసీపీ విలేకరులతో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినట్లు చెప్పారు. నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్‌తో కలిసి మద్యాన్ని పట్టుకున్న ఎస్‌ఐ మహాలక్ష్మణుడిని అభినందించారు. హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, నాగేశ్వరరావు, కానిసజ్టేబుళ్లు రాకేష్, సుల్తాన్, శ్రీనివాస్ నాయక్, నరసింహ, ఇస్మాయిల్, హోంగార్డు నాగేశ్వరరావుకు రివార్డులు అందించారు. మద్యం తరలింపునకు పాల్పడిన రాయల లలితమ్మ, గొట్టుముక్కలకు చెందిన బండ్లమూడి శ్రీనులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.



పట్టుబడిన మద్యం సీసాలతో పోలీసులు


నందిగామ: కోదాడ ప్రాంతం నుంచి నందిగామకు ఓ స్కూటీపై తరలిస్తున్న 100 మద్యం సీసాలను నందిగామ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు. ఏసీపీ బి.రవికిరణ్ మాట్లాడుతూ అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్‌స్పెక్టర్ హనీష్, ఎస్సై పండు దొర, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ వారసత్వ ప్రదేశాల సందర్శన అభినందనీయం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించిన ప్రపంచ వారసత్వ ప్రదేశాలను సందర్శించడం అభినందనీయమని 48వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అత్తులూరి పెదబాబు అన్నారు. విజయవాడకు చెందిన షేక్.నయీమ్ పాషా, ఎం.ఉదయ్ నాగభూషణంలు 6,305 కిలోమీటర్ల దూరంలో ఉన్న వారసత్వ ప్రదేశాలను ఏడు రోజుల్లో సందర్శించడంతో వారిని గురువారం ఘనంగా సత్కరించారు. చిట్టినగర్‌లోని శ్రీ గౌతమ్ స్మార్ట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నయీమ్ పాషా, ఉదయ్ నాగభూషణంలను అత్తులూరి పెదబాబు, శ్రీగౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ సూర్యారావు, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు గాంధీ నటరాజన్‌లతో పాటు పలువురు సత్కరించారు. భారతీయ చారిత్రక ప్రదేశాల విశిష్టతను గుర్తించి అత్యంత వేగంగా ఆయా ప్రాంతాలను సందర్శించిన భారతీయ యాత్రికులుగా ఇద్దరు గుర్తింపు పొందారన్నారు.

యాత్రికులకు సత్కారం..

50 నోట్లపై ముద్రించిన హంపిలోని రాతి రథం, 500 నోటుపై ముద్రించిన న్యూ ఢిల్లీలోని ఎర్రకోట, 100 నోటుపై ఉన్న పఠాన్‌లోని రాణి కి వావ్, రూ.20 నోటుపై ఉన్న ఔరంగాబాద్‌లోని ఎల్లోరా గృహలు, 200 నోటుపై ఉన్న భోపాల్‌లోని సాంచి స్థూపం, 10 నోటుపై ఉన్న కోణార్క్‌లోని సన్ టెంపుల్‌ను ఏడు రోజుల్లో సందర్శించామని నయీమ్ పాషా, నాగభూషణం తెలిపారు. గత నెల 19వ తేదీన గుంటూరు నుంచి రైలులో యాత్రను ప్రారంభించామన్నారు. యాత్రికులను సత్కరించిన వారిలో బీజేపీ నాయకులు శివకుమార్ పట్నాయక్, అవ్వారు బుల్లాబ్బాయ్ తదితరులు ఉన్నారు.



యువ యాత్రికులను సత్కరిస్తున్న ప్రముఖులు

రేపటి నుంచి ఎన్నికల సిబ్బందికి శిక్షణ

జగ్గయ్యపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల విధులకు హాజరుకానున్న పీవో, ఏపీవో, ఎన్నికల సిబ్బందికి ఈనెల 4, 6వ తేదీల్లో రెండురోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. జగ్గయ్యపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులకు ఎన్నికల సిబ్బంది హాజరుకావాలని ఆదేశించారు.

● పెనమలూరు: ఈవీఎం కమిషనింగ్‌ను కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే.బాలాజీ పరిశీలించారు. ఆయన గురువారం గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించారు. అనంతరం ఈవీఎం కమిషనింగ్ సక్రమంగా చేశారా లేదా అనే విషయమై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాలెట్ యూనిట్‌లో పేపర్ ఏర్పాటు చేయటం, కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థుల పేర్లు, వారి గుర్తులు లోడ్ చేయటం, అనంతరం సీల్ చేయటం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

సుజనా చౌదరిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్న పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ కోరారు. ఈ మేరకు ఆయన భవానీపురం ఇన్‌స్పెక్టర్ కృష్ణకు గురువారం ఫిర్యాదు చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి అధ్యక్షతన ఇటీవల జరిగిన ఒక సమావేశంలో టీడీపీ నాయకుడు జలీల్‌ఖాన్ కొంత మంది ఓటర్ల చేత 'దేవుడి సాక్షిగా, అమ్మవారి సాక్షిగా' సుజనా చౌదరికి ఓటేసి గెలిపిస్తామని ప్రమాణం చేయించారన్నారు. ఇది కచ్చితంగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని గౌస్ మొహిద్దీన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుతో పాటు తాను ఇచ్చిన రికార్డెడ్ ఆధారాల సాక్ష్యంగా తక్షణమే సుజనా చౌదరి, జలీల్‌ఖాన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు అందజేసిన వారిలో గౌస్ మొహిద్దీన్ తోపాటు వైఎస్సార్ సీపీ లీగల్ టీమ్ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు నంబూరు ప్రదీప్, సాంబిరెడ్డి, ప్రసాద్, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి ఉన్నారు.

నియోజకవర్గ ముఖచిత్రం
విజయవాడ సెంట్రల్



లెనిన్ విగ్రహం

రాష్ట్రానికే తలమానికం విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం. ఇక్కడి చారిత్రక స్వరాజ్ మైదానం ఇపుడు కొత్త రూపు దాల్చింది. రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సామాజిక న్యాయ శిల్పం, అంబేద్కర్ స్మృతి వనం రూపొందిన ప్రాంతం ఇది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.404 కోట్ల వ్యయంతో 206 అడుగుల అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం నిర్మించింది. సామాజిక న్యాయ మహా శిల్పం ఏర్పాటుతో విజయవాడ నగరం స్వరూపమే మారిపోయింది. వ్యాపార, వాణిజ్య కేంద్రంగా రాష్ట్రంలోనే పేరెన్నికగన్న బీసెంట్ రోడ్డు సెంట్రల్ నియోజకవర్గంలోనే ఉంది. బంగారం, వస్త్ర, హోటల్స్ వ్యాపారానికి పెట్టింది పేరు. ఇక్కడ వైద్య రంగం విస్తరించింది. ఒకప్పుడు సినిమా పరిశ్రమకు కేంద్రంగా భాసిల్లింది. గాంధీనగర్‌లో సినిమా థియేటర్లు, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు అన్నీ ఇక్కడే ఉండేవి. ఎంతో చరిత్ర కలిగిన నేషనల్ లిథో ప్రింటర్స్ ఈ నియోజకవర్గ పరిధిలోనే ఉండడం విశేషం. గవర్నమెంట్ ప్రెస్, చెప్పుల తయారీ పరిశ్రమలు ఇక్కడే ఉన్నా యి. 118 ఏళ్ల నాటి అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, సత్యనారాయణపురంలోని శివాలయం ప్రసిద్ధి చెందినవి. ఆంధ్రా జింఖానా మైదానం నగరం నడిబొడ్డులో ఉంది.

–గాంధీనగర్(విజయవాడ సెంట్రల్)



అంబేడ్కర్ స్మృతి వనం

స్టేట్‌కే సెంట్రల్ ఎట్రాక్షన్



బీసెంట్ రోడ్డు





సింగ్‌నగర్ ఐకాన్ పార్క్

నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 2009లో సెంట్రల్ నియోజకవర్గం ఆవిర్భవించింది. పునర్విభజనకు ముందు కొంత భాగం తూర్పులోనూ, కొంత భాగం పశ్చిమంలో మరికొంత భాగం కంకిపాడు నియోజకవర్గాల్లో ఉండేది. ప్రస్తుతం సెంట్రల్ నియోజకవర్గానికి తూర్పు, దక్షిణాన తూర్పు నియోజకవర్గం, ఉత్తరాన గన్నవరం, మైలవరం, పడమర పశ్చిమ నియోజక వర్గాలు సరిహద్దులుగా కలిగి ఉంది.

రాజకీయ పోరు..

నియోజకవర్గం ఆవిర్భవించిన తర్వాత మూడు పర్యాయాలు (2009, 2014, 2019)లో ఎన్నికలు జరిగాయి. 2009 (అప్పట్లో వైఎస్సార్ సీపీ లేదు)లో జరిగిన తొలి ఎన్నికల్లో మల్లాది విష్ణు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి పీఆర్‌పీకి చెందిన వంగవీటి రాధాకృష్ణపై 885 ఓట్లతో గెలుపొందారు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీకి చెందిన బోండా ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి పూనూరు గౌతంరెడ్డిపై గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి మల్లాది విష్ణు, టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుపై గెలుపొందారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వెలంపల్లి శ్రీనివాసరావు, టీడీపీ అభ్యర్థిగా బొండా ఉమామహేశ్వరరావు పోటీలో ఉన్నారు.

2019 నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేసిన వివిధ పథకాలు, లబ్ధిదారులు, అందిన మొత్తం

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	మొత్తం రూ. (లక్షల్లో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	26716	4, 25,82,76,571
వైఎస్సార్ చేయూత	41010	76,89,37,500
వైఎస్సార్ ఆసరా	35388	1,24,78,12,136
వైఎస్సార్ సున్నావడ్డీ	4848	22,24,24,508
వైఎస్సార్ బీమా	710	8,73,91,429
జగనన్నతోడు	17,627	17,62,70,000
జగనన్న చేదోడు	8731	8,73,10,000
వైఎస్సార్ కల్యాణమస్తు	113	84,75,000
అర్చకులు, ఇమాంలు, పాస్టర్లు 32	38,40,000	
వైఎస్సార్‌కాపు నేస్తం	6370	9,55,50,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	5826	8,73,90,000
వైఎస్సార్ లా నేస్తం	101	1,21,20,000
వైఎస్సార్‌నేతన్న నేస్తం	1	72,000
వైఎస్సార్ వాహన మిత్ర	9022	9,02,20,000
జగనన్న అమ్మ ఒడి	23,021	32,22,94,000
జగనన్న విద్యాదీవెన	15,966	61,12,26,274
జగనన్న వసతి దీవెన	16,806	16,15,50, 000
వైఎస్సార్ మత్స్యకార భరోసా	80	8,00,000
టాబ్‌లు	3302	10,89,66,000
మొత్తం		8,350,925,418

నియోజకవర్గ ప్రత్యేకతలు..

- విక్టోరియా మ్యూజియం (ప్రస్తుతం ఆధునికీకరించిన బాపూ మ్యూజియం)
- 1921లో మహాత్మాగాంధీ విక్టోరియా మ్యూజియంను సందర్శించారు. గాంధీనగర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.
- ఏలూరు లాకుల వద్ద ఆంధ్రపత్రిక కార్యాలయం ఉండేది.
- నియోజకవర్గం నుంచే మూడు ప్రధాన కాలువలు బందరు, రైవస్, ఏలూరు కాల్వలు, మరోవైపు బుడమేరు ఈ నియోజకవర్గం నుంచే ప్రవహిస్తోంది.
- నాటకాలు , నాటికల ప్రదర్శనకు వెలిదండ హనుమంతరాయ గ్రంథాలయం, కౌతా వారి సత్రం పేరు గాంచినవి.
- స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఠాగూర్ స్మారక గ్రంథాలయం, రామమోహన గ్రంథాలయం, చిత్తరంజన్ గ్రంథాలయం ఇక్కడే ఉన్నాయి

నాన్ డీబీటీ	(రూ.కోట్లలో)
ఇళ్ల స్థలాలు(భూసేకరణ , పరిహారం చెల్లింపు)	399.55
తెల్లరేషన్ కార్డుదారులకు కోవిడ్ సాయం	5.73
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	8.50
జగనన్న గోరు ముద్ద	7.01
జగనన్న విద్యాకానుక	5.04
మొత్తం :	425.83

అభివృద్ధి పనులు :(సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, ఆర్‌యూబీ, మన బడి నాడు–నేడు వంటి పనులకు)
మొత్తం పనులు : **632** అంచనా విలువ : **203 .12** కోట్లు
పూర్తయిన పనులు : **432,** ఖర్చు చేసిన మొత్తం : **117.49** కోట్లు
జరుగుతున్న/ ప్రారంభించాల్సిన పనులు: **167,**
మొత్తం: **79.20** కోట్లు
టెండర్ దశలో ఉన్న పనులు : **33,** మొత్తం రూ. **6.42** కోట్లు



ఇందిరానాయక్ నగర్ పీహెచ్‌సీ

విజయవాడ సెంట్రల్ ఆవిర్భావం	:	2009
నియోజకవర్గం	:	విజయవాడ సెంట్రల్
ఆవిర్భావం	:	2009
తొలి ఎమ్మెల్యే	:	మల్లాది విష్ణు (కాంగ్రెస్)
మొత్తం ఓటర్లు	:	2,77, 853
పురుషులు	:	1,34,829
స్త్రీలు	:	1,42,845
థర్డ్ జెండర్	:	50
మొత్తం డివిజన్లు	:	21
మొత్తం సచివాలయాలు	:	96
డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్	:	4
రైతు భరోసా కేంద్రాలు	:	1
రైస్ కార్డులు	:	98,198



పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండిలా..

- ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా వినియోగానికి ఏర్పాట్లు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఫెసిలిటేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సాధారణ ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది కోసం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పరిధిలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో సెంట్రలైజ్డ్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ నెల 4, 6 తేదీల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు వారికి కేటాయించిన నియోజకవర్గంలో ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ పొందే పీవోలు, ఏపీవోలకు వారి శిక్షణ కేంద్రం వద్ద ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ అందిస్తామన్నారు. అక్కడే ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన పీవోలు, ఏపీవోలు ఎవరైనా ఉంటే, అటువంటి వారి సౌకర్యార్థం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో సెంట్రలైజ్డ్ ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు ఫారం–12 సమర్పించిన వారికి ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇతర నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్నవారికి ముందుగానే సంబంధిత రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి వారికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌ను ముందుగానే సమీకరించి అందజేస్తామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఆర్వో వద్ద నుంచి వారికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌ను పొంది అక్కడే ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది అంటే.. పోలీస్, ఎస్ఎస్ఎస్ వలంటీర్లు, డ్రైవర్లు, క్లీనర్లు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, వెబ్‌క్యాస్టింగ్, మైక్రోఅబ్జర్వర్లు తదితర సిబ్బంది వారికి ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



ఫెసిలిటేషన్ కేంద్రాలు ఇవే...

- తిరువూరు నియోజకవర్గం : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, తిరువూరు.
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం : కేబీఎన్ కళాశాల, వన్ టౌన్, విజయవాడ.
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం : పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, మొగల్రాజపురం, విజయవాడ.
- విజయవాడ తూర్పు నియోజకవర్గం : ఆంధ్రా లయోలా డిగ్రీ కళాశాల, వెటర్నరీ కాలనీ, విజయవాడ.
- మైలవరం నియోజకవర్గం : డాక్టర్ లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, మైలవరం.
- నందిగామ నియోజకవర్గం : కేవీఆర్ డిగ్రీ కళాశాల, నందిగామ.
- జగ్గయ్యపేట నియోజకవర్గం : జేవీజే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జగ్గయ్యపేట.
- సరిహద్దేతర జిల్లాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది వారి ఓటు హక్కును ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, ఎంజీ రోడ్, విజయవాడ ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా వినియోగించుకోవాలని సూచించారు. మిగిలిన వారు వారి ఓటు హక్కు ఉన్న నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి

- ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు గేరా హానోక్
- వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసీసీ)

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపునకు తమ కౌన్సిల్ సభ్యులంతా కృషి చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గేరా హానోక్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుకు మద్దతు తెలుపుతూ సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవులకు ఇస్తున్న ప్రాధాన్యం, పాస్టర్ల అభ్యున్నతికి ఆయన అందించిన సహకారంతో పాటు రాష్ట్రంలోని నిరుపేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని తామంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి కూడా అధికారంలోకి తీసుకువచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఐసీసీ సభ్యులు, పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులంతా ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరుస్తామన్నారు. రాష్ట్రం భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించాలంటే సీఎం జగన్ లాంటి సమర్థత కలిగిన నాయకుడు ఏపీ ప్రజలకు అవసరమన్నారు. ఏఐసీసీ రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు మద్దిరాల కమలాకర్ మాట్లాడుతూ సెక్యులర్ దేశంగా భారత దేశం ఉండాలంటే సీఎం జగన్ నాయకత్వం ఎంతో అవసరం అని, మతతత్వ పార్టీలతో దేశానికి పెనుముప్పు ఉందన్నారు. క్రైస్తవులంతా వైఎస్సార్‌సీపీ వెంటే నడిచి సీఎం జగనన్నకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐసీసీ గౌరవ అధ్యక్షుడు పాస్టర్ బెన్‌హాం, నగర అధ్యక్షుడు పాస్టర్ ప్రభుదాస్, జాన్ వెస్లీ, డేనియల్ బోస్, సతీష్, నెహెమ్యా, బాబూరావు, వీడీ ప్రసాద్, కె.ప్రసాద్, రెవ్ హేలి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గేరా హానోక్, పక్కన ఏఐసీసీ నాయకులు

నలుగురు బీజేపీ నేతలపై బహిష్కరణ వేటు

గన్నవరం: నియోజకవర్గానికి చెందిన నలుగురు బీజేపీ నేతలు ఆ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. వీరిని పార్టీ నుంచి బహిష్కరిస్తూ బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురుమద్దాలి ఫణికుమార్ గురువారం తెలిపారు. పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసినందుకు కొర్రపోలు శ్రీనివాసరావు, సర్నాల విజయదుర్గ, వీరికి మద్దతిస్తున్న ఎం.సతీష్ కుమార్, జె.రవికుమార్‌లను బహిష్కరించినట్లు చెప్పారు. వీరి ప్రచారంలో బీజేపీ గుర్తులు, నేతల ఫొటోలు వినియోగిస్తే చట్టపరంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి పెరుగుతున్న వలసలు

నందిగామటౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయని శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి గురువారం రాత్రి స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని పెద్దవరం గ్రామానికి చెందిన పసుపులేటి పుల్లారావు, రామిశెట్టి కొండ, చందర్లపాడు మండలం రామన్నపేట గ్రామానికి చెందిన షేక్ నాగుల్, షేక్ ఉద్దండు, షేక్ జాన్‌సైదా, షేక్ మస్తాన్, పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని హనుమంతపాలెంకు చెందిన దారెల్లి దానయ్య, కన్నెకంటి యోహాను, మందా కొండాలతో పాటు పార్టీలో చేరిన వారికి అరుణకుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ చంద్రబాబును ప్రజలు నమ్మటం లేదని, ఆయన ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు మాదిరిగా మోసం చేయడని చెప్పారు. గతంలో చంద్రబాబు 600 హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం 99 శాతం మేర హామీలను అమలు చేసి చెప్పాడంటే.. చేస్తాడంతే అనేంతగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

యనమలకుదురులో టీడీపీ యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన

పెనమలూరు: యనమలకుదురులో ఎన్నికల కోడ్ యథేచ్ఛగా ఉల్లంఘించారు. లాకుల వద్ద గురువారం టీడీపీ నేతల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టపగలే బాహాటంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. పెనమలూరులో ఎన్నికల కోడ్ అమలు జరుగుతుందా లేదా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తరచుగా టీడీపీ నేతలు ఎటువంటి అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు కట్టడం పరిపాటిగా మారింది. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవటంలేదు. యనమలకుదురులో లాకుల వద్ద, బోసుబొమ్మ సెంటర్‌లో టీడీపీ నేతలు ఫ్లెక్సీలు కట్టినా అధికారులు చర్యలు తీసుకోలేదు. అధికారులను వైఎస్సార్ సీపీ నేతలు ప్రశ్నిస్తే, వాటిని తొలగించి జాగ్రత్తగా మళ్లీ టీడీపీ నేతలకే అప్పగించారు. అధికారుల ఏకపక్ష వైఖరి పట్ల ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు తెలిపారు.



యనమలకుదురులో లాకుల వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీ

విమానం, హెలికాప్టర్ ఖర్చులు ఎందుకు చూపటం లేదు?

- ఐదేళ్లగా వాడుతున్నా వాటి ఖర్చులు అఫిడవిట్‌లో ఎందుకు చూపలేదు?
- ఏ రోజైనా అభిమానులకు భోజనం పెట్టారా...?
- పవన్ కళ్యాణ్‌కు పోతిన వెంకట మహేష్ బహిరంగ లేఖ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఐదేళ్లుగా వినియోగిస్తున్న విమానం, హెలికాప్టర్ చార్జీలను ఎందుకు అఫిడవిట్‌లో చూపలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పోతిన మహేష్ ప్రశ్నించారు. ఈ మేరకు పలు అంశాలను ఉదహరిస్తూ పవన్‌కల్యాణ్‌కు పోతిన మహేష్ బహిరంగ లేఖ రాశారు.

- మెగా కుటుంబానికి అభిమానుల దగ్గర నుంచి అన్నీ తీసుకోవడమే గాని ఇవ్వడం తెలియదు. మెగా కుటుంబంలో జరిగిన ఏ ఒక్క శుభకార్యానికి అయినా అభిమానులకి ఏనాడైనా ఒక ఇస్తరాకులో ప్లేటు భోజనమైనా పెట్టారా? శుభకార్యాలకు సంబంధించిన వీడియోలను యూట్యూబ్‌లో పెట్టి వ్యాపారం కూడా చేసుకుంటారు. మీరు ప్రజలకి ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి ఎప్పుడూ ఏమీ చేయరు. వాళ్లను అడ్డం పెట్టుకొని సంపాదించుకుంటారు.
- పవన్ కల్యాణ్ గారూ...తమరు ఐదేళ్లుగా వినియోగిస్తున్న ప్రత్యేక విమానం, హెలికాప్టర్ ఖర్చుల గురించి ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు చూపలేదు. ఇవి మీ సొంతమా ?, లేక మీ బినామీల ద్వారా కొనిపించి వాడుతున్నారా?, అద్దెకు తీసుకొని చెల్లింపులు చేస్తున్నట్లు డ్రామాలు చేస్తున్నారా?, విమాన రంగంలో కూడా మీకు వాటాలు ఉన్నాయా? ఒక బినామీ కంపెనీ ద్వారా తమరు కొనుగోలు చేసి అందులో డైరెక్టర్‌గా వినయ్, విశ్వప్రసాద్‌లను నియామకం చేశారా? సామాన్య మధ్యతరగతికి (ఈమధ్య ఉపన్యాసాల్లో చెబుతున్నారు) చెందిన మీరు ప్రత్యేక విమానాల్లో నిరంతరం ప్రయాణించేంత లగ్జరీ జీవితానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి?
- కాపు సామాజిక వర్గం వారికి చెందిన ప్రైమ్ –9 చానల్ రఘువీర్ కు తమరు ఎందుకు విలువనివ్వరు. 99 టీవీ చానల్ తోట సత్యనారాయణకు, టీవీ –1 చానల్ సుధాకర్ నాయుడుకు ఏనాడైనా మీరు సరైన రీతిలో మద్దతు ఇచ్చారా? కాపు సామాజిక వర్గం వారు ప్రారంభించిన ఈ చానల్స్‌కి తమరు ఎందుకు అండగా నిలవలేదు. తమరికి కొన్ని వేరే చానల్స్‌పై మహాప్రేమ ఎందుకో. కాపు సామాజిక వర్గం వారు ఏర్పాటుచేసిన చానల్స్‌ని తమరు ఎందుకు ఎదగనివ్వరు?
- దాతలు, ఎన్ఆర్ఐలు ఇంకా చాలామంది జనసేన పార్టీకి మీ చేతుల మీదుగా విరాళాలు ఇచ్చారు. వారి గురించి మీరు ఎప్పుడూ గొప్పగా చెప్పలేదు కానీ మీ అన్న చిరంజీవి దగ్గర తీసుకున్న చెక్కుని గదిలో తీసుకోవచ్చు కదా ఎందుకు ప్రచారం చేసుకున్నారు ?
- తమరు ప్రతి 10 –15 రోజులకి ఫోన్ నంబర్లు ఎందుకు మారుస్తారు? దానికి కారణం ఏంటి? తమరి దగ్గర ఏ ఒక్క నంబరూ స్థిరంగా ఉండదంట కదా? కారణాలేంటి? గతం తమరిని వెంటాడుతుందనా లేక అభద్రతా భావమా?
- ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందులలో భారతిగారు, కుప్పంలో భువనేశ్వరిగారు, మంగళగిరిలో బ్రాహ్మణి గారు, మరి పిఠాపురంలో?

క్లుప్తంగా...

రూ.2.40 కోట్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగదుతో పోలీసులు

గోపాలపురం: తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం జగన్నాథపురం పోలీస్ ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు వద్ద గురువారం అక్రమంగా తరలిస్తున్న రూ 2.40 కోట్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ కర్రి సతీష్ కుమార్ కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి ఎటువంటి రశీదులూ లేకుండా ప్రైవేటు బస్సులో ఈ నగదును తరలిస్తున్నారు. చెక్‌పోస్టు వద్ద పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని, గోపాలపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివజ్యోతి ఆదేశాలతో ట్రెజరీలో జమ చేశారు.

వికేంద్రీకరణతో రాష్ట్రాభివృద్ధి

- నాన్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ లజపతిరాయ్



మాట్లాడుతున్న లజపతిరాయ్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తామని పేర్కొనడం ఆనందదాయకమని నాన్ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ ఆచార్య లజపతిరాయ్ అన్నారు. విశాఖలో గురువారం జరిగిన జేఏసీ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను అభినందిస్తూ తీర్మానం చేశారు. లజపతిరాయ్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో విశాఖ రాజధానిగా పొందపర్చిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ పద్ధతిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సీఎం జగన్ ఆకాంక్షిస్తున్నారన్నారు. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుగాంచిన విశాఖను రాజధానిగా చేస్తే ఉత్తరాంధ్రతో పాటు ఏపీలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. విశాఖను రాజధానిగా చేయడం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెంది వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని జేఏసీ సభ్యుడు పవన్ కుమార్ కార్తీక్ అన్నారు. ఒక నగరాన్ని పరిపాలనా రాజధానిగా చేయాలంటే అప్పటికే ఆ నగరం కొంత అభివృద్ధి చెంది ఉండాలని ఏయూ రిటైర్డ్ హిందీ ప్రొఫెసర్ ఇక్బాల్ అన్నారు.

అభివృద్ధి చేసి చూపిస్తాం

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారీ



పార్వతీపురం: రానున్న రోజుల్లో ప్రధాని మోదీ సారథ్యంలో అరకు పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేసి చూపిస్తామని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారీ హామీనిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం వెంకంపేటలో గురువారం అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రూ.35వేల కోట్లతో విశాఖ–రాయపూర్ ప్రాంతాన్ని, రూ.22 వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవేను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.60వేల కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రసంగం చివరలో పార్వతీపురం అనకుండా అనకాపల్లి ప్రజలకు శుభాకాంక్షలు అని చెప్పేసరికి జనం అవాక్కయ్యారు.

నాలుగు కంటైనర్ల డబ్బు పట్టివేత-విడుదల

ఆర్బీఐ డబ్బు కావడంతో వదిలేసిన వైనం




పోలీసులు పట్టుకున్న కంటైనర్లు

పామిడి: 4 కంటైనర్ల నిండా ఉన్న నగదును అనంతపురం జిల్లా పామిడి మండలం గజరాంపల్లి వద్ద జాతీయ రహదారిపై పోలీసులు పట్టుకున్నారు. ఆ డబ్బు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కు చెందినదిగా నిర్ధారణ కావడంతో వదిలేశారు. పామిడి సీఐ ఎం.రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పామిడి పోలీసులు గురువారం గజరాంపల్లి వద్ద హైవేపై సీఐ రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. అటుగా వచ్చిన నాలుగు భారీ కంటైనర్లపై పోలీసులకు అనుమానం వచ్చింది. దీంతో సీఐ ఆధ్వర్యంలో 2 కంటైనర్లు ఆపారు. ముందుకు వెళ్లిన మిగతా రెండు కంటైనర్లను కూడా గుత్తి మండలం కరిడికొండ వద్ద నిలిపి వేశారు. ఒక్కో కంటైనర్‌లో రూ.500 కోట్లు తరలివెళ్తున్నట్లు గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. అనంతపురం నుంచి ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ నళిని వచ్చి.. కంటైనర్ల సెక్యూరిటీ సిబ్బంది వద్ద గల రికార్డులను పరిశీలించారు. ఆర్బీఐ ఆదేశాల మేరకు కేరళ రాష్ట్రం కొచ్చి నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు తరలివెళ్తున్న నగదుగా నిర్ధారించారు. అందులో ఐసీఐసీఐ బ్యాంకు–రూ.500 కోట్లు, ఐడీబీఐ బ్యాంకు–రూ.500 కోట్లు, ఫెడరల్ బ్యాంకు తరఫున రూ.1,000 కోట్లు తరలిస్తున్నట్లుగా ఐటీ అధికారిణి నళిని నిర్ధారించారు. రికార్డులు సరిగా ఉన్నందున కంటైనర్ వాహనాలను పోలీసులు పంపించి వేశారు.

దొరుకుతున్నవన్నీ ‘పచ్చ’నోట్లే!

పోలీసుల సోదాల్లో దొరికిన ‘పచ్చ’కట్టలు జస్ట్ శాంపిల్ మాత్రమే



(సాక్షి, అమరావతి) నిన్నటికి నిన్న... ప్రయివేటు ట్రావెల్స్ బస్సులో తరలిస్తున్న రూ.2.04 కోట్లను పోలీసులు సీజ్ చేశారు. తరవాత ఇవి తెలుగుదేశం నాయకులు తరలిస్తున్నట్లుగా తేలింది. దానికి ఒక్కరోజు ముందు... కదిరిలో ఓ ప్రయివేటు వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.2 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అది సాక్షాత్తూ అక్కడి టీడీపీ అభ్యర్థి కందికుంట ప్రసాద్ వాహనం. ఆయన పేరిట రిజిస్టరయి ఉండటంతో టీడీపీకి బొంకడానికి కూడా అవకాశం లేకపోయింది. ఇక విశాఖలో ఈ మధ్యనే మార్గదర్శి సిబ్బంది బేషరమ్‌గా తీసుకెళుతున్న రూ.కోటికి ఇప్పటికీ లెక్కలు చెప్పలేదు. రెండు రోజుల కిందట తిరుపతిలో డ్వాక్రా మహిళలకు ఎర వేయటానికి అక్కడి టీడీపీ నాయకులు ఏకంగా ప్యాకెట్లలో రూ.3వేల నగదు, చీరలు పెట్టి పంపిణీ చేస్తూ దొరికిపోయారు. అక్కడ పంచిన మొత్తమే రూ.కోటి వరకూ ఉండొచ్చని అంచనా. బాపట్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యగ్నేశ నరేంద్రవర్మకు చెందిన రాయల్ మెరైన్ కంపెనీ కంటైనర్లలో భారీ మొత్తంలో నగదు దొరికినా... నోవా అగ్రిటెక్ కంపెనీ ముసుగులో పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు నిస్సిగ్గుగా ఓట్ల కొనుగోళ్లకు తెగబడినా... ఇవన్నీ జస్ట్ శాంపిల్స్ మాత్రమే. ఈ ఎన్నికల్లో గెలవకపోతే తాను, తన పార్టీ ఏపీ మిగలవన్న భయంతో చంద్రబాబు ఏకంగా డబ్బుల డ్యామ్‌కు కట్టలు తెంచేసి... ప్రవాహాన్ని వదిలిపెట్టేశాడు. ఇన్నేళ్ల అవినీతి సొమ్ములో కొంత ఖర్చు చేయక తప్పదని తాను కొంత పెడుతూ... తన వర్గీయులనందరినీ బరిలోకి దింపేశాడు. విదేశాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి బాబు వర్గానికి చెందిన వారంతా సామాజికవేత్తలు, స్వచ్ఛంద కార్యకర్తల ముసుగులో ఎక్కడికక్కడ తిష్ట వేసి డబ్బులు వెదజల్లుతున్నారు. పోలీసులు ముమ్మరంగా సోదాలు జరుపుతుండటంతో ఒకటీ అరా చోట్ల ఇలా దొరికిపోతున్నారు.

విశ్వసనీయ సమాచారం మేరకు... తన వర్గాన్ని, ఎన్నారై మద్దతుదారులను రంగంలోకి దించిన చంద్రబాబు వివిధ మార్గాల్లో రూ.13 వేల కోట్ల వరకూ సమీకరించి వెదజల్లుతున్నారు. పచ్చ ముఠా సభ్యులైన మార్గదర్శి చిట్‌ఫండ్స్, నారాయణ విద్యా సంస్థలు, టీడీపీ పెద్దలకు చెందిన రియల్ ఎస్టేట్, ఇతర సంస్థలు, తీరప్రాంతంలోని షిప్పింగ్ కంపెనీలను వీటి స్టోరేజీ కోసం ఉపయోగిస్తున్నట్లుగా టీడీపీ వర్గాలే చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో పట్టున్న నేతలను ప్రలోభాలకు గురి చేసి లొంగదీసుకోవడంతోపాటు ఓట్ల కొనుగోలు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఓ జట్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితులైన రిటైర్డ్, సస్పెన్షన్‌లో ఉన్న పోలీసు ఉన్నతాధికారులతో ఆ జట్టును ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు నియోజకవర్గానికి రూ.75 కోట్లు చొప్పున మొత్తం రూ.13 వేల కోట్లకుపైగా వెదజల్లేందుకు సిద్ధపడటం చంద్రబాబు బరితెగింపు రాజకీయాలకు నిదర్శనం. ‘పచ్చ’ కామెర్లు సోకిన ఈనాడు రామోజీకి పచ్చ దందా కానరావటం లేదు. నేరుగా టీడీపీ అభ్యర్థి వాహనంలో పోలీసులు రూ.2 కోట్లు పట్టుకున్నా.. రామోజీ మాత్రం తన పత్రికలో ఒక్క అక్షరం కూడా రాయలేదంటేనే ఆయన కళ్లు ఏ స్థాయిలో కామెర్లతో మూసుకపోయాయో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే ఇది ‘ఈనాడు’ చెబితేనే లోకానికి తెలిసే కాలం కాదు కదా!!.

‘మార్గదర్శి’ ‘నారాయణ’, ఇతర కంపెనీలదే కీలక పాత్ర

టీడీపీ అధికారంలో ఉండగా యథేచ్ఛగా భూదోపిడీలు, ఆర్థిక అక్రమాలకు పాల్పడిన చంద్రబాబు భాగస్వాములు అందరూ రంగంలోకి దిగారు. మరోసారి చంద్రబాబుకు పీఠం దక్కితే గతంలో కొల్లగొట్టిన దానికంటే పది రెట్లు అధికంగా దోపిడీకి పాల్పడవచ్చన్న ఉద్దేశంతో అక్రమాలకు తెగబడ్డారు. రామోజీరావు మార్గదర్శి చిట్‌ఫండ్స్, పొంగూరు నారాయణకు చెందిన నారాయణ విద్యా సంస్థలు, పలువురు టీడీపీ నేతలకు చెందిన అక్వా కంపెనీలు, షిప్పింగ్ కంపెనీలు... ఇలా చంద్రబాబు ముఠాకు చెందిన వ్యాపార సంస్థలన్నీ నల్లధనం గిడ్డంగులుగా మారిపోయాయి. ఆ సంస్థలకు హైదరాబాద్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని షెల్ కంపెనీల ద్వారా నల్లధనాన్ని తరలించారు. వాటిని నల్లధనం స్టాక్ పాయింట్లుగా మార్చుకుని వివిధ మార్గాల్లో అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించి భారీగా నోట్ల కట్టలను పంపిణీ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం విశాఖలోని మార్గదర్శి బ్రాంచి నుంచి అక్రమంగా తరలిస్తున్న డబ్బులను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం విదితమే. 2022 డిసెంబర్ నుంచి రాష్ట్రంలో మార్గదర్శి బ్రాంచి కార్యాలయాల్లో కొత్త చిట్టీలు నిలిచిపోయాయి. అయినా సరే రాష్ట్రంలోని 37 బ్రాంచీల ద్వారా నెలకు దాదాపు రూ.200 కోట్ల నగదు టర్నోవర్‌ను లెక్కల్లో చూపిస్తుండటం గమనార్హం. ఆ టర్నోవర్ ముసుగులో టీడీపీ కోసం భారీగా నల్లధనాన్ని తరలిస్తున్నట్లు స్పష్టమవుతోంది. టీడీపీ సీనియర్ నేత పొంగూరు నారాయణకు చెందిన విద్యా సంస్థలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ఎన్‌స్పైరా అనే కంపెనీ ముసుగులో భారీగా నల్లధనాన్ని తరలించడం అధికారుల సోదాల్లో బట్టబయలైంది. చంద్రబాబు బీజేపీ తరఫున అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిగా బరిలో నిలిపిన సీఎం రమేశ్ ద్వారా భారీగా నల్లధనాన్ని డంప్ చేశారు. చంద్రబాబుకు సన్నిహితుడైన విశాఖకు చెందిన ఓ ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీ యజమాని ద్వారా నల్లధనం దందా సాగిస్తున్నారు. ఆయన కంపెనీ ఆర్థిక లావాదేవీల ముసుగులో భారీగా నల్లధనాన్ని షెల్ కంపెనీల నుంచి తరలించారు. అనకాపల్లి నియోజకవర్గంతోపాటు ఉత్తరాంధ్ర అంతటా విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్నారు.

అక్రమాలకు ప్రత్యేక జట్టు

ఎన్నికల అక్రమాల కోసం చంద్రబాబు ఏకంగా ఓ జట్టును ఏర్పాటు చేసుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా నల్లధనాన్ని తెప్పించడం.. ప్రతి జిల్లాలో ప్రత్యేక డంపింగ్ కేంద్రాల్లో భద్రపరచడం.. అక్కడ నుంచి నియోజకవర్గాలకు పంపిణీ.. క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నేతలకు నోట్ల మూటలు ఇచ్చి లోబరచుకోవడం.. ఓటర్లకు భారీగా డబ్బులు పంపిణీ చేయడం.. ఈ మొత్తం ప్రక్రియను ఈ జట్టు పర్యవేక్షిస్తుంది. ఎస్వీయూలో తన సహ విద్యార్థిగా ఉన్న ఓ రిటైర్డ్ ప్రొఫెసర్, రాష్ట్ర విభజన అనంతరం పోలీస్ బాస్‌గా తాను నియమించిన అనంతపురం జిల్లాకు చెందిన ఓ రిటైర్డ్ పోలీస్ అధికారి, ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి, ఓ రిటైర్డ్ డీఐజీ, టీడీపీ ప్రభుత్వంలో ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించిన ఓ సలహాదారు తదితరులు ఈ జట్టులో సభ్యులుగా ఉన్నారు. నల్లధనం, అక్రమ మద్యం పంపిణీ అంతా ఈ జట్టు కనుసన్నల్లోనే సాగుతోంది.

ఏదైనా చేయండి.. డీల్ సెట్ చేయండి!

టీడీపీ హయాంలో కుంభకోణాల ద్వారా కొల్లగొట్టిన నిధులను చంద్రబాబు విదేశాల్లోని వివిధ కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించారు. ఎన్నికల అక్రమాల కోసం ఆ నిధులను షెల్ కంపెనీల ద్వారా మార్గదర్శి చిట్‌ఫండ్స్, నారాయణ విద్యా సంస్థలు, ఇతర టీడీపీ పెద్దల కంపెనీలకు తరలించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.75 కోట్ల వరకు వెదజల్లేందుకు చంద్రబాబు పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. అభ్యర్థులకు రూ.25 కోట్ల వరకు, రాష్ట్ర పార్టీ కార్యాలయ బృందాల ద్వారా రూ.50 కోట్ల వరకు ఎన్నికల అక్రమాల కోసం వెదజల్లాలన్నది చంద్రబాబు స్కెచ్. పంచాయతీ, మండల, నియోజకవర్గ స్థాయి నేతలకు రేటు నిర్ణయించేసి మరీ తమకు అనుకూలంగా మలచుకోవాలని హుకుం జారీ చేశారు. ‘పంచాయతీ స్థాయి నేతకు రూ.50 లక్షలు, మండల స్థాయి నేతకు రూ.కోటి, నియోజకవర్గ స్థాయి నేతకు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ఇచ్చేయండి..! ఏదైనా చేయండి.. డీల్ సెట్ చేయండి’ అని నిర్దేశించినట్లు సమాచారం. ఇక ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ఓటుకు రూ.5 వేలు చొప్పున ఇవ్వడానికి వెనకాడొద్దని ఆదేశించారు.

ఏపీలోనే ఆశా వర్కర్లకు అత్యధిక ఆర్థిక ప్రోత్సాహకాలు

వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి



సాక్షి, అమరావతి: దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలోనే ఆశా వర్కర్లకు అత్యధిక ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతున్నాయని వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆశా వర్కర్లకు అరకొర జీతాలు అంటూ కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. ఏపీలో ఇస్తున్నట్లుగా ఇతర ఏ రాష్ట్రంలోనూ ఆశా వర్కర్లకు నెలకు రూ.10 వేల ఆర్థిక ప్రోత్సాహకం ఇవ్వడంలేదని పార్లమెంట్‌లో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. తెలంగాణలో నెలకు రూ.7,500 ఇస్తున్నారు. కేరళ, సిక్కిం రాష్ట్రాల్లో రూ.6 వేలు చొప్పున అందజేస్తున్నారు. కమ్యూనిటీ హెల్త్ వలంటీర్లుగా భావించే ఆశా వర్కర్లకు నెలకు రూ.2 వేలు చొప్పున కేంద్రం ప్రోత్సాహకంగా ఇస్తుంది. జాతీయస్థాయి ఆరోగ్య కార్యకలాపాల పనితీరు ఆధారంగా కూడా కేంద్రం ప్రోత్సాహకాలు ఇస్తుంది. గతంలో ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం ఇచ్చే రూ.2 వేలకు మరో రూ.2 వేలు కలిపి నెలకు రూ.4 వేలు ఇచ్చేది. అది కూడా ఆరునెలలైనా ఇవ్వని పరిస్థితులు ఉండేవి. వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 2019 ఆగస్టు 17న ఆశా వర్కర్ల వేతనాలను నెలకు రూ.10 వేలకు పెంచారు. దీంతో రాష్ట్రంలోని 43,767 మంది ఆశా వర్కర్లు లబ్ధిపొందుతున్నారు. ఎల్లో మీడియా, టీడీపీ నేతలు అసత్య ప్రచారాలు కట్టిపెట్టాలి.

అది చెత్త మేనిఫెస్టో ..

2014 ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌తోసహా బాబు, పవన్, మోదీ ఫొటోలు వేసుకున్నారు. 2024లో వారి మేనిఫెస్టోలో మోదీ ఫొటో లేకపోవడం ఏమిటి? చంద్రబాబు, పవన్‌తో పాటు పొత్తులో బీజేపీ ఉన్నట్టా.. లేనట్టా? మీ మేనిఫెస్టోను కూటమి భాగస్వాములే అంగీకరించనప్పుడు ప్రజలెందుకు అంగీకరించాలి? దీనిపై ప్రజలెందుకు ఆలోచించాలి? కూటమి నేతలే అంగీకరించలేని ఈ మేనిఫెస్టో చెత్తబుట్టలో వేయడానికి తప్ప మరెందుకు పనికొస్తుంది.?

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిని గెలిపించండి

- నోరు జారిన చంద్రబాబు...
- అబద్ధాలకోరు సీఎం మనకు అవసరం లేదు
- ప్రధానీ బటన్ నొక్కుతూనే ఉంటాడు.. ఏ రోజూ చెప్పుకోలేదు
- వివేకా హత్య కేసులో నిందితుడు అవినాశ్ పిల్లవాడని సీఎం ఎలా అంటారు?
- రాయచోటి, కడప సభల్లో చంద్రబాబు



సాక్షి రాయచోటి/కడప రూరల్ : రాయచోటిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అయిన శ్రీకాంత్‌రెడ్డికి ఓటేయండంటూ టీడీపీ అధినేత చంద్రబాబు మాట తూలారు. ‘నాలుగుసార్లు ఓటేశారు.. శ్రీకాంత్‌రెడ్డి అభివృద్ధి చేశాడా అని ప్రశ్నిస్తూనే.. మార్పు కావాలంటే సరైన వ్యక్తి ఎవరు.. ఎవరు.. గట్టిగా చెప్పండి.. మా ఓటు శ్రీకాంత్‌రెడ్డికేనని గట్టిగా చెప్పండి’ అంటూ బాబు బిగ్గరగా పిలుపునివ్వడంతో అక్కడున్న వారంతా గట్టిగా నవ్వారు. అంతేకాకుండా.. రాయచోటిలో సభ అదిరింది...మీ ఉత్సాహం చూస్తుంటే వైఎస్సార్‌సీపీ పని అయిపోయింది అనబోయి పలుమార్లు కాంగ్రెస్ పని అయిపోయిందని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయని, మద్య నిషేధం అని హామీ ఇచ్చి అమలు చేయలేదని, సీపీఎస్, పీఆర్సీ లేదని, మళ్లీ ఇప్పుడు అబద్ధాలు చెబుతూ ఎన్నికలకు వస్తున్న వైఎస్సార్‌సీపీకి ఓటడిగే హక్కు లేదన్నారు. గురువారం రాయచోటి, కడపలో జరిగిన బహిరంగ సభల్లోటాయన మాట్లాడారు. ఈ సీఎం రాయచోటికి ఏమైనా చేశాడా? కడపలో ఉక్కు పరిశ్రమ వచ్చిందా? సొంత జిల్లాలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశాడా అని ప్రశ్నించారు. సీఎం సొంత జిల్లాలో కరువు ఉందని అధికారులు చెబితే.. తన జిల్లాలో కరువు అని చెబితే అవమానమని అన్న సిగ్గులేని ముఖ్యమంత్రికి ప్రజలంటే లెక్కలేదన్నారు. నిత్యావసరాల ధరలు పెరగడంపై సమాధానం చెప్పకుండా ప్రజలు ఆనందంగా ఉన్నారని అబద్ధాలు చెప్పే సీఎం మనకు అవసరం లేదన్నారు. ఈ సీఎం కేవలం బటన్ నొక్కుతూ ప్రచారం చేసుకుంటున్నాడని, ప్రధాని కూడా బటన్ నొక్కుతూనే ఉంటాడని, కానీ ఏ రోజూ చెప్పుకోలేదన్నారు. పింఛను రూ. 3500 ఇస్తానంటున్న జగన్ 2028లో రూ. 250, 2029లో రూ. 250 పెంచుతామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెరిగాయన్నారు. తెలుగు తమ్ముళ్లందరూ పగలంతా కష్టపడి రాత్రి ఏదో క్వార్టర్ తాగుదామని వెళితే.. వారి బలహీనతను ఆసరా చేసుకుని రూ. 60 ఉన్న బ్రాందీని రూ. 200కు అమ్ముతున్నాడన్నారు. ఇందులో రూ. 140 సైకో జగన్ జేబులోకి వెళుతోందన్నారు. రాష్ట్రాన్ని గంజాయి మయం చేశాడన్నాడు. గంజాయి కావాలంటే జగన్ రావాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకంపైన బొమ్మ వేసుకోవడానికి మీ ఆస్తికి జగన్ ఏమైనా వారసుడా? ఇలా చేస్తే తిరగబడాలంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వైఎస్ వివేకాను ఎవరు చంపారో అందరికీ తెలుసన్నారు. ఈ కేసులో నిందితుడైన అవినాశ్‌ను పక్కన పెట్టుకుని పాపం పిల్లవాడు అని సీఎం అనడం ఏమిటని అన్నారు. రాయలసీమలో బీసీలకు ఒక్క సీటు కూడా వైఎస్సార్‌సీపీ ఇవ్వలేదని విమర్శించారు.

చంద్రబాబు, పవన్‌పై చర్యలు తీసుకోవాలి

- సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు
- ఈసీకి వైఎస్సార్‌సీపీ బృందం



అదనపు సీఈవోకి వినతిపత్రమిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల బహిరంగసభల్లో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎ. నారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ సభ్యుడు కొమ్మసాని శ్రీనివాసరెడ్డితో కలిసి వెలగపూడి సచివాలయంలో అదనపు సీఈవో హరీంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటినుంచి కూటమి నేతలు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. ముఖ్యంగా సీఎం జగన్ పట్ల అనుచితంగా మాట్లాడుతున్నారు. సీఎంను మానసికంగా కుంగదీస్తున్నారు. అధికారం కోసం అర్రులు చాస్తూ నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజల మన్ననలు అందుకున్న ముఖ్యమంత్రిని పట్టుకుని గూండా, నయవంచకుడు, దోపిడీదారుడు అంటూ పెందుర్తి సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు హుందాగా ఉండాలి తప్ప వ్యక్తిత్వ హననం సరి కాదు. 2019 తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలోను వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగించడంతో, కూటమి నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. సిగ్గు, రోషం లేదని ప్రజలను కించపరిచేలా గుంటూరు సభలో టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడటం తీవ్ర ఆక్షేపణీయం. మున్సిపల్ ఎన్నికల సమయంలోను ఇదే విధంగా విజయవాడ ప్రజలను బాబు కించపరిచారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజలు అఖండ మెజార్టీ అందించి టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పినా, బాబు తీరు మాత్రం మారలేదు. చంద్రబాబు తక్షణమే రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అలాగే ఐ టీడీపీ వెబ్‌సైట్ ద్వారా ముఖ్యమంత్రిపై విషం చిమ్ముతున్నారు. సీఎం జగన్‌ను కించపరుస్తూ చేస్తున్న తప్పుడు పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరాం. మరోవైపు ఫోన్ పే, గూగుల్ పేల ద్వారా ఓటర్లను ప్రభావితం చేస్తున్న తెలుగుదేశంపై చర్యలు తీసుకోవాలని, టీడీపీ అకౌంట్లపై నిఘా ఉంచాలని ఈసీని కోరాం. ఇప్పటివరకు వైఎస్సార్‌సీపీ ఇచ్చిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లాలన్నాం. వ్యవస్థలను తప్పుబట్టడం టీడీపీకి షరామామూలైంది. వాహనాల్లో మనీ తరలిస్తున్నారంటూ పోలీస్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం టీడీపీ నాయకులకు తగదు. ఇప్పటికే చీఫ్ సెక్రటరీ, డీజీపీ సహా ఉద్యోగసంఘాలపై బురదచల్లి ప్రజాక్షేత్రంలో కూటమి నేతలు అభాసుపాలయ్యారు. అయినా తీరు మారలేదు. టీడీపీ, నిమ్మగడ్డ రమేష్ కుట్రల వల్ల రాష్ట్రంలో 64 లక్షలమంది పింఛనుదారులు ఇంటివద్దే పింఛన్ అందుకునే భాగ్యానికి దూరమయ్యారు. ఆవేదనతో ఈవేళ కూడా కొందరు అవ్వాతాతలు ప్రాణాలు కోల్పోయారు. దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలి.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చింది కేంద్రమే

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చింది కేంద్రమే. చంద్రబాబు ప్రశ్నించాలనుకుంటే బీజేపీని ప్రశ్నించాలి. అంతేగానీ సీఎం జగన్ గ్రాబింగ్ యాక్టు అంటూ ఏవిధంగా మాట్లాడతారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా తప్పుడు సంకేతాలు పంపుతున్న ‘లియో’ యూట్యూబ్ ఛానల్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాం. ఈ యాక్టు తీసుకొచ్చిన కేంద్రం గురించి ఒక్కమాట కూడా ఎందుకు మాట్లాడటం లేదో టీడీపీ, జనసేన చెప్పాలి. ఆ చట్టం ఏపీలో అమలు కావడంలేదు. కానీ కుట్రపూరితంగా వైఎస్సార్‌సీపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పైగా అమలుల్లో లేని చట్టాన్ని రద్దుచేస్తూ రెండో సంతకం చేస్తామంటూ బాబు మేనిఫెస్టోలో పెట్టడం దిగజారుడుతనానికి నిదర్శనం. కేంద్రం నుంచి రావలసిన అంశాలు అనేకం ఉండగా, ఏ ఒక్కటీ మేనిఫెస్టోలో ఎందుకు పొందుపరచలేదో చెప్పాలి. ఈ ఎన్నికల్లో కూటమికి ఓటమి తప్పదు. ప్రజల చల్లని దీవెనలతో 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగించడం ఖాయం.

మేనిఫెస్టోలో మోదీ.. యాడ్స్‌లో పవన్ ఫొటోలు ఎందుకు లేవు

- సూపర్ సిక్స్ అడ్వర్టైజ్‌మెంట్‌లో పింఛన్ హామీ ఏమైంది
- చంద్రబాబు దగాకోరు మాటలు, మోసాలు మొదలయ్యాయి
- 1994లో ఎన్టీఆర్ హామీలనూ తుంగలోకి తొక్కారు
- 1999లో ఇస్తామన్న 25 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి
- మహిళా బ్యాంకులు ఏర్పాటు చేశారా
- మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం



మోదీ ఫొటోలేని మేనిఫెస్టో, పవన్ ఫొటో లేని అడ్వర్టైజ్‌మెంట్లను చూపుతున్న పేర్ని నాని

చిలకలపూడి (మచిలీపట్నం): ఇటీవల చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఫొటో లేకపోవటం.. ఇప్పుడు టీడీపీ తరఫున పత్రికల్లో ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్స్‌లో పవన్‌కళ్యాణ్ ఫొటో లేకపోవటం చంద్రబాబు దగాకోరు విధానానికి అద్దం పడుతోందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఎద్దేవా చేశారు. మచిలీపట్నంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ అడ్వర్టైజ్‌మెంట్‌లో రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్న హామీ కూడా లేకపోవటం చంద్రబాబు మాయమాటలకు అద్దం పడుతోందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కూటమి అధినేతల ఫొటోలు మాయమవడంతో పాటు హామీలను కూడా మాయం చేసే చంద్రబాబును ప్రజలు దగాకోరుగా అభివర్ణిస్తున్నారన్నారు. ఎన్నికలు రాకముందే మోసం మొదలైందని చెప్పుకుంటున్నారన్నారు.

ఎన్టీఆర్ హామీలనూ తుంగలోకి తొక్కిన ఘనుడు బాబు

ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఉన్నప్పుడు కిలో రెండు రూపాయల బియ్యం, మద్యపాన నిషేదం హామీలను అమలు చేస్తే.. కుట్రలు పన్ని, ఆయనకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కిలో రెండు రూపాయల బియ్యాన్ని రూ.5.50 చేయటంతో పాటు మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారని పేర్ని నాని గుర్తు చేశారు. 1999లో ఇచ్చిన మేనిఫెస్టోలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, 35 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడతామని, ప్రతి పాఠశాలకు పక్కా భవనం నిర్మిస్తామని, మహిళలకు ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2014లో 600 హామీలతో మేనిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబు.. ఆ హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రజలు ప్రశ్నించినప్పుడు ఆశకు హద్దుండాలని వ్యాఖ్యానించటం ఆయనకే చెల్లిందన్నారు. జాబు కావాలంటే బాబు రావాలని ప్రచారం చేసుకున్న చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌కు మాత్రమే జాబు ఇచ్చారన్నారు. ప్రధాని మోదీ, పవన్‌కళ్యాణ్‌తో కూటమి కట్టిన చంద్రబాబు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ వారిని ఆటలో అరటిపండులా వదిలేశాడన్నారు. ఎంతటి వారినైనా మోసం చేసే గుణం చంద్రబాబుకే ఉందన్నారు. ఇటువంటి చంద్రబాబు మాయమాటలను రాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా గ్రహించి నక్కజిత్తుల మాటలు నమ్మకుండా ఆలోచించాలన్నారు. వైఎస్ జగన్ అంటే నడిచే నమ్మకంగా చంద్రబాబు మాటలు అపనమ్మకంగా భావించి చంద్రబాబును శాశ్వతంగా రాజకీయాల నుంచి దూరం చేయాలని కోరారు. మే 13న చంద్రబాబుకు కర్రు కాల్చి వాత పెట్టే విధంగా తీర్పును ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దయనీయ పరిస్థితిలో పింఛన్ లబ్ధిదారులు

చంద్రబాబు, ఆయన బంధువు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కుట్రల కారణంగా పింఛన్ లబ్ధిదారులు దయనీయ స్థితిలో ఉన్నారని పేర్ని నాని అన్నారు. హైకోర్టులో పిటిషన్లు వేసి ఎన్నికల సంఘంపై ఒత్తిడి తెచ్చి పింఛన్ లబ్ధిదారులు గడప దాటేలా చేశారన్నారు. బ్యాంకులకు వెళ్లిన లబ్ధిదారులకు మినిమమ్ బ్యాలెన్స్ మొత్తాలను కట్‌చేసి పింఛన్లు ఇస్తుంటే వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఇటువంటి పరిస్థితి తీసుకువచ్చిన చంద్రబాబుకు 66 లక్షల మంది పింఛన్‌దారుల ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు.

నేను గెలుస్తానో లేదో..

పదవి వస్తుందో రాదో అని పవన్‌కళ్యాణ్ నిర్వేదం

- యువత గుండెల్లో నిప్పంటించడానికే వచ్చా..
- వైఎస్సార్‌సీపీ గూండాలను మోకాళ్లపై కొట్టి కూర్చోబెడతా
- ‘నాకు తిక్కరేగితే ముఖ్యమంత్రి అమ్మమొగుడూ గుర్తుకురాడు’ అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు
- విశాఖ ఎన్నికల సభలో పవన్‌కళ్యాణ్



పాలకొండలో మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్

సాక్షి,విశాఖపట్నం/పాలకొండ/వీరఘట్టం:విశాఖ ఎన్నికల సభలో జనసేన అధ్యక్షుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. యువతను రెచ్చగొట్టేలా ప్రసంగించారు. యువత గుండెల్లో నిప్పంటించడానికే రాజకీయాల్లోకి వచ్చానని.. తనకు తిక్కరేగితే ముఖ్యమంత్రి అమ్మమొగుడు కూడా గుర్తుకు రాడంటూ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. ఈ ఎన్నికల్లో తాను గెలుస్తానో లేదోనని.. పదవి వస్తుందో రాదోనని కూడా అనుమానం వ్యక్తంచేశారు. తాను నటుడిని కాకపోతే సాయుధ పోరాటంలోకి వెళ్లేవాడినన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. అంతా అవగాహన చేసుకున్నాకే రాజకీయాల్లోకి వచ్చానని.. రాజకీయ నాయకుడికి ఓటమి తెలియాలని, అందుకే తాను గత ఎన్నికల్లో గాజువాక, భీమవరాల్లో ఓడిపోయినా బాధపడలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను యువత ఎందుకు స్ఫూర్తిగా తీసుకుంటున్నారని, ఆయనలో ఏముందని ప్రశ్నించారు. విశాఖపట్నంలో వైఎస్సార్‌సీపీ గూండాలను మోకాళ్లపై కొట్టి జగదాంబ జంక్షన్‌లో కూర్చోబెడతానని, తొక్కేస్తానని నోటికొచ్చినట్లు మాట్లాడారు. ఒకపక్క ఆవేశంతోను, మరోవైపు నిర్వేదంతో ప్రసంగించిన పవన్ చెప్పిన అంశాలనే పదేపదే ప్రస్తావించి సభికులకు బోరు తెప్పించారు. పవన్ వచ్చిన కాసేపటికే జనం తిరుగుముఖంపట్టారు. ఇక కూటమి అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం అమలుచేస్తామని పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో పవన్ ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపెద్ద పోస్టర్లు వేసుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.

Format C-2

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party: Yuvajana Sramika Rythu Congress Party

Name of Election: General Election 2024 / House of Parliament

Name of the State: ANDHRA PRADESH

1	2	3	4			5		
Sl. No.	Name of Constituency	Name of Candidate	(A) Pending criminal cases			(B) Details about cases of conviction for criminal offences		
			Case No. & status of the case(s)	Name of Court	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Ananthapur	Shankar Narayan Malagundla	1) CC 295(2019) 2) CC No. 19 (2017) 3) CR No. 90 (2017) 4) CC No. 1580 (2015) 5) CR No. 343 (2013)	1) Judicial first class magistrate court, penukonda 2) Executive magestrate, Dharmavaram, 3) Judicial first class magistrate court, Ananthapuram, 4)First Special Magistrate, Ananthapuram, 5) Judicial first class magistrate, Ananthapuram,	1) U/S 341,143,118 r/w 34 IPC 2) U/S 151 CRPC 3) U/S 188 IPC 4) U/S 143,341,427,506 & 353 r/w 149 IPC & Sec of PDPP act & Sec 7(1) & 8 of public security act 5) U/S 188,341,290 r/w 34 IPC	NA	NA	NA
2	Guntur	Venkata Rosiah Kilari	1) Summons not yet served as such not aware of the Case number and court	Summons not yet served as such not aware of the Case number and court	Disobedience to an order lawfully promulgated by a public servant	NA	NA	NA
3	Kadapa	Yeduguri Sandinti Avinash Reddy	Principle Special Sessions Judge for CBI Cases Nampally, Hyderabad, Telangana State, Cr. No. 418/2018, 84 (2019)	RC- (S)/20220/CBI/SC-III/New Delhi, 84 (2019)	Sec.120-B, 302, 201, 341, 188, 34 IPC	NA	NA	NA
4	Kurnool	Boya Yella Ramaiah	Not Known, Cr. No. 68/2024	Not Known	u/s 188 r/w 34 IPC of Aspari PS.	NA	NA	NA
5	Narsaraopet	Anil Kumar Polubolina	In the court of Hon'ble Spl. Judge for trail of cases relating to elected MPs and MLAs, Vijayawada, C.C. No. 69/2018	In the court of Hon'ble Spl. Judge for trail of cases relating to elected MPs and MLAs, Vijayawada.	143, 341, 188 r/w 149 IPC	NA	NA	NA
6	Vijayawada	Srinivas Kesineni (Nani)	IPC Sec : 353,188,143,341, r/w 149 (Assault or Criminal force to deter public servant from discharge of his duty.)	1) II Additional Chief Metropolitan Magistrate at Vijayawada.	1) IPC Sec : 353,188,143,341, r/w 149	NA	NA	NA
7	Vizianagaram	Bellana Chandra Sekhar	1) It is alleged that to caused and nuisance to public by obstructing them and also made slogans against the then Chief Minister 2) It is alleged that there is house trespass, threatened the complainant and insulted her. Complaint given by TDP MPTC 3) It is alleged that there is a house trespass, damage to the property of the De facto complainant and beat her. Complaint given by TDP MPTC 4) It is alleged that the accused trespassed into their house, damaged some articles, taken away some articles and threatened the complainant, and the complaint filed by TDP MPTC 5) It is alleged that the candidate canvassed without permission from RO	1) The Hon'ble VIII th Addl. District Judge cum Special Court for trial of cases relating to M.Ps and M.L.As at Vijayawada. 2) The Honourable Judicial First Class Magistrate (Special mobile) Court at Vizianagaram 3) The Honourable Judicial First Class Magistrate (Special mobile) Court at Vizianagaram 4) The Honourable Judicial First Class Magistrate (Special mobile) Court at Vizianagaram 5) N.A.	1) CC No. 29/2018 2) CC No. 2639/2022 3) CC No. 2638/2022 4) CC No. 2640/2022 5) Cr.No.78/2024 of R.A.Valasa PS	NA	NA	NA
8	Nellore	Shri. Venumbaka Vijaya Sai Reddy	(1) FIR NO.44/2024, Kandukur rural police station, SPSR Nellore District. (2) FIR NO.47/2024, Kandukur rural police station, SPSR Nellore District. (3) FIR NO.83/2023, II Town PS, East Sub division Visakhapatnam City & District (Received the information regarding the case today i.e 25.04.2024) 4) E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCEMENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 5) E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCEMENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004	"1) Case No not allotted , Judicial magistrate of First Class, Kandukuru, SPSR Nellore District 2) Case No not allotted , Judicial magistrate of First Class, Kandukuru, SPSR Nellore District 3) Case No Not Allotted , Judicial Magistrate Of First Class, Visakhapatnam 4) S.C.No.03 Of 2021In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum-Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad 5) S.C.No.02 OF 2021IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PREVENTION OF MONEY LAUN-	1) Section 171 -E of IPC, 125,123 (3) r/w 136(2)(b) RPA 1951. 2) Section 171 -E of IPC, 125,123 (3) r/w 136(2)(b) RPA 1951. 3) Section : 354, 323, 509, 341, 326(A), 326(B), 506 r/w, 147, 120b, r/w, 34 IPC, 156(3) CrPC. 4) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 5) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 6) Section 3 & 4 & 8 (5) of Prevention of Money Laundering Act, 2002. 7) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 8) Section 4 r/w 3 of Prevention of Money	NA	NA	NA

(మిగతా 18వ పేజీలో...)

(...12వ పేజీ తరువాయి)

6) E.C.I.R.No.09/HZO/2011,
DIRECTORATE OF ENFORCEMENT,
3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004
(7) E.C.I.R.No.09/HZO/2011,
DIRECTORATE OF ENFORCEMENT,
3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004
(8) E.C.I.R.No.09/HZO/2011,
DIRECTORATE OF ENFORCEMENT,
3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004
9) E.C.I.R.No.09/HZO/2011,
DIRECTORATE OF ENFORCEMENT,
3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004
(10)E.C.I.R.No.09/HZO/2011,
DIRECTORATE OF ENFORCEMENT,
3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004
11)E.C.I.R.No.09/HZO/2011,
DIRECTORATE OF ENFORCEMENT,
3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004
(12)R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
(13) R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
(14) R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
(15) R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
(16)R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
(17)R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
18)R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
(19)R.C.No.19(A) OF 2011-CBI/HYD,
CENTRAL BUAREAU OF INVESTIGATION,
B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.
20) R.C.No.19(A) OF 2011-

DERING
6) S.C.No.01 OF 2020IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PRE-VENTION OF MONEY LAUN-DERING
7) S.C.No.02 Of 2018In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum-Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad
8) S.C.No.01 Of 2018In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum-Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad
9) S.C.No.02 Of 2017In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum-Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad
10) S.C.No.02 OF 2016IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PRE-VENTION OF MONEY LAUN-DERING ACT, 2002: HYDER-ABAD
11) S.C.No.01 OF 2016IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PRE-VENTION OF MONEY LAUN-DERING ACT, 2002: HYDER-ABAD
12) C.C.No. 26 OF 2014,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
13) C.C.No. 28 OF 2013,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
14) C.C.No. 27 OF 2013,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
15) C.C.No. 26 OF 2013,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
16) C.C.No. 25 OF 2013,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
17) C.C.No. 24 OF 2013,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
18) C.C.No. 12 OF 2013,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
19) C.C.No. 14 OF 2012,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
20) C.C.No. 10 OF 2012,IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD
21) C.C.No. 09 OF 2012, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD"

Laundering Act, 2002.
9) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002.
10) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002.
11) Section 3 & 4 & 8 (5) of Prevention of Money Laundering Act, 2002.
12) Section 120-B, 420 & 468 IPC.
13) Section 120-B r/w 420, 468, 471, 477-A IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988.
14) Section 120-B, 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988.
15) Section 120-B r/w 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988.
16) Section 120-B, 420 IPC & Section 13(2) r/w 13(1) (d) Prevention of Corruption Act.
17) Section 120-B r/w 420, 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988.
18) Section 120-B r/w 420, 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988.
19) Section 120-B, 420 & 468 IPC.
20) Section 120-B r/w 409, 420 & 468 IPC.
21) Section 120-B r/w 420, 420, 468 & 471 IPC and Sec.9 of Prevention of Corruption Act, 1988.
Supplementary Charge sheet: Section 13(2) r/w 13(1) (d) Prevention of Corruption Act.

(మిగతా 14వ పేజీలో...)

గ్లాసు గుర్తుపై టీడీపీ వ్యాజ్యాన్ని వ్యతిరేకించిన ఈసీఐ

- ఇప్పటికే ఓటింగ్ ప్రక్రియ మొదలైంది
- ఈ తరుణంలో కోర్టుల జోక్యంపై నిషేధం ఉంది
- హైకోర్టుకు నివేదించిన ఈసీఐ

సాక్షి, అమరావతి: గాజు గ్లాసు గుర్తు విషయంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) టీడీపీకి షాక్ ఇచ్చింది. టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో గాజు గ్లాసు గుర్తును అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో జనసేన పార్టీకే రిజర్వ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్నికల సంఘం తీవ్రంగా వ్యతిరేకించింది. టీడీపీ వ్యాజ్యానికి ఎంతమాత్రం విచారణార్హతే లేదని హైకోర్టుకు నివేదించింది. ఇప్పటికే ఓటింగ్ ప్రక్రియ మొదలైందని వివరించింది. బుధవారం సాయంత్రం నుంచే బ్యాలెట్ పేపర్ల ముద్రణ మొదలైందని తెలిపింది. ఎలక్ట్రానిక్ బ్యాలెట్లను ఇప్పటికే భద్రతా దళాలకు పంపామని కోర్టుకు వివరించింది. రాష్ట్రంలో 85 సంవత్సరాలు పైబడిన వారిలో కొందరు ఇంటి వద్దనే ఓటు వేసేందుకు ముందుకొచ్చారని.. వారి నుంచి గురువారం పోస్టల్ బ్యాలెట్ల సేకరణ ప్రక్రియ మొదలైందని తెలిపింది.

ఎన్నికల ప్రక్రియ మొదలైతే న్యాయస్థానాల జోక్యానికి అవకాశం లేదు

ఎన్నికల ప్రక్రియ మొదలైన తరువాత అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, రాజ్యాంగంలోని అధికరణ 329(బీ) కింద నిషేధం ఉందని భారత ఎన్నికల సంఘం కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇచ్చినా అది ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినట్టు అవుతుందని స్పష్టం చేసింది. టీడీపీ తరఫు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ.. పిటిషనర్‌ను సంప్రదించి తదుపరి నిర్ణయం తెలియచేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. అందుకు న్యాయస్థానం అంగీకరిస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

బీసీవైపీ అధ్యక్షుడిపై తొందరపాటు చర్యలొద్దు

పోలీసులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: బీసీవైపీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్‌పై నమోదైన హత్యాయత్నం కేసులో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. రామచంద్ర యాదవ్ ఎన్నికల ప్రచారానికి విఘాతం కూడా కలిగించవద్దని పేర్కొంది. తమ విధులకు ఆటంకం కలిగించారంటూ రామచంద్ర యాదవ్‌పై నమోదు చేసిన కేసులో అతడికి సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీచేసి విచారించాలని పోలీసులను ఆదేశిస్తూ న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే తనపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని, ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రామచంద్ర యాదవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై గురువారం జస్టిస్ శ్రీనివాసరెడ్డి విచారించారు.

భానుకిరణ్‌కు యావజ్జీవ శిక్ష సరైందే

సూరి హత్య కేసులో ట్రయల్ కోర్టు శిక్షను సమర్థించిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: అనంతపురం జిల్లాకు చెందిన మద్దెలచెరువు సూరి హత్య కేసు నిందితుడు మలిశెట్టి భానుకిరణ్‌కు ట్రయల్ (నాంపల్లి) కోర్టు విధించిన యావజ్జీవ శిక్ష సరైందేనని తెలంగాణ హైకోర్టు తేల్చిచెప్పింది. నాంపల్లి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ భాను వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. యావజ్జీవ శిక్షను అమలుచేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2005లో జరిగిన టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో సూరి ప్రధాన నిందితుడు. 2011 జనవరిలో సూరిని హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో భానుకిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసు విచారించిన నాంపల్లి కోర్టు 2018 డిసెంబర్‌లో భానుకిరణ్‌కు జీవితఖైదు, రూ.20 వేల జరిమానా విధించింది. నాంపల్లి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ భాను అదే ఏడాది హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధ ధర్మాసనం విచారణ చేపట్టి.. గురువారం తీర్పు వెలువరించింది.

సీబీఐ కేసులో కవిత బెయిల్‌పై తీర్పు వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిలుపై రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా.. ఏప్రిల్ 22న తీర్పు రిజర్వు చేసి మే 2న వెలువరిస్తామని తొలుత పేర్కొన్నారు. అయితే, ఈ నెల 6న ఈడీ కేసులోనూ తీర్పు వెలువరించాల్సిన నేపథ్యంలో అదే రోజు సీబీఐ కేసులోనూ తీర్పు ఇస్తామని గురువారం న్యాయమూర్తి తెలిపారు. బీఆర్ఎస్ తరఫున స్టార్ క్యాంపెయినర్‌గా ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉండడం, అలాగే ఆరోగ్య సమస్యల కారణంగా తనకు బెయిల్ మంజూరు చేయాలని కవిత కోర్టును అభ్యర్థించిన విషయం విదితమే.

• తెలంగాణ

అక్రమాలకు పాల్పడ్డ దేశద్రోహి రామోజీని అరెస్ట్ చేయాలి..

ఆలిండియా బ్యాక్ వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ భూపాల్‌గౌడ్ డిమాండ్

పంజాగుట్ట(హైదరాబాద్): అనేక అక్రమాలకు, అక్రమార్జనకు, దేశద్రోహానికి పాల్పడ్డ రామోజీరావును వెంటనే అరెస్టు చేయాలని ఆలిండియా బ్యాక్ వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ భూపాల్‌గౌడ్ డిమాండ్ చేశారు. మార్గదర్శి షేర్లలో సింహభాగం గాదిరెడ్డి జగన్నాథరెడ్డి(జీజేఆర్)వేనని తెలిపారు. జీజే రెడ్డి దేశద్రోహం నేరం కింద అరెస్టు కావల్సి ఉండగా.. అతనికి రామోజీరావు పాస్‌పోర్టు ఇప్పించి విదేశాలకు పారిపోయేలా చేశాడని, అతను విదేశాలకు వెళ్లగానే మార్గదర్శి షేర్లు మొత్తం రామోజీరావు తీసుకుని తానే యజమానిగా చెలామణి అవుతున్నారని ఆరోపించారు. దేశద్రోహం కేసు హైకోర్టులో నిర్ధారణ అయిన వ్యక్తిని దేశం దాటించిన రామోజీరావు కూడా దేశద్రోహేనన్నారు. గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో భూపాల్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దేశం వదిలి వెళ్లే సమయంలో జీజేఆర్ పెట్టిన పెట్టుబడులు ఎన్ని? ఇప్పుడు వాటి వాస్తవ విలువ ఎంత? అనే విషయం తేల్చాలని, అతని ఈనాడు, మార్గదర్శి, నవభారత్, రామోజీ ఫిల్మ్‌సిటీ అన్ని అటాచ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై త్వరలోనే రాష్ట్ర డీజీపీని కలుస్తానని భూపాల్‌గౌడ్ తెలిపారు.

(...18వ పేజీ తరువాయి)

			CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (21)R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.					
9	Ongole	Dr. Chevireddy Bhaskar Reddy	1) FIR No. 99/2024, Markapur, Town, P.S. Ongole District, A.P. 2) FIR No. 68/2019, M.R.Palli P.S. Tirupati District, Andhra Pradesh 3) FIR No. 66/2019, M.R.Palli P.S. Tirupati District, Andhra Pradesh 4) FIR No. 16/2019, II town P.S, Chittoor, Chittoor District, Andhra Pradesh 5) FIR No. 434/2018, M.R.Palli P.S. Tirupati District, Andhra Pradesh 6) FIR No. 20/2014, (CC No. 1814/2023), Gajulamandyam P.S. Tirupati District, Andhra Pradesh 7) FIR No. 261/2012, M.R.Palli P.S., Tirupati District, Andhra Pradesh 8) FIR No. 109/2012, Chandragiri P.S. Tirupati District, Andhra Pradesh 9) FIR No. 259/2010 (Criminal appeal No. 405/2016), East P.S., Tirupati, Tirupati District, Andhra Pradesh 10) S.C. No. 2/2018 (FIR No. 27/2009), M.R.Palli, P.S., Tirupati, Tirupati District, Andhra Pradesh 11) FIR No. 15/2019, 2 town P.S., Chittoor, Chittoor District, A.P. 12) FIR No. 259/2012 East P.S., Tirupati Urban, Tirupati District, A.P. 13) FIR No. 27/2009 M.R.Palli P.S., Tirupati, Tirupati District, A.P.	1) Judicial Magistrate of 1st class Court, Markapur, 2) III rd AJFCM, Tirupati 3) IIIrd AJFCM, Tirupati 4) IVth AJMFC, Chittoor 5) IIIrd AJMFC, Tirupati 6) 1st AJMFC, Tirupati 7) Special Judicial 2nd class Magistrate, Tirupati. 8) Special Judicial Megistrate, Tirupati 9) IVth ADJ Court, Tirupati 10) IV th ADJ cum S.C.,S.T. Court, Tirupati 11) IVth AJMFC, Chittoor 12) IVth Additional District Judge Court, Tirupati, Tirupati District, A.P. 13) IVth ADJ cum S.C., S.T. Court, Tirupati	1) Section 171F, 171H IPC, 155 (2) CRPC 2) Section 341 R/w 34 IPC 3) Section 153, 341 R/w 34 IPC 4) U/s. 143, 341, 353, 188 R/w 149 IPC 5) U/s. 353, 448, 506 R/w 34 IPC 6) U/s. 143, 283, 341, 506 R/w 149 IPC 7) U/s. 283 IPC 8) U/s. 341, 283 IPC 9) FIR 147, 353, 341 R/w 149 IPC 10) Section 3(5) of S.C.&S.T.(Prevention of Atrocities Act, 1989) 11) U/s. 143, 341, 353, 188, 149 IPC 12) Section 147, 353, 341, R/w. 149 IPC 13) Special S.C. No. 10/2020	NA	NA	NA
10	Amalapuram	Rapaka Varaprasad Rao	1) Cr.No. 183/2019 2) Cr.No. 206/2018	1) Judicial First class magistrate Razole, Dr. BR Ambedkar Konaseema, AP 2) Judicial First class magistrate Razole, Dr. BR Ambedkar Konaseema, AP	1) U.Sec 143,147,148,431,353,427 r/w 143 of IPC. 2) U.Sec 323 of IPC	NA	NA	NA
11	Bapatla	Nandigam Suresh Babu @ Suresh Nandigam	1) Cr.No. 390/2020 2) Cr.No. 34/2020 3) FIR No. Rc.0362020s0015/2020.	1) Thulluru PS 2) Amaravathi PS	1) U/s 147,148,302,324,109 r/w 149 of IPC 2) U/s 323,354,506,509 r/w 34 IPC 3) U/s 153-A,504,505 (2),506 of IPC. U/s 67 of information technology Act 2000.	NA	NA	NA
12	Narsapuram	Uma Bala Guduri	1) CC No.1227/2021 2) DVC No. 86/2022	First Addl. Chief Metropolitan Magistrate Court Judge, Visakhapatnam	1) 498-A, 354-(a), 506 IPC 2) Domestic Violence Act.	NA	NA	NA

Sd/- **Lella Appi Reddy,**
State General Secretary
Yuvajana Sramika Rythu Congress Party

స్పోర్ట్స్



భారత మహిళల హాకీ జట్టు కొత్త కెప్టెన్‌గా సలీమా... వైస్ కెప్టెన్‌గా నవ్‌నీత్

ఈ నెలలో బెల్జియం, ఇంగ్లండ్‌లలో జరిగే మహిళల ప్రొ హాకీ లీగ్‌లో బరిలోకి దిగే భారత జట్టును ప్రకటించారు. ఇన్నాళ్లూ కెప్టెన్‌గా వ్యవహరించిన గోల్‌కీపర్ సవితా పూనియాను సారథ్య బాధ్యతల నుంచి తప్పించారు. సవిత స్థానంలో కొత్త కెప్టెన్‌గా జార్ఖండ్‌కు చెందిన 22 ఏళ్ల సలీమా టెటెను నియమించారు. కొత్త వైస్ కెప్టెన్‌గా ఫార్వర్డ్ నవ్‌నీత్ కౌర్‌ను ఎంపిక చేశారు. చీఫ్ కోచ్‌గా హరేంద్ర సింగ్ వ్యవహరిస్తారు.

భారత హాకీ జట్టు: సలీమా టెటె (కెప్టెన్), నవ్‌నీత్ కౌర్ (వైస్ కెప్టెన్), సవితా పూనియా, బిచ్చూదేవి (గోల్‌కీపర్లు), నిక్కీ ప్రధాన్, ఉదిత, ఇషిక, మోనిక, జ్యోతి ఛత్రి, మహిమ, వైష్ణవి ఫాల్కే, నేహా, జ్యోతి, బల్జీత్ కౌర్, మనీషా చౌహాన్, లాల్‌రెమ్‌సియామి, ముంతాజ్ ఖాన్, సంగీత, దీపిక, షర్మిలా దేవి, ప్రీతి దూబే, వందన కటారియా, సునెలితా టొప్పో, దీపిక సోరెంగ్.



అవును... నలుగురు స్పిన్నర్లు ఉండాల్సిందే

టి20 ప్రపంచకప్ జట్టుపై కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్య



ముంబై: వచ్చే నెలలో జరిగే టి20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో నలుగురు స్పిన్నర్లు ఉండాలని జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయించిందని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. ఎంపికలో ఐపీఎల్ ప్రదర్శన చాలా పరిమితమని చెప్పాడు. ఇటీవల ప్రకటించిన భారత జట్టులో మణికట్టు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చహల్‌లతో పాటు లెఫ్టార్మ్ స్పిన్నర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లకు చోటు దక్కింది. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో రోహిత్ మాట్లాడుతూ 'నలుగురు స్పిన్నర్లు ఎందుకు అవసరమనేది ఇప్పుడే వెల్లడించలేను. కానీ కచ్చితంగా ఉండాలనే అనుకున్నాం. ఇందులో ఇద్దరు ఆల్‌రౌండర్లు (జడేజా, అక్షర్) అవసరమైనపుడు బ్యాటింగ్‌లో ఎదురుదాడికి దిగుతారు. పిచ్, ప్రత్యర్థి జట్లను బట్టి మా 'నలుగురి' ప్రణాళిక జట్టును సమతూకంగా ఉంచుతుంది. మిడిల్ ఓవర్లను సమర్థంగా ఎదుర్కొనేందుకే శివమ్ దూబేలాంటి హిట్టర్‌ను ఎంపిక చేశాం. ఈ ఐపీఎల్‌తో పాటు గతంలో టీమిండియా తరఫున దూబే బాగా ఆడాడు. ఐపీఎల్ కంటే ముందే 70, 80 శాతం జట్టు ఎంపిక కూర్పు జరిగిపోయింది. ఎందుకంటే ఐపీఎల్ ప్రదర్శన ఏరోజుకు ఆరోజు మారిపోతూనే ఉంటుంది. దానినే ప్రామాణికంగా తీసుకోలేం. కేవలం కొన్ని స్థానాల కోసమే లీగ్‌ను పరిగణనలోకి తీసుకున్నాం' అని వివరించాడు. జూన్ 2 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్‌లలో టి20 ప్రపంచకప్ జరుగుతుంది. లీగ్ దశ మ్యాచ్‌లన్నీ భారత్... అమెరికాలోనే ఆడుతుంది. ఆ తర్వాత సూపర్-8 దశ మ్యాచ్‌ల కోసం కరీబియన్ దీవులకు టీమిండియా వెళుతుంది.

మెరిసిన షఫాలీ: భారత్‌దే టి20 సిరీస్


షఫాలీ

సిల్హెట్: బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల జట్టు వరుసగా మూడో విజయంతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే టి20 సిరీస్‌ను 3-0తో సొంతం చేసుకుంది. గురువారం జరిగిన మూడో టి20 మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. తొలుత బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసింది. ఓపెనర్ దిలారా అక్తర్ (27 బంతుల్లో 39; 5 ఫోర్లు), కెప్టెన్ నిగర్ సుల్తానా (36 బంతుల్లో 28; 1 ఫోర్) మెరుగ్గా ఆడారు. భారత బౌలర్లలో రాధా యాదవ్ (2/22), శ్రేయాంక (1/25), రేణుక (1/25), పూజ (1/26) రాణించారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత మహిళల జట్టు 18.3 ఓవర్లలో మూడే వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' షఫాలీ వర్మ (38 బంతుల్లో 51; 8 ఫోర్లు), స్మృతి మంధాన (42 బంతుల్లో 47; 5 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 91 పరుగులు జోడించడంతో విజయం మరింత సులువైంది. ఈ నెల 6న నాలుగో టి20 కూడా ఇదే వేదికపై జరగనుంది.

క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసిన భారత్ పోరు


లక్ష్య సేన్


చెంగ్డూ: థామస్ కప్ పురుషుల టీమ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు పోరాటం ముగిసింది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారత్ 1-3తో 10 సార్లు చాంపియన్ చైనా చేతిలో ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో ప్రణయ్ 21-15, 11-21, 14-21తో షి యుకి చేతిలో... రెండో మ్యాచ్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి 15-21, 21-11, 12-21తో లియాంగ్ వెకెంగ్-వాంగ్ చాంగ్ చేతిలో ఓడిపోయారు. మూడో మ్యాచ్‌లో లక్ష్య సేన్ 13-21, 21-8, 21-14తో లి షి ఫెంగ్‌పై గెలుపొందాడు. నాలుగో మ్యాచ్‌లో సాయిప్రతీక్-ధ్రువ్ కపిల 10-21, 10-21తో హి జి టింగ్-రెన్ జియాంగ్ యు చేతిలో ఓటమి పాలవ్వడంతో భారత పరాజయం ఖరారైంది. ఉబెర్ కప్ మహిళల టీమ్ క్వార్టర్ ఫైనల్లో ద్వితీయ శ్రేణి క్రీడాకారిణులతో బరిలోకి దిగిన భారత జట్టు 0-3తో జపాన్ చేతిలో ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో అష్మిత 10-21, 22-20, 15-21తో అయా ఒహోరి చేతిలో... ప్రియ-శ్రుతి మిశ్రా 8-21, 9-21తో నామి మత్సుయామా-చిహారు షిదా చేతిలో... ఇషా రాణి 15-21, 12-21తో ఒకుహారా చేతిలో ఓడిపోయారు.

ఓటమి అంచుల నుంచి... ఒక పరుగు విజయం వరకు...

సన్‌రైజర్స్‌పై 202 పరుగుల లక్ష్యఛేదనలో చివరి 3 ఓవర్లలో రాజస్తాన్ రాయల్స్‌కు 27 పరుగులు కావాలి. చేతిలో 6 వికెట్లు ఉన్నాయి. ఎలా చూసినా ఇది సులువుగా అందుకోగలిగేదే. కానీ ఇక్కడే హైదరాబాద్ బౌలింగ్ అనూహ్యంగా పుంజుకుంది. ప్రత్యర్థి బ్యాటర్లను పూర్తిగా ఒత్తిడిలోకి నెట్టింది. 18వ ఓవర్లో నటరాజన్ 7 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీయగా, 19వ ఓవర్లో కమిన్స్ 7 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. చివరి ఓవర్లో 13 పరుగులు అవసరం కాగా, 5 బంతుల్లో 11 పరుగులు వచ్చాయి. ఆఖరి బంతికి 2 పరుగులు చేయాల్సి ఉండగా, భువనేశ్వర్ వేసిన చివరి బంతిని ఆడలేక పావెల్ వికెట్ల ముందు దొరికిపోయాడు. దాంతో ఉప్పల్ మైదానం హోరెత్తింది. గెలిచే మ్యాచ్‌ను చేజేతులా రాయల్స్ కోల్పోగా, ఓటమి అంచుల నుంచి హైదరాబాద్ ఒక పరుగుతో గట్టెక్కింది.

- సన్‌రైజర్స్ హైదరాబాద్ అనూహ్య గెలుపు
- పరుగు తేడాతో ఓడిన రాజస్తాన్ రాయల్స్
- నితీశ్ కుమార్ రెడ్డి మెరుపులు
- రాణించిన భువనేశ్వర్


నితీశ్ కుమార్ రెడ్డి


భువనేశ్వర్

సాక్షి, హైదరాబాద్: ఉత్కంఠభరిత పోరులో చివరకు హైదరాబాద్ పైచేయి సాధించింది. ఉప్పల్ స్టేడియంలో గురువారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఒక పరుగు తేడాతో రాజస్తాన్ రాయల్స్‌ను ఓడించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఆంధ్ర క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి (42 బంతుల్లో 76 నాటౌట్; 3 ఫోర్లు, 8 సిక్సర్లు), ట్రవిస్ హెడ్ (44 బంతుల్లో 58; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు సాధించగా... హెన్రిచ్ క్లాసెన్ (19 బంతుల్లో 42 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం రాజస్తాన్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 200 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (49 బంతుల్లో 77; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 67; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధసెంచరీలు చేశారు. భువనేశ్వర్‌కు (3/41) 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

నితీశ్ ధమాకా...

పవర్‌ప్లే ముగిసేసరికి 2 వికెట్లకు 37 పరుగులు... ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ చేసిన అత్యల్ప పరుగులివి. దీనిని చూస్తే రైజర్స్ 200 పరుగులకు చేరగలదని ఎవరూ ఊహించలేదు. అభిషేక్ శర్మ (12), అన్‌మోల్‌ప్రీత్ (5) విఫలం కాగా... హెడ్ అప్పటికి 17 బంతుల్లో 18 పరుగులే చేసి ఇబ్బంది పడుతున్నాడు. అయితే ఆ తర్వాత పరిస్థితి మారింది. చహల్ ఓవర్లో వరుసగా 6, 6, 4 బాది హెడ్ జోరు ప్రదర్శించగా... నితీశ్ తన బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. 10 ఓవర్ల తర్వాత స్కోరు 75 పరుగులకు చేరింది. 37 బంతుల్లో హెడ్ హాఫ్ సెంచరీ పూర్తయింది. చహల్ వేసిన 13వ ఓవర్లో 2 సిక్స్‌లు, 2 ఫోర్లతో నితీశ్ చెలరేగిపోయాడు. ఎట్టకేలకు హెడ్‌ను బౌల్డ్ చేసి అవేశ్ ఈ జోడీని విడదీయగా, కొద్ది సేపటికి 30 బంతుల్లో నితీశ్ అర్ధసెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఆఖరి 5 ఓవర్లలో రైజర్స్ బ్యాటర్లు నితీశ్, క్లాసెన్ మరింత చెలరేగడంతో 70 పరుగులు వచ్చాయి. అశ్విన్ ఓవర్లో వరుసగా 2 సిక్స్‌లు కొట్టిన నితీశ్... అవేశ్ ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. మరోవైపు చహల్ ఓవర్లో వరుసగా 2 సిక్స్‌లు బాదిన క్లాసెన్... చివరి నాలుగు బంతుల్లో 14 పరుగులు రాబట్టి స్కోరును 200 పరుగులు దాటించాడు.

కీలక భాగస్వామ్యం...

భువనేశ్వర్ వేసిన తొలి ఓవర్లోనే రెండో బంతికి బట్లర్ (0), ఐదో బంతికి సామ్సన్ (0) అవుట్... రైజర్స్ పైచేయి! కానీ 7 పరుగుల వద్ద యశస్వి ఇచ్చిన క్యాచ్‌ను వదిలేసిన కమిన్స్... 24 పరుగుల వద్ద పరాగ్ ఇచ్చిన క్యాచ్‌ను వదిలేసిన అభిషేక్... అంతే... ఆట రాజస్తాన్ వైపు మొగ్గింది. 1 పరుగు వద్దే 2 వికెట్లు కోల్పోయిన తర్వాత యశస్వి, పరాగ్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. వికెట్లు పడినా వీరిద్దరు ధాటిగా ఆడి పరుగులు రాబట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 60 పరుగులకు చేరింది. ఇద్దరూ బ్యాటర్లు రైజర్స్ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా దూసుకుపోయారు. ఒకే ఓవర్లో యశస్వి 30 బంతుల్లో, ఆ తర్వాత 31 బంతుల్లో హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అయితే విజయం వైపు దూసుకుపోతున్న దశలో వీరిద్దరు తక్కువ వ్యవధిలో వెనుదిరగడంతో ఉత్కంఠ పెరిగింది. ఆ తర్వాత కీలక సమయాల్లో మరో మూడు వికెట్లు చేజార్చుకున్న రాయల్స్ ఓటమిని ఆహ్వానించింది.

స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (బి) అవేశ్ 58; అభిషేక్ (సి) జురేల్ (బి) అవేశ్ 12; అన్‌మోల్‌ప్రీత్ (సి) యశస్వి (బి) సందీప్ 5; నితీశ్ కుమార్ రెడ్డి (నాటౌట్) 76; క్లాసెన్ (నాటౌట్) 42; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 201.** వికెట్ల పతనం: 1-25, 2-35, 3-131. బౌలింగ్: బౌల్ట్ 4-0-33-0, అశ్విన్ 4-0-36-0, అవేశ్ 4-0-39-2, సందీప్ శర్మ 4-0-31-1, చహల్ 4-0-62-0.

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (బి) నటరాజన్ 67; బట్లర్ (సి) జాన్సెన్ (బి) భువనేశ్వర్ 0; సామ్సన్ (బి) భువనేశ్వర్ 0; పరాగ్ (సి) జాన్సెన్ (బి) కమిన్స్ 77; హెట్‌మైర్ (సి) జాన్సెన్ (బి) నటరాజన్ 13; పావెల్ (ఎల్బీ) (బి) భువనేశ్వర్ 27; జురేల్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 1; అశ్విన్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 200.** వికెట్ల పతనం: 1-1, 2-1, 3-135, 4-159, 5-181, 6-182, 7-200. బౌలింగ్: భువనేశ్వర్ 4-0-41-3, జాన్సెన్ 4-0-44-0, కమిన్స్ 4-0-34-2, నటరాజన్ 4-0-35-2, ఉనాద్కట్ 2-0-23-0, నితీశ్ కుమార్ రెడ్డి 1-0-12-0, షహబాజ్ 1-0-11-0.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	10	8	2	16	0.622
కోల్‌కతా	9	6	3	12	1.096
లక్నో	10	6	4	12	0.094
హైదరాబాద్	10	6	4	12	0.072
చెన్నై	10	5	5	10	0.627
ఢిల్లీ	11	5	6	10	-0.442
పంజాబ్	10	4	6	8	-0.062
గుజరాత్	10	4	6	8	-1.113
ముంబై	10	3	7	6	-0.272
బెంగళూరు	10	3	7	6	-0.415

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

ముంబై X కోల్‌కతా
వేదిక: ముంబై
రాత్రి 7:30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

బాబుది 'పక్కా' మోసం..

'పేదలకు ఇళ్లు' పేరుతో ప్రతీ ఎన్నికల్లోనూ దగా చేస్తున్న చంద్రబాబు

- 'గుడిసెలేని ఆంధ్రప్రదేశ్-అందరికీ ఇళ్లు' అంటూ 2014లో టీడీపీ కల్లబొల్లి హామీ
- ఇళ్లులేని పేదలకు మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించి ఇస్తానంటూ వాగ్దానం
- అధికారం చేపట్టాక ప్రతీసారి ఆ హామీ గాలికి..
- అప్పట్లో స్థలాలిప్పిస్తామంటూ పేదలను పిండుకున్న టీడీపీ జన్మభూమి కమిటీలు
- బాబు హామీలు నమ్మి నట్టేట మునిగిన గూడులేని నిరుపేదలు
- మరోవైపు.. చెప్పింది చెప్పినట్లుగా 31లక్షల మంది అక్కచెల్లెమ్మలకు పట్టాలిచ్చిన సీఎం జగన్
- 22 లక్షల ఇళ్ల నిర్మాణానికీ అనుమతులు
- ఒక్కో లబ్ధిదారునికి రూ.2.70లక్షల మేర ప్రయోజనం కూడా..
- ఇలా తాను ఇవ్వకపోగా జగన్ యజ్ఞానికి అడుగడుగునా అడ్డుపడ్డ చంద్రబాబు
- దీంతో 'ఈసారి నిన్ను నమ్మం బాబు' అంటున్న పేదలు



సాక్షి, అమరావతి: 'పేదలకు పక్కా ఇళ్లు'.. ఎన్నికలు వచ్చిన ప్రతీసారి చంద్రబాబుకు ఇదొక ఎవర్‌గ్రీన్ హామీ. ప్రతీ ఐదేళ్లకోసారి దీనిని అటక మీద నుంచి దుమ్ము దులిపి ఆయన జపిస్తూ ఉంటారు. అధికారం కట్టబెట్టండి గుడిసెలులేని ఏపీని నిర్మిస్తానంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తారు. 2014 ఎన్నికలప్పుడు ఇదిగో స్థలం, అదిగో ఇల్లు అంటూ ఆయన తెగ హడావుడి చేశారు. కానీ, ప్రజలు ఆయన్ను నమ్మి ఓటేస్తే వారికి ఇల్లు కాదు కదా.. కనీసం గజం స్థలం కూడా ఇవ్వలేదు. ప్రస్తుత ఎన్నికల్లోను ఆయన మరోసారి ప్రజలను మోసంచేసేందుకు ఆయన సిద్ధమయ్యారు. తాజాగా.. ఆయన ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టోలోనూ పేదలకు ఇంటి నిర్మాణం కోసం పట్టణాల్లో రెండు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలిస్తామంటూ ప్రకటించారు. దీంతో.. ఈ ఐదేళ్లలో జగన్ పేదలకు ఇచ్చిన ఇదే హామీని చెప్పింది చెప్పినట్లు నెరవేర్చడాన్ని.. 2014లో చంద్రబాబు హామీ ఇచ్చి మోసం చేసిన తీరుతో ప్రజలు పోలుస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దీనిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. పైగా.. సీఎం వైఎస్ జగన్ 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల'ను శ్మశానాలతో సమానం అంటూ చంద్రబాబు చేసిన పోలికను పేద ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు

పేదలు ఎప్పుడు పేదలుగా ఉండాలని..

వాస్తవానికి.. పేదలు ఎప్పుడు పేదలుగానే ఉండిపోవాలని చంద్రబాబు ఆలోచన. ఇందులో భాగంగా.. పేదలపట్ల బాబు, ఇతర టీడీపీ నేతలు వ్యవహరించిన తీరే ఇందుకు నిదర్శనం. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద రాష్ట్రంలో 31 లక్షలకు పైగా పేదలకు సీఎం జగన్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తుంటే టీడీపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టించింది. కోర్టులను సైతం తప్పుదోవ పట్టించి కుట్రలకు పాల్పడింది. దీన్నిబట్టి పరిశీలిస్తే పేదల పట్ల టీడీపీ చిత్తశుద్ధి ఏంటో స్పష్టమవుతుంది. పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపై టీడీపీ, ఆ పార్టీ మద్దతుదారులు ఏకంగా వెయ్యి కేసులు కోర్టుల్లో వేసి వివిధ సందర్భాల్లో అడ్డుకోవడం పేదలపట్ల బాబుకున్న చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. దీంతో సుప్రీంకోర్టు వరకూ సీఎం జగన్ ప్రభుత్వం పేదల పక్షాన పోరాటం చేసింది. ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటిని అధిగమించి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా చేపడుతుండటంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో చంద్రబాబు పేదల కాలనీలను శ్మశానాలతో పోల్చారు. ఈ నేపథ్యంలో బాబు పోకడలతో విసిగిపోయిన పేదలు 'నిన్ను నమ్మం బాబు' అంటూ దండం పెడుతున్నారు. మరోసారి మీ చేతిలో మోసపోవడానికి మేం సిద్ధంగా లేమంటూ ముక్తకంఠంతో స్పష్టంచేస్తున్నారు.

31లక్షల మంది అక్కచెల్లెమ్మలకు జగన్ ఇళ్ల పట్టాలు..

ప్రతీ ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలను ఇలా మోసం చేస్తే.. సీఎం జగన్ మాత్రం రాష్ట్రంలో ఇళ్లులేని పేదలందరికీ అండగా నిలిచారు. వీరికి పక్కా గృహాల కల్పనే లక్ష్యంగా ప్రతి అడుగు చిత్తశుద్ధితో వేశారు. ఈ క్రమంలోనే ఏకంగా 31 లక్షల మందికి పైగా పేద అక్కచెల్లెమ్మల పేరిట రూ.76 వేల కోట్లకు పైగా మార్కెట్ విలువచేసే స్థలాలు పంపిణీ చేశారు. అంతేకాక.. 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులిచ్చింది. అనతికాలంలోనే 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తవగా.. మిగిలినవి శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు బిల్లు మంజూరు చేయడంతో పాటు, స్వయం సహాయక బృందాల ద్వారా లబ్ధిదారులైన మహిళలకు పావలా వడ్డీకి రూ.35 వేలు రుణసాయం అందించింది. అంతేకాక.. ఉచితంగా ఇసుకను పంపిణీ చేయడం ద్వారా రూ.15 వేలు, స్టీల్, సిమెంట్, ఇలా 12 రకాల నిర్మాణ సామగ్రిని సబ్సిడీపై సరఫరా చేయడం ద్వారా మరో రూ.40 వేలు చొప్పున మొత్తంగా రూ.2.70 లక్షల చొప్పున ప్రయోజనం చేకూర్చారు. ఇక వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడతామని 2024 మేనిఫెస్టోలో సీఎం జగన్ ప్రకటించారు.

కల్లబొల్లి హామీలు కొత్తేమీ కాదు..

మాటిచ్చి మస్కా కొట్టడం.. చెప్పింది చెయ్యకపోవడం.. ప్రజల జ్ఞాపకశక్తి మీద ఎక్కడలేని చిన్నచూపు ఉండడం.. చంద్రబాబు సహజ లక్షణం. దీంతో అన్ని రకాల హామీల్లాగే పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం అంటూ కల్లబొల్లి హామీలిచ్చి నిలువునా మోసం చేయడం ఆయనకు కొత్తేమీ కాదు. ఈ విషయంలో బాబు గత చరిత్రను ఓసారి పరిశీలిస్తే స్పష్టమవుతుంది. 2014 ఎన్నికల సమయంలో మూడు సెంట్ల స్థలంతో పాటు, పక్కా ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం చేస్తానని బాబు హామీ ఇచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పేదలకు కనీసం గజం స్థలం కూడా ఇవ్వలేదు. పైగా ఇంటి స్థలం, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న పేదల రక్తాన్ని తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలు జలగల్లా పీల్చుకున్నాయి. ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయిస్తామంటూ భారీగా వసూళ్లకు పాల్పడ్డాయి. ఎక్కడికక్కడ డబ్బులు వసూలుచేశారు. కొన్నిచోట్ల రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ ఒకొక్కరి నుంచి వసూలుచేసినట్లు అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. తర్వాత తమ పార్టీకి చెందిన.. టీడీపీ కండువా కప్పుకున్న వారికి మాత్రమే ఇంటి నిర్మాణానికి అరకొరగా సాయం చేశారు. అదేమని పేదలు అడిగితే దిక్కున్నచోట చెప్పుకోండంటూ బెదిరింపులకు దిగారు.

టిడ్కో పేరిట భారీ అవినీతి..

ఇక పట్టణ ప్రాంతాల్లో మధ్యతరగతి ప్రజలకు సకల వసతులతో పక్కా ఇళ్లను నిర్మిస్తామని 2014 మేనిఫెస్టోలో ప్రకటించిన టీడీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల పథకాన్ని అపహాస్యం చేసింది. మూడు విభాగాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పి పేద, మధ్యతరగతి వర్గాల వద్ద డబ్బులు వసూలుచేసింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో లబ్ధిదారులను మభ్యపెట్టేందుకు హడావుడిగా ఇళ్ల నిర్మాణం చేపట్టింది. కమీషన్ల కోసం నిర్మాణ వ్యయాన్ని అమాంతం పెంచి ప్రజాధనాన్ని లూటీచేశారు. ఏకంగా రూ.8 వేల కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డారు. బాబు చేతిలో దగాపడ్డ టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను సీఎం జగన్ ప్రభుత్వమే ఆదుకుంది. అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేపట్టింది.

నిరంతరాయంగా ఈహెచ్‌ఎస్, ఆరోగ్యశ్రీ సేవలు


ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం

సాక్షి, అమరావతి: ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్‌ఎస్) లబ్ధిదారులకు వైద్య సేవలు యథావిధిగా కొనసాగుతాయని, శనివారం నుంచి ఆ సేవలు నిలిపివేస్తున్నట్టు వచ్చే ప్రకటనలతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఏపీ ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. తమ అసోసియేషన్ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 1,150 ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయని.. వాటిల్లో సేవలు నిరంతరాయంగా అందుతాయని చెప్పారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ సేవలను సైతం నిలిపి వేసే ఉద్దేశం తమకు లేదన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్‌లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రొసీజర్‌లను పెంచడమే కాకుండా.. నిరుపేదలు, మధ్యతరగతి వారితో పాటు, ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ఏ మాత్రం రాజీ లేకుండా చర్యలు తీసుకున్నట్టు వివరించారు. మరోవైపు ఈహెచ్‌ఎస్ సేవలను నిలిపివేస్తామని ఏపీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) చేసిన ప్రకటనతో తమకు సంబంధం లేదని ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (ఆప్నా) ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.వి. సుబ్బారెడ్డి 'సాక్షి'కి తెలిపారు. సేవలు నిలుపుదల అంశం తమ దృష్టికి రాలేదన్నారు. ఈ క్రమంలో ఆప్నా పరిధిలోని ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ ఎంపానెల్డ్ ఆస్పత్రుల్లో యథావిధిగా సేవలు కొనసాగుతాయన్నారు.

బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇచ్చింది జగనే

టీడీపీ పాలనలో బ్రాహ్మణులు అణచివేతకు గురయ్యారు

ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు ద్రోణంరాజు


మీడియాతో మాట్లాడుతున్న రవికుమార్

ఏలూరు (ఆర్‌ఆర్ పేట): టీడీపీ పాలనలో బ్రాహ్మణులు అణచివేతకు గురయ్యారని.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్ బ్రాహ్మణులకు అన్నివిధాలా ప్రాధాన్యత ఇచ్చారని ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు ద్రోణంరాజు రవికుమార్ అన్నారు. గురువారం ఏలూరు బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో 39 మంది బ్రాహ్మణులు ఎమ్మెల్యేలుగా ఉండేవారన్నారు. కరణం వ్యవస్థను కనుమరుగు చేసి బ్రాహ్మణుల పొట్టగొట్టింది టీడీపీయేనని విమర్శించారు. బ్రాహ్మణులను అర్చకత్వానికి కూడా టీడీపీ దూరం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేసిన 14 ఏళ్లలో ఏనాడైనా బ్రాహ్మణులకు ఒక్క ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ, రాజ్యసభ గానీ ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ బ్రాహ్మణులకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా విస్మరించాయని విమర్శించారు. బ్రాహ్మణులను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా జగన్ ఆదుకుంటారనే విశ్వాసం తమకు ఉందన్నారు. బ్రాహ్మణులను మోసం చేసిన టీడీపీ విధానాలపై రాష్ట్రమంతా పర్యటించి బ్రాహ్మణుల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. అఖిల భారత బ్రాహ్మణ యువత జాతీయ ఉపాధ్యక్షుడు సూరంపూడి కామేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్చకులను, బ్రాహ్మణులను ఉద్ధరించింది జగనే అన్నారు. బ్రాహ్మణులకు జగన్ ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.780 కోట్ల లబ్ధి చేకూర్చారన్నారు. అర్చకుల చిరకాల స్వప్నమైన వంశపారంపర్య అర్చకత్వం హక్కును జగనే కల్పించారని గుర్తు చేశారు. దేవాలయాలకు సంబంధించి అర్చకుల స్వాధీనంలో ఉన్న భూముల హక్కులను అర్చకులకే కల్పించి పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా ఇచ్చి గౌరవించారన్నారు.

బాబు, జగన్ హయాంలో ఒక్క పరిశ్రమ రాలేదు

పీసీసీ అధ్యక్షురాలు షర్మిల


వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్లలో మాట్లాడుతున్న షర్మిల

జమ్మలమడుగు రూరల్/ఎర్రగుంట్ల : రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, స్టీల్‌ప్లాంట్ ఇంతవరకు నిర్మించలేదని పీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల విమర్శించారు. వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల, ఆర్టీపీపీలలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె మాట్లాడారు. ఏపీ జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పి ఐదేళ్లు కావస్తున్నా ఇంతవరకు చేయలేదని కార్మికులు వాపోతున్నారని ఆమె చెప్పారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలు అమలుకావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో జగన్ విఫలమయ్యారని చెప్పారు. టీడీపీ ప్రత్యేక హోదా తీసుకొస్తామని చెప్పి చేయలేదని, బీజేపీతో పొత్తు పెట్టుకుని పట్టించుకోలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కూడా తీసుకురాలేదన్నారు. తర్వాత వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి షర్మిల విమర్శలు చేశారు.

జమ్మలమడుగులో రోడ్‌షో రద్దు..

ఇక జమ్మలమడుగు కాంగ్రెస్ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజా సంఘాలతో కలిసి షర్మిల ఆత్మీయ సమావేశానికి ప్రజలెవరూ రాకపోవడంతో రద్దయింది. దీంతో అక్కడ తూతూమంత్రంగా కళాజాత నిర్వహించారు. అలాగే, ఈ సమావేశానంతరం రోడ్ షో కార్యక్రమం ఏర్పాటుచేశారు. దీనికీ ఎవరూ రాకపోవడంతో రద్దుచేసుకుని షర్మిల సాయంత్రం ఎర్రగుంట్లకు వెళ్లారు. పులివెందుల తరువాత జమ్మలమడుగు నియోజకవర్గం వైఎస్ కుటుంబానికి అత్యంత ప్రాముఖ్యమని, ఇలా అయితే ఎలా అని కాంగ్రెస్ నేతలపై షర్మిల ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది.

క్లుప్తంగా...

రెండోవారంలో ట్రిపుల్ ఐటీల అడ్మిషన్ నోటిఫికేషన్

నూజివీడు: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో 2024–25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ నోటిఫికేషన్‌ను ఈనెల రెండో వారంలో విడుదల చేసేందుకు యూనివర్సిటీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పదోతరగతి ఫలితాలు విడుదల చేసి వారం రోజులు కావడంతో అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈనెల 7న నోటిఫికేషన్ విడుదల చేయవచ్చని ట్రిపుల్ ఐటీ అధికారిక వర్గాలు తెలిపాయి. త్వరితగతిన అడ్మిషన్ల ప్రక్రియను పూర్తిచేసి జూలైలోనే తరగతులు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నాయి. ప్రతి క్యాంపస్‌లో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి 1,100 చొప్పున 4,400 సీట్లు ఉన్నాయి.

ఏపీఆర్‌సెట్‌కు తొలిరోజు 85 శాతం హాజరు

ప్రశ్నపత్రం కోడ్ విడుదల చేసిన ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి



ప్రశ్నపత్రం కోడ్‌ను విడుదల చేస్తున్న వీసీ శ్రీకాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశం కొరకు నిర్వహించే ఏపీఆర్‌సెట్–2023–24 పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈనెల 5వతేదీ వరకు కొనసాగనున్న పరీక్షలకు మొదటి రోజు 85శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. తొలిరోజు జరిగిన పరీక్ష ప్రశ్నపత్రం కోడ్‌ను ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏపీఆర్ సెట్ దరఖాస్తుల స్వీకరణ, ప్రశ్నపత్రాల రూపకల్పన, హాల్ టికెట్ల జారీ, పరీక్షా కేంద్రాల ఏర్పాటు చాలా ప్రామాణికంగా ఉన్నాయన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రవేశపరీక్ష నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఏపీఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి దేవప్రసాద రాజును ఆయన అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎం హుస్సేన్, డీన్ విజయ భాస్కర్ రావు, ప్రొఫెసర్లు హేమ, కుసుమ హరినాథ్ పాల్గొన్నారు.

14 నియోజకవర్గాల్లో 100 శాతం వీడియో నిఘా

అత్యంత సమస్యాత్మకమైన 12,438 పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి

- లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు 438 మందికి పోలీసుల అదనపు రక్షణ
- ఏప్రిల్ 25 నాటికి రాష్ట్రంలో 4.14 కోట్లకు చేరిన ఓటర్లు
- ఇందులో పురుషులు 2.03 కోట్లు, మహిళలు 2.10 కోట్లు
- జనవరిలో తుదిసవరణ ఓటర్ల జాబితా తర్వాత 5.94 లక్షలు పెరిగిన ఓటర్లు
- దీంతో 46,389కి పెరిగిన పోలింగ్ స్టేషన్లు
- ఇప్పటివరకు రూ.203.80 కోట్ల నగదు, వస్తువుల జప్తు
- జనసేన పోటీచేస్తున్న లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో 15 చోట్ల స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు రద్దు
- విశాఖ లోక్‌సభ, మంగళగిరి, తిరుపతి అసెంబ్లీ స్థానాల్లో మూడుకంటే ఎక్కువ బ్యాలెట్ యూనిట్ల వినియోగం
- ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు
- పెన్షన్లను సాధ్యమైనంతవరకు డీబీటీ విధానంలోనే ఇవ్వమన్నాం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో హింసాత్మక సంఘటనలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 46,389 పోలింగ్ స్టేషన్లున్నట్లు చెప్పారు. వీటిలో 64 శాతానికిపైగా అంటే 29,897 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల ఏర్పాట్ల గురించి వివరించారు. అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించిన 12,438 పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకదృష్టి సారించినట్లు తెలిపారు. వీటితోపాటు కేంద్ర ఎన్నికల పర్యవేక్షకులు రాష్ట్ర పర్యటనకు తర్వాత ఇచ్చిన సూచనల ప్రకారం అత్యధిక ఫిర్యాదులు అందుతున్న 14 నియోజకవర్గాలు.. మాచర్ల, గురజాల, పెదకూరపాడు, వినుకొండ, ఆళ్లగడ్డ, ఒంగోలు, తిరుపతి, చంద్రగిరి, పుంగనూరు, పలమనేరు, విజయవాడ సెంట్రల్, పీలేరు, రాయచోటి, తంబళ్లపల్లిల్లో పోలింగ్ ప్రక్రియ మొత్తాన్ని వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఇప్పటివరకు తనిఖీల్లో రూ.203.80 కోట్ల విలువైన నగదు, వస్తువులు, మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పట్టుబడుతున్న మద్యంలో అత్యధికంగా గోవా రాష్ట్రానికి చెందినదని, దీనికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తోందని చెప్పారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాల వద్ద చల్లదనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఆదేశించిందని తెలిపారు. దీనికి అనుగుణంగా షామియానాలు, ఫ్యాన్లు, కూలర్లు, వడదెబ్బ నుంచి తట్టుకోవడానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తడి చేతిరుమాళ్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు.



4.14 కోట్లకు చేరిన ఓటర్ల సంఖ్య

రాష్ట్రంలో లోక్‌సభకు 454 మంది, అసెంబ్లీకి 2,387 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 4,14,01,887 మంది ఉన్నట్లు చెప్పారు. ఏప్రిల్ 25తో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ నిలిపేసిన తర్వాత రాష్ట్రంలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,56,137, పురుష ఓటర్ల సంఖ్య 2,02,74,144 ఉన్నట్లు పేర్కొన్నారు. జనవరిలో విడుదల చేసిన తుది ఓటర్ల సవరణ జాబితా తర్వాత నుంచి ఏప్రిల్ 25 నాటికి కొత్తగా 5.94 లక్షల ఓటర్లు చేరినట్లు తెలిపారు. ప్రతి 1,500 మందికి ఒక పోలింగ్‌స్టేషన్ చొప్పున పెరిగిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కొత్తగా 224 పోలింగ్ స్టేషన్లను జతచేయడంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,389కి చేరిందని వివరించారు.

15 వేల అదనపు బ్యాలెట్ యూనిట్లు తెప్పించాం

కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు భారీగా పోటీపడుతుండటంతో మూడు కంటే ఎక్కువ బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈవీఎంకు అనుసంధానంగా ఉండే ఒక బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది అభ్యర్థుల పేర్లు పడతాయన్నారు. విశాఖ లోక్‌సభకు 32 మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో మూడు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించాలని చెప్పారు. పది పార్లమెంటు స్థానాల్లో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతాయన్నారు. అసెంబ్లీ విషయానికి వస్తే మంగళగిరి, తిరుపతిల్లో మూడు బ్యాలెట్ యూనిట్లు, 20 చోట్ల రెండు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించాల్సి వస్తోందని చెప్పారు. దీంతో అదనంగా 15 వేల బ్యాలెట్ యూనిట్లు అవసరం కావడంతో కర్ణాటక నుంచి తెప్పించినట్లు తెలిపారు. జనసేన పోటీచేస్తున్న అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో స్వతంత్రులకు కేటాయించిన గాజుగ్లాసు గుర్తును 15 చోట్ల రద్దుచేసినట్లు చెప్పారు.

పెన్షన్లపై రాజకీయ విమర్శలకు స్పందించం

రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసిందని చెప్పారు. సాధ్యమైనంతవరకు డీబీటీ విధానంలోనే ఇవ్వమని గత నెలలో ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కానీ గత నెలలో డీబీటీ విధానంలో ఇవ్వకపోవడం వల్ల ఆ ఆదేశాలను తిరిగి గుర్తుచేస్తూ రాష్ట్రానికి మరోసారి లేఖరాసినట్లు తెలిపారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి రాజకీయ పార్టీలు చేస్తున్న విమర్శలపై తాము స్పందించబోమని ఆయన పేర్కొన్నారు.

వీళ్లు ఓటు వేసేశారు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ప్రజలు అప్పుడే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, 40 శాతానికిపైగా అంగవైకల్యం ఉన్న వారు ఇంటి వద్దే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడంతో పోలింగ్ తేదీ మే 13 కంటే ముందే వీరు ఓటుహక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో గురువారం నుంచి హోమ్ ఓటింగ్ పక్రియ మొదలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. ఆయన గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 85 ఏళ్లు పైబడిన వృద్ధులు 2,11,257 మంది, 40 శాతానికిపైగా అంగవైకల్యం ఉన్న దివ్యాంగులు 5,17,227 కలిపి మొత్తం 7,28,484 మంది హోమ్ ఓటింగ్‌కు అర్హులని చెప్పారు. అయితే వీరిలో 28,591 మంది మాత్రమే హోం ఓటింగ్ విధానాన్ని ఎంచుకున్నారన్నారు. హోం ఓటింగ్‌ను ఎంచుకున్న వారిలో 14,577 మంది వృద్ధులు, 14,014 మంది దివ్యాంగులు ఉన్నారని చెప్పారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుంచి ఏప్రిల్ 22వ తేదీ వరకు అధికారులు హోం ఓటింగ్‌కు అర్హులైన వారి ఇళ్లకు వెళ్లి.. హోం ఓటింగ్ వినియోగించుకోదలచిన వారి నుంచి ఫారం–12డీ సేకరించినట్లు తెలిపారు. హోం ఓటింగ్‌కు అర్హత ఉన్నవారిలో 3 శాతం మంది ఓటర్లు మాత్రమే హోం ఓటింగ్‌ను ఎంచుకోవడం సానుకూల సంకేతమని పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్‌ను ఎంచుకున్న ఓటర్ల ఇంటికే అధికారులు వెళ్లి బ్యాలెట్ పేపర్లను ఇచ్చి ఓట్లు వేయించే ప్రక్రియ కొన్ని జిల్లాల్లో గురువారం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాల ఎన్నికల అధికారులు వారి పరిస్థితులకు అనుగుణంగా హోం ఓటింగ్ షెడ్యూలు రూపొందించుకుని అమలు చేస్తున్నట్లు చెప్పారు. హోం ఓటింగ్ ప్రక్రియ ఈ నెల 8వ తేదీకల్లా పూర్తవుతుందని ఆయన తెలిపారు.

జడ్జి రామకృష్ణ ఇంటిపై దాడి చేసింది తమ్ముడే!

- ఆస్తి పంపకాలు చేయలేదన్న కోపంతోనే..
- దర్యాప్తులో తేల్చిన పోలీసులు
- రామచంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో జడ్జి రామకృష్ణపై కేసు

సాక్షి ప్రతినిధి, కడప: అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన సస్పెన్షన్‌లో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రామకృష్ణ ఇంటిపై మంగళవారం (ఏప్రిల్ 30) రాత్రి దాడి చేసింది తమ్ముడు రామచంద్రేనని దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. రామకృష్ణ తన ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి కిటికీ అద్దాలు, ఇన్నోవా కారు అద్దాలను ధ్వంసం చేశారని.. కిటికీపై యాసిడ్ పోసిన ఆనవాళ్లున్నాయని, తనను చంపేందుకే దాడికి పాల్పడ్డారని పోలీసులకు



పగిలిన కారు అద్దాలు

ఫిర్యాదు చేసిన విషయం విదితమే.. సీఐ సూర్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. జడ్జి రామకృష్ణ మంగళవారం రాత్రి బి.కొత్తకోట కరెంట్ కాలనీలోని ఇంటి పైఅంతస్తులో ఉండగా ఇంటిపై దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేయగా.. దాడికి రామకృష్ణ తమ్ముడు ఎస్.రామచంద్రనే కారకుడని నిర్ధారణ అయ్యింది. అన్నదమ్ముల మధ్య ఆస్తి పంపకాలపై ఏడాదిగా వివాదం నడుస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి రామచంద్ర, అన్న రామకృష్ణ ఇంటికి వెళ్లాడు. ఇంటిలోంచి బయటకు రావాలని అన్నను పిలవగా రాలేదు. దీంతో రామచంద్ర అక్కడే ఉన్న కట్టెను తీసుకుని గేటుకు కొట్టడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవలో రామకృష్ణ ఇంటి కిటికీ అద్దాలను రామచంద్ర పగులగొట్టినట్టు నిర్ధారించారు. కారు అద్దాలు ఎలా పగిలాయి అన్నదానిపై ఇంకా విచారణ జరుపుతున్నామని సీఐ తెలిపారు.

రామకృష్ణపై కేసు పెట్టిన తమ్ముడు

జడ్జి రామకృష్ణపై బుధవారం రాత్రి తమ్ముడు రామచంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆస్తి పంపకాల విషయమై మంగళవారం రాత్రి రామకృష్ణ ఇంటికి వెళ్లానని తెలిపారు. ఎంతసేపు పిలిచినా బయటకు రాకపోవడంతో గేటు తీసుకుని ఇంటిలోకి వెళ్లి తనకు రావాల్సిన ఆస్తిని ఇవ్వాలని కోరానని పేర్కొన్నారు. ఆస్తి ఇచ్చేది లేదని రామకృష్ణ చెప్పడంతో.. తాను గట్టిగా అడగడంతో రామకృష్ణ, అతని కుటుంబీకులు మరో ముగ్గురు కలిసి కట్టెతో కొట్టి, తనపై ఫినాయిల్ చల్లి చంపడానికి ప్రయత్నించారని పేర్కొన్నారు. రామచంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ బొజ్జేనాయక్ కేసు నమోదు చేశారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం


- బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఐదు నుంచి 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు సాహిత్యం, సంస్కృతి, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జూలై 31వ తేదీ లోపు https://awards.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జనవరి– 2025లో బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తారని అప్పారావు తెలిపారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

గుసగుస

సిగ్గెరుగని జన్మ



ఔనమ్మా.. చక్కగా, సిగ్గులేకుండా, చనువుగా ఉన్నావు.. మాయాబజార్ సినిమాలో మాయా శశిరేఖ(సావిత్రి)తో శకుని పాత్రధారి(సీఎస్సార్) డైలాగ్ ఇది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, టీవీ చానళ్లలో టీడీపీ ఎన్నికల ప్రచార వీడియోలు, చిత్రాలు చూసి బీజేపీ, జనసేన నాయకులు చంద్రబాబు గురించి ఇలాగే అనుకుంటున్నారట. కడుపులో కత్తులుంచుకుని మరీ పొత్తు పెట్టుకునే చంద్రబాబు తన నైజం వదులుకోలేదని బాహాటంగానే ఆరోపిస్తున్నారు. బీజేపీ, జనసేన బలాలను వాడుకుని, తన పార్టీ అభ్యర్థులకు లబ్ధి చేకూర్చాలన్న ఆలోచన తప్ప, ఆ రెండు పార్టీల నుంచి ఒక్కర్ని కూడా గెలిపించడం చంద్రబాబుకు ససేమిరా ఇష్టం లేదని చెప్పుకుంటున్నారు. టీడీపీ ప్రచార చిత్రాలు, వీడియోల్లో ఎక్కడా బీజేపీ, జనసేన ప్రస్తావన లేకపోవడమే ఇందుకు కారణం.

'గుండ'పోటు




శనగలు తింటూ ఉలవలని చెప్పి పత్తి విత్తనాలు చేతిలో పెట్టిన చందంగా ఉంది.. చిక్కోలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పట్ల గుండ అప్పల సూర్యనారాయణ, లక్ష్మీదేవి దంపతుల తీరు. తాజా పర్యటనలో అధినేత చంద్రబాబు చొరవతో అసంతృప్తి వీడినట్లు బయటికి కనిపిస్తున్నా.. అది నిజం కాదట. గుండ కుటుంబానికి బలమైన అనుచరులుగా ఉన్న కొందరు నాయకులు తమ ప్రాంతాల్లో రహస్య భేటీలు నిర్వహించి మరీ, గొండుకు గుండెపోటు తెప్పించే పని చేస్తున్నారట. అరసవెల్లి, శ్రీకాకుళం టౌన్ తదితర తమకు బాగా పట్టున్న చోట్ల వీరి చర్యలతో శంకర్‌కు చెమటలు పడుతున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న కుటిల రాజకీయాలకు తాము బలి కావాల్సి వస్తోందని గొండు అనుచరులు లబోదిబోమంటున్నారు.

ఎంతటి అవమానం

చింతకాయలు అమ్మే అమ్మికి సిరి కలిగితే, ఆ వంకర టింకరవి ఏం కాయలని అడిగిందట.. ఈ నానుడి మహాసేన రాజేష్ కోసమే పుట్టిందేమో! సోషల్ మీడియా పాపులారిటీతో టికెట్ దక్కించుకుని, నోటి దురుసుతో దాన్ని పోగొట్టుకున్న ఆయనకు రాజకీయం అంటే ఏంటో ఇప్పుడిప్పుడే తెలుస్తోందట. తన అవమానాలను దిగమింగి మరీ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ తరఫున చల్లపల్లి నుంచి ర్యాలీ నిర్వహించేందుకు వెళ్లారట. తీరా మోపిదేవిలోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరేసరికి ఒక్కరూ కనిపించలేదట. ఆరా తీస్తే అంబటి రాయుడి ర్యాలీకి వీరిని మళ్లించారట. కనీసం ఆ సమాచారం కూడా ఇవ్వలేదట. ఇంతటి నిరాదరణ సహించాలా? అని అనుచరుల ముందు వాపోతూ.. సెల్‌ఫోన్ స్విచాఫ్ చేసుకుని ఇంటిముఖం పట్టారట.

'బోడె'మ్మ సొద




బెదిరించా.. ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేశా.. చివరికి ఎమ్మెల్యే సీటు దక్కించుకున్నా.. తాజా పరిణామాలు గమనిస్తే ఎందుకొచ్చిన గొడవరా బాబూ అనిపిస్తోందని'అనుచరుల వద్ద వాపోతున్నారు పెనమలూరు టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్. సీటు కోసం చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేశారన్న కారణంతో బాబు వీరాభిమానులైన కొందరు నేతలు బోడెతో అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. బాబూరాజేంద్రప్రసాద్, ఆయన వర్గమైతే బోడెను కనీసం పట్టించుకోవట్లేదు. ప్రారంభం నుంచి సీటు కోసం ఆశలు పెంచుకుని, గ్రౌండ్ వర్క్ చేసిన చలసాని పండు కుమార్తె స్మిత కూడా ఆగ్రహంగానే ఉన్నారు. ఇన్ని విపరీత పరిణామాల నడుమ బోడె వెంట నిలవడం ఎందుకొచ్చిన చిక్కు అనుకుని స్థానిక నాయకులు వెనుకాడుతున్నారట.

• బాబు మార్కు దందా

బినామీలకే సంపద

ఎన్నికల ప్రచారంలో చాటి చెబుతున్న టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు

- తన హయాంలో అమరావతిలో భూముల ధర పెరిగిందని బీరాలు
- ఇప్పుడు పడిపోయాయంటూ గగ్గోలు
- అమరావతి నిర్మాణాన్ని చేపట్టి సంపద సృష్టిస్తానంటూ ఇప్పుడు గొప్పలు
- దీనివల్ల సంపద సృష్టించేది రాష్ట్రానికి కాదు.. చంద్రబాబు, బినామీలు, వందిమాగధులకే
- గతంలో హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ పేరుతోనూ ఇదే దందా
- 2014లో ఓత్ ఆఫ్ సీక్రసీని తుంగలో తొక్కి ఇన్‌సైడర్ ట్రేడింగ్
- తన గ్యాంగ్‌తో కలిసి వేలాది ఎకరాల భూములు కాజేసిన బాబు
- ఆ తర్వాత రాజధానిగా అమరావతి ప్రకటన.. దాంతో భూముల ధరలకు రెక్కలు
- సింగపూర్ ప్రైవేటు కన్సార్షియం చేతికి రాజధాని స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు
- 1691 ఎకరాలు కట్టబెట్టి.. రాష్ట్ర ఖజానా నుంచి రూ.5,500 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
- ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.లక్ష కోట్లు కాజేసేందుకు స్కెచ్
- బాబు లెక్కల ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనకే రూ.లక్ష కోట్లు అవసరం
- ఆ స్థాయిలో ఖర్చు చేయడానికి సహకరించని ఆర్థిక పరిస్థితి
- అందుకే సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మూడు రాజధానుల అభివృద్ధికి సీఎం జగన్ నిర్ణయం



రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అమరావతి

అమరావతి రాజధాని నిర్మాణాన్ని చేపడతానని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన చంద్రబాబు.. సంపద సృష్టించి, సంక్షేమ పథకాలను అమలు చేస్తానని బీరాలు పలికారు. కానీ.. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకే చంద్రబాబు లెక్క ప్రకారం రూ.లక్ష కోట్లు అవసరం. జాప్యం జరిగితే ఆ వ్యయం మరింత అధికం కావచ్చు. రాష్ట్ర బడ్జెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే మౌలిక సదుపాయాల కల్పనకే 20 ఏళ్లు పడుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. మిగతా ప్రాంతాల ప్రజల నోట్లో మట్టి కొట్టి, అమరావతిలో మౌలిక సదుపాయాలకు ఆ స్థాయిలో నిధులు ఖర్చు చేసినా రాష్ట్రానికి సంపద పెరగదు. చంద్రబాబు, బినామీలు, వందిమాగధుల భూముల ధరలే పెరుగుతాయి. వాటిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని రూ.లక్షల కోట్లు కొల్లగొట్టాలన్నదే చంద్రబాబు ఎత్తుగడ.


సాక్షి, అమరావతి : నోరు తెరిస్తే చాలు సంపద సృష్టిస్తానని బీరాలు పలుకుతున్న టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు.. అది తన బినామీల కోసమేనని ఎన్నికల ప్రచారంలో పరోక్షంగా చాటి చెబుతున్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు అమరావతిలో భూముల ధరలు అమాంతం పెరిగితే.. ఇప్పుడు పడిపోయాయని గుంటూరులో బుధవారం నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేయడమే అందుకు నిదర్శనం. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 185 కి.మీల పొడవున నిర్మించడానికి ప్రణాళిక రచించానని చెబుతూ రాజధాని నిర్మాణం కొనసాగి ఉంటే ఈపాటికి ప్రపంచ స్థాయి నగరం కళ్ల ముందుకు వచ్చేదని గ్రాఫిక్స్ కథలు వల్లె వేశారు. సీఎం జగన్ తన కలలను వమ్ము చేశారని.. అధికారంలోకి రాగానే అమరాతి నిర్మాణం చేపట్టడమే తన సంకల్పమని పునరుద్ఘాటించారు. అంటే.. ప్రభుత్వ ఖజానా నుంచి రూ.లక్ష కోట్లను వెదజల్లి అమరావతిలో మౌలిక సదుపాయాలను కల్పించి ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా తాను, తన బినామీలు, వందిమాగధులు కాజేసిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.లక్షల కోట్లు కొల్లగొట్టడానికి కట్టుబడి ఉన్నట్లుగా చంద్రబాబు తేటతెల్లం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్ సిటీ ముసుగులో మురళీమోహన్ వంటి బినామీలతో కలిసి కాజేసిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.వేలాది కోట్లు నొక్కేసిన

-మిగతా 3లో

ఇంటర్వ్యూ

'రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి చూశా. చాలా కాలంగా రాజకీయాలను గమనిస్తున్నాను. ఇప్పటివరకూ ఏనాడూ చూడని అభివృద్ధి జగన్ హయాంలోనే జరిగింది. చెప్పింది చేయడం... చేసేదే చెప్పడం ఆయన అభిమతం. మేనిఫెస్టోను ఓ భగవద్గీతలా, ఖురాన్‌లా, బైబిల్‌లా భావించి తూచా తప్పకుండా అమలు చేసిన ముఖ్యమంత్రి ఆయనే.' అని ప్రముఖ సినీనటుడు సుమన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా లేకపోయినా జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నానని సాక్షి నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

పేదల పక్షపాతి జగన్



- చెప్పింది చేయడం... చేసేదే చెప్పడం ఆయన నైజం
- విద్య, వైద్యం విషయంలో బ్రహ్మాండమైన మార్పు
- కమిట్ అయిన ప్రతీదీ కంప్లీట్ చేశారు
- బీసీలకు పెద్దపీట వేసిన ఘనత ఆయనదే...
- కరోనా సంక్షోభంలో ఆపద్బాంధవుడయ్యారు
- హామీలు మేనిఫెస్టోలో పెడితే చాలదు, అమలు చేయడం ముఖ్యం
- సాక్షి ఇంటర్వ్యూలో సినీనటుడు సుమన్ విశ్లేషణ

కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాది

నేను పుట్టి పెరిగింది చెన్నైలో. మా అమ్మా నాన్నలది కర్ణాటకలోని మంగళూరు. చెన్నైలో అన్నాదురై కాలం నుంచీ ఎంజీఆర్, కామరాజ్ వరకూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీ రామారావు దగ్గర నుంచి కాంగ్రెస్... ఆ తర్వాత ప్రభుత్వాల వరకూ గమనిస్తున్నాను. పూర్వాశ్రమంలో మాది కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబం. దివంగత ప్రధాని

-మిగతా 3లో



- ఉప్పాడ తీరంలో అభివృద్ధి తరంగం
- దశాబ్దాల సమస్యకు పరిష్కారం
- మేజర్ హార్బర్ నిర్మాణంతో మత్స్యకారుల సమస్యకు లంగరు
- సీఎం వైఎస్ జగన్‌కు జేజేలు కొడుతున్న మత్స్యకారులు
- తీరం రూపు రేఖలు మార్చేసిన ఉప్పాడ హార్బర్
- వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా నిర్మాణం

ఆ తీర ప్రాంతమంతా మత్స్యకారుల ఆవాసం.. చేపల వేట వారి జీవనాధారం అయితే వేటాడిన చేపలు వెంటనే అమ్ముకోవడం తప్ప వేరే దారి లేదు. వారి వేట సామగ్రికి రక్షణ లేదు. వారి జీవితాలే గాలి వాటంగా మారిపోయాయి. అలాంటి వారి జీవితాలలో 2019వ సంవత్సరం వెలుగులు నింపింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వారి జీవితాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఎటువంటి సౌకర్యాలు లేని కాకినాడ జిల్లా ఉప్పాడ తీరం ఇప్పుడు దేశం గర్వించదగ్గ తీర ప్రాంతంగా మారింది. రాష్ట్రానికి మత్స్యసంపద ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని తెచ్చి పెట్టే ఒక **ప్రముఖ ప్రాంతంగా ఉప్పాడ తీరం చరిత్ర సృష్టించబోతోంది.**

తీరం మారింది

జిల్లాలో తీరప్రాంత మండలాలు:	**5**
మత్స్యకార గ్రామాలు:	**36**
మెరైన్ ఫిషర్‌మెన్ జనాభా:	**2,00,000**
చేపల వేట ద్వారా జీవనోపాధి పొందుతున్న వారు:	36,000
మెకనైజ్డ్ బోట్లు:	467
మోటారు బోట్లు:	3,779
సంప్రదాయ బోట్లు:	399
మొత్తం బోట్లు:	4,645

ఉప్పాడ మేజర్ హార్బర్ విశేషాలు

నిర్మాణ వ్యయం:	రూ.351 కోట్లు
నిర్మాణ స్థలం:	58 ఎకరాలు
ఉపాధి పొందే మత్స్యకారుల కుటుంబాలు:	2500

- ఉపాధి పొందే మండలాలు కొత్తపల్లి, తొండంగి, కాకినాడ రూరల్
- ఏటా 30 వేల టన్నుల నుంచి 1.10 లక్షల టన్నులకు పెరగనున్న మత్స్య ఉత్పత్తి
- చేపల ఉత్పత్తి అంచనా విలువ రూ.890 కోట్లు
- ఒకేసారి 2,500 బోట్లు నిలుపుకునే సామర్థ్యం.. భారీ బోట్లు నిలుపగలిగేలా నిర్మాణం
- 20 టన్నుల కెపాసిటీ గలశీతల గిడ్డంగులు.. భారీ ట్యూనా చేపల ఫిష్ హ్యాండ్లింగ్ ప్యాకింగ్ షెడ్లు
- కోల్డ్ స్టోరేజ్‌లు, పెట్రోల్ బంకు, జెట్టీలు, వేలం ప్రాంగణం, చేపలు ఎండబెట్టుకునే యార్డు,
- ప్యాకింగ్ షెడ్లు, మత్స్యకారులకు శిక్షణా కేంద్రం.. వలలు అల్లుకునే షెడ్లు, ఐస్ ప్లాంట్

పిఠాపురం: మాకు మాట ఇచ్చారు... అన్న వచ్చారు... చెప్పినదానికంటే ఎక్కువ చేసి చూపిస్తున్నారంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జాలర్లు జై కొడుతున్నారు. సుమారు 50 ఏళ్లుగా ప్రధాన సమస్యగా ఉన్న ఉప్పాడ మినీ హార్బర్ నిర్మాణం సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక కార్యరూపం దాల్చింది. రానున్న 50 ఏళ్లలో పెరగనున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ హార్బర్‌ను నిర్మించడం విశేషం. మినీ హార్బర్ నిర్మిస్తామని చెప్పినా మేజర్ హార్బర్ నిర్మించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

టీడీపీ హయాంలో...

2014లో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తీరుస్తామని మినీ హార్బర్ నిర్మిస్తామని చంద్రబాబుతో సహా టీడీపీ నేతలు హామీలు గుప్పించారు. తీరా అధికారంలోకి వచ్చాక మినీ హార్బర్ ఊసెత్తలేదు. రూ.50 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పుకున్నారు. డీజిల్ సబ్సిడీ, వేట నిషేధ పరిహారం, ప్రమాదవశాత్తు మరణించిన వారికి పరిహారం పెంపు విషయాలను పక్కన పెట్టేశారు. ఐదేళ్లపాటు ఉప్పాడ తీర ప్రాంతంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు. డ్రెడ్జింగ్ పేరుతో రూ.2 కోట్లు ప్రభుత్వ సొమ్మును టీడీపీ నేతలు పంచేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

2019 తరువాత...

ప్రజా సంకల్పయాత్రలో భాగంగా కాకినాడలో నిర్వహించిన మత్స్యకార సమ్మేళనంలో సీఎం వైఎస్ జగన్ మత్స్యకారుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చారు. అన్న మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఉప్పాడ తీరంలో మేజర్ హార్బర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రానున్న 50 ఏళ్లలో పెరగనున్న మత్స్యకారుల వేటకు వీలుగా మేజర్ హార్బర్ నిర్మాణానికి రూ.351 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించారు. 2500 బోట్లు నిలిపే సామర్థ్యంతో 1.10 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు మత్స్య సంపద సేకరించేలా, 50 వేల మత్స్యకార కుటుంబాలకు ఆసరాగా నిర్మాణం చేపట్టారు. కోల్డ్ స్టోరేజ్‌లు, పెట్రోల్ బంకు, జెట్టీలు, ఫిష్ హ్యాండ్లింగ్, వేలం ప్రాంగణం, చేపలు ఎండబెట్టుకునే యార్డు, ప్యాకింగ్ షెడ్లు, మత్స్యకారులకు శిక్షణా కేంద్రం, వలలు అల్లుకునే షెడ్లు, ఐస్ ప్లాంట్ పనులు 70 శాతం పూర్తయ్యాయి. తొలుత కరోనా వల్ల పనులు కొంత నెమ్మదైనా గత ఏడాది నుంచి ఊపందుకున్నాయి. ఆరు నెలలుగా పరుగులు పెట్టిన పనులతో రూ.250 కోట్లకు పైగా నిధులు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేశారు.

ఇంత అభివృద్ధి చూస్తాననుకోలేదు

నా చిన్నప్పటి నుంచి ఈ ప్రాంతంలో హార్బరు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. గతంలో కాకినాడ హార్బర్‌కు మా బోట్లు వెళ్లేవి. కానీ పదేళ్లుగా మా బోట్లను కాకినాడ హార్బర్‌కు రానివ్వడం లేదు. దీంతో ఇక్కడే ఉప్పుటేరులో బోట్లు నిలుపుకుంటున్నాం. అప్పుడప్పుడు చాలా ప్రమాదాలు జరిగి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించేవి. గతంలో టీడీపీ నేతలు ఎన్నో వాగ్దానాలు చేసినా అవేవీ నెరవేరలేదు. ఇక జన్మలో హార్బర్ చూస్తామనుకోలేదు. కానీ సీఎం వైఎస్ జగన్ మా బాధలు విని అన్న మాట ప్రకారం నిర్మించి, మాకు ప్రత్యక్ష దైవంగా మారారు.



కంబాల రాంబాబు, మత్స్యకారుడు, ఉప్పాడ శివారు సూరాడపేట

మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

- నియోజకవర్గాన్ని పట్టించుకోని 'లెజెండ్'రీ
- పొరపాటున ప్రశ్నించారా..? దబిడి దిబిడే
- కన్నెత్తి చూడని 'పురం'లో పీఏలే పెత్తందార్లు
- నియోజకవర్గంలో 'అఖండ'గా వెలిగిపోతున్న అక్రమాలు, అవినీతి
- హామీలు విస్మరించడంలో 'బావ'ను మించిపోయారనే విమర్శలు
- ఎన్నికల సమయంలో ప్రచార రంగంలోకి మళ్లీ భార్య

'అన్యాయం జరిగితే అరగంట లేటుగా వస్తానేమో.. కానీ ఆడపిల్లకు ఆపద వస్తే అర నిమిషం కూడా ఆలస్యం చేయను'
- ఇది వెండితెరపై వీర లెవల్ డైలాగ్

కట్ చేస్తే..

'ఆడది కనిపిస్తే 'ముద్దు' అయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి'
- ఇది రియల్ లైఫ్‌లో ముసుగు తొలగించిన మన నాయకుడి ముతక డైలాగ్

'నీకు బీపీ వస్తే నీ పీఏ వణుకుతాడేమో.. నాకు బీపీ వస్తే ఏపీ వణుకుద్ది' రాజకీయాల్లో మాత్రం తనదాకా ఎందుకనుకున్నారేమో.. ప్రజలను వణికించడానికి నియోజకవర్గంలో పీఏలకే పెత్తనాన్ని అప్పగించేశారు.

తొడలు కొట్టే నేత.. ప్రజాసేవలో తొండాట



సాక్షి టాస్క్‌ఫోర్స్: సినిమాల్లో వీర లెవల్ డైలాగులు పలికే ఆ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో మాత్రం ఫెయిల్యూర్ నేతగా మిగిలిపోయారు. అభివృద్ధి, ప్రతిపక్షంపైనా భారీ సంభాషణలు పలికే ఆయన ప్రజల సమస్యలు తీర్చడంలో జీరోగా మారారు. సెల్యూలాయిడ్‌పై తన నటనతో ఈలలు, చప్పట్లు కొట్టించుకునే ఆయన ప్రజా జీవితంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించి అభినందనలు పొందలేకపోయారు. గడిచిన పదేళ్లలో ఆయన నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చర్యలు చేపట్టకపోవడం, కనీసం స్థానికంగా ఉండే లోటు పాట్లు, సమస్యలపై పదిశాతం కూడా అవగాహన లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్న ఆయన తీరుపై అక్కడి ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కనీసం నెలకోసారి కూడా నియోజకవర్గంలో పర్యటించని నేత తమకెందుకని, తమ సమస్యలు తీర్చి అక్కున చేర్చుకునే స్థానిక నేతలే తమకు కావాలని వారు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఈ పదేళ్లలో చాలా హామీలిచ్చినా

-మిగతా 3లో

మూడో దశలో మహా ఫైట్

ఉద్ధవ్, శరద్ ఇద్దరికీ ప్రతిష్టాత్మకం

మహాయుతి కూటమికి గట్టి పోటీ

మహారాష్ట్రలో మూడో దశ లోక్‌సభ ఎన్నికల సమరం మహాయుతి, మహా వికాస్ అగాడీ రెండు కూటముల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా సాగుతోంది. పశ్చిమ మహారాష్ట్రలో ఏడు స్థానాలు, కొంకణ్, మరాఠ్వాడా నుంచి రెండేసి చొప్పున మొత్తం 11 స్థానాలకు ఈ నెల 7న పోలింగ్ జరగనుంది. బీజేపీ, ఎన్సీపీ, శివసేనతో కూడిన అధికార మహాయుతి కూటమి ఒకవైపు.. కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలతో కూడిన ఎంవీఏ మరోవైపు మోహరించాయి. పలుచోట్ల రెబెల్ అభ్యర్థులూ వాటికి సవాలు విసురుతున్నారు. ఉద్ధవ్, శరద్ వర్గాలకు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి...

- సాక్షి, నేషనల్ డెస్క్

అజిత్‌కూ ప్రతిష్టాత్మకమే

ఎన్సీపీ చీఫ్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు కూడా ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. బాబాయి శరద్ పవార్‌తో విభేదించి పార్టీని చీల్చి తన వర్గానికే అసలు ఎన్సీపీగా అధికారిక గుర్తింపు సాధించుకోవడం తెలిసిందే. రాయగఢ్, ఉస్మానాబాద్‌తో పాటు బారామతిలో విజయం ఆయనకు సవాలుగా మారింది. బారామతిలో అజిత్ భార్య సునేత్ర బరిలో ఉన్నారు. తన మరదలు, శరద్ పవార్ కూతురైన సిట్టింగ్ ఎంపీ సుప్రియా సులేతో ఆమె తలపడుతుండటం విశేషం.



లాలూ వర్సెస్ రోహిణి!

పట్నా: ఆర్జేడీ దిగ్గజం లాలు ప్రసాద్ యాదవ్ కూతురు రోహిణీ ఆచార్య తొలిసారి లోక్‌సభ ఎన్నికల బరిలో దిగుతుండటం తెలిసిందే. బిహార్‌లోని సరన్ నియోజకవర్గం ఆమె పోటీ చేస్తున్నారు. అయితే లాలూ ప్రసాద్ యాదవ్ కూడా అక్కడి నుంచే ఆమెపై పోటీ పడుతున్నారు! తండ్రీ కూతుళ్లు ఒకరిపై ఒకరు పోటీ పడటం ఏమిటా అని అవాక్కవుతున్నారా? వాళ్లిద్దరూ సరన్ నుంచి పోటీ చేస్తున్నది నిజమే గానీ సదరు లాలు ప్రసాద్ యాదవ్ ఆమె తండ్రి కాదు. ఆ పేరుతోనే ఉన్న ఓ రైతు! రాష్ట్రీయ జన సంభావనా పార్టీ (ఆర్జేపీ) అభ్యర్థిగా నామినేషన్ వేశారాయన. ఈ లాలు ప్రసాద్ యాదవ్‌కు గతంలో పంచాయతీ మొదలుకుని ప్రెసిడెంట్ ఎన్నికల దాకా పోటీ చేసిన అనుభవముంది. అంతే కాదు, 2017, 2022ల్లో రెండుసార్లు రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా పోటీ పడ్డారు. రెండుసార్లూ ఆయన నామినేషన్ తిరస్కరణకు గురవడం వేరే సంగతి! సరన్ లోక్‌సభ స్థానం నుంచి కూడా ఆయన పోటీ చేయడం ఇది తొలిసారేమీ కాదు. చాలాకాలంగా బరిలో నిలుస్తూనే వస్తున్నారు. లాలు భార్య, బిహార్ మాజీ సీఎం రబ్రీ దేవిపై కూడా పోటీ చేశారు. ఇప్పుడు వారి కుమార్తెపై బరిలో దిగారు. గత ఎన్నికల విషయం ఎలా ఉన్నా ఈసారి మాత్రం భారీ మెజారిటీతో గెలుస్తానని ఈ లాలు అంటుండటం విశేషం! ''జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకుంటున్నా, నిత్యం సామాజిక సేవలో నిమగ్నమయ్యే ఉన్నా. కనుక ఈసారి సరన్ ప్రజలు నా వెంట ఉన్నారు'' అంటున్నారు. రోహిణి ఓట్లను చీల్చేందుకే ఆయన బరిలో ఉన్నారని ఆరోపణలున్నాయి. పట్టించుకోనంటున్నాడు. అఫిడవిట్ ప్రకారం ఈ లాలు దగ్గర రూ.5 లక్షల నగదు, భార్య వద్ద 2 లక్షల నగదు, ఆయన పేరిట రూ.17.6 లక్షలు, భార్య పేరిట రూ.5.20 లక్షల చరాస్తులున్నాయి.

ఉస్మానాబాద్


అర్చనా పాటిల్

మరాఠ్వాడా ప్రాంతంలో ప్రముఖ పట్టణం. దీని పేరును సర్కారు ఇటీవలే దారాశివ్‌గా మార్చింది. సిట్టింగ్ ఎంపీ ఓం ప్రకాశ్ రాజే నింబాల్కర్ శివసేన (ఉద్ధవ్) తరఫున పోటీలో ఉన్నారు. తుల్జాపూర్ బీజేపీ ఎమ్మెల్యే రాణా జగ్‌జీత్ సిన్హా భార్య అర్చనా పాటిల్‌ను మహాయుతి కూటమి బరిలో దింపింది. ఆమె ఇటీవలే ఎన్సీపీ (అజిత్) పార్టీలో చేరి లోక్‌సభ టికెట్ సంపాదించారు. అర్చన మామ పదమ్‌సిన్హా పాటిల్ సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకుడు. అజిత్ పవార్ భార్య సునేత్రకు సోదరుడు కూడా. నింబాల్కర్ కుటుంబంతోనూ వీరికి దగ్గరి బంధుత్వముంది. కానీ వీరి కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. నింబాల్కర్ తండ్రిని చంపించినట్టు పదమ్‌సిన్హాపై ఆరోపణలున్నాయి! 2019 లోక్‌సభ ఎన్నికల్లో నింబాల్కర్ ఈ స్థానంలో రాణా జగ్‌జీత్ సిన్హాను ఓడించడం విశేషం. ఈసారి మహిళల ఓట్లు తనను గెలిపిస్తాయని అర్చన నమ్మకం పెట్టుకున్నారు.

సాంగ్లి


సంజయ్ పాటిల్

బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ సంజయ్ కాక పాటిల్ మళ్లీ బరిలో ఉన్నారు. విపక్ష మహా వికాస్ అగాడీ తరఫున కాంగ్రెస్ నేత విశాల్ పాటిల్ టికెట్ ఆశించగా పొత్తులో భాగంగా ఈ స్థానం శివసేన (ఉద్ధవ్)కు వెళ్లింది. దాంతో ఆయన రెబెల్‌గా పోటీకి దిగారు. శివసేన (ఉద్ధవ్) నుంచి రెజ్లర్ చంద్రహార్ పాటిల్ బరిలో ఉన్నారు. దాంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ ఓట్లను విశాల్ చీలుస్తారని, అది బీజేపీకి కలిసొస్తుందని భావిస్తున్నారు.

సోలాపూర్


ప్రణతీ షిండే

2014, 2019ల్లో ఇక్కడ వరుసగా బీజేపీయే నెగ్గింది. ఈసారి మాత్రం కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటోంది. మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణతీ షిండే బరిలో ఉండటమే అందుకు కారణం. నిజానికి ఆమెను పార్టీలో చేర్చుకునేందుకు బీజేపీ చివరిదాకా ప్రయత్నించి విఫలమైంది. బీజేపీ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే రామ్ సాత్పుతే రంగంలోకి దిగారు. ప్రణతి కూడా సోలాపూర్ సెంట్రల్ సిట్టింగ్ ఎమ్మెల్యేనే కావడం విశేషం! ఆమె తొలిసారి లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. ఇక్కడ అభ్యర్థిని మార్చే ఆనవాయితీని ఈసారి కూడా బీజేపీ కొనసాగించింది. 2014లో శరద్ బాన్సోడ్, 2019లో జైసిద్ధేశ్వర్ స్వామి బీజేపీ తరఫున గెలిచారు. ఆ రెండుసార్లూ ఓటమి చవిచూసింది సుశీల్‌కుమార్ షిండేనే! ఈసారి మజ్లిస్ ఇక్కడ అభ్యర్థిని ఉపసంహరించుకోవడం కాంగ్రెస్‌కు కలిసొచ్చే అంశం. సోలాపూర్, మాఢా స్థానాల్లో విజయం కోసం చెమటోడ్చాల్సిందేనని బీజేపీ నేతలే అంగీకరిస్తుండటం విశేషం!


ఉదయన్ భోసాలే

సతారా

మహాయుతి కూటమి తరఫున ఎన్సీపీ (శరద్ పవార్) నేత, కార్మిక నాయకుడు, ఎమ్మెల్సీ శశికాంత్ షిండే బరిలో ఉన్నారు. దాంతో కొల్హాపూర్ మాదిరిగానే ఇక్కడ కూడా బీజేపీ వ్యూహాత్మకంగా ఛత్రపతి శివాజీ వంశీయుడు, రాజ్యసభ ఎంపీ ఉదయన్‌రాజే భోసాలేకు టికెటిచ్చింది. మహాయుతి కూటమి నుంచి ఈ స్థానంలో పోటీ చేయాలని తొలుత ఎన్సీపీ (అజిత్) భావించింది. ఉదయన్‌రాజే భోసాలే పోటీకి ఆసక్తి చూపడంతో ఈ స్థానాన్ని బీజేపీ తీసుకుంది.


నారాయణ్ రాణే

రత్నగిరి-సింధుదుర్గ్

సిట్టింగ్ ఎంపీ, శివసేన (ఉద్ధవ్) నేత వినాయక్ రౌత్ మళ్లీ బరిలో ఉన్నారు. ఆయనపై కేంద్ర మంత్రి నారాయణ్ రాణేను బీజేపీ పోటీకి దింపింది. శివసేన రెండుగా చీలిన తర్వాత జరుగుతున్న ఎన్నిక కావడంతో రెండుసార్లుగా గెలుస్తూ వస్తున్న రౌత్‌కు ఈసారి విజయం తేలిక కాదంటున్నారు. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గానికి చెందిన స్థానిక నేతలు, శ్రేణుల ఐక్యతకు ఈ ఎన్నిక పరీక్షగా మారింది.


అనంత్ గీతే

రాయగఢ్

ఇక్కడ పోటీ ప్రధానంగా సిట్టింగ్ ఎంపీ, ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ తత్కారే, శివసేన (ఉద్ధవ్) అభ్యర్థి అనంత్ గీతే మధ్యే ఉంది. 2019 ఎన్నికల్లో అనంత్ గీతేపైనే తత్కారే 30 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచారు. అంతకు ముందు రెండు పర్యాయాలు వరుసగా అనంత్ గీతేనే ఇక్కడ గెలిచారు.


రంజిత్ నింబాల్కర్

మాఢా

బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజిత్ సిన్హా నాయక్ నింబాల్కర్ మళ్లీ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో ఎన్సీపీ అభ్యర్థి సంజయ్‌మామ విఠల్‌రావు షిండేపై 86 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. కానీ మళ్లీ నింబాల్కర్‌కు టికెటివ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ జిల్లా కార్యదర్శి ధైర్యశీల్ మోహిత్ పాటిల్ ఇటీవలే శరద్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి రంగంలోకి దిగి బీజేపీకి గట్టి సవాలు విసురుతున్నారు. మోహిత్‌కు స్థానికంగా బాగా పట్టుండటంతో ఇక్కడ బీజేపీ ఎదురీదుతోందని చెబుతున్నారు.

మూడో విడతలో... మహిళలు 9 శాతమే

- ఐదో వంతు అభ్యర్థులపై కేసులు
- ఆస్తుల్లో పల్లవి డెంపో టాప్



తొలి రెండు విడతల్లో మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల మూడో విడతలోనూ మహిళలకు సముచిత స్థానం దక్కలేదు. 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 లోక్‌సభ స్థానాలకు మే 7న పోలింగ్ జరగనుంది. 1,352 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో మహిళలు 123 మందే (9 శాతం) ఉన్నారు. ఇక ప్రతి పది మంది అభ్యర్థుల్లో ఇద్దరు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నట్టు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) డేటా వెల్లడించింది. వీరిలో 13 శాతం మందిపై మహిళలపై అత్యాచారం వంటి తీవ్ర కేసులున్నాయి. మొత్తం 38 మంది అభ్యర్థులు మహిళలకు సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. శివసేన (ఉద్ధవ్) అభ్యర్థుల్లో ఏకంగా 80 శాతం, ఎన్సీపీ (శరద్ పవార్) అభ్యర్థుల్లో 67 శాతం, ఎస్పీ అభ్యర్థుల్లో 50 శాతం, జేడీ(యూ)లో 33 శాతం, తృణమూల్ కాంగ్రెస్‌లో మందిపై క్రిమినల్ కేసులుండటం విశేషం! బీజేపీ నుంచి 22 మంది, కాంగ్రెస్ నుంచి 26, ఆర్జేడీ నుంచి ముగ్గురిపై కేసులున్నాయి. అభ్యర్థుల్లో ముగ్గురు, అంతకంటే ఎక్కువ మందిపై క్రిమినల్ కేసులున్నప్పుడు ప్రకటించే రెడ్ అలర్ట్‌ను 43 నియోజకవర్గాల్లో జారీ చేశారు.

మూడో వంతు కోటీశ్వరులే

మొత్తం అభ్యర్థుల్లో 392 మంది కోటీశ్వరులేనని వారు దాఖలు చేసిన అఫిడవిట్లు తెలియజేస్తున్నాయి. దక్షిణ గోవా బీజేపీ అభ్యర్థి పల్లవీ శ్రీనివాస్ డెంపో రూ.1,361 కోట్ల ఆస్తులతో టాప్‌లో ఉన్నారు. తర్వాత మధ్యప్రదేశ్ గుణ బీజేపీ అభ్యర్థి జ్యోతిరాదిత్య సింధియా రూ.424 కోట్లు, మహారాష్ట్రలో కొల్హాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఛత్రపతి సాహు మహారాజ్ రూ.342 కోట్లతో రెండు, మూడో స్థానాల్లో ఉన్నారు. మూడో దశలో 82 మంది బీజేపీ అభ్యర్థుల్లో 77 మంది; 68 మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లోనూ ఏకంగా 60 మంది కోటీశ్వరులే. జేడీ(యూ), శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ, ఆర్జేడీ, శివసేన, ఎన్సీపీ (శరద్ పవార్) అభ్యర్థులంతా కోటీశ్వరులే. ఐదుగురు అభ్యర్థులు తమకెలాంటి ఆస్తులూ లేవని పేర్కొనడం విశేషం.

సగం మంది ఇంటర్ లోపే

అభ్యర్థుల్లో 639 మంది విద్యార్హత ఆరో తరగతి నుంచి ఇంటర్ లోపే! 19 మందైతే ఏమీ చదువుకోలేదు. 56 మంది ఐదో తరగతి లోపే చదివారు. 591 మందికి డిగ్రీ, అంతకంటే ఉన్నత విద్యార్హతలు ఉన్నాయి. 44 మంది డిప్లొమా చేశారు.

- సాక్షి, నేషనల్ డెస్క్



హిమజ్వాల!

హిమాచల్‌లో బీజేపీదే హవా • అడ్డుకునే యత్నాల్లో కాంగ్రెస్

6 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు • కాంగ్రెస్ సర్కారుకు విషమ పరీక్షే!

పేరులో మంచు ఉన్నా హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయాలు మాత్రం ఎప్పుడూ సెగలు కక్కుతుంటాయి. రాష్ట్రంలో అధికార పార్టీ ఓడిపోయే ఆనవాయితీ 1985 నుంచీ కొనసాగుతోంది. రాష్ట్ర కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్యేల తిరుగుబాటు తాజాగా రాజకీయ ప్రకంపనలు పుట్టిస్తోంది. రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్, బీజేపీ మధ్య మారుతున్నా లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 2009 నుంచీ బీజేపీదే పైచేయి. గత రెండు ఎన్నికల్లో 4 సీట్లూ ఆ పార్టీయే క్లీన్‌స్వీప్ చేసింది. ఈసారి హ్యాట్రిక్‌పై కన్నేసింది. పదేళ్లుగా ఒక్క ఎంపీ సీటూ గెలవలేని పేలవమైన రికార్డును ఎలాగైనా మెరుగు పరుచుకోవాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది...

- సాక్షి, నేషనల్ డెస్క్

స్టేట్ స్కాన్

పర్యాటక స్వర్గధామమైన హిమాచల్‌లో ఓటర్ల మూడ్ ఒక్కో ఎన్నికల్లో ఒక్కోలా మారుతుంటుంది. కాంగ్రెస్, బీజేపీలే ఇక్కడ నువ్వా నేనా అంటూ తలపడుతున్నాయి. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన బీజేపీ 2017 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పూర్తి మెజారిటీతో అధికారాన్ని దక్కించుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ మరోసారి క్లీన్‌స్వీప్ చేసింది. కానీ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఓటర్లు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. 68 అసెంబ్లీ స్థానాల్లో 40 చోట్ల నెగ్గి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని 4 లోక్‌సభ స్థానాల్లో సిమ్లాను ఎస్సీలకు కేటాయించారు.

ఆపరేషన్ కమలం...

సుఖ్వీందర్ సింగ్ సుఖు సీఎంగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచే రాష్ట్ర కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు మొదలయ్యాయి. బీజేపీ దీన్ని యథాశక్తి ఎగదోస్తూ ఆపరేషన్ కమలానికి తెర తీసింది. ఇటీవలి రాజ్యసభ ఎన్నికలు దీనికి మరింత ఆజ్యం పోశాయి. కాంగ్రెస్ నుంచి జంప్ చేసిన హర్ష్ మహాజన్‌ను బలం లేకపోయినా బీజేపీ రాజ్యసభ పోటీలో నిలిపింది. ముగ్గురు స్వతంత్రులతో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలూ అనూహ్యంగా బీజేపీకి ఓటేయడంతో హర్ష్‌కు, కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వికి 34 ఓట్లు వచ్చాయి. లాటరీలో హర్షే విజయం వరించింది. స్వతంత్ర ఎమ్మెల్యేలు ముగ్గురూ ఇప్పటికే బీజేపీలో చేరారు. ఆరుగురు కాంగ్రెస్ రెబెల్ ఎమ్మెల్యేలు కూడా తాజాగా కాషాయ కండువా కప్పుకున్నారు. దాంతో ప్రస్తుతం కాంగ్రెస్ బలం 34కు పడిపోయి సర్కారు సంక్షోభంలో పడింది. బీజేపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే ప్రభుత్వం కూలిపోయేలా ఉంది. ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తామని ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేసిన ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. దాంతో ఆ ఆరు అసెంబ్లీ స్థానాల్లోనూ లోక్‌సభతో పాటే జూన్ 1న ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.





కాంగ్రెస్‌కు ప్రాణసంకటం...!

తాజా రాజకీయ సంక్షోభం నేపథ్యంలో లోక్‌సభ, 6 అసెంబ్లీ సీట్ల ఉప ఎన్నికలు కాంగ్రెస్‌కు విషమపరీక్షగా మారాయి. ఎమ్మెల్యే సీట్లు బీజేపీ పరమైతే రాష్ట్రంలో ప్రభుత్వం కమలనాథుల పరమవుతుంది. రామ మందిరం, హిందుత్వ, అభివృద్ధి నినాదాలతో బీజేపీ హోరెత్తిస్తోంది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్పొరేట్లతో మోదీ కుమ్మక్కు, సామాజిక న్యాయం, సంక్షేమం తదితరాలను కాంగ్రెస్ నమ్ముకుంది. హమీర్పూర్ నుంచి రాజ్‌పుత్ సామాజిక వర్గానికి చెందిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఐదోసారి ఎంపీగా విన్నింగ్ షాట్ కొట్టేందుకు బరిలోకి దిగుతున్నారు. ఆయన హిమాచల్‌కు రెండుసార్లు సీఎంగా చేసిన ప్రేమ్‌కుమార్ ధుమాల్ తనయుడు. మండి స్థానంలో బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్, 'క్వీన్' కంగనా రనౌత్ బీజేపీ తరఫున రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి రాజ వంశీయుడు, మాజీ సీఎం వీరభద్రసింగ్ కుమారుడు విక్రమాదిత్య సింగ్ పోటీలో ఉన్నారు. బీజేపీ ఎంపీ రామ్ స్వరూప్ శర్మ ఆత్మహత్య చేసుకోవడంతో 2021లో మండికి ఉప ఎన్నిక జరిగింది. కాంగ్రెస్ తరఫున విక్రమాదిత్య సింగ్ తల్లి ప్రతిభా సింగ్ విజయం సాధించడంతో బీజేపీ బలం మూడుకు తగ్గింది.



పోలింగ్ తేదీ: జూన్ 1

సర్వేల మాటేంటి?

దాదాపు అన్ని సర్వేలూ బీజేపీ హ్యాట్రిక్ క్లీన్‌స్వీప్ ఖాయమని అంచనా వేస్తున్నాయి.

వావ్! గెనీబెన్!!

గెనీబెన్ నాగాజీ ఠాకోర్. ఉత్తర గుజరాత్‌లో కాంగ్రెస్ ప్రముఖ నేతల్లో ఒకరు. అసెంబ్లీలో పార్టీకి బలమైన గొంతుక. సభలో ధాటైన ప్రసంగాలతో ఆకట్టుకుంటారు. క్షేత్రస్థాయిలో బలమైన పునాది కలిగిన ప్రజాప్రతినిధి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హవా నడుమ కూడా వావ్ స్థానం నుంచి విజయం సాధించారు. తన నియోజకవర్గంలో అందరినీ పేరుపేరునా పలకరించే నాయకురాలు. ఎవరింట్లో ఎలాంటి కార్యక్రమమైనా తప్పనిసరిగా హాజరవుతారు. బనస్కాంత లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున బరిలో దిగి బీజేపీకి గట్టి సవాలే విసురుతున్నారు... - సాక్షి, నేషనల్ డెస్క్

పరిచయం

పంచాయతీ నుంచి...

2017 అసెంబ్లీ ఎన్నికలు గెనీబెన్ రాజకీయ జీవితంలో కీలక మలుపు. వావ్ నుంచి బీజేపీ సీనియర్ నేత, మంత్రి శంకర్ చౌదరీని ఓడించడంతో ఆమె పేరు రాష్ట్రమంతటా మారుమోగిపోయింది. ఆమెకు కేవలం రెండో ఎన్నికలవి. జైన్ విశ్వభారతి ఇన్‌స్టిట్యూట్ నుంచి పొలిటికల్ సైన్స్ చదువుతూ గ్రాడ్యుయేషన్ మధ్యలోనే వదిలేశారు. పంచాయతీ సభ్యురాలిగా చేశారు. 2012లో కాంగ్రెస్ వావ్ నుంచి టికెటిచ్చింది. అప్పుడు 12వేల ఓట్లతో ఓడినా 2017లో విజయం సాధించారు. కాంగ్రెస్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన ముగ్గురు మహిళల్లో ఒకరు.

వివాదాస్పద వ్యాఖ్యలు...

కులాంతర, మతాంతర వివాహాలను నిషేధిస్తు ఠాకోర్ సామాజికవర్గం తీసుకున్న నిర్ణయాన్ని గెనీబెన్ సమర్థించడం వివాదం రేపింది. యువతులకు మొబైల్‌ఫోన్లను నిషేధించడాన్ని కూడా ఆమె సమర్థించారు. ''బాలికలకు మొబైల్‌ఫోన్లను నిషేధించడంలో తప్పు లేదు. మొబైల్స్‌కు దూరంగా ఉండి బాగా చదువుకోవాలి'' అని సూచించడంపై చాలా విమర్శలే వచ్చాయి.



క్రౌడ్ ఫండింగ్‌తో నిధుల సేకరణ...

బనస్కాంత జిల్లాలో అన్ని సామాజికవర్గాల వారూ తనను సోదరిగా భావిస్తారంటారు గెనీబెన్. ఎన్నికల ఖర్చు కోసం నియోజకవర్గంలో క్యూ ఆర్ కోడ్‌ను క్రియేట్ చేసి మరీ క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరిస్తున్నారు. ''బీజేపీకి బలమైన ఆర్థిక వనరులున్నాయి. నాకున్నది విలువలు, సామాజిక సూత్రాలే. అయినా బలమైన సిద్ధాంతంతో పోరాడేవారిని ఎవరూ ఓడించలేరు. కనుక దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఫరిడవిల్లడానికి తోచిన సాయం చేయండి'' అని ప్రజలను కోరుతున్నారు. రాజస్తాన్, పాకిస్తాన్‌తో సరిహద్దులో ఉన్న లోక్‌సభ స్థానం బనస్కాంత. 'సీమ దర్శన్' పేరుతో ఇక్కడ సరిహద్దు పర్యాటక స్థలం కూడా ఉంది. ఇక్కడ ఠాకోర్ ఓటర్లు 18 శాతం, చౌదరి ఓటర్లు 13 శాతం ఉన్నారు.



ఇవిగో నవరత్నాల వెలుగులు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అప్రతిహతంగా అమలవుతున్న నవరత్నాల పథకాల ద్వారా తమ బతుకులు ఎలా మెరుగుపడ్డాయో 'సాక్షి'తో పంచుకున్న అభిప్రాయాలు వారి మాటల్లోనే...

లంచాలు లేకుండా పథకాలు అందాయి



సాధారణ రైతు కుటుంబం మాది. శ్రీకాకుళం జిల్లా పాత హిరమండలానికి చెందిన మాకు 40సెంట్ల పొలం ఉంది. అందులో వ్యవసాయం చేస్తూ, కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. గత ప్రభుత్వంలో అన్నీ కష్టాలను అనుభవించాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సమస్యలు తీరాయి. నాకు వృద్ధాప్య పింఛన్ వస్తోంది. రైతుభరోసా పథకం కింద ఏటా రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం అందుతోంది. మా ఆవిడకు ఆసరా, చేయూత పథకం కింద ఇప్పటివరకు రూ.74వేలు అందింది. మాకు ఇద్దరు కుమారులు. ఒకరు వ్యవసాయ కూలీగా ఉండగా, మరొకరు ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్నారు. మేమంతా ఒకే ఇంట్లో ఉంటున్నాం. ఈ ప్రభుత్వం ఇద్దరు కుమారులకు జగనన్న కాలనీ ఇంటిస్థలాలు మంజూరయ్యాయి. వారి పిల్లలకు అమ్మ ఒడి పథకం మంజూరైంది. చిన్నకుమారుడికి వాహన మిత్ర పథకం ద్వారా రూ.40వేలు వచ్చింది. ఎలాంటి సిఫారసులు లేకుండా పథకాలు అందిస్తున్న జగనన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

– సూరపు వెంకటరావు, పాతహిరమండలం

నిరుపేదకు ఉచితంగా ఇంటి స్థలం



మాది పేద కుటుంబం. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం మోరి గ్రామం మా ఊరు. చాలా ఏళ్ల కిందటే నా భర్త మృతి చెందాడు. ఉమ్మడి కుటుంబంలో ఉన్న ఇంట్లోనే జీవిస్తున్నా. ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేసుకుంటున్నా. నాకు ఒక పాప, బాబు. ఇప్పటికే చదువులు పూర్తి చేసుకున్నారు. వచ్చిన ఆదాయం అంతంతమాత్రం కావడంతో బతకడానికి చాలా కష్టపడాల్సి వచ్చేది. కుటుంబ పోషణపై నిత్యం ఆందోళన చెందుతుండేదాన్ని. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక మాకు ఇంటి స్థలం మంజూరైంది. వితంతు పింఛన్ సొమ్ము రూ.3 వేలు వంతున ప్రతి నెలా అందుతోంది. దీంతో కుటుంబ పోషణకు ఇబ్బంది లేదు. వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి రూ.24 వేలు అందింది. వైఎస్సార్ చేయూత ద్వారా ఏడాదికి రూ.18,750 అందింది. కోవిడ్ సమయంలోను కూడా సంక్షేమ పథకాలను అందించిన మహానుభావుడు జగనన్న. ఆయన రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది.

– గుమ్మిడి లక్ష్మీ అన్నపూర్ణ, మోరి

తొడలు కొట్టే నేత.. ప్రజాసేవలో తొండాట

▶ మొదటి పేజీ తరువాయి

వాటిని తీర్చలేకపోయారు. రాష్ట్రంలో ఆ నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజలు గడచిన కొన్ని దశాబ్దాలుగా ఆ కుటుంబాన్ని ఆదరిస్తున్నారు. వెండి తెరపై మన్ననలు పొందిన మాజీ సీఎంతో పాటు ఆ కుటుంబానికి చెందిన మరో ఇద్దరిని ఎమ్మెల్యేలుగా గెలిపించారు. అయితే మరీ ముఖ్యంగా గడచిన దశాబ్ద కాలంగా ఎమ్మెల్యే ఉన్న ఆయన ఆ ప్రాంతాన్ని గాలికొదిలేశారు. సినిమా షూటింగులు, కుటుంబ వ్యవహారాలు, హైదరాబాద్‌లో స్థిరనివాసం వెరసి ఆయన ఏడాదికి ఒక ట్రెండు సార్లు పర్యటనకు మాత్రమే పరిమితమయ్యారు.

పీఏలదే పెత్తనం

ఎమ్మెల్యే స్థానికంగా ఉండాలనేది అక్కడి ప్రజల మనోగతం. కానీ అరిచి గీపెట్టినా ఆయన అక్కడికి వెళ్లరు. దీంతో ఆయన నియమించుకున్న ప్రైవేటు పీఏలదే పెత్తనం. అంతేకాదు షాడో ఎమ్మెల్యేగా కూడా వీళ్లే వ్యవహరిస్తుంటారు. ఆయనకు పీఏగా ఉన్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పేరు కలిగిన వ్యక్తి గతంలో కర్ణాటకలో పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కారు. అనంతరం రిమాండుకు వెళ్లారు. అయినా సరే మళ్లీ ఆయన్నే పీఏగా కొనసాగిస్తున్నారు. ఆ పీఏతోపాటు మరో ఇద్దరు కూడా పీఏలుగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో పీఏలు అంతులేని అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా పంచాయతీలు తీర్చడం, సెటిల్మెంట్‌లు చేయడంలో వారు ఆరితేరారు. నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడిన ఉదంతాలు ఉన్నాయి. ఈ పదేళ్లలో వారు ఎలాంటి సమస్యను తీర్చడానికి కూడా ఆసక్తి కనబరచలేదు. కేవలం అయ్యగారు చెప్పిందే వేదంగా పనిచేశారు. పచ్చ నేతలకే అందుబాటులో ఉండేవారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో తాము ఎదుర్కొనే సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక అక్కడి ప్రజలు గందరగోళానికి లోనవుతున్నారు.

ప్రచార రంగంలోకి మళ్లీ ఫ్యామిలీ

మరో పది రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ 'పురం'లో ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఎమ్మెల్యే ఆయన భార్య కలిసి ప్రచారం చేస్తున్నారు. ఇటీవలే భార్య అక్కడికి వచ్చి చీరలు పంచినట్టు తెలిసింది. నియోజకవర్గంలో చుట్టిముట్టేలా ప్రచారం ముమ్మరం చేసి కొత్త హామీలు ఇస్తున్నారు. త్వరలోనే కుమారుడు, కూతుళ్లను కూడా ప్రచారానికి దించబోతున్నట్టు టీడీపీ నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారు. కానీ అవి ఒట్టి మాటలుగానే మిగిలిపోయాయని పురం ప్రజలు వాపోతున్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానని, రోడ్ల విస్తరణ చేపడతానని ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయారు. క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ అలాగే ఉంది. హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడంలో బావను మించిపోయారనే విమర్శలున్నాయి. వాటిని అమలు పరచకపోగా మళ్లీ ఇప్పుడు కొత్త హామీలు గుప్పిస్తున్నారు.

సెంటిమెంటును గౌరవించని తీరు

1985లో నటుడు, మాజీ సీఎం ఇక్కడ మొదటిసారిగా ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. అప్పటి నుంచి ఆ కుటుంబమంటే ఇక్కడి ప్రజలకు గౌరవం. ఆ గౌరవంతోనే ఆయన కుమారులను ఎమ్మెల్యేలుగా చేశారు. ఆ కుటుంబమంటే ప్రత్యేకమైన సెంటిమెంట్ ఉండటమే ఇక్కడి ప్రజలకు శాపమైంది. దీన్ని ప్రజల బలహీనతగా భావించిన ప్రస్తుత ఎమ్మెల్యే ఇక్కడకు రావడమే మానేశారు. మేము వచ్చినా రాకపోయినా మాకే ఓటేస్తారన్న ధీమా ఆయనది. 2014లోనూ, 2019లోనూ ఇక్కడి నుంచి ఆయన్ను అసెంబ్లీకి పంపించారు. కానీ ఆయన ఇక్కడి సమస్యలను మాత్రం 'పురం' పొలిమేర దాటించలేకపోయారన్న విమర్శలున్నాయి. ఎప్పుడూ అక్కడి సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన పాపాన పోలేదు. వేసవి వచ్చిందంటే తాగునీటితో అల్లాడే ఇక్కడి ప్రజలు తమ కష్టాలు తామే తీర్చుకోవాలన్నట్టు చెబుతుంటారు. ఇదే విషయమై ఇటీవల ఓ టీడీపీ నేత ఆయన వద్ద ప్రస్తావించగా.. ''నాకు ఓటు వేయడం వాళ్ల అదృష్టం.ఆ అవకాశం అందరికీ రాదు . మీరు నోరు మూసుకుని చెప్పింది చేయండి'' అని గద్దించారట.

కేంద్రం నిధులిచ్చినా..

నియోజకవర్గ కేంద్రంలో ఎప్పటినుంచో తాగునీటి సమస్య ఉంది. 1984 నుంచి ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ ఎటువంటి అభివృద్ధీ లేదు. అమృత్ స్కీం ద్వారా టీడీపీ హయాంలో గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి రూ.194 కోట్లతో పైప్‌లైన్ వేశారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వకపోవడంతో మున్సిపాలిటీపై రూ.100 కోట్ల భారం పడింది. ఈ డబ్బుకు వడ్డీ చెల్లించేందుకు మున్సిపాలిటీ ఆదాయం సరిపోవడం లేదు. దీంతో పురం మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది.

పేదల పక్షపాతి జగన్

▶ మొదటి పేజీ తరువాయి

ఇందిరాగాంధీ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా చేసిన జనార్దన్ పూజారి మాకు దూరపు బంధువు. నా పూర్తి పేరు సుమన్ పూజారి(అయితే స్కూల్ రికార్డ్స్‌లో సుమన్ తల్వార్ అని ఉంటుంది) పూజారి అంటే గుడి పూజారి కాదు. ఆయుర్వేద వైద్యం చేసే బిల్లవ కమ్యూనిటీ అది.

ఏపీలో విద్య, వైద్యం అద్భుతం

డబ్బున్నవారు.. ఆ స్థాయిలో ఉన్నవారు ఎలాగైనా బతికేస్తారు. కానీ పేదల బతుకులు రోజురోజుకూ దుర్భరంగా మారుతున్నాయి. వాళ్లకు సరైన తిండి లేదు. ఉండడానికి గూడు లేదు. ఎదగడానికి చదువు లేదు. సరైన వైద్యం అందడం లేదు. ఇలాంటి సమస్యలన్నింటికీ జగన్ అద్భుతమైన పరిష్కారాలు చూపించారు. పేదల విద్య, వైద్యం విషయంలో ఆయన చేసిన సంస్కరణలు ప్రశంసనీయం. నేను చాలా గ్రామాల్లో ప్రభుత్వ స్కూళ్లకు స్వయంగా వెళ్లి చూశా. ఒకప్పుడు స్కూలా శ్మశానమా అన్నట్టు ఉండేది. ఇప్పుడు నీట్‌గా క్లాస్‌రూమ్స్, డిజిటల్ బోర్డ్స్, కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నిరుపేదల పిల్లలు స్వచ్ఛమైన ఇంగ్లిష్‌లో గుడ్‌మార్నింగ్, థాంక్యూ సార్ అంటూ మాట్లాడుతూ ఉంటే ముచ్చటగా అనిపిస్తోంది. వైద్యం విషయంలోనూ చాలా మంచి మార్పు కనబడుతోంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, విలేజ్ క్లినిక్స్ వంటివి పేదలకు బాగా ఉపయోగపడేవే. పెద్ద సంఖ్యలో ఇళ్ల స్థలాలు కూడా ఇచ్చారు. రేపటి వైద్యుల కోసం దాదాపుగా జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ వస్తోందంటే గొప్ప విషయమనే చెప్పాలి.

కరోనాను సమర్థంగా ఎదుర్కొన్నారు

జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొద్దికాలానికే ఊహించని ఉత్పాతంలా వచ్చిపడిన కరోనాని ఆయన అద్భుతంగా హ్యాండిల్ చేయగలిగారు. ఆ సమయంలో నేను ప్రత్యక్షంగా గమనించాను. అత్యధిక వైద్య పరీక్షలు చేయడం ... ప్రభుత్వం తరపున ప్రజలకు అందించిన మెడికల్ సర్వీసెస్, జనం ఎప్పటికీ మర్చిపోకూడదు.

వృద్ధుల విషయంలో ఆయన తీరే వేరు

ముఖ్యంగా చెప్పుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. ఇప్పటిదాకా వృద్ధుల గురించి ఏ సీఎం కూడా ఇంతగా ఆలోచించలేదు. నెలకోసారి ఇచ్చే పింఛన్ల కోసం వృద్ధులు చాలా కష్టపడేవారు. ఎండల్లో, వర్షాల్లో... గంటల తరబడి నిలబడాల్సి వచ్చేది. అలాంటి వారు ప్రస్తుతం ఇంటి దగ్గరే కూర్చుని దర్జాగా పింఛన్ తీసుకునేలా చేసింది తొలుత జగనే. ఇప్పటిదాకా దేశంలో ఎవరూ ఆ పని చేయలేదు. ఇప్పుడు ఎవరు అమలు చేసినా అది కచ్చితంగా కాపీ కొట్టినట్టే.

చెప్పిందే చేశారు చేసిందే చెబుతున్నారు

నిరుపేదల కోసం జగన్ సీఎం అయ్యాక చాలా వరకూ మంచి పనులు చేశారు. తాను పదవిలోకి రాక ముందు ఏదైతే చెప్పారో అందుకు తగ్గట్టు కమిట్ అయిన ప్రతీదీ చేశారు. ఇప్పుడు తాను చేసిందే చెపుతున్నారు. నిజం చెప్పాలంటే కొందరైతే ఆయన చెప్పిందానికన్నా ఎక్కువే చేశారంటున్నారు కూడా.

మేనిఫెస్టో... బాగుంటే చాలదు

టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో జగన్ మేనిఫెస్టో కన్నా హామీలు ఎక్కువగా ఉన్నాయని కొందరు చెప్పారు. అయితే అందులోని హామీలు ఏ మేరకు అమలవుతాయి? ఎంత వరకూ అమలు కావు? అనేది ప్రజలు ఆలోచించుకోవాలి. ప్రస్తుత పాలనను కూడా ఒక్కసారి పోల్చుకోవాలి.

–సత్యార్థ్

అభివృద్ధి అంటే ఒక వ్యక్తికో, ఒక కులానికో కాదు

ఇప్పుడు చాలా మంది అభివృద్ధి గురించి మాట్లా డుతున్నారు. అభివృద్ధి అంటే ఒక వ్యక్తికా... ఒక కులానిదా... లేక రాష్ట్ర అభివృద్ధా... అనేది ప్రజలు ఆలోచించాలి. అంతకు ముందు పాలించిన వారు ఏ మేరకు అభివృద్ధి చేశారు. ఇంకా ఏం చేయలేదు... అన్నది విశ్లేషించుకోవాలి. ఎంత గొప్ప పాలన అయినా చిన్న చిన్న లోపాలు తప్పవు. అన్నీ అద్భుతాలే చేయాలంటే అసాధ్యం. ఐదేళ్ల పాలనలో రెండేళ్ల పాటు కరోనా గ్యాప్ రాకుంటే ఇంకా గొప్పగా అభివృద్ధి జరిగి ఉండేదని నా అభిప్రాయం.

జగన్‌ని బీసీలు ఎన్నటికీ మరచిపోరు

నేను కూడా బీసీ కమ్యూనిటీకి చెందిన వాడ్ని కాబట్టి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో.. ఇప్పటిదాకా చూసిన దాన్ని బట్టి బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన నేత జగనే. అది నేను చెప్పడం కాదు స్పష్టంగా కనపడుతూనే ఉంది. ఆయన బీసీలకు 48 సీట్ల వరకూ ఇచ్చారు. అలాగే 11 ఎంపీ టికెట్లు ఇచ్చారు. గతంలో 4 రాజ్యసభ స్థానాలు కూడా ఇచ్చారు. బీసీలు ఎవ్వరూ జగన్‌ను మర్చిపోయే అవకాశం లేదు. అంత ప్రాధాన్యత మరెవ్వరూ ఇప్పటిదాకా బీసీలకు ఇవ్వలేదనేది వాస్తవం.

మాటమీద నిలబడే వ్యక్తి జగన్



గుడివాడరూరల్: పేదలకు సాయం చేస్తుంటే పెత్తందారులు చూసి తట్టుకోలేకపోతున్నారని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మాట ఇస్తే దాని మీద నిలబడే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, చంద్రబాబు పచ్చి మోసగాడు అని ప్రజలందరూ చెబుతున్నారని చెప్పారు. కృష్ణాజిల్లా గుడివాడ మండలం రామనపూడి, చిరిచింతల తదితర గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా పిల్లల చదువు కోసం, మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి అమలు చేశారన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం



పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ద్వారానే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యపడుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. గుంటూరు నగరం తుఫాన్‌నగర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. విపక్షలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మేస్థితిలో జనం లేరని తెలిపారు. వారి మేనిఫెస్టో పచ్చి మోసమని వ్యాఖ్యానించారు. హామీలు శతశాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.

బినామీలకే సంపద

▶ మొదటి పేజీ తరువాయి

తరహాలోనే ఇప్పుడూ అమరావతి పేరుతో రూ.లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు స్కెచ్ వేశారు.

అంతర్జాతీయ కుంభకోణం

రాజధాని లేకుండా విభజించి రాష్ట్రాన్ని కేంద్రం సంక్షోభంలోకి నెట్టిందని.. దాన్ని అవకాశంగా మల్చుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మిస్తామని 2014 ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రకటించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం మాటేమోగానీ ఆ ముసుగులో అంతర్జాతీయ కుంభకోణానికి పాల్పడ్డారు. 2014 జూన్ 8న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు.. ఓత్ ఆఫ్ సీక్రసీకి తుట్లు పొడిచి, రాజధాని ఏర్పాటు చేసే ప్రాంతంపై బినామీలు, వందిమాగధులకు లీకులు ఇచ్చారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా రైతుల నుంచి తక్కువ ధరలకే తన గ్యాంగ్ ద్వారా భారీ ఎత్తున భూములు కాజేశాక రాజధానిని ప్రకటించారు. ఆ ప్రాంతానికి కనీసం రహదారి సౌకర్యం కల్పించకుండానే.. భూముల ధరలు పెంచడం కోసం తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణం చేపట్టి కమీషన్లు దండుకున్నారు. స్విస్ ఛాలెంజ్ విధానానికి తూట్లు పొడుస్తూ 1691 ఎకరాల్లో రాజధాని స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు నిర్మాణ పనులను సింగపూర్ ప్రైవేటు సంస్థల కన్సార్షియంకు కట్టబెట్టి.. ఆ ప్రాజెక్టుకు ప్రభుత్వ ఖజానా నుంచి రూ.5,500 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అంగీకరించారు. ఆ తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.లక్ష కోట్లు కాజేయడానికి స్కెచ్ వేశారు.

మూడు రాజధానులతో సమగ్రాభివృద్ధి

భూ సమీకరణలో రైతులు ఇచ్చిన 33 వేల ఎకరాలు, అటవీ భూములు సహా మొత్తం 50 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణాన్ని చేపట్టాలని గత టీడీపీ సర్కార్ నిర్ణయించింది. నల్లరేగడి భూములతో కూడిన ఆ ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించి, అభివృద్ధి చేయడానికి ఎకరాకు రూ.2 కోట్లు వ్యయం అవుతుందని అప్పటి సీఎం చంద్రబాబు ప్రకటించారు. అంటే అమరావతిలో కేవలం కనీస మౌలిక సదుపాయాల కల్పనకే రూ.లక్ష కోట్లు అవసరం. కానీ.. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఆ మేరకు కేటాయింపులు చేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల మేరకు రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులను ఏర్పాటు చేయాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా, అమరావతిని శాసన రాజధానిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇదే అంశాన్ని 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ సీఎం జగన్ పొందుపరిచారు.

రామోజీ శాసిస్తే...
టీటీడీ శిరసావహించాలట!

శ్రీవాణి ట్రస్టు ఆదాయంపైనా అబద్ధాల రాతలు

- సేవా టికెట్ల విక్రయంపైనా అవాకులు..చవాకులు..
- వసతి సముదాయాల నిర్మాణాలపైనా తప్పుడు ఆరోపణలు
- జ్యుడీషియల్ కమిషన్ అనుమతితోనే నిర్మాణాలు
- ధర్మారెడ్డి డిప్యుటేషన్ కొనసాగింపుపై ఈనాడు వక్రభాష్యం
- బాబు హయాంలో ఇద్దరిని పదేళ్లు కొనసాగించినా పట్టదు
- తిరుమలలో అభివృద్ధి కనిపిస్తున్నా కబోదిలా వ్యతిరేక కథనాలు
- బాబు కళ్లలో ఆనందం కోసం ఈనాడు పడుతున్న తిప్పలు

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం తాను చెప్పినట్లు నడుచుకోవాలని ఈనాడు రామోజీ తన బూటకపు కథనాలతో శాసిస్తున్నారు. తిరుమల కొండపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలతో ఆ దేవస్థానానికి పెరిగిన ఆదాయం, భక్తులకు సమకూరిన సౌకర్యాలు, సామాన్య భక్తులకు శీఘ్రంగా సర్వదర్శనం చేయించడంలోనూ వచ్చిన విశేష మార్పులు, శ్రీవాణి ట్రస్టు ద్వారా లభిస్తున్న ఆదాయంతో రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి... వంటివాటిని పక్కనబెట్టి లేనిపోని వక్రభాష్యాలతో మంగళవారం 'వడ్డీకాసుల వాడికి వంచన సేవ' ...శీర్షికన ఈనాడులో ఓ దౌర్భాగ్య కథనాన్ని అచ్చేశారు. ధర్మారెడ్డి డిప్యుటేషన్ కొనసాగింపు గురించి, సేవా టికెట్లలో అక్రమాలు జరిగిపోతున్నాయని, టీటీడీ సభ్యుల్లో నేరచరితులున్నారని, శ్రీ వాణి ట్రస్టులో పారదర్శకత లేదని... ఇలా మతిలేని గ్రాఫిక్స్ జోడించి మరీ పైత్యాన్ని రంగరించి కథనాన్ని రాశారు. ఈ అబద్ధాల కథనం వెనుక రామోజీ దురాలోచనను బట్టబయలు చేయడానికే ఈ ఫ్యాక్ట్‌చెక్.



తన రాజకీయ, ఆర్థిక, కార్పొరేట్ ప్రయోజనాల కోసం టీటీడీ ధర్మకర్తల మండలిలో సభ్యుల సంఖ్యను పెంచిందే చంద్రబాబు. ఈ నిజాన్ని ఈనాడు పొరపాటున రాయదు. తన అడుగులకు మడుగులొత్తే చంద్రబాబు నాయుడు ఈ పనిచేస్తే

బోర్డు సభ్యుల నియామకాలపైనా వక్రపూరిత రాతలు

రామోజీరావు దృష్టిలో తప్పుకాదు. చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త శేఖర్ రెడ్డిని టీటీడీ బోర్డులో మొదట నియమించింది చంద్రబాబు నాయుడు. జగన్‌మోహన్ రెడ్డి ఆయనను చెన్నై స్థానిక సలహామండలి చైర్మన్‌గా నియమిస్తే దాన్ని ఘోరంగా అభివర్ణిస్తూ ఆ కథనంలో ఈనాడు పేర్కొంది

శ్రీవాణి ట్రస్టు ఆదాయమంతా ఆలయాల అభివృద్ధికే...

శ్రీవాణి ట్రస్టు ఆదాయ, వ్యయాల గురించి సుమారు ఏడాది కిందటే టీటీడీ శ్వేత పత్రం ప్రకటించింది. ఈనాడు ఈ విషయాన్నీ గతంలో ప్రచురించింది. ఈ ట్రస్టుపై ఎవరికి ఎలాంటి అనుమానాలున్నా తమను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని టీటీడీ ప్రకటించింది. ఈ ట్రస్టు ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార గ్రామాల్లో మతాంతీకరణలను నిరోధించడానికి టీటీడీ సుమారు 3 వేల ఆలయాలను నిర్మించింది. అనేక పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు నిధులు ఇచ్చింది. కేవలం వైఎస్సార్‌సీపీ నేతలున్న గ్రామాల్లోనే ఈ ఆలయాలు నిర్మించారని ఈనాడు ఆ కథనంలో అసత్యాలను రాసేసింది. ఈ ఆలయాల్లో దీప, ధూప నైవేద్యాల కోసం టీటీడీ ప్రతినెలా రూ. 5 వేలను అందిస్తున్న వాస్తవాన్ని ఈనాడు దాచిపెట్టింది.

రామోజీ తాపత్రయమంతా టీడీపీ కోసమే...

తిరుమల వేంకటేశ్వర స్వామిని కేంద్రంగా చేసి జగన్‌మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా రాష్ట్రంలో హిందువుల ఓట్లను టీడీపీకి అనుకూలంగా మార్చేయాలని రామోజీరావు తెగ తాపత్రయపడిపోతున్నారు. గత ఆరు నెలలుగా టీటీడీ మీద రాజకీయ దాడి ప్రారంభించిన ఈ అక్షర అష్టావక్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పాత్ర పోషించడం ప్రారంభించారు. ఈనాడులో పనికి మాలిన, అవాస్తవ కథనాలను రాయడం... టీడీపీ నాయకులు దాన్నే మళ్లీ ప్రెస్‌మీట్‌లో చర్విత చరణంగా చెప్పడం, రెండు మూడు రోజుల పాటు ఈ డ్రామా నడపడం ఈ పత్రికకు నిత్యకృత్యమైంది. ఎన్నికలు దగ్గర పడటంతో గత రెండు నెలలుగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ధర్మారెడ్డిలపై రాజకీయ ఆరోపణలు చేస్తూ, లేనిది ఉన్నట్లు అభూత కల్పనల కథనాలను రాసిందే రాస్తున్నారు.

బాబు హయాంలో ఇద్దరిని సుదీర్ఘంగా కొనసాగిస్తే రామోజీకి కనిపించలేదా?...

చంద్రబాబు నాయుడి హయాంలో తిరుమల జేఈవోగా పి.బాలసుబ్రమణ్యం తొమ్మిదేళ్లు పని చేశారు. ఆయన తమకు కనీస మర్యాద ఇవ్వడం లేదని, ఆయన్ను బదిలీ చేయాలని అప్పటి తిరుపతి ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి మొదలు అనేకమంది టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు పదే పదే మొర పెట్టుకున్నా చంద్రబాబు ఆయన్ను ఎందుకు బదిలీ చేయలేదో ఈనాడు బదులివ్వగలదా? పైగా బాలసుబ్రమణ్యం తిరుమల జేఈవోగానే రిటైరయ్యేలా చంద్రబాబు ఎందుకు అవకాశం కల్పించారో రామోజీ చెప్పగలరా? టీటీడీపై అంత ప్రేమ ఉంటే ఈ విషయాన్ని ఆ రోజు ఈనాడు ఎందుకు రాయలేదు? అంతేకాదు... ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో తిరుమల జేఈవోగా నియమితులైన మరో అధికారి శ్రీనివాసరాజు. ఆయన లాబీయింగ్, అధికార పార్టీకి వీరవిధేయత వల్ల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులూ కొనసాగించారు. దాదాపు పదేళ్ల పాటు తిరుమల జేఈవోగా శ్రీనివాసరాజు పనిచేశారు. అప్పుడూ చంద్రబాబును ఈనాడు ప్రశ్నించలేదు. శ్రీనివాసరాజు అధికార పార్టీకి అనుకూలంగా దేశ, విదేశాల్లో సైతం లాబీయింగ్ చేస్తున్నారని రామోజీరావు ఎందుకు నిలదీయలేదో చెప్పగలరా?

ధర్మారెడ్డి కొనసాగింపు కేవలం భక్తుల సౌకర్యార్థమే

ప్రస్తుత టీటీడీ ఈవో ధర్మారెడ్డి బాలసుబ్రమణ్యం, శ్రీనివాసరాజుల్లాగా వరుసగా తొమ్మిదేళ్లు పని చేయలేదు. వేసవిలో వరుస సెలవుల కారణంగా తిరుమల భక్తులతో కిక్కిరిసిపోతోంది. స్వామివారి దర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతోంది. అలాంటి సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడానికి సమర్థుడైన అధికారి అవసరం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ధర్మారెడ్డికి మరో 8 వారాల పొడిగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఇదేదో మహా అపచారమన్నట్లు ఈనాడు రాసింది. కథనం రాశాం కాబట్టి ధర్మారెడ్డికి పొడిగింపు రాదని భ్రమపడింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని, తిరుమలలో భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మారెడ్డి మరో 8 వారాలు టీటీడీలోనే కొనసాగేలా కేంద్ర ప్రభుత్వం డిప్యుటేషన్ పొడిగింపు ఉత్తర్వులు జారీచేసింది. దీన్ని జీర్ణించుకోలేని రామోజీరావు 'వారికి నో.. వీరికి ఎస్' అంటూ తన కడుపుమంట కథనాన్ని ప్రచురించారు. ధర్మారెడ్డికి డిప్యుటేషన్ పొడిగింపు ఉత్తర్వులు రావడంతో ఆక్రోశం, ఆందోళన, కోపం, బాధ కలగలిపి పనికిమాలిన కథనాన్ని అచ్చేశారు.



సేవా టికెట్లపైనా అవాస్తవాలు

వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉండగా, సిఫారసు లేఖల మీద జారీచేసే సేవా టికెట్ల ధరలు పెంచి తద్వారా వీటి డిమాండ్ తగ్గించి సామాన్య భక్తులకు ఎక్కువ సంఖ్యలో సేవా టికెట్లు జారీ చేయాలని భావించారు. ఈ విషయాన్ని సుబ్బారెడ్డి మీడియా సమావేశంలో స్పష్టంగా వివరించారు. ఈనాడు దీన్నీ వక్రీకరించి తన వక్ర బుద్ధిని ప్రదర్శించింది. చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వందలు, వేల సంఖ్యలో టికెట్లు హోల్‌సేల్‌గా విక్రయించడంతో అనేక కేసులు నమోదయ్యాయి.

వసతి సముదాయాల నిర్మాణాలపై అభూతకల్పనలు

తిరుపతిలో ఉన్న శ్రీ గోవింద రాజ స్వామి సత్రాల స్థానంలో కొత్త వాటిని నిర్మించాలని వైవీ సుబ్బారెడ్డి నేతృత్వంలోని ధర్మకర్తల మండలి భావించింది. ఇందుకోసం చెన్నై ఐఐటీ నిపుణులతో ఆ భవనాల పటుత్వంపై అధ్యయనం చేయించింది. యాత్రికుల వసతికి ఎక్కువ కాలం ఈ భవనాలు పనికి రావని నిపుణుల బృందం నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగానే అచ్యుతం, శ్రీ పథం పేర్లతో కొత్త వసతి సముదాయాలను నిర్మించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ వసతి సముదాయంలో 1,800 మందికి మాత్రమే ఉన్న వసతి 8,200 మందికి పెంచి అధునాతన వసతులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. రూ.600 కోట్లుగా ఉన్న ఈ నిర్మాణాల అంచనాలను రూ.460 కోట్లకు కుదించి గ్లోబల్ టెండర్లు నిర్వహించింది. టెండర్ల ప్రక్రియపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించింది. జ్యుడీషియల్ కమిషన్ అనుమతీ తీసుకుంది. ఈనాడు తన కథనంలో ఈ వాస్తవాలను దాచి 10% కమీషన్లు తీసుకున్నారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మీద ఆరోపణలు చేసింది. మూడేళ్లలో పూర్తయ్యే పనికి ముందే కమీషన్లు తీసుకునే విద్య రామోజీరావుకు మాత్రమే తెలిసినట్లు ఉంది.

చేసిన మేలు మరవరాదు



మాది నిరుపేద కుటుంబం. మా బిడ్డను చదివించి, పెళ్లి చేయడానికే మా భార్యాభర్తల సంపాదన సరిపోయింది. సొంతింటి కల నెరవేర్చుకోవాలన్న ఆలోచనకే సాహసించలేని బతుకులు మావి. అలాంటి దశలో జగన్ సీఎం అయ్యాక మాకు ఇంటి స్థలం ఇచ్చారు. ఇంటి నిర్మాణం కూడా పూర్తవుతోంది. నా భర్తకు అనారోగ్యం వస్తే ఆరోగ్యశ్రీలో చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయనకు పెన్షన్ కూడా వస్తోంది. నవరత్నాల్లాంటి పథకాలుండగా చంద్రబాబు చెప్పే పిచ్చి హామీలను ఎవరు నమ్ముతారు.

- కాటం రాజ్యలక్ష్మి, ఎంఆర్ అప్పారావు కాలనీ, నూజివీడు, ఏలూరుజిల్లా

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** **నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.**

మేలు చేసే వారికే ఓటు



ఎన్నికలలో ఓటు వేయడం ప్రజాస్వామ్యం పట్ల మనం నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, స్వయం ఉపాధికి సహకరించే ప్రభుత్వానికి అండగా నిలవాలి. ఆ వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం పురోగతి సాధిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలి. ఓటింగ్‌కు దూరంగా ఉన్నామంటే.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించనట్లే. ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు ముఖ్యమే. మన ఓటు ద్వారానే పేదరికాన్ని నియంత్రించి, అందరి సంక్షేమానికి కృషి చేసే ప్రభుత్వానికి పట్టం కట్టగలమన్నది గుర్తించాలి.

- కర్రి శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి, గొల్లల మామిడాడ చాంబర్ ఆఫ్ కామర్స్

చెప్పింది చేశాడు..

ఆయనకే ఓటేస్తాం

- చంద్రబాబుపై మాకు నమ్మకం లేదు..
- ఈ సారి జగన్‌కే ఓటేస్తాం
- 'సాక్షి రోడ్‌షో'లో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లా ఓటర్ల మనోగతం

'జగన్ మాటిస్తే మడమతిప్పడు.. తాను చెప్పినవే కాకుండా.. చెప్పని వాటిని అమలు చేసి తమ లాంటి పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపారు. అందుకే ఈ సారి జగన్‌కే ఓటేస్తాం' అంటున్నారు ఉమ్మడి చిత్తూరు, శ్రీకాకుళం జిల్లా ఓటర్లు.. ఇంటివద్దకే సంక్షేమం, సుపరిపాలన బాగుందని ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. నాణ్యమైన విద్య, వైద్యమే కాకుండా.. మహిళలకు ఒక అన్నలా, తమ్ముడిలా ఆర్థికంగా అండగా ఉన్నారని, పెద్ద కొడుకులా తమ లాంటి వృద్ధుల్ని ఆదుకున్నాడని ఓటర్లు ఆనందం వెలిబుచ్చారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా 'సాక్షి రోడ్‌షో'

'జగన్ చెప్తే చేస్తాడు.. చంద్రబాబు? హామీలు ఇస్తాడు కానీ చేయడు.. సాక్షి రోడ్‌షోలో ఎవరిని కదిపినా వచ్చే సమాధానం. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని వికృతమాల పారిశ్రామిక వాడ నుంచి ప్రారంభమైన సాక్షి రోడ్ షో.. మర్రిమంద, పాపానాయుడుపేట, పెనుమల్లం, రావిళ్లవారి కండ్రిగ, చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గ పరిధిలోని టీసీ అగ్రహారం పాదిరేడు, గొల్లపల్లి, పుత్తూరు మున్సిపాలిటీ, గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలోని కార్వేటినగరం, పచ్చికాపలం, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని కమ్మపల్లి మీదుగా తిరుపతి వరకు సాగింది. రోడ్ షోలో పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, గ్రామాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారులు, చేనేత కార్మికులను సాక్షి బృందం పలకరించింది. సాక్షి అని చెప్పకుండా.. సర్వే అని చెప్పి మాట్లాడించే ప్రయత్నం చేశాం.



(తిరుమల రవిరెడ్డి, సాక్షి తిరుపతి/కేతారి సహదేవ్, సాక్షి చిత్తూరు/పోగూరి చంద్రబాబు, తిరుపతి సిటీ)

శ్రీకాళహస్తి మండలం వికృతమాలలో..

వికృతమాల గ్రామ పరిధిలో ఐదేళ్లలో వివిధ పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా అక్కడి గ్రామస్తుల్ని పలకరించాం..



టీ శంకరయ్య

రోడ్‌షో బృందం: ఈ ఎన్నికల్లో ఎవరికి ఓటేస్తారు?

గ్రామస్తులు: 2022లో గ్రామంలో టీసీఎల్ కంపెనీని సీఎం జగన్ ప్రారంభించారు. అప్పటి నుంచి గ్రామం రూపురేఖలు మారిపోయాయి. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయి. భూముల ధరలు 10 రెట్లు పెరిగాయి. ఇదంతా జగన్ చలువే. ఆయనకే ఓటేస్తాం..

శివ: సచివాలయాలు, వలంటీర్లతో ప్రతి కుటుంబానికి పథకాలు అందుతున్నాయి. హరిజనవాడలో దాదాపు అన్ని ఓట్లు జగన్‌కు పడతాయి.

శంకరయ్య: నాకు రూ.3 వేల పెన్షన్ వస్తోంది. ఊరిలో ప్రతి కుటుంబానికి జగనన్న పథకాలు వస్తున్నాయి. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తాను.



వికృతమాలలో టీసీఎల్ కంపెనీ

మా వాళ్లకు ఉద్యోగాలు వచ్చాయి

గతంలో కూలీ చేసుకునేవాళ్లం. నేడు టీసీఎల్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నామని వికృతమాల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



వసంతమ్మ, స్వీపర్

వసంతమ్మ: స్వీపర్‌గా నాకు రూ.11 వేల జీతం వస్తోంది. జగనన్న పథకాలు ఆసరా, చేయూత వచ్చింది. మా అమ్మాయికి అమ్మ ఒడి వచ్చింది. చదువు పూర్తికాగానే ఇదే కంపెనీలో ఉద్యోగం ఇచ్చారు.



సంతోష్‌కుమార్, సెక్యూరిటీ గార్డు

సంతోష్‌కుమార్: గతంలో కూలీ పనులు చేసేవాడిని. కంపెనీ వచ్చాక సెక్యూరిటీ గార్డుగా చేస్తుంటే రూ.14 వేల జీతం వస్తోంది. ఆసరా, చేయూత, సున్నావడ్డీ, అమ్మ ఒడి పథకాలతో పాటు ఇంటి స్థలం ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో నాన్నకు ఆపరేషన్ చేశారు.

వడమాలపేట మండలం పాదిరేడులో..

అక్కడి నుంచి పాదిరేడు గ్రామం వెళ్లాం. గ్రామంలో ప్రవేశించగానే పొలంలో రైతు శంకరయ్య కనిపించారు.



నాగలక్ష్మమ్మ, పాదిరేడు

రోడ్‌షో బృందం: ఈ ప్రభుత్వ పాలనలో ఏం నచ్చింది.

శంకరయ్య: గ్రామసచివాలయ వ్యవస్థతో ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే సేవలు అందుతున్నాయి. పాడి రైతులు గిట్టుబాటు ధర పొందుతున్నారు. ఇంతలో నాగలక్ష్మమ్మ జోక్యం చేసుకుంటూ.. 'వలంటీర్లు పింఛన్ ఇంటికే తెచ్చేవారు. ఈ నెల బ్యాంకులో వేస్తారని తెలిసింది. పింఛన్లను అడ్డుకుని ఏం సాధిస్తారు. మళ్లీ వలంటీర్లు వస్తేనే బాగుటుంది. జగన్ బాగానే చేస్తున్నాడు' అని చెప్పింది.

నగరి నియోజకవర్గం టీసీ అగ్రహారంలో..

అక్కడి నుంచి 'రోడ్‌షో' బృందం నగరి నియోజకవర్గ పరిధిలోని టీసీ అగ్రహారం వెళ్లింది. ఎవరికి ఓటేస్తారని గ్రామస్తులను పలకరించింది.



సుబ్రమణ్యం, రైతు

రోడ్‌షో బృందం: ఈ ప్రభుత్వ పాలన నచ్చిందా?

సుబ్రహ్మణ్యం, రైతు: 2019కి ముందు గ్రామం చాలా వెనుకబడి ఉండేది. ప్రభుత్వ పథకాలతో ఆర్థిక సమస్యలు తీరాయి. ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు మహిళలకు డ్వాక్రా రుణమాఫీ చేశారు. చేయూతతో చాలా మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆర్‌బీకేల ద్వారా సబ్సిడీతో విత్తనాలు, నాణ్యమైన ఎరువులు అందుబాటులోకి తెచ్చారు.

కృష్ణారెడ్డి(టీసీ అగ్రహారం): ఇంటికే సంక్షేమ పథకాలు అందడం, వృద్ధులకు పింఛన్ ఒకటో తారీఖున ఇంటికే తెచ్చి ఇవ్వడం బాగుంది. నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరసమైన ధరలకు అమ్ముతున్నారు.

మంగిరెడ్డి, రైతు: వలంటీర్ల సహాయంతో ఇంటివద్దకే ప్రభుత్వ పథకాలను అందించడం నాకు నచ్చింది. రైతులంతా దాదాపు జగన్‌కే ఓటేస్తామన్నారు.

పుత్తూరు మండలం గొల్లపల్లిలో..

గ్రామంలో చేనేత కార్మికుల్ని పలకరించాం. జగన్ పాలనలో నేతన్నలకు న్యాయం జరిగిందా.. అని నేత కార్మికుడు చెంచురామయ్యను ప్రశ్నించాం.



చెంచురామయ్య

చెంచురామయ్య: కొన్నేళ్లుగా మగ్గం నేస్తున్నాం. కొడుకులు చూడకపోయినా సీఎం జగన్ పింఛన్ ఇస్తున్నారు. నేతన్న నేస్తంతో పాటు చేయూత డబ్బులు నేరుగా బ్యాంకులో వేస్తున్నారు. ఆయన రుణం తీర్చుకునేందుకు మాకు మంచి అవకాశం వచ్చింది.



సుబ్బమ్మ

సుబ్బమ్మ: నాకు నేతన్న నేస్తం వస్తోంది. పింఛన్ అందుతోంది. సున్నావడ్డీ, ఆసరా వస్తుంది. చేనేత కార్మికులు రానున్న ఎన్నికలలో జగన్‌కే అండగా నిలబడతారు.

ఎంఎం కండ్రిగ గ్రామంలో..

'చంద్రబాబు చేసిందేమీలేదు. జగనన్న డ్రైవర్లకు వాహనమిత్ర ఇచ్చారు. మానాన్నకు ప్రమాదం జరిగితే ఆరోగ్యశ్రీ కార్డుతో ఆపరేషన్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో బాగా చూసుకున్నారు. గ్రామంలోనే ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్స్ రావడంతో వృద్ధులకు ఎంతో ఉపయోగ పడింది' అని ఎంఎం కండ్రిగకు చెందిన రాజేష్ రెడ్డి రోడ్‌షో బృందం వద్ద ఆనందం వ్యక్తం చేశాడు.



రాజేష్‌రెడ్డి, ఆటోడ్రైవర్

వెదురుకుప్పం మండలంలో..

అక్కడ నుంచి వెదురుకుప్పం మండలం దిగువగిరిదొన వెళ్లాం. అక్కడ ఓబక్క గడ్డి కోస్తుండగా పలకరించాం.



ఓబక్క

ఓబక్క: రైతుభరోసా ఇస్తున్నారు. సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, పంట కొనుగోలు వంటి సౌకర్యాలు అందిస్తున్నారు. జగన్‌కు మా గ్రామం అండగా ఉంటుంది.

ఇంతలో అక్కడ కనిపించిన సాయిని కదిలించాం..

సాయి: నాకు ఆరోగ్యశ్రీలో రూ.1.50 లక్షల ఆపరేషన్ చేశారు. ఆసరాలో నెలకు రూ.5 వేలు ఇచ్చారు. వెదురుకుప్పంలో ఎక్కువ శాతం జగన్‌కే ఓటు వేస్తారు.

చంద్రగిరి నియోజకవర్గం రాయలచెరువులో..



'జగన్ మాలాంటి ముసలి వాళ్లకు ఇంటికే పింఛన్ ఇస్తున్నారు. ఏ పని కావాలన్నా వలంటీర్‌కు చెబితే ఆయన వచ్చి ఆధార్ కార్డు తీసుకుని అన్ని పనులు చేసి పెడుతున్నారు. పేదలంతా జగన్ వెంటే ఉంటారు. మా ఊరిలో మొత్తం ఆయనకే ఓటు వేస్తారు' అని గొర్రెలకాపరి మునెమ్మ అభిప్రాయపడింది.

గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో



ఎస్ అన్వర్, బీడీ కార్మికుడు

కార్వేటినగరంలో చికెన్ షాప్ వద్దకు వెళ్లాం.. మున్నా, అన్వర్‌ను పలకరించాం.

మున్నా: నేను చికెన్ షాపు నడుపుతున్నా. ఎవరి మాట విన్నా జగన్ అంటున్నారు. కార్వేటినగరంలో 90 శాతం ప్రజలు జగన్‌కే అండగా ఉంటారు.

ఎస్ అన్వర్: మమ్మల్ని జగన్ ఆదుకున్నారు. మా బిడ్డలను ఉన్నత చదువులు చదివిస్తానని కలలో కూడా అనుకోలేదు. ఇంటి పట్టా, పింఛన్, సున్నావడ్డీ, ఇతర పథకాలు అందాయి.



ఎస్‌కే మున్నా

శ్రీకాకుళం జిల్లా 'సాక్షి రోడ్‌షో'

మరో 10 రోజుల్లో ఎన్నికలు.. ప్రజలు ఎవరికి పట్టం కడతారు? అని ఏ మూల చూసినా ఒకటే చర్చ.. 'సాక్షి రోడ్‌షో'లో భాగంగా ప్రత్యేక బృందం పల్లెల్లో రచ్చబండలు, పంట పొలాలు, రోడ్ల కూడళ్లు, కిళ్లీ షాపులు ఇలా వీలున్న చోటుకు వెళ్లి ఓటర్లను పలకరించింది. చేనేతకారులు, రోజువారీ కూలీలు, చేతి వృత్తిదారులు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాలను కలిసి ముచ్చటించింది. తాము ఎవరికి.. ఎందుకు ఓటేస్తామో 'సాక్షి'రోడ్ షోలో ఓటర్లు నిర్మొహమాటంగా చెప్పారు. శ్రీకాకుళం నగరం నుంచి నరసన్నపేట, పోలాకి, సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు, కాశీబుగ్గ టౌన్, పలాస మండలాల మీదుగా మెళియాపుట్టి, పాతపట్నం, సారవకోట, నరసన్నపేట, శ్రీకాకుళం రూరల్ వరకు ఓటర్ల అభిప్రాయాన్ని తెలుసుకున్నాం. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్‌కు అత్యధిక శాతం జై కొట్టారు. జగన్ వచ్చాక ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.



-కందుల శివశంకర్, సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం

నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో

శ్రీకాకుళం రూరల్ గ్రామాల మీదుగా నరసన్నపేట నియోజకవర్గం వెళ్లాం. తీరప్రాంత గ్రామాలైన అంపలాం, కొత్తరేవు, డీఎల్‌పురం గ్రామాలను కలుపుతూ వేసిన రహదారిపై ముందుకు సాగి సచివాలయ భవనాలు, నాడు–నేడు లో పాఠశాలలు, ఆసుపత్రుల్ని పరిశీలించాం. పిన్నింటిపేట వ్యాపారకేంద్రం వద్ద ఆగి మాట్లాడగా జట్టు కలాశీలు, ఆటోయూనియన్‌ల ప్రతినిధులు జగన్ పాలన బాగుందని అన్నారు. వృద్ధులంతా జగన్‌కే జై కొట్టారు.



ధనుపురం వద్ద జగన్‌కే మా మద్దతు అంటున్న వృద్ధులు

అరసవిల్లి ప్రాంతంలో..

స్మార్ట్ సిటీ రోడ్డు, ఎచ్చెర్ల మండలంలో రూ. 365.81కోట్లతో నిర్మిస్తున్న బుడగట్ల పాలెం ఫిషింగ్ హార్బర్ పూర్తయితే తమ బతుకులు మారిపోతాయని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. అరసవిల్లిలో అర్బన్ హెల్త్ కేంద్రానికి వెళ్లగా జ్వరంతో బాధపడుతున్న కూతురిని వైద్యం కోసం తీసుకొచ్చిన రాపాక శారదతో మాట్లాడాం..



రాపాక జ్యోత్స్నతో తల్లి శారద

రోడ్‌షో బృందం: వైద్యం సరిగా అందుతుందా?

శారద: మా ఊరిలో ఇంతవరకూ ఆసుపత్రి లేదు. ఇప్పుడు అర్బన్ హెల్త్ సెంటర్‌ను కట్టించారు. మా అమ్మాయికి రెండు రోజులగా తీవ్ర జ్వరం. ఇక్కడకు వస్తే ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులిచ్చారు' అని ఆనందం వ్యక్తం చేసింది.

మూలపేట పోర్టుతో అభివృద్ధి

సంతబొమ్మాళి మండల పరిధిలో ల్యాండ్ లార్డ్ మోడల్ విధానంలో తొలి విడతలో రూ. 2949.72 కోట్లతో నిర్మిస్తున్న మూలపేట పోర్టుతో తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ ప్రాంత వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.



ఆనందరావు

రోడ్‌షో బృందం: జగన్ పాలన ఎలా ఉంది.

ఆనందరావు: మూలపేట వద్ద గ్రీన్ ఫీల్డ్ పోర్టుతో మా ప్రాంతం ఇండస్ట్రియల్ హబ్‌గా మారుతుంది. ఇక్కడే పనులు చేసుకుంటాం. ఈ పోర్టుతో భూముల ధరలు పెరిగాయి. ఎకరా రూ.14 లక్షలు ఉండే భూమి నేడు రూ.2 కోట్లకు దాటింది. ఒక్క పోర్టే కాదు అనేక కంపెనీలు ఇక్కడికి రావడానికి సిద్ధమవుతున్నాయి.

స్థానికులను ఎవరికి ఓటేస్తారని ప్రశ్నించగా ఎక్కువ శాతం జగన్ పాలన బాగుందనగా.. కొందరు సమస్యల్ని ప్రస్తావించారు.

టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలంలో..

టెక్కలి నియోజకవర్గం బోరుబద్ర గ్రామస్తులతో ముచ్చటించాం.



సాక్షితో మాట్లాడుతున్న ఉపాధి కూలీలు

రోడ్‌షో బృందం: ఈ సారి ఎవరికి ఓటేస్తారు అని ప్రశ్నించగా వృద్ధుడు పొంక క్రిష్ణ, మరో ముగ్గురు జగన్‌కు మద్దతు పలికారు. గొదలాంలో పాలిన వీరయ్యను పలకరించగా తమ కుటుంబానికి జరిగిన లబ్ధిని చెప్పి సంతోషం వ్యక్తం చేశాడు. పాతమేఘవరం వద్ద ఉపాధికూలీలతో మాట్లాడాం..

రోడ్‌షో బృందం: ఈ సారి ఎవరికి ఓటేస్తారు? అని అడగ్గా సీఎం జగన్ రుణం తీర్చుకోవాలన్న ఆకాంక్ష వారిలో కనిపించింది.

ఉపాధి కూలీలు: గతంలో ఎప్పుడూ ఇలాంటి పథకాలు అందుకోలేదు. అంతా జగన్ దయ.. మాలో అందరికీ డబ్బులు అందాయి. ఈ సారి జగన్‌కే ఓటేస్తాం. అని సంతోషంగా పేర్కొన్నారు.

'ప్రతినెలా ఒకటోతేదీన వలంటీర్ ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చారయ్యా..!' అని గొదలాంకు చెందిన వీరయ్య ఆనందం వ్యక్తం చేశాడు.



పాలిన వీరయ్య

పలాస మండలం గరుడకండి జంక్షన్..

గరుడకండి జంక్షన్‌లో కొద్దిసేపు ఆగాం.. అక్కడ ఆటో డ్రైవర్ బి.రామారావు కనిపించారు. అలాగే మరో ఐదుగురితో మాట్లాడాం..



శంకరరావు

బి.రామారావు: నేను వైఎస్సార్‌సీపీకి ఓటేస్తా.. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచితం అంటూ టీడీపీ ప్రకటన మా పొట్టకొట్టే అవకాశం ఉంది.

రొక్కం శంకరరావు, పూలవ్యాపారి: కిడ్నీ రీసెర్చి సెంటర్, తాగునీటి ప్రాజెక్టులు అందించిన జగన్ రుణం తీర్చుకుంటాం. పలాస చరిత్రలో ఎన్నడూ లేని అభివృద్ధిని ఈ ఐదేళ్లలో చూశాం. ఈసారి శ్రీకాకుళం జిల్లాలో ఫ్యాన్ గాలి వీయడం ఖాయం.

మెళియాపుట్టిలో..

పాతపట్నం నియోజకవర్గంలోని మెళియాపుట్టిలో ఇషే రాధమ్మ, బొంతు గీత అనే చిరువ్యాపారులను రోడ్‌షో బృందం పలకరించింది. తమకు సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా బ్యాంక్ అకౌంట్లోకి వచ్చిపడ్డాయని జగన్‌కు తప్పకుండా ఓటేస్తామన్నారు. అక్కడే మరో నలుగురు కూడా జగన్‌కు జైకొట్టారు. అనంతరం పాతపట్నం వెళ్లగా.. పలువురు జగన్ సంక్షేమ పథకాల్ని ఏకరువు పెట్టారు. పాలన బాగుందని కితాబునిచ్చారు.



ఇషే రాధమ్మ



బొంతు గీత



పలాస–కాశీబుగ్గకు చెందిన బలగ శేఖర్ మాట్లాడుతూ.. 'అపెండిక్స్ ఆపరేషన్ చేయాలంటే బయట ఆసుపత్రిలో భారీ ఖర్చు అవుతుందని చెప్పారు. కిడ్నీ ఆసుపత్రిలో ఉచితంగా చేశారు. వారం రోజులుగా మందులు, టానిక్‌లు అందించి చక్కగా చూసుకుంటున్నారు.' అని ఆనందం వ్యక్తం చేశాడు.

జగనన్న మేలు మరిచిపోలేం

'ఉద్దానంలో కిడ్నీ వ్యాధులకు భయపడి ఈ ప్రాంతంలో చుక్కనీరు తాగేవాళ్లం కాదు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.700 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ఇంత చక్కటి సౌకర్యం కల్పించిన జగన్‌కే మా ఓటువేస్తాం' అని పలాస మండలానికి చెందిన గేదెల లక్ష్మీకుమారి తెలిపింది.

–లక్ష్మీకుమారి, పలాస మండలం



కిడ్నీ రోగులకు స్థానికంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో రూ. 85కోట్లతో నిర్మించిన కిడ్నీ రీసెర్చ్ కం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని రోడ్‌షో బృందం సందర్శించింది. ఉద్దానం ప్రాంతానికి ఇదొక జీవనాడి అని అక్కడికొచ్చిన రోగులు చెప్పుకొచ్చారు.



దేవుడిచ్చిన కొడుకు

'నాకు మేలుచేసిన నాయకుడు..దేవుడిచ్చిన కొడుకు జగన్. వలంటీర్‌ను ఇంటికి పంపించి పథకాలు ఇచ్చారు. ఎవరు ఎంతసొమ్ము ఇచ్చినా నన్ను కొనలేరు. మందులు, మాత్రలు, పింఛన్ అన్నీ మా ఊరులోనే దొరుకుతున్నాయి' అని యర్రమ్మ ఆనందం వ్యక్తం చేసింది.



–చీర యర్రమ్మ, అలుదు, సారవకోట మండలం.

ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నాం

పాతపట్నంలో పలువురు వ్యాపారస్తుల్ని పలకరించాం.



చంద్రయ్య



క్రిష్ణ

వ్యాపారులు: సంక్షేమ పథకాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వ్యాపారాలు బాగా జరిగాయి. కొన్ని ఇబ్బందులున్నా జగన్ పాలన బాగుంది అన్నారు. ధనుపురంలో రోడ్డుపక్కన వృద్ధులను పలకరించాం.

మామిడి చంద్రయ్య: పింఛన్ కోసం పాతపట్నం వరకు వెళ్ళాలి. మాకింత కష్టం వచ్చేలా చేసిన రాక్షసుడు చంద్రబాబు' అంటూ మండిపడ్డారు. నరసన్నపేట నియోజకవర్గంలోని సారవకోటలో కుమ్మరిగుంట జంక్షన్‌లో కళింగపట్నం క్రిష్ణతోపాటు మరో ఇద్దరితో మాట్లాడాం. నాయకులు పార్టీలు మారినా ప్రజలు మద్దతు మాత్రం జగన్‌కే అని తేల్చిచెప్పారు.

మీ సంపద గానీ మరియు మీ సంతానం గానీ మిమ్మల్ని మా దగ్గరికి తేలేవు;
కాని విశ్వసించి సత్కార్యాలు చేసేవారు తప్ప! కావున అలాంటి వారికి
తాము చేసిన దానికి రెట్టింపు ప్రతిఫలం లభిస్తుంది.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 3 మే 2024

కొంచెం ఇష్టం... కొంచెం కష్టం...

రానున్న టీ20 వరల్డ్ కప్‌కు రంగం సిద్ధమైంది. భారత క్రికెట్ జట్టు ఎంపిక జరిగింది. అమెరికా, వెస్టిండీస్‌లు వేదికగా జూన్ 2 నుంచి జరిగే పోటీలకు రోహిత్ శర్మ సారథిగా 15 మంది సభ్యులతో కూడిన ప్రాథమిక జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం ప్రకటించింది. మరో నలుగురు ఆటగాళ్ళను రిజర్వ్‌లుగా ఎంపిక చేసింది. భారత మాజీ ఫాస్ట్ బౌలర్ అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సీనియర్ సెలక్షన్ ప్యానెల్ చేసిన ఎంపికలో కొందరు స్టార్ ఆటగాళ్ళకు చోటు దక్కలేదు. అలాగని, ఆశ్చర్యకరమైన, అనూహ్యమైన ఎంపికలూ లేవు. విధ్వంసకర బ్యాట్స్‌మన్ రింకూ సింగ్‌కు చోటివ్వకపోవడం, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ముంబయ్ ఇండియన్స్ (ఎంఐ) జట్టు సారథిగా విఫలమైనా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను వైస్ కెప్టెన్‌ను చేయడం విమర్శలకు తావిచ్చాయి. అలాగే, స్పిన్నర్లనేమో నలుగురిని తీసుకొని, జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలో ముగ్గురు పేసర్ల బృందానికే పరిమితం కావడమూ ప్రశ్నార్థమైంది. కొంత ఇష్టం, కొంత కష్టం, మరికొంత నష్టాల మేళవింపుగా సాగిన ఈ ఎంపికపై సహజంగానే చర్చ జరుగుతోంది.

గత ఏడాదంతా టీ20లలో పాల్గొనకపోయినా సీనియర్లు రోహిత్ శర్మ, కోహ్లీలకు సెలక్షన్ ప్యానెల్ పెద్దపీట వేసింది. నాలుగు గ్రూపుల్లో 20 జట్లతో, మొత్తం 55 మ్యాచ్‌లు సాగే ఈ స్థాయి భారీ పోటీలో, అమెరికాలోని అలవాటు లేని పిచ్‌లలో సీనియర్ల అనుభవం అక్కరకొస్తుందని భావన. ప్రమాదం నుంచి కోలుకున్న తర్వాత అబ్బురపరిచేలా ఆడుతున్న వికెట్‌కీపర్ – బ్యాట్స్‌మన్ రిషభ్ పంత్ ఎంపికతో గత రెండు వరల్డ్‌కప్‌లలో లేని విధంగా మిడిల్ ఆర్డర్‌లో లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్ ఆప్షన్ జట్టుకు దక్కింది. ఈసారి ఐపీఎల్‌లో పరుగుల వరద పారిస్తూ, రాజస్థాన్ రాయల్స్‌ను అగ్రపీఠంలో నిలిపిన సంజూ శామ్సన్‌కు జట్టులో స్థానం దక్కింది. వెరపెరుగని బ్యాటింగ్‌తో, అలవోకగా సిక్స్‌లు కొట్టే అతడి సత్తాకు వరల్డ్ కప్ పిలుపొచ్చింది. మిడిల్ ఆర్డర్‌లో అతడు జట్టుకు పెట్టని కోట. స్పెషలిస్ట్ వికెట్ కీపర్లుగా శామ్సన్, పంత్‌లను తీసుకోవడంతో కె.ఎల్. రాహుల్‌కు మొండి చేయి చూపక తప్పలేదు. ఒకప్పుడు ఎగతాళికి గురైన ముంబయ్ కుర్రాడు శివమ్ దూబే చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టులో మిడిల్ ఆర్డర్‌లో సిక్సర్ల వీరుడిగా, ప్రస్తుతం భారత వరల్డ్ కప్ టీమ్‌లో కీలక భాగస్వామిగా ఎదగడం గమనార్హం.

క్లిష్టమైన వేళల్లో సైతం బ్యాటింగ్ సత్తాతో జట్టును విజయతీరాలకు చేర్చే సత్తా, స్వభావం ఉన్న ఆటగాడిగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన పాతికేళ్ళ రింకూ సింగ్‌కు పేరు. అయితే, ఏ స్థానంలో ఆడించాలని మల్లగుల్లాలు పడి, చివరకు ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్‌కు జట్టులో చోటే ఇవ్వలేదు. రిజర్వ్ ఆటగాడిగా మాత్రం జట్టు వెంట అమెరికా, వెస్టిండీస్‌లకు వెళతాడు. పరుగుల సగటు 89, స్ట్రయిక్‌రేట్ 176 ఉన్న రింకూ లాంటి వారికి తుది జట్టులో స్థానం లేకపోవడం తప్పే. ఈ ఏడాది ఐపీఎల్‌లో బాగా ఆడుతున్న స్పిన్నర్ యజువేంద్ర చాహల్‌కు జట్టులోకి మళ్ళీ పిలుపు వచ్చింది. అయితే, నలుగురు స్పిన్నర్లతోటి, అందులోనూ ఇద్దరు ముంజేతితో బంతిని తిప్పే రిస్ట్ స్పిన్నర్లతోటి బరిలోకి దిగడంతో మన బౌలింగ్ దాడిలో సమతూకం తప్పినట్టుంది. ప్రధాన పేసర్లు ముగ్గురే కావడం, బౌలింగ్‌లో హార్దిక్ ఫామ్‌లో లేకపోవడం, సీఎస్‌కేలో శివమ్‌కు గతంలో బౌలింగ్ ఛాన్స్ ఆట్టే రాకపోవడంతో టీ20 వరల్డ్ కప్‌లో మన పేసర్ల విభాగం బలహీనంగా కనిపిస్తోంది.

వివరణలేమీ ఇవ్వకుండానే మే 23 వరకు ఈ ప్రాథమిక జట్టులో మార్పులు చేసుకొనే అవకాశం సెలక్టర్లకుంది. కానీ, ఫైనల్ 15 మందిని మార్చడానికి అగర్కర్ బృందం ఇష్టపడుతుందా అన్నది అనుమానమే. అది అటుంచితే, 2007 తర్వాత భారత్ టీ20 టైటిల్స్ ఏవీ గెలవలేదు. నిజానికి, ధోనీ సారథ్యంలోని యువకుల జట్టు 2007లో తొలి టీ20 వరల్డ్‌కప్‌లో గెలిచిన తీరు మన క్రికెట్‌లో కొత్త మలుపు. టీ20లకు భారత్ అడ్డాగా మారిందంటే దాని చలవే. ఆ వెంటనే 2008లో ఐపీఎల్ ఆరంభంతో కథే మారిపోయింది. ఇవాళ ప్రతి వేసవిలో పేరున్న అంతర్జాతీయ ఆటగాళ్ళు భారత్‌కు క్యూ కడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్స్ వచ్చినా, ఐపీఎల్‌దే హవా. ఇంతవున్నా 2014లో ఒక్కసారి శ్రీలంకతో ఫైనల్స్‌లో ఓడినప్పుడు మినహా ఎన్నడూ విజయం అంచుల దాకా మనం చేరింది లేదని గమనించాలి. ఇది ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశం. యువ ప్రతిభను ప్రోత్సహించడం, ఆటకు తగ్గ ఆటగాళ్ళను ఎంచుకోవడమనే ప్రాథమిక సూత్రాన్ని మర్చిపోతే కష్టం. ఆ సూత్రాన్ని పాటించడం వల్లే 2007లో మనకు కప్పు దక్కిందని గుర్తుంచుకోవాలి.

గమనిస్తే, దశాబ్దిన్నర పైగా క్రికెట్ స్వరూప స్వభావాలే మారిపోయాయి. మిగతావాటి కన్నా టీ20లు పాపులరయ్యాయి. బంతిని మైదానం దాటించే బ్యాటింగ్ విధ్వంసాలు, స్కోర్ బోర్డ్‌ను పరిగెత్తించే పరుగుల వరదలు, మైదానంలో మెరుపు లాంటి ఫీల్డింగ్ ప్రతిభలు సాధారణమై పోయాయి. టెస్ట్, వన్డే క్రికెట్‌లు సైతం తమ పూర్వశైలిని మార్చుకోవాల్సి వచ్చింది. ఆర్థికంగానే కాక అనేక విధాలుగా వాటిని టీ20 మింగేసే పరిస్థితి వచ్చింది. బ్యాట్స్‌మన్ల వైపు మొగ్గుతో ఈ పొట్టి క్రికెట్ పోటీలు బౌలర్లకు నరకంగా మారి, ఆటకు ప్రాణమైన పోటీతత్వాన్ని హరిస్తున్నాయి. అందుకే, 2008లో ఆరంభమైన ఐపీఎల్ ఏటికేడు క్రమంగా మునుపటి ఆసక్తినీ, ఆదరణనూ కోల్పోతోంది. దీనిపై దృష్టి పెట్టాల్సి ఉంది. బౌలర్లకు అనుకూలించే పిచ్‌ల తయారీ మొదలు టీ20 ఫార్మట్‌లో, ఐపీఎల్‌లో కొన్ని నియమ నిబంధనల సవరణ దాకా అవసరమైన చర్యలు చేపట్టాలి. తద్వారా పొట్టి క్రికెట్‌కు కొత్త ఊపిరులూదాలి. టీ20 వరల్డ్ కప్‌లో విజయం సాధించాలంటే ఆటలోనే కాదు... ఎంపికలోనూ దూకుడు అవసరం. రిస్క్ లేని సేఫ్ గేమ్‌తోనే పొట్టి క్రికెట్‌లో కప్పు కొట్టగలిగితే అది ఓ కొత్త చరిత్ర!

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్ర మాసం, తిథి: బ.దశమి రా.8.25 వరకు, తదుపరి ఏకాదశి,
నక్షత్రం: శతభిషం రా.9.32 వరకు, తదుపరి పూర్వాభాద్ర.
వర్జ్యం: ఉ.5.51 నుండి 7.19 వరకు, తదుపరి రా.3.30 నుండి 4.58 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.08 నుండి 8.56 వరకు, తదుపరి ప.12.23 నుండి 1.11 వరకు, అమృతఘడియలు: ప.3.24 నుండి 4.56 వరకు.

సూర్యోదయం : 5.37
సూర్యాస్తమయం : 6.15
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

గెలవలేని యుద్ధం చేసిన పాక్

విశ్లేషణ



లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ హుడా (రిటైర్డ్)

కార్గిల్ యుద్ధం జరిగి పాతికేళ్లవుతోంది. మే 3న పాక్ చొరబాట్లను మొదటిసారి కనుగొన్న తర్వాత, జూలై 26న భారత్ తన విజయాన్ని ప్రకటించడానికి ముందు దాదాపు మూడు నెలలు నెత్తుటి యుద్ధం కొనసాగింది. 18,000 అడుగుల ఎత్తులో, ఎన్నో సవాళ్లతో కూడిన ఈ ప్రాంతంలో యుద్ధం అనేది సైన్యం లాఘవానికి నిజమైన పరీక్ష. అధికారులు, సైనికులు మానవాతీత దృఢత్వాన్ని ప్రదర్శించడం, దేశం కోసం ప్రాణాలు ధారపోయడానికి కూడా సిద్ధమైనందునే విజయం సాధ్యపడింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ సైనిక పంథాను అనుసరించడం వల్ల ఎటువంటి లాభం లేదని కార్గిల్ విధ్వంసం గట్టిగా బయటపెట్టింది. స్థాయిలోనూ, విస్తృతిలోనూ పరిమితమే అయినప్పటికీ, కార్గిల్ రెండు దేశాలలో లోతైన విశ్లేషణను ప్రేరేపించింది.

1999 ఫిబ్రవరి 20న, నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఆహ్వానం మేరకు పాకిస్తాన్‌లో చరిత్రాత్మక దౌత్య పర్యటనకు బయలుదేరారు. మరుసటి రోజు, ఇద్దరు ప్రధానులు లాహోర్ డిక్లరేషన్‌పై సంతకం చేశారు. రెండు దేశాల మధ్య శాంతి, స్థిరత్వం, తమ ప్రజల పురోగతి, శ్రేయస్సు గురించిన భాగస్వామ్య దార్శనికతను ఇరువురు నేతలూ ప్రతిబింబించారు.

ఉద్రిక్తతలను పెంచిన 1998 అణు పరీక్షల ఛాయల నుండి ఉద్భవించిన ఈ ప్రకటన, సరిహద్దుకు ఇరువైపులా చక్కటి ప్రశంసలు పొందింది. అయితే విచారకరంగా, ఈ ఆశావాదం భ్రమగా మారింది. వాఘా సరిహద్దులో వాజ్‌పేయికి షరీఫ్ అభివాదం చేస్తున్నప్పుడే, పాకిస్తాన్ సైనికులు కార్గిల్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ)ను దాటి ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయిన టోలోలింగ్, టైగర్ హిల్ వంటి పర్వత శిఖరాల్లో కందకాలు తవ్వుతున్నారు.

18,000 అడుగుల ఎత్తులో ఉన్న కార్గిల్ భౌగోళికపరంగా అసాధారణమైన సవాళ్లతో కూడినది. అటువంటి విపరీతమైన పరిస్థితులలో యుద్ధం అనేది సైన్యం లాఘవానికి నిజమైన పరీక్ష. అయితే అధికారులు, సైనికులు మానవాతీత దృఢత్వాన్ని ప్రదర్శించడం, దేశం కోసం ప్రాణాలు ధారపోయడానికి కూడా సిద్ధమైనందునే విజయం సాధ్యపడింది.

మే 3న పాక్ చొరబాట్లను ప్రాథమికంగా కనుగొన్న తర్వాత, జూలై 26న భారతదేశం విజయాన్ని ప్రకటించడానికి ముందు దాదాపు మూడు నెలల కాలం కార్గిల్‌లో నెత్తుటి యుద్ధం కొనసాగింది. పాకిస్తాన్ సైన్యం ఈ పోరాటంలో తన ప్రమేయాన్ని నిరాకరించింది, నేలకొరిగిన తన సైనికులను గుర్తించడానికి నిరాకరించింది. ఇది వారి త్యాగానికి అంతిమ అవమానం అని చెప్పాలి.

స్థాయిలోనూ, భౌగోళిక విస్తృతిలోనూ పరిమితమే అయినప్పటికీ, కార్గిల్ యుద్ధం రెండు దేశాలలో లోతైన వ్యూహాత్మక విశ్లేషణను ప్రేరేపించింది. వేసుకున్న లెక్కలు తప్పడంపై పాక్‌లోనూ; నిఘా వైఫల్యం కారణంగా చొరబాట్లను గుర్తించలేక పోవడంతో సహా, జాతీయ భద్రతా అంతరాలపై భారత్‌లోనూ పెద్ద చర్చ జరిగింది.

యుద్ధం ముగిసిన మూడు రోజుల తర్వాత, పాకిస్తాన్ దురాక్రమణకు దారితీసిన సంఘటనలను సమీక్షించడానికీ, సాయుధ చొరబాట్లకు వ్యతిరేకంగా జాతీయ భద్రతను కాపాడే చర్యలను సిఫార్సు చేయడానికీ భారత ప్రభుత్వం కార్గిల్ సమీక్షా కమిటీ (కేఆర్‌సీ)ని ఏర్పాటు చేసింది. రాజకీయ, అధికార, సైనిక, నిఘా సంస్థలు యథాతథ స్థితిపై స్వార్థ ఆసక్తిని పెంచుకున్నాయని ఈ కమిటీ పేర్కొంది. కార్గిల్ అనుభవం, కొనసాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం, అణుబాంబుతో కూడిన భద్రతా వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుని జాతీయ భద్రతా వ్యవస్థపై సమగ్ర సమీక్ష అవసరమని కమిటీ నొక్కి చెప్పింది.



కార్గిల్ యుద్ధానికి నేటితో 25 ఏళ్లు

కేఆర్‌సీని అనుసరించి వచ్చిన మంత్రుల బృందం నివేదిక, జాతీయ భద్రతా సమస్యలపై స్వతంత్ర భారతదేశంలో చేపట్టిన అత్యంత సమగ్ర పరిశీలన అని చెప్పవచ్చు. గూఢచార యంత్రాంగం, అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణ. రక్షణ నిర్వహణను అంచనా వేయడానికి నాలుగు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు.

ఈ రెండు నివేదికలు జాతీయ భద్రతా నిర్వహణలో అనేక మార్పులకు దారితీశాయి. కేంద్రీకృత కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్‌ను నిర్వహించడానికి 2004లో జాతీయ సాంకేతిక పరిశోధనా సంస్థను ఏర్పర్చారు. సైన్యం నిర్దిష్ట గూఢచార అవసరాలను తీర్చడానికి రక్షణ నిఘా సంస్థ ఏర్పడింది. మెరుగైన ఇంటర్-ఏజెన్సీ సమాచారం భాగస్వామ్యాన్ని, సమన్వయాన్ని పెంపొందించడానికి బహుళ ఏజెన్సీ కేంద్రం కూడా ఏర్పాటయింది. రక్షణ వ్యవస్థ కొంత పునర్నిర్మాణానికి గురైంది. ఇందులో సమీకృత రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయడం, వ్యూహాత్మక బలగాలు, అండమాన్ నికోబార్ కమాండ్‌ల స్థాపన, త్రివిధ బలగాలకు ఆర్థిక, పరిపాలనా అధికారాలు పంపిణీ చేయడం వంటివి ఉన్నాయి. మంత్రుల బృందం సిఫార్సు చేసిన విధంగా 2020లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నియామకం జరిగింది.

కొన్ని సిఫార్సులు పాక్షికంగా మాత్రమే అమలైనాయి. 'ఒకే సరిహద్దులో అనేక బలగాలు ఉండటం కూడా బలగాల జవాబుదారీతనం లోపానికి దారితీసిం'దని మంత్రుల బృందం నివేదిక పేర్కొంది. 'జవాబుదారీతనాన్ని తేవడానికి, సరిహద్దు వద్ద బలగాల మోహరింపును పరిగణనలోకి తీసుకునేటప్పుడు 'ఒక సరిహద్దు, ఒక బలగం' సూత్రాన్ని అవలంబించవచ్చు' అని సూచించింది. ఈ సూత్రాన్ని ఇంకా చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ దగ్గర వర్తింపజేయాల్సే ఉంది. ఇక్కడ భారత సైన్యం, ఇండో-టిబెటన్ సరిహద్దు పోలీసులు వేర్వేరు కమాండ్ ఏర్పాట్లలో మోహరించారు.

జాతీయ భద్రతా సిద్ధాంతం లేకపోవడం, ఆర్థిక సంవత్సరానికి మించి సైన్యానికి నిధుల నిబద్ధత లేకపోవడం వంటి బలహీనతలను మంత్రుల బృందం ఎత్తి చూపింది. పరిష్కరించాల్సిన ఇతర సమస్యలు ఏవంటే, త్రివిధ బలగాల హెడ్‌క్వార్టర్స్‌ను ప్రభుత్వంలో మరింతగా ఏకీకృతం చేయడం, సాయుధ దళాలు ఉమ్మడిగా ఉండటం. ఇప్పటికీ ఈ లోటుపాట్లు కొనసాగుతున్నాయి.

పాకిస్తాన్ వైపు కూడా, కార్గిల్ పరాజయంపై చాలా బహిరంగ చర్చ జరిగింది. ఆ యుద్ధం పౌర-సైనిక సంబంధాల వక్ర స్వభావాన్ని బహిర్గతం చేసింది. సైనిక లక్ష్యాలను రాజకీయ, దౌత్యపరమైన పరిశీలనలు లేకుండా రూపొందించారు. నసీమ్ జెహ్రా రాసిన 'ఫ్రమ్ కార్గిల్ టు ది కూ' పుస్తకంలో, మే 17న సైన్యం అప్పటి ప్రధాని షరీఫ్‌కు కార్గిల్ సైనిక చర్యపై తొలి వివరణాత్మక సమాచారాన్ని అందించిందని రాశారు. ఆ సమయానికి, సైనికులు అప్పటికే నియంత్రణ రేఖ వెంబడి స్థానాలను ఆక్రమించారు.

యుద్ధం తరువాత, దానికి పన్నాగం పన్నిన జనరల్స్ పాత్ర పరిశీలనలోకి రావాలి. దీనికి బదులుగా, పాకిస్తాన్ సైన్యం రాజకీయ నాయకత్వానికి నిందను ఆపాదించడానికి ప్రయత్నించింది. పెరుగుతున్న ఈ అపనమ్మకం చివరకు 1999 అక్టోబర్‌లో షరీఫ్‌ను అధికారం నుండి తొలగించిన సైనిక కుట్రకు దారితీసింది.

భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ సైనిక పంథాను ఉపయోగించడం వల్ల ఎటువంటి లాభం లేదని కార్గిల్ విధ్వంసం గట్టిగా బయటపెట్టింది. భారత్‌తో ఉద్రిక్తతలను తగ్గించడానికి మార్గాలను కనుగొనే బదులు, పాకిస్తాన్ సైన్యం వెనక్కితగ్గి ఉగ్రవాదులను ఉపయోగించింది. యుద్ధం తర్వాత జమ్మూకశ్మీర్‌లో హింస పెరిగింది. కశ్మీర్‌పై మక్కువ పెంచుకోవడం మానుకోవాలనీ, బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంపై పాకిస్తాన్ దృష్టి పెట్టాలనీ పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. దేశం తన పరిమితులు, ప్రాధాన్యతల గురించి నిర్దాక్షిణ్యంగా వాస్తవికంగా మారాలని పాకిస్తాన్ మాజీ దౌత్యవేత్త షాహిద్ అమీన్ రాశారు. ఏమైనప్పటికీ, పాకిస్తాన్‌ను గెలవలేని సంఘర్షణలోకి నెట్టిన ప్రధాన సమస్యలు పెద్దగా పరిష్కారం కాలేదు. సైన్యం ఇప్పటికీ దేశ పగ్గాలను నియంత్రిస్తోంది. కశ్మీర్‌పై వాగాడంబరం కొనసాగుతోంది. ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. పైగా, ఉగ్రవాద సంస్థలకు పాక్ ప్రభుత్వ మద్దతు కొనసాగుతోంది.

నేడు, భారతదేశం చాలా శక్తిమంతమైన దేశం. ఇప్పుడు కార్గిల్ తరహా ఘటన అసంభవంగా కనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ, 1999 సంఘర్షణ పాకిస్తాన్ రాజ్యయంత్రాంగపు నిర్లక్ష్య స్థాయిని వెల్లడి చేసింది. ఆ దేశంలోని ప్రస్తుత పరిస్థితులు ఆ ముద్రను తొలగించడానికి పెద్దగా అనుకూలించవు.

వ్యాసకర్త మాజీ నార్తర్న్ ఆర్మీ కమాండర్
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



ఎడారిలో ఉన్నట్టుంది...



బెంగళూరులో ఉన్న ఈ 20 ఏళ్లలో ఎన్నడూ ఏసీ కావాలని అనిపించలేదు. ఇంతకుముందు ఈ నగరాన్ని ఏమైనా అంటే, ఇక్కడిది మంచి వాతావరణం అని జనాలు వెనకేసుకొచ్చేవారు. కానీ ఇక బెంగళూరువాసులు ఈ వాతావరణ కార్డును వాడలేరు. అసలు ఈ ఎండలేమిటి? నేనేదో రాజస్థాన్‌లో ఉన్నట్టుంది.

– ప్రేరణ నిరీక్షా అమ్మణ్ణ, ఇన్వెస్టర్

కొత్త వృత్తి



ఓ, అంటే ఇప్పుడు ప్రొఫెషనల్ ఆందోళనకారులు ఉన్నారైతే! వీళ్లు నిరసన ప్రదర్శనల్లో చేరి, హింసనూ, అశాంతినీ ప్రేరేపిస్తారన్నమాట! ఇది తెలియడం బాగుంది.

– టామ్ ఫిట్టన్, యూఎస్ ఫ్యాక్ట్ చెకర్

అసలైన సమస్యలు



శుభ్రమైన నీళ్లు, స్వచ్ఛమైన గాలి ఎన్నికల అంశాలు కావాలి; అంతేగానీ కులం, మతం కాదు. ప్రపంచవ్యాప్తంగా మంచి నాయకులు ఎవరైనా సాధారణ నీటిని తాగేట్టుగానూ, సాధారణ గాలిని పీల్చేట్టుగానూ ఉంచుతారు.

– సోనమ్ వాంగ్‌చుక్, యాక్టివిస్ట్

మీదైతే రాయరా?



ఒకవేళ ఇండియా, టర్కీ, రష్యా విశ్వవిద్యాలయాల్లో గనక నిరసన ప్రదర్శనలు, వారిమీద పోలీసుల దౌర్జన్యం జరిగివుంటే, అమెరికా పత్రికల్లో స్వతంత్ర జర్నలిజం చూసేవాళ్లం.

– స్టాన్లీ జానీ, జర్నలిస్ట్

అనుకున్నట్టు రాక...



ఢిల్లీ మీడియా గాసిప్: ముంబయి లోని ఒక 'గౌరవనీయ' ఎన్జీవో ఎల్జీబీటీక్యూ+ సమాజం మీద జాతీయస్థాయి రాజకీయ సర్వే నిర్వహించింది. వాళ్లలో 37 శాతం బీజేపీకీ, 13 శాతం కాంగ్రెస్‌కూ మద్దతిచ్చారు. బీజేపీకి ఇంత మద్దతు రావడంతో హడలిన ఆ ఎన్జీవో ఫలితాలను ప్రచురించకుండా ఆపింది.

– అభిజిత్ అయ్యర్ మిత్రా, వ్యాఖ్యాత

అవి సహజం



ప్రియమైన అమ్మాయిలూ, మొటిమతో బయటికి వెళ్లడం అనేది పరాక్రమమో, సాహసోపేత చర్యో కాదు. అదేసమయంలో మీరు సంతోషకరమైన, పరిపూర్ణమైన జీవితాన్ని గడపటానికి 'మచ్చలేని' చర్మం ఏమీ అక్కర్లేదు. ట్రెండింగ్ రీల్స్‌లో చూసేవన్నీ నమ్మొద్దు.

– రుజుతా దివేకర్, పోషణ నిపుణురాలు

మీరు మీరే!



ఇవాళ ఈ ప్రపంచంలో మీరు ఎదుర్కొనే అత్యంత గొప్ప ప్రమాదం ఏమిటంటే, మీకు బదులుగా ఇంకొకరు రాగలగడం. మీ వయసు పెరుగుతున్నకొద్దీ, యువకులు, తక్కువకు పనిచేయగలిగినవారు, ట్రెండ్‌కు అనుగుణంగా ఉన్నవారు మీ స్థానాన్ని లాక్కోగలరు. మీ అద్వితీయతను కాపాడుకుంటూ, మీదైన నైపుణ్యాలను గుర్తించడమే మీకు మోక్షం. అదే మీ చివరి ఆట.

– రాబర్ట్ గ్రీన్, రచయిత

ఇన్ బాక్స్

ప్రమాదంలో పత్రికాస్వేచ్ఛ

పత్రికా స్వేచ్ఛకు సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రాముఖ్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలాధారమైన పత్రికా స్వేచ్ఛను సమర్థించవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. 'శాంతి, న్యాయం, సుస్థిర అభివృద్ధి, మానవ హక్కుల కోసం పత్రికా స్వేచ్ఛ చాలా అవసరం... పారదర్శకమైన, నమ్మదగిన సమాచారాన్ని పొందకుండా ప్రజాస్వామ్యం పరిపూర్ణం కాదు' అని ఆయన పేర్కొన్నారు. 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' ప్రకారం... 2023లో ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో జర్నలిస్టులపై దాడులూ, సమాచార ప్రవాహాన్ని నియంత్రించే ప్రయత్నాలూ పెరిగాయి.

తూర్పు యూరప్, మధ్య ఆసియా వంటి ప్రాంతాలలో పాత్రికేయులు నిరంతర నిఘాలో పనిచేస్తారు. రష్యా, బెలారస్ వంటి దేశాల్లో స్వతంత్ర మీడియా సంస్థలపై ఇటీవలి అణచివేతలు పత్రికా స్వాతంత్ర్యానికి సవాలుగా మారాయి. అదేవిధంగా, ఆసియా, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో జర్నలిస్టులు తమ సత్యాన్వేషణలో నిర్బంధాలు, ఏకపక్ష అరెస్టులు ఎదుర్కొంటున్నారు. మాల్టాలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ డాఫ్నే కరువానా గలిజియా విషాద హత్య, మయన్మార్‌లో వా లోన్, క్యాఔ సో ఓ వంటి జర్నలిస్టులను జైలులో పెట్టడం, అవినీతి, అన్యాయాన్ని బహిర్గతం చేయడానికి ధైర్యం చేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రమాదాలను ఎత్తి చూపుతున్నాయి. జూన్‌లో ఓక్సాకా (మెక్సికో)లో జర్నలిస్ట్ గుస్తావో సాంచెజ్ కాబ్రేరాను కాల్చి చంపడాన్నీ గమనించాలి.

భారతదేశంలో కూడా జర్నలిస్టులు ప్రమాదాలను ఎదుర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో జర్నలిస్ట్ రాకేష్ సింగ్‌పై 2023 సెప్టెంబర్‌లో దారుణంగా దాడి జరిగింది. జమ్మూ కాశ్మీర్‌లో జర్నలిస్టులు ఏడాది పొడవునా భద్రతా బలగాల బెదిరింపులు, వేధింపులను భరించారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం ఈ సమస్యలపై అవగాహన పెంచడానికీ, స్వేచ్ఛగా, ప్రతీకార భయం లేకుండా రిపోర్టు చేయడానికీ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం వాదించడానికీ ఒక వేదికగా ఉపయోగపడుతుంది.

– డా॥ తారకేశ్వరరావు ఇప్పిలి
అసిస్టెంట్ ప్రొఫెసర్, జర్నలిజం విభాగం, ఏపీ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం
(నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం)

సాంఘిక విప్లవ నాయకుడు

అభిప్రాయం



డా॥ కాలువ మల్లయ్య

ఎన్నికల ప్రచారంలో జగన్‌మోహన్ రెడ్డికి లభిస్తున్న అపూర్వ ప్రజా స్పందనను చూస్తుంటే... తెలుగు రాష్ట్రాలను ఇంతవరకూ పాలించిన ముఖ్యమంత్రులెవరికీ ఇంతటి ప్రజాదరణ లేదని పిస్తోంది. దీనికంతటికీ ఆయన ప్రజల కోసం చేసిన పనులే కారణం అన్నది స్పష్టం.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అవసరమున్న ప్రజలకు అందజేయడం మంచి పాలకుల లక్షణం. మధ్య దళారుల వ్యవస్థ లేకుండా వారికి అందజేయవలసిన డబ్బును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసి అవినీతికి ఏమాత్రం అవకాశం లేకుండా చేసిన ఘనత జగన్‌దే. ప్రజాస్వామ్యానికి సరైన నిర్వచనమైన 'ప్రజల యొక్క, ప్రజల కొరకు, ప్రజల చేత' పాలన సాగించడం జగన్ సాధించిన అద్భుత విజయం. గ్రామ వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల ముంగిట్లోకి పాలనను, ప్రభుత్వ పథకాలను చేరేట్టు చేయడం మరో గొప్ప విజయం.



కార్పొరేట్ శక్తులు, రాజకీయ అహంభావ నిరంకుశ శక్తులను మినహాయిస్తే... జగన్ వల్ల లాభపడని ఒక్క కుటుంబమూ ఆంధ్రప్రదేశ్‌లో కనబడదు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిన కుటుంబానికి ఆర్థిక సాయం చేయడమే కాకుండా... పిల్లలకు ఉచితంగా నాణ్యమైన ఆంగ్లమాధ్యమ విద్యను అందిస్తున్న ఘనత జగన్‌దే. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ కార్పొరేట్ విద్యను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అందించడం ఏపీలోనే కనిపిస్తున్నది. ఇది ప్రభుత్వ విద్యా విధానానికీ గౌరవం కల్పించడంతోపాటూ బహుజన వర్గాలకు పట్టాభిషేకం చేయడం లాంటిదే. సామాజిక న్యాయం తద్వారా సామాజిక మార్పుకు దోహదం చేసే అందరికీ ఉచిత కార్పొరేట్ విద్య, ఉచితవైద్యం, పాలనా రంగంలో బహుజన వర్గాలకు సముచిత స్థానం ఇవ్వడం లాంటివన్నీ ఈ ఐదేళ్ళ పాలనలో సాగాయన్నది జగమెరిగిన సత్యం. అందుకే ఎన్నికల ప్రచారానికి జగన్ ఎక్కడికి వెళ్ళినా అసంఖ్యాక జనం! మండుటెండల్లోనూ రోడ్లపై నిలబడి ఎదురుచూస్తూ నీరాజనాలు!!

బసవేశ్వరుడు, నారాయణగురు, రవిదాస్ చమార్, పెరియార్ రామస్వామి, పూలే, అంబేడ్కర్ లాంటి తత్త్వవేత్తలను చూశాము. జాషువా లాంటి సాంఘిక విప్లవ కవులను చూశాము. సాహు మహరాజ్ లాంటి సామాజిక విప్లవ పాలకులను చూశాము. నెహ్రూ లాంటి సెక్యులర్, సెమీ సోషలిస్ట్ నాయకులను చూశాము. జగన్ ఐదేళ్ల పాలన వీళ్లందరి సమాహారంగా కనిపిస్తోంది. అందుకే ఏపీలో సామాజిక మార్పుల దిశగా బలమైన పునాదులు పడి గుణాత్మక మార్పులు వస్తున్నాయి.

అయితే టీడీపీ-జనసేన-బీజేపీల కూటమికి జగన్ పాలన నచ్చడం లేదు. ఆయనపై అసత్య ప్రచారంతో దాడి చేస్తోంది. తమ అసంబద్ధ మేనిఫెస్టోతో ప్రజలను మభ్యపెడుతోంది. జగన్ మాత్రం ఐదేళ్ళలో తాను చేసిన పనులను నమ్ముకొనే ప్రజాస్వామిక పద్ధతిలో ప్రచార రథాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజలు జగన్ మరోసారి గెలిస్తే ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని నమ్మి జగనన్ననే అఖండ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు.

జగన్‌కు లభిస్తున్న జనాదరణను సహించలేక ఆయన్ని భౌతికంగా తొలగించాలనుకునే రాజకీయ దివాలాకోరుతనాన్ని ప్రతిపక్షాలు ప్రదర్శించడం శోచనీయం. ఎవరెన్ని దాడులు చేసినా, రాజనీతిని రాజభీతిగా మార్చినా జగన్ విజయాన్ని ఆపలేవు. ఎందుకంటే జగన్ 'సెక్యులరిజం, సోషలిజం' భావాలను హృదయానికి హత్తుకొని అన్ని వర్గాల, అన్ని వర్ణాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం ప్రజాస్వామిక పాలనను అందిస్తున్న సాంఘిక విప్లవ నాయకుడు!!

వ్యాసకర్త ప్రముఖ కథారచయిత । 91829 18567

ఆధ్యాత్మిక జ్ఞానం

ఈ శరీరం నాది కాదు, అలాగే ఈ భూమిపై కంటికి కనిపించే సమస్తమూ నాది కాదు. ఇక్కడ కళ్లకు కనబడే వస్తు సముదాయం ఎలాగైతే నాదో, అలాగే మిగతా అందరికి కూడా చెందుతుంది. ఇలా ఆలోచించడం వలన ఈ వస్తు సముదాయాన్ని గురించిన ఎలాంటి దిగులు నా మనసును బాధించదు. నేను ఒంటరిని. నాకు ఎవరూ సొంతమైనవారు లేరు. నేను వేరెవరికీ సొంతం కాను. నన్ను తమ సొంతం అనుకునే వారి వైపు నేను చూడను.



నాపై ఎవరికీ మమకారం కలగనివ్వను. అలాగే నేనూ ఎవరిపైనా మమకారం కలిగి లేను. ఎలాగైతే ఒక నదిలో తేలియాడుతూన్న రెండు కట్టెముక్కలు ఒక దానితో ఒకటి కొంత కాలం కలిసి ఉండి అంతలోనే ప్రవాహ గమనానికి విడిపోతాయో, అలాగే ఈ మానవ లోకంలోనూ మనుషులు కొంత కాలం కలిసి ఉండి ఆ తరువాత వీడిపోతూ ఉంటారు... ప్రతి వ్యక్తి ఆధ్యాత్మికంగా తెలుసుకోవాల్సిన సమగ్రమైన జ్ఞానం ఇది!

భార్యాపిల్లల మీదనున్న అంతులేని అనురాగంతో, వారి సుఖం కోసం, మనిషి కొన్ని సందర్భాలలో పాప కర్మలను తెలిసి ఆచరిస్తాడు. అయితే, ఈ లోకంలోనైనా పర లోకంలోనైనా, ఆ కర్మల వలన కలిగే కష్టమైన ఫలితాలను తానొక్కడుగానే అనుభవించవలసి ఉంటుందన్నది గుర్తించాల్సిన సత్యం. ఈ లోకంలో సంగతుల మీది కాంక్ష వలన కలిగే వ్యాకులత పేరు దుఃఖం. ఆ దుఃఖాన్ని నిర్మూలించడం వలన కలిగేది సుఖం. సుఖానికైనా, దుఃఖానికైనా ఈ శరీరమే ఆధారం. కనుక, ఈ దేహం మీద మమకారం కలిగిన మనిషి ఈ శరీరంతో ఏఏ కర్మలు చేస్తాడో, ఆ పనుల ఆధారంగానే అంతిమంగా దొరికేది సుఖమో లేక దుఃఖమో నిర్ణయింపబడుతుంది.

రాహుగ్రస్తస్య సోమస్య యథా జ్యోత్స్నా న భాసతే।
తథా తమోభి భూతానాం భూతానాం నశ్యతే సుఖమ్॥

(వ్యాసభారతం, శాంతిపర్వం, 190వ అధ్యాయం, 8వ శ్లోకం)

రాహువు నోటిలో చిక్కుకున్న చంద్రుని వెన్నెల ఎలాగైతే ప్రకాశవంతమైనదిగా ఉండదో, అలాగే అజ్ఞానమనే తమస్సుచే పీడింపబడే మనుషుల జీవితాలలోని సౌఖ్యం నష్టమైపోతూ ఉంటుంది – అని పై శ్లోకం భావం.

– భట్టు వెంకటరావు

Format C-2
(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party
(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name of Political Party: Yuvajana Sramika Rythu Congress Party
Name of Election: General Election 2024 / Legislative Assembly
Name of the State: ANDHRA PRADESH

1	2	3	4			5		
Sl. No.	Name of Constituency	Name of Candidate	(A) Pending criminal cases			(B) Details about cases of conviction for criminal offences		
			Case No. & status of the case(s)	Name of Court	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed.
1	Allagadda	Brijendra Reddy Gangula	FIR No. 76/2019 of Allagadda Rural PS	Judicial First Class Magistrate, Allagadda	Causing hurt and Attempt Murder with Unlawful Assembly with common object for offences U/Sec 147, 148, 323, 307 R/w 149 IPC	NA	NA	NA
2	Alur	Busine Virupakshi	No	No	Cr. No. 68/2024 u/s 188 r/w 34 IPC of Aspari PS...	NA	NA	NA
3	Araku	Regam Matyalingam	FIR No. 6/2024	Araku	IPC	NA	NA	NA
4	Atmakur	Sri Mekapati Vikram Reddy	1) Case No.RC0332020A00022) FIR No. 37/2024. 3) STC No.44/2020 4) ECIR/KCZO/13/2021 5) CC No's1. 77/2021 2. 80/2021 3. 81/2021 4. 83/2021 Total 4 cases 6) CC No's 1. 1280/2012, 2. 1279/2012, 3.1494/2012 total 3 cases 7) Case No.CC No. 447 of 2017 8) Case No.CC No.17263 of 2019/New CC No.3000/23	1) CBI Special Court, Cochin, Kerala 2) Court not allotted it is in enquiry 3) Judicial First Class Magistrate at: KakkanandKerala 4) Directorate of Enforcement, Kochi Zonal Office, Cochin, Kerala 5) Before VIIIAMSJ SPL Judge for EO Cases Hyderabad. 6) Special Judicial Magistrate, Allahabad 7) XVI Metropolitan Magistrate, Rajendra Nagar, Ranga Reddy District 8) Additional Civil Judge (SD) Court No. 7, Meerut, U.P	(1) Section 120B and 420 of the IPC and Section 13(2) read with Section 13(1)(d) of The Prevention of Corruption Act, 1988.1. Sec 420 : CheatingSec 13(1)(d) for the Prevention of Corruption Act: by corrupt or illegal means, obtains for himself or for any other person any valuable thing or pecuniary advantage 2) Section 188 of IPC read with 136(2)(b) RPA 1951 3) Sec 138 of Negotiable instruments Act,1881 4) Section 50(2) and (3) of Prevention of Money Laundering Act, 2002. 5) Under Acts income – tax Rules U/sec 276 6) Sec 138 of Negotiable instruments Act,188 7) Section 406 of IPC.Sec : Criminal breach of trust 8) Sections 406, 420 and 120(b) of IPC Sec : Criminal breach of trust.Sec : 420 : Cheating.Sec 120(b) : Criminal Conspiracy	NA	NA	NA
5	Avanigadda	Rameshbabu Simhadri	C.C.NO 519/2019	JUDICIAL FIRST CLASS MEGISTRATE AT MOVVA	Protest for irrigation water for formers at lankapalli , Challapalli Mandal .Section 143,341,188r/w 149 IPC	NA	NA	NA
6	ChilakalurIpeta	Siva Naga Manohar Naidu	(1). CC-147 OF 2019, (2). STC-1611 of 2012,	(1).1ST ADDL. JCJ COUTR SATTENAPALLI, (2) IInd class Magistrate court	(1).For wrongful restraint, (2).Unlawful Assembly	NA	NA	NA
7	Chittoor	M.C. Vijayananda Reddy	1. Charge sheet not yet filed. 2. C.C.No.307/ 2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered) 3. C.C.No.280/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered) 4. C.C.No.323/2017 on the file of Hon'ble JFMC, Puttur. Trans-ferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 5. C.C.No.279/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered). 6. PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016). 7. PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of	1. Charge sheet not yet filed 2. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 3. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 4. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 5. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 6. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 7. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 8. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 9. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 10. Hon'ble IV Addl., JFMC, Chittoor 11. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 12. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati 13. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red	1.Violation of Model Code of Conduct 2.Illegal transport of red sandal 3.Illegal transport of red sandal 4.Illegal transport of red sandal 5.Illegal transport of red sandal 6.Illegal transport of red sandal 7.Illegal transport of red sandal 8.Illegal transport of red sandal 9.Illegal transport of red sandal 10.Supply of Spurious liquor during election 11.Illegal transport of red sandal 12.Illegal transport of red sandal 13.Illegal transport of red sandal 14.Illegal transport of red sandal	NA	NA	NA

(మిగతా 7వ పేజీలో...)

(...6వ పేజీ తరువాయి)

			cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016). 8. C.C.No. 278/ 2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as CC NO.542/23) 9.C.C.No.37/2016 on the file of Hon'ble III addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered). 10.C.C.No.213/2016 on the file of Hon'ble IV Addl., JFMC, Chittoor 11.PRC No 75/2018, AJFCM Piler Transferr-ed to Judicial Magis-trate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 398/2023). 12.C.C.No.822/2019 on the file of Hon'ble Spl. Mobile JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered). 13. CC No 376/2017 AJFCM, Piler Transferr-ed to Judicial Magis-trate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered). 14. CC No 354/2017 on the file of AJFCM, Piler. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Num-bered as CC No 439/23)	sanders smuggling- Tirupati 14. Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati				
8	Denduluru	Abbaya Chowdary Kothari	1) Cr.No. 197/2018 2) Cr. No. 30/2024	NO	1) 341,323,506, r/w 34 IPC, 2) 324 r/w 34 IPC	NA	NA	NA
9	Gajuwaka	A.V.S.S. Amarnath Gudivada	1. C.C. No. 8/2021 (under trial process) 2. C.C. No. 9/2021 (under trial process) 3. C.C. No.293/2022 (under trial process)	1. II A.C.M.M. Court Visakhapatnam2. II A.C.M.M. Court Visakhapatnam3. VI MM for Railways cum VI Addl. Junior Civil Judge	1. U/S 447,186,290 R/W 34 IPC 2. U/S 309 IPC3. U/S 147, 174(a) of Railway Act	NA	NA	NA
10	Gannavaram	Vallabhaneni Vamsi Mohan	1) CC No. 2481/20232) CC No. 2475/20233) CC No. 2479/2023	1) Special Court for trial of criminal cases relating to elected M.P.'s & M.L.A.'s, Vijayawada 2) Special Court for trial of criminal cases 3) Special Court for trial of criminal cases relating to elected M.P.'s & M.L.A.'s, Vijayawada	1) Unlawful Assembly & Disobedience to order duly promulgated by the public ser-vant 2) Unlawful Assembly & causing inconven-ience to the public and raising slogans 3) Raising slogans and causing disturbance to the polling process	NA	NA	NA
11	Gudiwada	Kodali Sri Venkateswara Rao (Nani)	CRLA/133/2012	XI Additional District Judge, Gudivada	Criminal IPC of 152,353,426	NA	NA	NA
12	Guntakal	Yalla Reddy Gari Venkatarama Reddy	S.T.C. No. 797/18 on the file of the Hon'ble Spl. Judicial Ist class Magistrate court for Railways, Guntakal	The Hon'ble Spl. Judicial 1st class Magistrate court for Railways, Guntakal	U/S 147,174A Railway Property (un lawful) Act 1966 Section 147: trespassing into rail-way premises without lawful authority.Section 174(a): Picketing or during any rail roko agita-tion. Agitating for Special Status to AP State.	NA	NA	NA
13	Guntur East	Noori Fathima Shaik	FIR No.128/2024, dated 29-03-2024, Peda Kakani PS, Guntur. Summons not yet served as such not aware of the Case number and court	Summons not yet served as such not aware of the Case number and court	Section 188 of IPC: - Disobedience to an order lawfully promulgated by a public servantSection- 171E of IPC: BriberySection-171F of IPC : Undue influence at an election	NA	NA	NA
14	Gurajala	Kasu Mahesh Reddy	1.Cr.no.24/2017 of Dache-palli P.S in CC.no.54/2018. 2. Cr.No. 57/2019 of Machavaram P.S 3. Cr.No. 557/2017 of Piduguralla P.S. case was refered as mistake of fact vide C.No.153/referred / SDPO(SOL/2020 dated 15-10-2020) 4. Cr.No. 41/2018 Pidugu-ralla P.S.case was referred as mistake of C.No.	1. Prl.Junior Civil Judge, Gurazala transferred special court Vijayawada on point of jurisdiction	1.Sec.143,149,341 I.P.C 2. Sec . 147,148,188, r/w 149 IPC 3. Sec. 143,341,342,506,188 r/w 34,283 r/w 149 IPC 7CLA 1932 4. Sec. 143,341,188,r/w 149 IPC 5. Sec.341 IPC and 32 of Indian Police Act	NA	NA	NA

(మిగతా 8వ పేజీలో...)

(...7వ పేజీ తరువాయి)

			152/referred/SDPO(SOL/2020 dated 15-10-2020) 5. Cr.No. 112/2009 of Narasaraopet 1 Town P.SThe Case quashed on 20-10-2010					
15	Jaggayya peta	Udayabhanu Samineni	FIR No: 605/2017,IBRAHIMPATNAM PS, NTR DIST.Case is under Invistigation andAccused Pending	NOT APPLICABLE AS IT ISUNDER INVISTIGATION	DHARNA CASE	NA	NA	NA
16	Jammala madugu	Mule Sudheer Reddy	Crime No. 131 / 2020 of Jammalamadugu P.S.	Judicial Magistrate of 1st Class, Jammalamadugu.	Sections 143, 144, 147, 188 r/w 149 of IPC.	NA	NA	NA
17	Kadapa	Amzath Basha Shaik Bepari	Cr.No.418/2018, Dated 08.08.2018 of mydukur U/G P.S. YSR District.	Hon'ble Judicial Magistrate of 1st class court, Mudukur.	Sec. 341,188,34 IPC	NA	NA	NA
18	Kadiri	Maqbool B.S	Crime no. 344/2023 of Kadiri Town PS	Judicial Magistrate of the First Class,Kadiri	IPC & PPD Act	NA	NA	NA
19	Kakinada Rural	Kurasala Kannababu	Cr.69/2019 of karapa police station	No	143 IPC and Section 30 of police act	NA	NA	NA
20	Kamalapu ram	Pocham Reddy Ravindranath Reddy	CC No: 1912/2016, 8/2020 & STC No.1/2023 inspector/RPF/Kadapa.	X-Addl.Metropolitan-Magistrate, R.R.D, The Special court for trial of Criminal cases relating to Elected MP & MLA's of State of AP at Vijayawada.	U/s-419,420,466,468 & 471 IPC, Sec.146,147 & 174 of Indian Railways Act, 2003	NA	NA	NA
21	Kandukur	Burra Madhu Sudhan Rao	Cr no 38/24,44/24,47/24	A.D.M.M Court Kandukur	Model code of conduct	NA	NA	NA
22	Kanigiri	Daddala Narayana	1. CC. No. 219/2022 of JFCM kanigiri 2. CC. No. 218/2022 of JFCM Kanigiri3. U/s 341,353,506 r/w 34 of IPC ,Crime No 51/2022 of Kanigiri PS (Charge sheet not filed)	JFCM Court Kanigiri	1. U/s 420,506 of IPC, Crime No 17/2022 of Kanigiri PS 2. U/s 341,447,427,506 of IPC , Crime No 23/2022 of Kanigiri PS 3. U/s 341,353,506 r/w 34 of IPC ,Crime No 51/2022 of Kanigiri PS	NA	NA	NA
23	Kavali	Ramireddy Pratap Kumar Reddy	1) CC No.11 of 20222) C.C.No.36 of 2017 3) CC No.37 of 2017CC No.38 of 2017CC No.39 of 2017CC No.54 of 2017CC No.55 of 2017	1. CC No 11 of 2022 of Hon'ble Special Court for trail of Criminal cases relating to elected MP's and MLA's at Vijayawada 2. CC No. 36 of 2017 to CC No. 39 of 2017 and CC No.54 of 2017 and CC No. 55 of 2017 of Second Additional Judicial Magistrate of First Class Court, Nellore.	1. CC No 11 of 2022 The case is filed against 4 persons for violation of model code of conduct by using drums and with fan symbols campaigning by went to Krishna Mandhir. 2. C.C.No.36 of 2017 CC No.37 of 2017 CC No.38 of 2017 CC No.39 of 2017 CC No.54 of 2017 CC No.55 of 2017 These cases are filed based on the confession by co-accused. The candidate is accused No.12. cases are that accused No.1 to 13 others are conspired together in manufacturing, transporting and distributing of spurious liquor with fake labels and supplied in Nellore Dt during the Local bodies' election 2014	NA	NA	NA
24	Kondepi	Audimulapu Suresh	RCMAI , 2017 A, 0021, Dt.22.09.2017	No	Disproportionate Assets case	NA	NA	NA
25	Kuppam	Krishna Raghava Jayendra Bharath	89/2018	Special Mobile Court (JMFC), Kurnool.	Sec, 304-II IPC & Sec. 3&5 of Explosive Substance Act	NA	NA	NA
26	Macherla	Ramakrishna Reddy Pinnelli	1) FIR No. 125/2019 of Macherla Town Police Station 2) FIR No. 92/2019 of Macherla Town Police Station 3) FIR No. 331 /2018 Gurazala Town Police Station 4) FIR No. 75 /2014 of Machavaram Police Station	1) Hon'ble II Additional Junior Civil Judge, Guntur. CC No. 7/2024. No Summon is received from the court. 2) Hon'ble II Additional Junior Civil Judge, Guntur. CC No. 4/2024. No Summon is received from the court. 3) In the special Court for trail of criminal cases related to elected MP's and MLA's Vijayawada. CC No: 9/2022. No Summon is received from the court. 4) Hon'ble IV Additional District Sessions Judge CUM SC/ST District Session Judge, Guntur. SC. 56/S/2020	1) 147, 148, 427, 307 R/W 149. 188 IPC, Sec 32 Police Act-1861, 132(1) Representation of People Act- 1951. 2) 143, 188 IPC, R/W 34 IPC & 32 Police Act-1861, Sec 131 Representation of people Act-1951. 3) 143, 341, 188 R/w. 149 of IPC 4) 147, 148, 324, 307, 354, 427, R/w 149 of IPC and Section 3(i)(x), 3(2)(V), 3(1)(xi) of SC ST POA Act 1989 & Sec 3 of Explosive Substances Act.	NA	NA	NA
27	Madakasi ra	S.L. Eralakkappa	55/2021	Judicial First Class Magistrate, Madakasira	Special & Local Act	NA	NA	NA
28	Madanap alle	S. Nisar Ahamad	FIR No. 46/2024Nimmanapalle P.S., Annamayya District	No	On 22-03-2024, the accused has conducted meeting with the someother persons outside the mosque in violation of Electionnotification	NA	NA	NA
29	Markapur am	Anna Venkata Rambabu	1) Cr.No.71/2024 DT:22.03.2024 2) Cr.No.87/2024 DT:04.04.2024 3) 171(F),171(H) OF IPC, 155(2) CrPC;	1) 1st A.J.M.F.C COURT.MARKAPUR 2) 1st A.J.M.F.C COURT.MARKAPUR 3) 1st A.J.M.F.C COURT.MARKAPUR	1) 171(F) OF IPC;VIOLATION OF MCC 2) 171(F) OF IPC;VIOLATION OF MCC 3) 171(F) OF IPC;VIOLATION OF MCC	NA	NA	NA
30	Mummidiv aram	Ponnada Venkata Satish Kumar	Cr.No. 158/2024, 19-04-2024	Judicial First class Magistrate	u/s 188 r/w 34 of IPC	NA	NA	NA
31	Mydukur	Raghurami Reddy Settipally	(1) Crime No.436/2018 of Mydukur U/G Police Station. (2) Crime No.191/2016 of Mydukur U/G Police Station. (3) Crime No.8/2022 of R.P.F, Kadapa. (4) Crime No.418/2018 of Mydukur U/G Police Station.	(1) Judicial Magistrate of First Class, Mydukur. (2) Judicial Magistrate of First Class, Mydukur. (3) STC No.1/2023, special court for the trial of tribunal cases relating to elected M.Ps and M.L.As for the state of A.P. (4) Judicial Magistrate of First Class, Mydukur.	(1) Under sections 143, 186, 153, 353, 355, 506 r/w 149 of I.P.C. (2) Under sections 189, 506 r/w 34 of I.P.C. (3) Under sections 146, 147, 172-A of Railways Act (4) Under sections 341, 188 r/w 34 of I.P.C.	NA	NA	NA

(మిగతా 9వ పేజీలో...)

(...8వ పేజీ తరువాయి)

32	Mylavaram	Tirapathirao Sarnala	1) Crime No 220 / 2023 ,Mylavaram P.S 2) Crime No 105 / 2019Mylavaram P.S	1) Crime No : 220/2023 Judicial First Class Magistrate at Mylava-ram (No charge sheet is filed) 2) C.C No : 217/2019Judicial First Class Magistrate at Mylavaram	1) U/s 323, 324, 506 R/w 34 IPC 2) U/s 171 (H) 188 R/w 34 IPC andSec.3&4 of A.P Prevention ofDisfigurement of Open Placesand Prohibition of Obscene Objec-tionable posters andadvertisement Act 1997	NA	NA	NA
33	Ongole	Balineni Srinivasa Reddy (Vasu)	1) 96/2024 Ongole 1-Town 2) Case No.37-2019 of Ongole 2-Town PS 3) STC No.2832/2018.	1) No 2) IInd Addl. JMFC, Ongole 3) Spl. JFCM, for Railways, Nellore.	1) 143,147, 353, 427, 506, 188 R/W 149 IPC 3 PDPPA 2) 143,147,148, 188,341,332 of IPC R/W 149 of IPC 3) 145(b), 146, 147 and 174A of Railways Act	NA	NA	NA
34	Palamaneru	N. Venkate Gowda	C.C. No. 334/2022	Senior Civil Judge and Prl JMFC KGFKolar District, Karnataka state.	SEC 138 of NI ACT (Cheque Bounce)	NA	NA	NA
35	Palasa	Appalaraju Seediri	1) 132/2020 2) 33/2018 3) 115/2020	1) JM FCTEKKALI 2) JMFC PALASA 3) RailwayCourt VSKP	1) U/S 188,271IPC 2) U/s 143, 149,283, 341 IPC 3) U/S 145(B),147 Rly Act	NA	NA	NA
36	Panyam	Katasani Rambhupal Reddy	Cr.No. 117/2014	Hon'ble Judicial First Class Magistrate, Kurnool	Offence under Section 171-(E) IPC Distributing the amount who were getting treatment in the Govt. General Hospital, Kurnool	NA	NA	NA
37	Penukonda	K.V. Usha	1) 468/2017 in Crimine No.14/2017. 2) Crime No.79/2018	1) Judicial First Class Magistrate Court, Kalyandurg 2) Judicial First Class Magistrate Court, Kalyandurg	1) u/s 188 IPC of Bramhasamudram Police Station (MCC VIOLATIONS) 2) u/s 448, 341, 506 r/w 34 IPC of Settur Police Station (Criminal Tresspass)	NA	NA	NA
38	Ponnur	Ambati Murali Krishna	No	No	(1) 188,171-F r/w 34 IPC (2) 188,143 r/w 149 IPC	NA	NA	NA
39	Proddatur	Rachamallu Siva Prasad Reddy	1) CC No.17/2020 2) Crime No.12/2024 3) Crime No.15/2024 4) Crime No.84/2024 5) Crime No.109/2024	1. Spl. Court for the Trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As for the state of A.P., 2. 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. 3. 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. 4. 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. 5. 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	1. u./s 341, 188 of I.P.C., 2. u/s 188 r/w 34 of I.P.C., 3. u/s 353, 506 of I.P.C., 4. u/s 448, 506 r/w 34 of I.P.C., 5. u/s 188 of I.P.C.,	NA	NA	NA
40	Puttaparthi	Duddukunta Sreedhar Reddy	1) case 01cr.no: 22/2023Puttaparthi urban PS 2) case:02cr.no: 18/2023Puttaparthi urban PS 3) case:03Private Complaint 4) case:04Private Complaint 5) case:05Private Complaint 6) case:06cr no: 15/2017 odcheruvu police station	1)NA 2)NA 3) STC 790/2022ADL JCJ CUM XII MM COURT, KUKATPALLY, HYDERABAD 4) STC 1410/2022ADL JCJ CUM XII MM COURT, KUKAT-PALLY, HYDERABAD5) STC 337/2020 I CLASS MAGIS-TRATE,PATHANAMTHITTAK-ERALA6) CC: 338/2017ADDI-TIONAL JUDICIAL FIRST CLASS MAJISTRATE, KADIRI	1) section 147, 148, 427, 506, 355 R/W 149 OF IPC 2) section: 147, 148, 188, 506 R/W 149 OF IPCsection: 7(1) of criminal amendment act 3) section 138 of negotiable instrument act, section 200 crpc r/w section 138 of ni act 4) section 138 of negotiable instrument act, section 200 crpc r/w section 138 of ni act 5) section 138 of negotiable instrument act, section 200 crpc r/w section 138 of ni act 6) sections: 188,143,341, R/W 149 OF IPC	NA	NA	NA
41	Rajahmundry City	Margani Bharath Ram	181/24, III Town PS, Cr. No. 98/24 Prakash Nagar, Cr. No. 156/24, Bommur PS.	Judicial 1st Class magis-trate, Rajahmundry	188 IPC, Bommuru, 188,171-F IPC, Prakash Nagar	NA	NA	NA
42	Rajam	Dr. Rajesh Tale	78/2024	No	Used Crackers	NA	NA	NA
43	Rajanagaram	Jakkampudi Raja Indra Vandith	C.C No.784/2019	I Addl Judicial First ClassMajistrate,Rajamahendravaram	Offence alleged UnderSection 323, 353, 506 r/wSection 34 of IPC	NA	NA	NA
44	Raptadu	Thopudurthy Prakash Reddy	CC No: 2/2019CC No: 958/2018	AJFCM, AnantapurAJFCM, Anantapur	188, 506, 153 (A) of IPC	NA	NA	NA
45	Razole	Gollapalli Surya Rao	1) 251/2020 P.S. Razole 2) 78/2022 P.S. Malikipuram	1) JFCM Court, Razole2) JFCM Court, Razole	1) Sec 188, 269,270,271 r/w 34 IPC , Sec 2, 3, 4 APEDCRA 2020 2) 341,143,290 r/w 109 IPC	NA	NA	NA
46	Santhanuthalapadu	Merugu Nagarjuna	1) C.C.28/2019 2) C.C.No.5/2020 3) Cr.No.81/2019	1) Spl. Court for trial of crimi-nal cases related to MPs and MLA's, Vijayawada. 2) Spl. Court for trial of crimi-nal cases related to MPs and MLA's, Vijayawada. 3) Duvvada Police Station.	1) U/ss. 341,323,379,506 and 504 r/w sec.34 IPC 2) u/s. 177 IPC and Sec.125 (A) of Reprresentative of people's Act, 1951 3) 427,420,447,465,468, 471,474 r/w Sec.34 IPC	NA	NA	NA
47	Sarvepalli	Shri. Kakani Govardhan Reddy	1) Cr. No. 40,39,36/2014 & 2015 2)Cr. No. 88/2015 3) CC No 24 / 2020 4) CC No. 69 of 2018 5) CC No.59 of 2017 6) CC No.58 of 2017 7) CC No.57 of 2017 8) CC No.56 of 2017	1) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 2) Special Court of Vijayawada 3) Special Court of Vijayawada 4)Hon'ble Judge, Special	1) u/s 34-A/Ap Excerise Act. 2) u/s 143,341,188 r/w 149 IPC 3) Defamation Case (Private Case) 4) Sec 143, 188,341,149, IPC 5) u/s 34-A & 37-A(3) of the Ap Excerise Act and section 420, 487,12B r/w 34 IPC on the file of CID PS. Hyderabad.	NA	NA	NA

(మిగతా 10వ పేజీలో...)

(...9వ పేజీ తరువాయి)

			9) Cr.No. 49/2014 10) Cr.No. 48/2014 11) FIR. Cr.No 521/2016 12) Cr. 88/2015	Court For Trail Of Cases Relating To Elected MP's And MLA's, Vijayawada 5) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 6) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 7) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 8) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 9) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 10) The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. 11) Nellore Rural PS, Nellore 12) Medarametla PS, Prakasam District.	6) u/s 34-A & 37-A(3) of the Ap Excerise Act and section 420, 487,12B r/w 34 IPC on the file of CID PS. Hyderabad. 7) u/s 34-A & 37-A(3) of the Ap Excerise Act and section 420, 487,12B r/w 34 IPC on the file of CID PS. Hyderabad. 8) u/s 34-A & 37-A(3) of the Ap Excerise Act and section 420, 487,12B r/w 34 IPC on the file of CID PS. Hyderabad. 9) u/s 34-A & 37-A(3) of the Ap Excerise Act and section 420, 487,12B r/w 34 IPC on the file of CID PS. Hyderabad. 10) u/s 34-A & 37-A(3) of the Ap Excerise Act and section 420, 487,12B r/w 34 IPC on the file of CID PS. Hyderabad. 11) u/s120-B,468,469,471,506 IPC & Sec. 65 & 71 of IT ACt. 12) u/s 143,341,188, r/w 149 IPC			
48	Sattenapalli	Rambabu Ambati	Rambabu Ambati 8/2023 of Sattenapalli Town PS	I Addl. Junior Civil Judge Court	5 PC & MCSBA r/w 156(3) Crpc	NA	NA	NA
49	Singanamala	M. Veeranjaneyulu	CC No . 1702/2022	Judicial Special Mobile Court, Anantapuramu	Sec- 420,406 R/w 34 IPC	NA	NA	NA
50	Srikakulam	Dharmana Prasada Rao	1) FIR/109/2024, 2) FIR/97/2024, 3) FIR/98/202 4.1) CC No.14/2012, 2) CC No.26/2013, 3) CC No. 28/2013. 1) SC No.02/2021, 2) SC No.03/2021.	1) JFCM, Srikakulam. (3 Cases) 2) PRL.SPI.Judge Court for trail of CBI Cases, HYD. (3 Cases)3) PRL. SPI. Judge for trail of CBI Cases CUM Spl. Courts under the prevention of money laundering act, Hyd (2 Cases)	1. Violation of Model code of Conduct (3 Cases) . 2 Abusing powers as public servant committed breach of Trust and Criminal conspiracy offences against Govt./ Property, offences relating to documents and money laundering.	NA	NA	NA
51	Tadipatri	Kethireddy Peddareddy	1. Case is Under Investigation (Fir No.Cr.No.853/2020 Tadipatri Town Police Station) 2. Case is Under Investigation (Fir Details:Cr.No.852/2020 Tadipatri Town Police Station) 3. CC.No.1546/20234. STC 2/20245. STC 1/2024	1. Case is Under Investiga-tion 2. Case is Under Investiga-tion 3. CC.No.1546/2023 Pend-ing Trail The entire case record is transferred to designated court for the trail of MLA's and MP's Vijayawada and yet to be numbered. 4. STC 2/2024 on the file of Honourable Judicial First Class Magistrate, Tadipatri and issue summons to the accused. 5. STC 1/2024 on the file of Honourable Judicial First Class Magistrate, Tadipatri and issue summons to the accused.	1. U/s.147,148,448,324,506, 149, 2. U/s.147,148,448,506,149 3. U/s171-B, 171-E, Sec.343-A, 2114. 188,34 Act5. 188	NA	NA	NA
52	Tekkali	Duvvada Srinivas	1) FIR.No. 12/2011, S.C No. 124/2018 2) FIR No. 4/2011SC. No.82/2019 3) FIR No. 16/2011SC. No.24/2020 4) FIR No. 17/2011PRC. No. 11/20175) 2© C.C.No.9/106) G.R.No. 37/12	1) Hon'ble Asst.Sessions Judge Court, Tekkali 2) Hon'ble Asst.Sessions Judge Court, Tekkali 3) Hon'ble Asst.Sessions Judge Court, Tekkali 4) Hon'ble Judicial 1st Class Magistrate Court, Kotabommali 5) Subdivisional Magistrate, Parlakimidi, Gajapathi District, Odisha 6) Special Judge Vigilance, Berhampur, Gajapathi District, Odisha	1) Rioting, 2) Rioting, 3) Rioting, 4) Rioting, 5) Violation of Mining rules 6) Violation of Mining rules	NA	NA	NA
53	Thamballapalle	P. Dwarakanatha Reddy	1.C.C 324/2017. 2.C.C 290/2018	1. Senior civil judges court pileru. 2. Additional judicial Magistrate of first-class court punganur.	SEC-147,148,324,427,506&307r/w 149IPC	NA	NA	NA
54	Tuni	Dadisetti Ramalengeswara Rao	288/2019	Prt. Jr. Civil Judge-WM-Judicial first class megitrate at tuni.	Sec.302 r/w 34 IPC	NA	NA	NA
55	Udayagiri	Rajagopal Reddy Mekapati	1) CC104/2017 2) CC59/2018 3) CC10513/2022	1) Spl. Judicial Magistrate of First Class Kovur, Nellore District 2) Spl. Judicial Magistrate of First Class Kovur, Nellore District 3) VIII Metropolitan, Magistrate, Hyderabad	1) NI Act 2) NI Act 3) NI Act	NA	NA	NA

(మిగతా 11వ పేజీలో...)

(...10వ పేజీ తరువాయి)

56	Uravakonda	Yellareddy Gari Visweswara Reddy	1) C.No. 04/2010 of No. III Town P.S, Ananthapuramu 2) STC. 579/20133) STC. 126/2019 (Crime No. 353/2018	1) Spl. Judicial Magistrate of First Class Kovur, Nellore District 2) Spl. Judicial Magistrate of First Class Kovur, Nellore District 3) VIII Metropolitan, Magistrate, Hyderabad	1) U/s 147,148,448,109,324, 307, 332,380,436,452 r/w 149 IPC and Sec. 7(1) Criminal Amendment Act. 2) Trespassed into Railway premises at the time o f Samaikhya Andhra Movement 3) u/s 147 of Railway Act	NA	NA	NA
57	Vijayawada East	Avinash Devineni	1. FIR No. 447/2017, Machavaram PS case is under investivation and Accused pending2. FIR No. 570/2015, patamata PS. Case is under investigation and Accused Pending	No	1) Dharna Case 2) Dharna Case	NA	NA	NA
58	Vinukonda	Bolla Brahma Naidu	1. C.C.No: 382/2015 2. C.C. No: 511/2014 3. 65/2024 of Vinukonda P.S.	1. Addl. Judicial 1st Class Magistrate court: Tuni 2. Principal Junior Civil Judge Court: Gudivada 3. 1st Class Judicial Magistrate Court. Vinukonda	1. u/s 6 and Rule 4 (1) AND 6, Sec 6 Rule 3(1) (a), Sec 112, Rule 103, R/W Sec 2(1) and sec 92 of Factories Act 1948 2. u/s 21 (i) (iv)(b) 31 and 56, 41 and rule 61E, and sec 83 and rule 87 and sec 92of Factories Act 19483. U/Sections 188, 504 of I.P.C.	NA	NA	NA
59	Visakhapatnam East	Mullapudi Veera Venkata Satyanarayana	115/2024	IV ACMM	188 IPC	NA	NA	NA
60	Visakhapatnam North	Kannaparaju Kammila	1) FIR NO.83/2023 OF II TOWN P.S, VISAKHAPATNAM 2) CC NO.2412/2019 (FIR NO.191/2019 OF IVTH TOWN P.S) 3) FIR NO.649/2018, Of AIRPORT P.S, VISAKHAPATNAM	1) No 2) ACMM, VISAKHAPATNAM 3) No	No	NA	NA	NA
61	Visakhapatnam South	Ganesh Kumar Vasupalli	1) . Cr.No.364/2019 pending with Air Port Zone Police Station, Kancharapalem, Visakhapatnam 2) Clr Appeal 635/2023. 3). C.C.No. 8/20224) C.C 10/2022	1) No 2) Honourable High Court of Andhra Pradesh Amaravathi 3) Honourable Special Court for MPs and MLAs held at Vijayawada. 4) Honourable Special Court for MPs and MLAs held at Vijayawada.	No	NA	NA	NA
62	Vizianagaram	Kolagatla Veerabhadra Swamy	1) CC 704/2022 2) C.C. NO. 29/2018	1) Hon'ble Court of special mobile Megistrate at Vizianagaram 2) Hon'ble Judge Special Court for the Trial ofCases relating to Elected M.Ps and M.L.As ; VIJAYAWADA	1) Secs 143,145,341, 188 R/W 149 of IPC. Sec 3 (X) A.P. TOWN NUISANCE ACT -1989. 2) Secs 143,145 ,341 R/W 149 IPC.S ec 3 (X) A.P. TOWN NUISANCE ACT - 1989.	NA	NA	NA
63	Addanki	Chinna Hanimireddy Panem	1. 772 of 2022 P.S Nallapadu, Guntur Dist. 2.STCNo. 502 of 2022.	1.Pending before the Nallapadu P.S. Guntur. (under investigation) 2. On the File of XV Addl Metropolitan Magistrate, Kukatpally, Hyderabad	1.The offense is that the candidate trespassed into the house of complainant and threatened the dare consequences the complainant due to some money transactions. 2. Filed under Section 138 of NI Act, dishonour of Cheque.	NA	NA	NA
64	Banaganapalle	Katasani Rami Reddy	1. FIR No 86/2019 Banaganapalle PS 2. FIR No 148/2018 Banaganapalle PS 3. FIR No 209/2018 Banaganapalle PS 4. FIR No 142/2013 Banaganapalle PS 5. FIR No 288/2012 KR Puram, Bengaluru 6. FIR No 192/2009 Banaganapalle PS 7. FIR No 59/2003 Banaganapalle PS	No	1. U/s 188 IPC 2. U/s 151 CrPC 3. U/s 151 CrPC 4. U/s 309 IPC 5. U/s 143, 324, 348 r/w 149 IPC 6. U/s 309 IPC 7. U/s 5 Explosive substance	NA	NA	NA
65	Bobbili	Sambangi Venkata China Appala Naidu	Charges are not framed so far Bobbili.	1.Pending before the Nallapadu P.S. Guntur. (under investigation) 2. On the File of XV Addl Metropolitan Magistrate, Kukatpally, Hyderabad	Alleged offense on the candidate is that he Conducted door to door canvas without obtain permission under Section 188 of IPC.	NA	NA	NA
66	Chandragiri	Chevireddy Mohith Reddy	FIR No. 189/2023 Chandragiri P.S. (investigation Pending)	Principle Junior civil judge Court, Tirupati.	U/S 341,283 R/w 34 IPC Obstruction official duties while giving slogans near Chandragiri clock towers with some others.	NA	NA	NA
67	Etcherla	Gorle Kiran Kumar	1.C.No. 632 of 2011. 2.C.No. 637 of 2011. 3.C.No. 636 of 2011.	1. JFCM, Srikakulam 2. JFCM,Srikakulam 3. JFCM,Srikakulam	1. Alleged offense on candidate is that criminal trespass and theft under Sections 143, 341,188 R/w 34 IPC. 2. Alleged offense on candidate is that criminal Mischief intimidation under Sections 447,427,506 R/w 34 IPC. 3. Alleged offense on candidate is that criminal trespass and theft under Sections 447,379 R/w 34 IPC.	NA	NA	NA
68	Gangadhar Nellore	Kallathur Krupa Lakshmi	FIR.No.41/2024, Karvetinagaram Police Station, Chittoor.	Junior Civil Judge Court, Puttur.	Ss.341, 290, 188, r/w 34 of IPC.	NA	NA	NA
69	Kothapeta	Jaggireddy Chirala	1. F.I.R.No.222/2018, of Ravulapalem P.S. 2. F.I.R.No.135/2019 of Kothapeta P.S.	1. JFCM, Kothapeta. 2. JFCM Kothapeta.	1. Secs.143, 341,290,188,109 r/w 149 I.P.C & Sec.32 of Police Act. 2. Secs.188, 290 of IPC and Sec.32 of Police Act.	NA	NA	NA
70	Kovvur	Talari Venkata Rao	1. FIR No. 208/2020, Dwaraka Tirumala, Town P.S. 2. FIR No. 215/2018, Dwaraka Tirumala, Town P.S.	1. JCJ Court, Bhimadole 2. JCJ Court, Bhimadole.	1. As caught and brought out the complainant and her family members as if threatening to kill the complaint if enters the house for the family dispute. 2. Create obstruction to the traffic and create nuisance and inconvenience to the public on Dwaraka Tirumala to Bhimadole.	NA	NA	NA

(మిగతా 12వ పేజీలో...)

(...11వ పేజీ తరువాయి)

71	Kurupam	Pamula Pushpa Sreevani	CC No. 29/2018	Judge Special Court for the trail of cases relating to Elected M.ps and M.L.As Vijayawada.	to breach the public peace by wrongfully restraining people from their way with common object and caused nuisance in the town	NA	NA	NA
72	Mandapeta	Thota Thirumurthulu	1.Cr.No.1/97, SCNo. 2/2008 of Draksharama PS, Dr. Ambedkar Konaseema Distrct, Andhrapradesh.2.Cr.No.128/2024 of Madapeta Town PS, Dr. Ambedkar Konaseema Distrct.3.Cr.No.101/2024 of Madapeta Rural PS, Dr. Ambedkar Konaseema Distrct.	1.SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI ADDL. DISTRICT JUDGE, VISAKHAPATNAM.	1.SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI ADDL. DISTRICT JUDGE, VISAKHAPATNAM.2.Cr.No.128/2024 of Madapeta Town PS, Dr. Ambedkar Konaseema Distrct.3.Cr.No.101/2024 of Madapeta Rural PS, Dr. Ambedkar Konaseema Distrct.	NA	**Description of offence (s) & Punishment imposed** 1.SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI ADDL. DISTRICT JUDGE, VISAKHAPATNAM.2.Cr.No.128/2024 of Madapeta Town PS, Dr. Ambedkar Konaseema Distrct.3.Cr.No.101/2024 of Madapeta Rural PS, Dr. Ambedkar Konaseema Distrct.	

Maximum Punishment Imposed : Dt. 16th day of April,20241. Candidate/accused is convicted U/s 235(2) Cr.P.C. for the charge U/s. 342 of IPC and Sentenced to Suffer Simple Imprisonment for 6months2.Accused is also convicted U/s 506(2) of IPC and Sentenced to Suffer Simple Imprisonment for 6months and also fine amount of Rs.2000/-3.Accused is also convicted U/s 323 R/W. 34 of IPC on two counts and accordingly sentenced to suffer simple Simple Imprisonment for 6months each for two Counts.4. Accused is also convicted for the charge U/s.3(1)(iii) of SC & ST (POA) ACT, 1989 And accordingly sentenced to Suffer Simple Imprisonment for 18 months and also fine of Rs.20,000/- IDSI for two Months.5. Accused is also convicted for the charge U/s. 3(1)(x) of SC & ST(POA)Act, 1989 and accordingly Sentenced to Suffer Simple Imprisonment for 18 months and also to pay fine of Rs.20,000/- IDSI For Two Months each.6. All the sentences warded for the charges under IPC as well as SC&ST (POA) ACT,1989 As Referred above shall run concurrently.

73	Narsipatnam	Petla Uma Sankara Ganesh	1.CC NO. 313/2019, 2.CC NO. 488/2019	1.On the File of Additional Junior Civil Judge Court Cum JFCM Court, Narsipatnam. 2. On the File of Additional Junior Civil Judge Court Cum JFCM Court, Narsipatnam.	1.Obstructing public way and there by caused restrainment with common intention under Section 341, 283, R/W, 34 IPC. 2.Offence of obstructing public way and while promulgation of orders by a public servant with common intention under Section 283, 188 R/W, 34 IPC.	NA	NA	NA
74	Palakollu	Gudala Srihari Goapala Rao	STC No.177 of 2021 in Crime No. 8 of 2021.	Special Judicial 2nd Class Magistrate Court, Bheemavaram.	Alleged offense Under section 9(1) of A.P.G Act.	Special Judicial 2nd Class Magistrate Court, Bheemavaram.	Alleged offense Under section 9(1) of A.P.G Act.	Fine OF Rs. 300/-
75	Parchuru	Balaji Yadam	FIR No. 224/2020, Chirala –I, TOWN P.S.	1.Addl J.C.J. Court Chirala.	1. Violated the promulgated orders of government in view of covid-2019 and caused to spreading dangerous virus Under Sec 188,269,270 r/w 34 IPC	NA	NA	NA
76	Parvathipuram	Alajangi Jogarao	1. Crime No. 57/2024 of Parvathipuram Town P.S, D.D.R. No. 1831/2024. 2. Cr. No. 91/2024 Parvathipuram Rural PSCase number not allotted.	1. Judicial first Class Magistrate, Parvathipuram. 2. Not applicable	1. Disobedience to orders promulgated by the government servant (MCC Rules) under Section 188 of I.P.C. 2. For conducting a meeting with volunteers by violating the MCC rules and thereby quarrel took place. On 14.04.2024 at about 13.30 hours while the complaint was present at his party office, he got information that Alajangi Joga Rao, M.L.A under Sections 379, 323 R/W 34 I.P.C 3(1)(S), 3(2)(VA) S.C S.T (POA) Act.	NA	NA	NA
77	Pathapatnam	Shanthi Reddy	F.I.R.No.64 / 2024	Judicial First Class Magistrate, Tekkali, Srikakulam District, A.P.	Sec.188 IPC.	NA	NA	NA
78	Pedana	Uppala Ramesh	CC.No.1306 of 2020 In FIR No. 171 of 2018	Judicial First Class Magistrate, Special Mobile Court, Machilipatnam. (summons not served in the case).	Unlawful Assembly for wrongful restraint and Criminal intimidation with common intention. Under Sections 341, 143, 506, R/w 149 of IPC.	NA	NA	NA
79	Peddapuram	Davuluri Dorababu	FIR No. 136 of 2024 of Peddapuram PS(C.C.No.361 of 2024)	On the file of Additional Judicial First Class Magistrate Peddapuram	The offense is that the candidate and some other people formed as unlawful assembly and have organized rally in connection of the general election by violating NCC Rules and 30 police Act without taking prior permission and created nuisance.	NA	NA	NA
80	Penamulur	Jogi Ramesh	1. FIR No:923/2021, TADEPALLI PS, FIR No:605/2017 &IBRAHIMPATNAM PS. 2. FIR No:180/2018, IBRAHIMPATNAM PS. 3. CR.NO.171/2018. 4. FIR No:115/2018. 5. FIR No:96/2018. 6. FIR No: 605/2017, IBRAHIMPATNAM PS.	1. Pending in PS 2.Pending in PS 3. Hon'ble Special Mobile Court,Machilipatnam.4.Pending in PS 5.Pending in PS 6.Pending in PS	1. Loadged under Sections 143,506,324,188,269,270 R/W 34 IPC (DHARNA CASE). 2. Loadged under Sections 143,188,342,353,452,290,50 6, R/W 149 IPC&sec 7(1) crpc (DHARNA CASE) 3. Loadged under Sections 341,143,506,r/w 149 ipc &sec30 of police act (DHARNA CASE) 4. Loadged under Sections 353, 143, R/W 149 IPC (DHARNA CASE) 5. Loadged under Sections 143,506,324,188,269, 270 R/W 34 IPC (DHARNA CASE) 6. Loadged under Sections 143, 145,147.148, 290,341,353,149 OF IPC &30 OF POLICE ACT (DHARNA CASE)	NA	NA	NA
81	Pendurthi	Annamreddy Adeep	1. F.I.R.No.402/2017, Pendurthi Police Station, Visakhapatnam. 2. F.I.R.No.C3C/1242(9) 2016, the Sub-Inspector RPF Out Post, Kottavalasa.	1.C.C.No.179/2018, Principal Civil Judge, Jr.Division, Visakhapatmnam. 2. C.C.No.293/2022, VI Metropolitan Magistrate For Railway Court, Visakhapatnam.	1. Sec.309 of IPC., 2. Sec.147 and 174(a) of Railways Act.	NA	NA	NA
82	Prathipadu	Varupula Subba Rao	FIR No. 129/2024 A.Annavaram PS	No	U/s 143, 290, 286, 171-1 r/w 149 IPC	NA	NA	NA
83	Rayadurg	Mettu Govindha Reddy	CC No. 50 Of 2018	Special Court for Trail of Mps and MLAs, Vijayawada.	Under sections 143, 188, 447, 186, 506 r/w 149 ipc. Want only giving provocation with intent to cause riot, disobedience to order of public servant, criminal trespass, obstructing public servant in discharge of public functions and criminal intimidation with common object.	NA	NA	NA

(మిగతా 13వ పేజీలో...)

(...12వ పేజీ తరువాయి)

84	Srikalahasti	Madhusudhan Reddy Biyyapu	1.C.C.No. 661 OF 2022. 2. C.C.No. 8013 of2022.	1.AJCJ Court Srikalahasti. 2.A.C.M.M. Court at Banglore City	1.Wrongful restraint, Promoting enmity between different groups on grounds of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony and Public nuisance with common intention. Under Sections 341, 153-A, 290 r/w.34 I.P.C.2. Under Section 138 of N.I.Act. Dishonor of cheque	NA	NA	NA
85	Vemuru	Ashok Babu Varikuri	1. FIR No 53/2024 Amruthalu PS 2. FIR No 12/2018 Marripadu PS 3. FIR No 102/2018 Kondepi PS 4. FIR No 192/2018 Tanguturu PS 5. FIR No 167/2017 Marripadu PS 6. FIR No 221/2014 Piduguralla PS	1. NA 2. CC No 166/2018 Jr Civil Judge, Pondi 3. CC No 328/2019 2nd Adl Jr Civil Judge Kandukur 4. SC SPL 20/2022 VII Addl. Dist and Sessons Judge, Ongole 5. CC No 489/2020 Spl Mobile Court, Ongle 6. CC No 274/2015 1st Jr Civil, Piduguralla	1. U/s 505(2), 171-C(2)(a) r/w 171-F IPC, 123 (2) (a)(i) RPA 19512. U/s 143, 341, 186, 188 IPC r/w 149 IPC3. u/s 143, 188 r/w 34 IPC4. u/s 143, 147, 148, 324, 506 r/w 149 IPC, 3(1) (R S) 3(2) (Va) (Poa) SC ST Act5. u/s 143, 341, 186, 506, r/w 149 IPC6. u/s 420 and 506 IPC	NA	NA	NA
86	Yemmiganur	Butta Renuka	F.I.R.No.61/2014 SHO., II Town Police Station, Kurnool.	1. JFMC, Kurnool. 2. C.C.No.55, 58, 59 of 2016 before Economic Offences Court of Hyderabad.	1. Sections.171F, 188 of IPC. 2. Section 276 of Income Tax Act, 1961.	NA	NA	NA
87	Yerragondapalem	Chandra Sekhar Tatiparthi	1.Cr.No. 70/2024 2. Cr.No. 73/2024 3. Cr.No. 74/2024	1.A.J.F.C.M Court Markapur. 2. A.J.F.C.M Court Markapur. 3. A.J.F.C.M Court Markapur.	1. Unlawful assemble and supply of food without permission under sec 171 (h,) 171(f) of ipc and 155(2) of cr.p.c; 2. Voilation of model code of conduct in supply of food in public meeting under sec 171(f) of ipc ; 3. Voilation of model code of conduct in affixing the wall stitches at walls under sec 171(h) of ipc ;	NA	NA	NA
88	Pulivendula	Yeduguri Sandinti Jagan Mohan Reddy	1.Sc.No.3 of 2021 2. Sc.No.2 of 2021 3. Sc.No.1 of 2021 4. Sc.No.1 of 2020(old case No. Sc.No.92 of 2016) 5.C.C.No. 33 of 2018. 6. Sc.No.2 of 2018 7. Sc.No.1 of 2018 8. FIR No. 192 of 2017 9. Sc.No.2 of 2017 10. FIR No.177 of 2017 11. FIR No. 122 of 2017. 12. FIR No. 23 of 2016 13 FIR No. 59 of 2016. 14. FIR No. 45 of 2016 15. Sc.No.2 of 2016 16. New Case No. ScNo.1 of 2016(Old Case No. SC no. 106 of 2015.) 17. C.C. No. 26 of 2014. 18. FIR No. 861 of 2013. 19. C.C.No. 28 of 2013. 20. C.C.No. 27 of 2013. 21. C.C. No. 26 of 2013. 22.C.C.No. 25 of 2013. 23. C.C.No. 24 of 2013. 24 C.C.No. 12 of 2013 25. CCNo. 14 of 2012 26. C.C.No. 10 of 2012 27. C.C.No. 9 of 2012 28. C.C No. 8 of 2012 29. FIR No. 11 of 2008.	1. The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad 2. The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad 3. The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad 4. The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad [Previous Court: The Court of the Metropolitan Sessions Judge, Nampally, Hyderabad] 5. Judge, SPL. Court for Trial of cases relating to elected MPs and MLAs, Vijayawada cum VIII Addl. District and Sessions Judge cum V Addl. Metropolitan Sessions Judge, Vijayawada, Krishna District 6. The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad 7. The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad 8. FIR filed with: Nandyala III Town Police Station, AP(No Cognizance taken yet) 9. The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad 10. FIR filed with: Nandyala III Town Police Station, AP (No Cognizance taken yet) 11. FIR filed with: Kakinada III TOWN POLICE STATION AP (No Cognizance taken yet) 12. FIR filed with: Police Station Ramagiri (No Cognizance taken yet) 13. FIR filed with:POLICE STATION: MANGALAGIRI (R), GUNTUR URBAN 14. FIR filed with: Police Station, Ponnur Rural, Guntur(No Cognizance taken yet) 15. The Court Of Principal Special Judge For CBI Cases,Hyderabad 16. The Court of Principal Special Judge For CBI Cases, HyderabadPrevious Court: The Court of The Metropolitan Sessions Judge, Nampally, Hyderabad. 17. The Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 18. FIR filed at Saroor Nagar Police Station, Cyberabad, Hyderabad (No Cognizance taken yet) 19. Court Of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 20. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 21. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 22. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 23. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 24. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 25. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 26. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 27. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 28. Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad 29. FIR Filed With Police Station, Vempalle Police Station Andhra Pradesh No Cognizance taken yet	1.Alleged under Section 4 R/w section 3 of prevention of money laundering Act,2002. 2. Alleged under Section 4 R/w section 3 of prevention of money laundering Act,2002. 3. Alleged under Section 4 R/w section 3 of prevention of money laundering Act,2002. 4. Alleged under Section 4 R/w section 3 of prevention of money laundering Act,2002 and Section 8(5). 5. Alleged under Sections 499, 500, 501, 502 r/w section 34 of indian penal code, 1860. 6. Alleged under Section 4 r/w section 3 of prevention of money laundering act, 2002. 7. Alleged under Section 4 r/w section 3 of prevention of money laundering act, 2002. 8. Alleged under Sections 188, 504,506 of Indian penal code and section 125 of representation of people act, 1951. 9. Alleged under Section 4 r/w section 3 of prevention of money laundering act, 2002. 10. Alleged under Section 125 of representation of people act, 1951. 11. Alleged under Sections 153a & 506 of Indian penal code, 1860 12. Alleged under Sections 116, 153A, 500 OF Indian Penal Code, 1860. 13. Alleged under Sections 425, 427, 505(II) R/W 24 OF Indian Penal Code, 1860 14. Alleged under Sections 500 and 501 of Indian Penal Code, 1860 15. Alleged under Section 4 r/w section 3 of prevention of money laundering act, 2002. 16. Alleged under Section 3, 4 & 8(5) Of Prevention of Money Laundering Act 17. Alleged under Section 120-b, 420, 409 of IPC and u/Sec 11, 13(2) r/w 13 (1) (c) & (d) of Prevention of Corruption Act, 1988 18.Alleged under Section 3 Of Prevention Of Insults To Honour Act, 1971 19. Alleged under Section 120-B R/W 420, 468, 471 Indian Penal Code, 1860 & Sec. 9 Of Prevention OfCorruption Act, 1988 20. Alleged under Section 120-B, 420 of Indian Penal Code & Sec.9 of Prevention of Corruption Act, 1988. 21.Alleged under Section 120-B r/w 420 of Indian Penal Code, 1860 & Sec.9 of Prevention of Corruption Act, 1988. 22. Alleged under Section 120-B, 420 Indian Penal Code, 1860 And 107 Of IPC r/w 13(2) r/w 13(1) (D) Prevention of Corruption Act. 23.Alleged under Section 120-B r/w 420, 420 of Indian Penal Code, 1860 And Sec.9 & 12 of Prevention of Corruption Act, 1988 24. Alleged under Section 120-B, 420 of Indian Penal Code, 1860 And Section 9 of Prevention of Corruption Act 25. Alleged under Section 120-B, 420, 409 of Indian Penal Code, 1860 And Section 9 And 12 of Prevention of Corruption Act 26. Alleged under Section 120-B, 420 & 471 of Indian Penal Code And Section 9 & 12 of Prevention of Corruption Act 27. Alleged under Section 120-B r/w 420, 420 & 471 Of Indian Penal Code, 1860 28.Alleged under section Section 12 r/w 11 of Prevention of Corruption Act and Section 120-B r/w 420 Of Indian Penal Code, 1860. 29. Alleged under Section 177 Of Motor Vehicles Act, 1988 & Section 34 of Indian Penal Code, 1860.	NA	NA	NA

Sd/- LellaAppi Reddy, State General Secretary, Yuvajana Sramika Rythu Congress Party

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	128	74,611
నిఫ్టీ ▲	43	22,648

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	15,780	▲ 175
డోజోన్స్	38,130	▲ 227
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,172	▲ 51
డాక్స్	17,896	▲ 36
షాంఘై (బుధవారం ముగింపు)	3,105	▼ 8
నికాయ్	38,236	▼ 38

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో)

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	71,327
బంగారం (99.5 స్వచ్ఛత)	71,041
వెండి (కిలో)	79,719

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ధరలుకిలో	81.84	85.13
£	బ్రిటన్ పౌండ్	ధరలుకిలో	102.36	106.93
€	యూరో	ధరలుకిలో	87.44	91.55
¥	జపాన్ ఎన్ (100)	ధరలుకిలో	43.00	64.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ధరలుకిలో	52.71	56.97
S$	సింగపూర్ డాలర్	ధరలుకిలో	59.29	63.53
SAR	సౌదీ రియాల్	ధరలుకిలో	21.37	22.91
UAE D	యూఏఈ దిర్హామ్	ధరలుకిలో	21.85	23.62
¥	చైనా యువాన్	ధరలుకిలో	10.39	12.39

బిజినెస్ రీల్

తయారీ రంగం నెమ్మది

ఏప్రిల్‌లో 58.8 వద్ద సూచీ



న్యూఢిల్లీ: భారత్ తయారీ రంగం ఏప్రిల్‌లో మార్చితో పోల్చితే నెమ్మదించింది. మార్చిలో 59.1 వద్ద ఉన్న హెచ్‌ఎస్‌బీసీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) ఏప్రిల్‌లో 58.8కి తగ్గింది. అయితే గడచిన మూడేళ్లలో గరిష్ట స్థాయిలో చక్కటి ఫలితాన్ని నమోదుచేసుకున్న రెండవ నెల ఏప్రిల్ కావడం గమనార్హం. కాగా, సూచీ 50పైన ఉంటే వృద్ధిగా, ఆ దిగువకు పడిపోతే క్షీణతగా పరిగణించడం మరో కీలకాంశం.

జీఆర్‌టీ జ్యువెలర్స్ అక్షయ తృతీయ ఆఫర్లు

హైదరాబాద్: జీఆర్‌టీ జ్యువెలర్స్ అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. ఒక గ్రాము బంగారు కొనుగోలుపై రూ.60 తగ్గింపుతో పాటు పాత బంగారు ఆభరణాలు మార్చుకున్నప్పుడు ఒక గ్రాముపై రూ.60 అదనంగా పొందవచ్చు. బంగారు నాణేలపై వేస్టేజీ ఉండదు. వజ్రాలు, అన్‌కట్ వజ్రాల విలువపై 10% తగ్గింపు, వెండి వస్తువుల తయారీ చార్జీలపై 25%, వెండి ఆభరణాల ఎంఆర్‌పీపై 10% తగ్గింపు అందిస్తుంది. ముందస్తుగా బుకింగ్ సౌకర్యం కల్పిస్తుంది. కస్టమర్లకు అద్భుతమైన పండుగ షాపింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జీఆర్‌టీ జ్యువెలర్స్ ఎండీ ఆనంద్ అనంత పద్మనాభన్ తెలిపారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

3-5-2024	
విశాఖ	450-00
చిత్తూరు	494-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	440-00
విజయవాడ	440-00
రిటైల్ ధర (డజను)	48.00
2-5-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	425-00
వరంగల్	427-00
రిటైల్ ధర	4.85

సెలబ్రిటీలతో ఎయిర్‌బీఎన్‌బీ జట్టు..

లిస్టులో జాన్వీ కపూర్ చెన్నై ఇల్లు

న్యూఢిల్లీ: భారత్‌లో కార్యకలాపాలు విస్తరించే దిశగా ఆతిథ్య సేవల ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ఎయిర్‌బీఎన్‌బీ మరింతగా దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా సినిమా, స్పోర్ట్స్, మ్యూజిక్ తదితర రంగాల సెలబ్రిటీలతో జట్టు కడుతోంది. తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌తో చేతులు కలిపింది. 'భారత్‌లో బాలీవుడ్ స్టార్ జాన్వి కపూర్‌లా జీవించండి' స్లోగన్‌తో ఆమె బాల్యంలో నివసించిన చెన్నై ఇంటిని బస కోసం ప్రమోట్ చేస్తోంది. తమ కార్యకలాపాలకు సంబంధించి భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటని, టాప్ 10 మార్కెట్ల జాబితాలోకి చేరే అవకాశాలు ఉన్నాయని ఎయిర్‌బీఎన్‌బీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ డేవ్ స్టీఫెన్సన్ తెలిపారు. 2022తో పోలిస్తే 2023లో బుకింగ్స్ 30 శాతం పెరిగాయని ఆయన పేర్కొన్నారు. విదేశాలు వెళ్లేవారితో పాటు దేశీయంగా కూడా పర్యటించే టూరిస్టులను ఆకట్టుకునేందుకు భారత్‌లో గణనీయంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు స్టీఫెన్సన్ వివరించారు. తమ కార్యకలాపాల ద్వారా భారత్‌లో 85,000 పైచిలుకు ఉద్యోగాలకు, జీడీపీ వృద్ధికి 920 మిలియన్ డాలర్ల మేర తోడ్పాటు అందించినట్లు పేర్కొన్నారు.



పరిమిత శ్రేణి ట్రేడింగ్

సూచీలకు స్వల్పలాభాల ముగింపు



ముంబై: పరిమిత శ్రేణిలో కదలాడిన స్టాక్ సూచీలు గురువారం స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. ఏప్రిల్‌లో రికార్డు స్థాయి జీఎస్‌టీ వసూళ్లు, ప్రోత్సాహకర తయారీ రంగ పీఎంఐ డేటా, విదేశీ ఇన్వెస్టర్లు కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇంట్రాడేలో 415 పాయింట్ల పరిధిలో ట్రేడైన సెన్సెక్స్ చివరికి 128 పాయింట్లు లాభపడి 74,611 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 74,361 వద్ద కనిష్టాన్ని 74,812 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ రోజంతా 22,568 – 22,711 పాయింట్ల మధ్య ట్రేడైంది. ఆఖరికి 43 పాయింట్లు పెరిగి 22,648 వద్ద నిలిచింది. యుటిలిటీ, విద్యుత్ సర్వీసెస్, ఆటో, మెటల్, కన్జూమర్, ఇంధన, ఫార్మా రంగాల చిన్న, మధ్య తరహా షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.

కోఫోర్జ్ చేతికి సిగ్నిటీ వాటా

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: డిజిటల్ ఐటీ సొల్యూషన్స్, టెక్నాలజీ కన్సల్టింగ్ సర్వీసులు అందిస్తున్న కోఫోర్జ్ తాజాగా ఐటీ కంపెనీ సిగ్నిటీ టెక్నాలజీస్‌లో 54 శాతం వాటా కైవసం చేసుకుంటోంది. ఇందుకోసం ఒక్కో షేరుకు రూ.1,415 చెల్లించనున్నట్లు కోఫోర్జ్ ప్రకటించింది. బీఎస్‌ఈలో సిగ్నిటీ షేరు ధర గురువారం రూ.1,372.65 వద్ద స్థిరపడింది. దీనితో పోలిస్తే కోఫోర్జ్ చెల్లిస్తున్న ధర 3 శాతం ప్రీమియం కావడం గమనార్హం. కాగా, మార్చి త్రైమాసికంలో కోఫోర్జ్ నికరలాభం 95 శాతం ఎగసి రూ.224 కోట్లు నమోదు చేసింది. టర్నోవర్ 8.6 శాతం అధికమై రూ.2,358 కోట్లు సాధించింది. నాల్గవ మధ్యంతర డివిడెండ్ కింద ఒక్కో షేరుకు రూ.19 చెల్లించనున్నట్టు బోర్డు ప్రకటించింది.

కోల్ ఇండియా లాభం జూమ్

క్యూ4లో రూ. 8,682 కోట్లు ● షేరుకి రూ. 5 డివిడెండ్



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 26 శాతం జంప్‌చేసి రూ. 8,682 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 6,875 కోట్లు మాత్రమే ఆర్జించింది. వ్యయ నియంత్రణా సామర్థ్యాలు, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు చెందిన స్ట్రిప్పింగ్ కార్యకలాపాల అకౌంటింగ్‌లో మార్పులు లాభాల్లో వృద్ధికి దోహదం చేశాయి. వాటాదారులకు షేరుకి రూ.5 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 40,372 కోట్ల నుంచి రూ. 39,655 కోట్లకు క్షీణించింది. అయితే మొత్తం వ్యయాలు సైతం రూ. 30,873 కోట్ల నుంచి రూ. 28,298 కోట్లకు తగ్గాయి. బొగ్గు ఉత్పత్తి 224.16 మిలియన్ టన్నుల నుంచి 241.75 ఎంటీకి పుంజుకుంది. సరఫరాలు 8 శాతం మెరుగుపడి 201.6 ఎంటీని తాకాయి. కాగా.. పూర్తి ఏడాదికి మహారత్న కంపెనీ కోల్ ఇండియా నికర లాభం 18 శాతం ఎగసి రూ. 37,369 కోట్లకు చేరింది. 2022–23లో రూ. 31,723 కోట్లు ఆర్జించింది. దేశీయంగా బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా 80 శాతానికిపైగా వాటాను ఆక్రమిస్తున్న సంగతి తెలిసిందే.

ఫలితాల నేపథ్యంలో కోల్ ఇండియా షేరు గురువారం ఎన్‌ఎస్‌ఈలో 0.5 శాతం తగ్గి రూ. 452 వద్ద ముగిసింది.

అదానీ ఎంటర్‌ప్రైజెస్ వీక్..

క్యూ4లో రూ. 451 కోట్లు



న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ ఎంటర్‌ప్రైజెస్ గత ఆర్థిక సంవత్సరం (2023–24) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి (క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 37 శాతం క్షీణించి రూ. 451 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 722 కోట్లు ఆర్జించింది. ఇందుకు గతంలోని విమానాశ్రయ సంబంధ వన్‌టైమ్ బకాయిలు, వాణిజ్య మైనింగ్ నష్టాలు ప్రభావం చూపాయి. ఇక నిర్వహణ లాభం(ఇబిటా) 8 శాతం నీరసించి రూ. 3,646 కోట్లను తాకింది. కమర్షియల్ మైనింగ్ వల్ల రూ. 202 కోట్ల నష్టం వాటిల్లగా.. ముంబై ఎయిర్‌పోర్ట్(ఎంఐఏఎల్) రూ. 627 కోట్ల వన్‌టైమ్ వ్యయాలను నమోదు చేసింది. న్యూ ఎనర్జీ బిజినెస్.. అదానీ న్యూ ఇండస్ట్రీస్ రూ. 641 కోట్ల ఇబిటాను సాధించింది. విమానాశ్రయాల విభాగం ఇబిటా రెట్టింపై రూ. 662 కోట్లకు చేరింది. క్యూ4లో మొత్తం ఆదాయం రూ. 28,944 కోట్ల నుంచి రూ. 29,180 కోట్లకు బలపడింది. పూర్తి ఏడాదికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభం 31 శాతం జంప్‌చేసి రూ. 3,241 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 1,27,540 కోట్ల నుంచి రూ. 96,421 కోట్లకు క్షీణించింది. అయితే కన్సాలిడేటెడ్ ఇబిటా 32 శాతం ఎగసి రూ. 13,237 కోట్లకు చేరింది.

అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఎన్‌ఎస్‌ఈలో 1 శాతం బలహీనపడి రూ. 3,029 వద్ద ముగిసింది.

అదానీ పోర్ట్స్ హైజంప్..

క్యూ4లో రూ. 2,015 కోట్లు ● షేరుకి రూ. 6 డివిడెండ్



న్యూఢిల్లీ: ఇన్‌ఫ్రా రంగ దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ మార్చి త్రైమాసిక కన్సాలిడేటెడ్ నికర లాభం 77 శాతం దూసుకెళ్లి రూ. 2,015 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం సైతం రూ. 6,178 కోట్ల నుంచి రూ. 7,200 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 3,995 కోట్ల నుంచి రూ. 4,451 కోట్లకు పెరిగాయి. ఇక పూర్తి ఏడాదికి నికర లాభం 50 శాతం జంప్‌చేసి రూ. 8,104 కోట్లకు చేరింది. ఈ కాలంలో రూ. 5,584 కోట్ల రుణాలను తిరిగి చెల్లించింది. రూ. 7,416 కోట్ల పెట్టుబడి వ్యయాల నేపథ్యంలోనూ రుణభారాన్ని తగ్గించుకోగలిగినట్లు కంపెనీ తెలియజేసింది. వాటాదారులకు షేరుకి రూ. 6 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. 2025లో అదానీ పోర్ట్స్ 500 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) కార్గో పరిమాణాన్ని అందుకోగలదని కంపెనీ సీఈవో అశ్వనీ గుప్తా తెలియజేశారు. ఇందుకు ఇటీవల సొంతం చేసుకున్న గోపాల్‌పూర్ పోర్ట్‌తోపాటు ఈ ఏడాది ప్రారంభంకానున్న కేరళలోని విజింజమ్ పోర్ట్ తదితరాలు సహకరించగలవని పేర్కొన్నారు. కొత్తగా జత చేసుకున్న హైఫా, కరైకల్ పోర్టులను మినహాయించినప్పటికీ కార్గో పరిమాణంలో 18 శాతం వార్షిక వృద్ధిని సాధించినట్లు వెల్లడించారు.

అదానీ పోర్ట్స్ షేరు ఎన్‌ఎస్‌ఈలో 1.25 శాతం బలపడి రూ. 1,342 వద్ద ముగిసింది.

ఫెడరల్ బ్యాంక్ ఫ్లాట్

క్యూ4లో రూ. 906 కోట్లు



ముంబై: ప్రైవేట్ రంగ సంస్థ ఫెడరల్ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. జనవరి–మార్చి(క్యూ4)లో నికర లాభం నామమాత్ర వృద్ధితో రూ. 906 కోట్లకు చేరింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 903 కోట్లు ఆర్జించింది. ఇందుకు పెన్షన్ ప్రొవిజన్లు కారణమయ్యాయి. నికర వడ్డీ ఆదాయం 15 శాతం ఎగసి రూ. 2,195 కోట్లను తాకింది. 20 శాతం రుణ వృద్ధి ఇందుకు సహకరించగా.. నికర వడ్డీ మార్జిన్లు 3.36 శాతం నుంచి 3.21 శాతానికి నీరసించాయి. పెన్షన్లకు రూ. 162 కోట్ల ప్రొవిజన్లు చేపట్టింది. ఇక పూర్తి ఏడాదికి బ్యాంక్ రూ. 3,720 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2022–23లో రూ. 3,010 కోట్లు మాత్రమే నమోదైంది. ఈ ఏడాది(2024–25) 18 శాతం రుణ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. తాజా స్లిప్పేజీలు రూ. 436 కోట్ల నుంచి రూ. 352 కోట్లకు తగ్గాయి. స్థూల మొండిబకాయిలు 2.13 శాతానికి చేరగా.. కనీస మూలధన నిష్పత్తి 16.13 శాతంగా నమోదైంది. ఎండీ, సీఈవో శ్యామ్ శ్రీనివాసన్ సెప్టెంబర్‌లో బాధ్యతల నుంచి తప్పుకోనున్న నేపథ్యంలో కొత్త చీఫ్ ఎంపికకు బోర్డు కసరత్తు చేస్తున్నట్లు బ్యాంక్ వెల్లడించింది. అభ్యర్థుల జాబితాలను కొద్ది వారాలలో సిద్ధం చేయనున్నట్లు తెలుస్తోంది.

ఫెడరల్ బ్యాంక్ షేరు ఎన్‌ఎస్‌ఈలో 3.2 శాతం బలపడి రూ. 168 వద్ద ముగిసింది.

సినిమా



● నాగార్జున

నోటు కథేంటి?

ధనుష్, నాగార్జున అక్కినేని లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రష్మికా మందన్న కథానాయిక. నారాయణ్ దాస్ కె. నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ (ఏషియన్ గ్రూప్ యూనిట్), అమిగోస్ క్రియేషన్స్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి నాగార్జున ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. వర్షం కురుస్తుండగా గొడుగు పట్టుకుని నిల్చున్నారు నాగార్జున. ఆయన వెనకవైపు డబ్బు నోట్ల కట్టలు ఉన్న కంటైనర్ కనిపిస్తోంది. కాగా.. ఓ ఐదువందల రూపాయల నోటు కింద పడి ఉండటాన్ని చూసిన నాగార్జున తన పర్సులోంచి ఓ నోటుని తీసి, ఆ కంటైనర్‌లో పెడతారు. మరి.. ఆ నోటు వెనక కథేంటి అనేది సినిమాలో చూడాల్సిందే. ''వైవిధ్యమైన కథాంశంతో 'కుబేర' రూపొందుతోంది. ఈ చిత్రం కోసం బ్యాంకాక్‌లో నాగార్జున, ఇతర నటీనటులపై కొంత టాకీ, యాక్షన్ పార్ట్ చిత్రీకరించాం. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుగుతోంది'' అని యూనిట్ పేర్కొంది.



● ప్రభాస్

ఆల్ సెట్... గో

'సలార్' సెట్స్‌లోకి తిరిగి జాయిన్ అయ్యేందుకు ప్రభాస్ సై అన్నారట. హీరో ప్రభాస్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'సలార్'. ఈ చిత్రంలోని తొలి భాగం 'సలార్: సీజ్ ఫైర్' గత ఏడాది క్రిస్మస్ సందర్భంగా విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో 'సలార్'లోని మలి భాగం 'సలార్: శౌర్యాంగపర్వం' చిత్రీకరణను వెంటనే మొదలు పెట్టాలని ప్రభాస్, ప్రశాంత్ నీల్ భావించారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్‌ను ప్రశాంత్ నీల్ పూర్తి చేశారట. ఇక ఆల్ సెట్... గో అంటూ షూటింగ్‌ను ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌లో మొదలు పెట్టనున్నారని సమాచారం. ఓ పది రోజుల పాటు షూటింగ్ జరిపి, ఆ తర్వాత బెంగళూరులో చిత్రీకరణను ప్లాన్ చేశారట, వీలైనంత త్వరగా చిత్రీకరణను పూర్తి చేసి, కుదిరితే ఈ ఏడాది చివర్లోనే క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఫిల్మ్‌నగర్ భోగట్టా. జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, బాబీ సింహా, శ్రుతీహాసన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ సినిమాను విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే... 'సలార్: సీజ్‌ఫైర్' చిత్రం జపాన్‌లో జూలైలో విడుదల కానుంది. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలు జపాన్ బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగ్గ వసూళ్లను రాబట్టాయి. ఈ నేపథ్యంలో 'సలార్: సీజ్ ఫైర్' సినిమాను కూడా జపాన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది.

ఆ ఒక్కటీ అడక్కు చూసి నవ్వుకుందాం

\- అడివి శేష్



● ఫరియా అబ్దుల్లా, 'అల్లరి' నరేశ్, అడివి శేష్

''నా తొలి సినిమా ఆడియో లాంచ్‌కి నరేశ్‌గారు ముఖ్య అతిథిగా వచ్చారు. ఇప్పుడు ఆయన నటించిన 'ఆ ఒక్కటీ అడక్కు' మూవీ ప్రీ రిలీజ్ వేడుకకి నేను రావడం హ్యాపీగా ఉంది. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమాని మనమంతా థియేటర్లో చూసి హాయిగా నవ్వుకుందాం'' అని హీరో అడివి శేష్ అన్నారు. 'అల్లరి' నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా మల్లి అంకం దర్శకత్వం వహించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక నిర్మించిన ఈ సినిమా నేడు విడుదల అవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకకి అడివి శేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో 'అల్లరి' నరేశ్ మాట్లాడుతూ– 'నేను ఇన్నేళ్ల పాటు పరిశ్రమలో ఉండటానికి, ఈ స్థాయికి చేరుకోవడానికి కారణం మా నాన్న ఈవీవీ సత్యనారాయణగారు. 'ఆ ఒక్కటీ అడక్కు' డైరెక్టర్ మల్లి అంకంతో కలిపి ఇప్పటివరకూ దాదాపు 30 మంది కొత్త దర్శకులని పరిచయం చేశాను. ఈ మండు వేసవిలో మీ బాధలు మర్చిపోయి రెండు గంటలు హాయిగా మా సినిమాతో ఎంజాయ్ చేయండి' అన్నారు. ''మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు మల్లి అంకం. ''ఆ ఒక్కటీ అడక్కు' లాంటి మంచి మూవీ చేయడం మా అదృష్టం'' అన్నారు రాజీవ్ చిలక. ఈ వేడుకలో సహ నిర్మాత భరత్, దర్శకులు విజయ్ కనకమేడల, విజయ్ బిన్నీ, దేవా కట్టా, రచయితలు బీవీఎస్ రవి, అబ్బూరి రవి, నటి జామి లివర్ మాట్లాడారు.

జాలీ రైడ్



● అర్షద్



● అక్షయ్

బాలీవుడ్ హిట్ మూవీ ఫ్రాంచైజీలో 'జాలీ ఎల్ఎల్‌బీ' ఒకటి. ఈ ఫ్రాంచైజీ నుంచి ఇప్పటికే విడుదలైన 'జాలీ ఎల్ఎల్‌బీ', 'జాలీ ఎల్ఎల్‌బీ 2' సినిమాలకు మంచి ప్రేక్షకాదరణ లభించింది. తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి థర్డ్ పార్ట్ 'జాలీ ఎల్ఎల్‌బీ 3' సినిమా రానుంది. 'జాలీ ఎల్ఎల్‌బీ' ఫ్రాంచైజీలోని తొలి రెండు భాగాలకు దర్శకత్వం వహించిన సుభాష్ కపూరే మూడో భాగాన్నీ తెరకెక్కిస్తున్నారు. అక్షయ్ కుమార్, అర్షద్ వార్సి లీడ్ రోల్స్ చేస్తున్న ఈ సినిమాలో సౌరభ్ శుక్లా ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో జాయిన్ అయ్యారు అక్షయ్ కుమార్. ''ఒరిజినల్ ఎవరో, డూప్లికేట్ ఎవరో తెలియడం లేదు. కానీ ఈ సినిమా మాత్రం ఓ జాలీ రైడ్‌గా ఉండబోతోంది'' అంటూ 'జాలీ ఎల్ఎల్‌బీ 3' సినిమా షూటింగ్‌లో తాను పాల్గొంటున్నట్లుగా వీడియోను షేర్ చేశారు అక్షయ్ కుమార్. నకిలీ లాయర్ల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందనే టాక్ వినిపిస్తోంది.

ఆనందంతో డైరెక్టర్‌ని హత్తుకున్నాను

\- సుహాస్

''ప్రసన్న వదనం' మూవీ ఫేస్ బ్లైండ్‌నెస్ (ముఖాలను గుర్తుపట్టడంలో ఇబ్బంది) కాన్సెప్ట్‌తో రూపొందింది. డైరెక్టర్ అర్జున్‌గారు సినిమా తీసిన విధానం, స్క్రీన్ ప్లే అదిరిపోయాయి. ఈ సినిమా తొలి కాపీ చూశాక భావోద్వేగం, ఆనందంతో డైరెక్టర్‌ని హత్తుకున్నాను. ఇంత అద్భుతంగా వచ్చిన మా చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుంది'' అని సుహాస్ అన్నారు. అర్జున్ వైకే దర్శకత్వంలో సుహాస్ హీరోగా, పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రసన్న వదనం'. జేఎస్ మణికంఠ, టీఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం నేడు రిలీజవుతోంది. ఈ సందర్భంగా సుహాస్ మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో రేడియో జాకీ పాత్ర చేశాను. అతను తనకున్న ఫేస్ బ్లైండ్‌నెస్ కారణంగా ఎలాంటి సమస్యల్లో ఇరుక్కున్నాడు? దాన్ని ఎలా పరిష్కరించుకున్నాడు అనేది ఈ చిత్రకథ. ఇందులో కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. అవి చేయడం కాస్త సవాల్‌గా అనిపించింది. ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమాని నిర్మించారు నిర్మాతలు. ప్రస్తుతానికి నా చేతిలో ఎనిమిది సినిమాలున్నాయి'' అన్నారు.





● ఆలియా, శార్వరి



● ఆలియా భట్

స్పైకి సై

సిల్వర్ స్క్రీన్ స్పైగా ఆలియా భట్ సూపర్ హిట్. స్పై పాత్రలో ఆలియా భట్ ప్రధాన పాత్రలో నటించిన 'రాజీ' చిత్రం మంచి విజయం సాధించింది. తాజాగా ఆలియా భట్ మరో స్పై బ్యాక్‌డ్రాప్ చిత్రానికి సై అన్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ శార్వరీ వాఘ్ కూడా మరో లీడ్ రోల్‌లో నటించనున్నారు. పూర్తి స్థాయి యాక్షన్ స్పై డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాకు శివ్ రావైల్ దర్శకత్వం వహిస్తారు. కాగా ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. దీంతో ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాల కోసం ఆలియా, శార్వరి ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. ఆ శిక్షణకు సంబంధించిన ఓ ఫొటో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో బాబీ డియోల్ విలన్ పాత్రలో నటిస్తారని టాక్. 'వైఆర్‌ఎఫ్' (యశ్ రాజ్ ఫిలిమ్స్) స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమాను ఆదిత్యా చోప్రా నిర్మించనున్నారు.

మంచి దెయ్యం



● నందితా శ్వేత

నందితా శ్వేత, 'వెన్నెల' కిశోర్, 'షకలక' శంకర్, రఘుబాబు కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'ఓఎమ్‌జీ' (ఓ మంచి ఘోస్ట్). శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. డా. అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ మూవీ నుంచి గ్లింప్స్, కాన్సెప్ట్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శక– నిర్మాతలు మాట్లాడుతూ– ''అన్ని వర్గాల ప్రేక్షకులు దెయ్యం సినిమాలను, హారర్ మూవీస్‌ని ఇష్టపడుతుంటారు. హారర్ సినిమాల్లో వైవిధ్యం చూపిస్తే ఆ మూవీ సూపర్ హిట్ సాధించినట్లే. సరిగ్గా అదే ఫార్ములాతో మా సినిమా రూపొందింది. హారర్‌కు హాస్యం జోడించి నేటి తరం ప్రేక్షకులకు నచ్చేలా ఈ సినిమాను రూపొందించాం. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు.

మనతో ముగిసిపోతుంది!



● జస్టిన్, బ్లేక్ లైవ్లీ

జస్టిన్ బాల్దోని లీడ్ రోల్‌లో నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న హాలీవుడ్ చిత్రం 'ఇట్ ఎండ్స్ విత్ అజ్' (అది మనతో ముగిసిపోతుంది). ఈ సినిమాలో బ్లేక్ లైవ్లీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కొలిన్ హూవర్ రాసిన ప్రముఖ నవల 'ఇట్ ఎండ్స్ విత్ అజ్' ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి, ఈ సినిమాను ఈ ఏడాది ఆగస్టు 9న విడుదల చేయనున్నట్లుగా యూనిట్ వెల్లడించింది. ఈ చిత్రంలో లిల్లీ బ్లూమ్ పాత్రలో బ్లేక్ లైవ్లీ, రైట్ కిన్ కయిడ్ పాత్రలో జస్టిన్ కనిపిస్తారు. కథ రీత్యా... ఓ అమ్మాయికి ఇంట్లోనే వేధింపులు ఉంటాయి. ఆ అమ్మాయి తండ్రే ఆమెను అభ్యంతరకరమైన మాటలతో వేధిస్తుంటాడు. మరోవైపు తన ప్రియుడి నుంచి కూడా ఆమెకు ఇబ్బందులు ఎదురవుతాయి. దీంతో ఆ అమ్మాయి అతన్నుంచి దూరం అవుతుంది. ఇదే సమయంలో ఆ అమ్మాయి జీవితంలోకి ఓ న్యూరో సర్జన్ డాక్టర్ వస్తాడు. వీరి పరిచయం ప్రేమగా మారుతుంది. కానీ సడన్‌గా ఆ అమ్మాయి జీవితంలోకి ఆమె మాజీ ప్రియుడు తిరిగి వస్తాడు. ఆ తర్వాత ఏం జరిగింది? అనే అంశాల నేపథ్యంలో 'ఇట్ ఎండ్స్ విత్ అజ్' సినిమా సాగుతుందని హాలీవుడ్ సమాచారం.